నడుం నొప్పి నుండి విముక్తి పొందండి. నిబ్బరంగా ముందుకు సాగండి.



స్త్రీ జీవితం అంటేనే సంతోషం, దాంతోటే బాధ కూడా... ఈ బాధల ఒకలైతేనా. ప్రత్యేకించి వెన్నునొప్పి, పట్టుకుంటే వదలకుండా, పీడిస్తూ, విసుగెత్తిస్తూ ఉంటుంది. అది పురుడు పోసుకున్న తర్వాతేగానీ, లేదా ప్రతిరోజూ ఇంటి పనుల ఒత్తిడీ, శ్రమానేగానీ ధైర్యంగా ఉండండి. మీ అందుబాటులోనే నిజమైన ఉపశమనం ఉంది. ''మూవ్'' – దీనిలోని ప్రకృతి సహజమైన ఆవిరిగా మారే నూనెలూ, దాంతోబాటే మాన్పే గుణంగల కషాయాలూను, రాయగానే లోపలికి చొచ్చుకుపోయి, త్వరగా పనిచేసి, నిలిచి ఉండే ఉపశమనమూను దాంతో మీకిక. అవును, ఇది నిజంగా పనిచేస్తుంది. మీకోసం ఒక ట్యూబ్‌ని తెచ్చికోండి. వెన్నునొప్పి మర్చిపోండిక. నిబ్బరంగా ముందుకు సాగండి.



మూవ్

కీళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం

సరియైన ఉపశమనం ఇచ్చే వాగ్దానం

Interact PPPL 291 Tel

PARAS PHARMACEUTICALS PVT. LTD.
Jitendra Chambers Ashram Road, AHMEDABAD 380 014

చదవాలి

వింటే భారతం వినాలి!, తింటే గారెలు తినాలి! చదివితే "ఆంధ్రపత్రిక" చదవాలి- ఎందు కంటారా?... ఐతే 20-4-90 ఆంధ్రసచిత్ర వారపత్రిక విశేషాలు కొన్నిటిని మీ ముందుంచుతున్నా- "టేస్ట్" ఇట్!! నాటి వాణీవిశ్వనాథ్ ముఖచిత్రం ఆకర్ష ణీయంగా వుంటమే కాదు. "కుడి ఎడమలైనా పొరపాటు లేదోయ్" అను అర్థయుక్తమైన సుసందేశాన్ని అప్లైడ్ చేసింది.

కథల కొస్తే- "కొత్త (రకం) దోపిడి" కథలో చిత్తు కాగితాలమ్ముకునే అమాయక పేరగాళ్ళు, చదువుకున్న విద్యార్థికుడు మోసం చేసిన వైనం చదువుతుంటే- ఈద ప్రపంచాన్ని తెలివిగా దోచుకుంటున్న 'స్వార్థపరులు' ఎందరో ఈ లోకంలో! అనిపించింది! అలాగే 'దెయ్యాల కథ'- "దారితప్పిన మనుషులు' ఆఖరులో ఉత్కంఠ భరితంగా ముగిసింది. రికార్డు సృష్టించిన 'మనకరాజం', ఆల్ ఫన్స్ ఫ్యామిలీ' వాక్స్ ఐటమ్స్ విత్ ఫొటోస్- రియల్లీ ఇంట్రెస్టింగ్ టుడెస్!

"నవ్వుల నదిలో"... కామెడీ సీరియల్ నవ్వుల పువ్వులను విరగబూసింది!

అవునుమరి- 'ఆంధ్రపత్రిక' అందరిని అలరించే 'పత్రిక'!!

- వి. శ్రీధరాచార్యజ్యోతి,
(విశ్వశాంతి లేఖా రచయితల సంఘం ఉపాధ్యక్షులు)
(అయిజ)

వీక్లీపోస్ట్

(74 వ పేజీ చూడండి)



పదండి లోపలికి

ముఖచిత్రం :
"విష్ణు"లో సితార

ఈ వారం ప్రత్యేకం :-

కథలు :-

సీరియల్ నవలలు :-

వ్యాసాలు శీర్షికలు :-

పై వారం :

"టానా" బహుమతి కథ "ప్రేమ-త్యాగం"

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా నొరులకునవి సేయకునికి పరాయణము పరమధర్మపథములకెల్లన్

THE ANDHRA PATRIKA
GROUP OF
MAGAZINES

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు

సంపుటము 82 సంచిక 48
20-7-1990
విడిప్రతి వెల నాలుగు రూపాయలు

శకసం. 1912 ఆషాఢ మాసం 29వ తేదీ

PRINTER, PUBLISHER & SANCHALAKUDU:
CHAKRAPANI

EDITORS:
VEERAJI
M. MADHAVA RAO

ASSOCIATE EDITORS:
POTLURI VENKATA RAO
Dr. GUMMANURU RAMESH BABU

SUB-EDITORS:
P. PRAMEELA
K. S. B. TILAK
BHISETTY LAXMANA RAO

ARTISTS:
KASI
CHALAM

PRODUCTION & ADMINISTRATIVE MANAGER:
M. THYAGARAJ

SENIOR ADVERTISEMENT MANAGER:
K. RAMACHANDRAIAH

CIRCULATION MANAGER:
S. APPADORAI

Printed and Published for Nageswara Rao Estates Ltd., by VAMARAJU CHAKRAPANI at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003,
Editor: VEERAJI
Phones: Business: 61247, 61248,
Editorial: 75667.

సంపాదకీయం

రాజీనామాలు : రాజకీయాలు!

దేశంలో వున్న రాజకీయ పార్టీలలో వొకదానికి మెజారిటీ యిప్పించి ప్రజలు దానిని గద్దె నెక్కించగానే మన దేశంలాంటి ప్రజాస్వామ్య పార్లమెంటరీ విధానం వున్న దేశంలో- పార్టీల మధ్య వైషమ్యం, వైరం, పోరాటం సమసిపోవు. పైగా అసలు ప్రచ్ఛన్న యుద్ధం అక్కడే మొదలవుతుంది. క్రియాశీలక రాజకీయాలలో వుంటున్న నాయకులు వారి అనుయాయులు పరస్పరం "దుమ్మెత్తి" పోసుకుంటూ, దూషణల్లు చేసుకుంటూ వుండేనే- ప్రజల నోళ్లల్లో- పత్రికల పుటలలో వారి పేర్లు నలుగుతూ వుంటాయి. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డేకి నీతిమంతుడనే పేరు చాలా కాలం క్రితందాకా బాగానే వుండేది కాని- బెంగళూరు డెవలప్‌మెంట్ అథార్టీ- విదేశ భారతీయుల సంస్థ ఒకదానికి శ్రీ హెగ్డే జోక్యంతో భూములు అక్రమంగా చవకగా కట్టబెట్ట చూసింది అన్న ఆరోపణ ఒకటి శ్రీ రామకృష్ణ హెగ్డేకి ఆయన అల్లుడి కారణంగా అంటుకున్నది! అది చిలికి చిలికి గాలివాన అయ్యింది. దానిమీద పోయిన సంవత్సరం అప్పటి కాంగ్రెసు ప్రభుత్వం కులదీప్ సింగ్ కమిషన్‌ను వేసింది. ఏడాది పూర్తయ్యేసరికి ఆ కమిషన్ నివేదిక పూర్తి అయ్యింది. కాని యీలోగా కేంద్రంలో గవర్నమెంట్ మారిపోయింది!- అయినా 'ఫ్రంట్' మంత్రివర్గ రాజకీయ పరిశీలక సంఘం కులదీప్‌సింగ్ సంఘం నివేదికను పరిశీలనకు పూనుకున్నది. ఆ 'దశ'లో శ్రీ రామకృష్ణ హెగ్డే తమ "రాజీనామా"ని సమర్పించారు. అంతకు కొన్ని క్షణాల ముందువరకూ కూడా ఆయన మంత్రివర్గ ప్రత్యేక సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితునిగా పాల్గొంటున్నారు- అకస్మాత్తుగా రాజీనామా నిర్ణయం తీసుకున్నారు?!- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి లాంటి అత్యున్నత పదవిలో వున్న వ్యక్తి- యిటువంటి సందర్భాలలో రాజీనామా చేయడం మంచి సంప్రదాయమే! నీతి- అవినీతి అనేవి రాజకీయ రంగంలో అవి చూసే వారి దృష్టి కోణం మీద ఆధారపడి వుంటాయి. రాజీనామా చేయడం అనేది పార్టీ ప్రతిష్టకి- వ్యక్తి ప్రతిష్టకి సంబంధించిన వ్యవహారం. - శ్రీ రామకృష్ణ హెగ్డే అసలు క్రియాశీలక రాజకీయాల నుంచే విరమించుకోవాలన్న ఆందోళన జనతాదళ్‌లోను- వెలుపలా కూడా జరుగుతున్న దశలో, పార్టీ నాయకత్వంలో తన కొమ్ము కాస్తున్న శ్రీ వి. పి. సింగ్ యొక్క పేరు, తన ఖ్యాతి కూడా దక్కించు కొనేటందుకు శ్రీ హెగ్డే తన రాజీనామా చీటీని శ్రీ వి. పి. సింగ్ చేత బెట్టి, వెలుపలికి వచ్చి విమాన మెక్కి బెంగళూరు ప్రయాణమైనారు. ఇది మంచిదే నంటున్నారు రాజకీయ పరిశీలకులు.

ముఖ్యంగా శ్రీ రామకృష్ణ హెగ్డేను 'గద్దె' దింపాలి అనుకున్న దేవీలాల్‌కి ఆయన వర్గానికి యిది 'పూరట' కలిగిస్తుందని కూడా ఆశించారు. కాని శ్రీ సింగ్ శ్రీ రామకృష్ణ హెగ్డేకి అర్ధరాత్రి వేళ ఫోన్ చేసి- ఆయనకు పదవీ త్యాగం చేయవద్దని నచ్చజెప్పారని శ్రీ రామకృష్ణ స్వయంగా బెంగళూరులో చెప్పారు.

అంతేనా? శ్రీ సింగ్, శ్రీ హెగ్డే రాజీనామాను అంగీకరించ లేదు. అంచేత శ్రీ రామకృష్ణ, తాను యిప్పటికీ ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుణ్నేనని విలేఖరులకు విడమర్చి చెప్పారు. శ్రీ రామకృష్ణ హెగ్డే "రాజీనామా"అస్త్రాన్ని సంధించడంలో సిద్ధహస్తులు- కర్ణాటక "రాజ్యలక్ష్మిని" ఆయన లోగడ రెండుసార్లు తిరస్కరించారు. ఒకప్పుడు అవినీతికి ఆమడ దూరాన వుంటారని- పదవీ వ్యామోహం లేనివాడని- ప్రజల మనిషి అని వాసికెక్కిన యీయన యిప్పుడు కొందరి దృష్టిలో మాత్రమే కళంకం అంటని రాజకీయ నాయకుడు. చాలా మంది జనతాదళ్ వర్గాల వారికి శ్రీ రామకృష్ణ దొంగచాటుగా టెలిఫోన్ సంభాషణలు వినమని- గూఢచారులకు ఆదేశాలిచ్చిన దుందుడుకు మనిషి! అక్రమంగా బోగస్ కంపెనీ పేరిట నూటపది యెకరాల భూమిని "ధారాదత్తం" చేసిన ముఖ్యమంత్రి.

టెలిఫోన్ సంభాషణల "అక్రమ శ్రవణం" కేసు విషయంలో ఆయన పదవీచ్యుతుడైనా చాలదంటున్న నాయకులు- ప్రత్యర్థి పార్టీలో నేగాక సొంత పార్టీలో కూడా వున్నందువల్ల- యీసారి కూడా ఆయనకు చివరికి "పెదపాము నోట" పడక తప్పదనే చాలా మంది భావిస్తున్నారు!

శ్రీ రామకృష్ణ హెగ్డేకి రాజకీయ సన్యాసం యిప్పించాలనుకుంటున్న వర్గం- శ్రీ వి. పి. సింగ్‌కి కూడా వ్యతిరేక వర్గం కావటంతో శ్రీ రామకృష్ణ రాజకీయ జీవితం అంతా యిప్పుడు కష్టాల పాట్లంగానే మారిపోయింది. శ్రీ హెగ్డే ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుణ్ణిగా "సేవ" చేయడం మీదకన్నా- తన పేరు ప్రతిష్ఠల గురించే యిప్పుడు యెక్కువ తాపత్రయం- తపన పడుతున్నారు.

అట్టి దశలో "కులదీప్ సింగ్ కమిషన్" నివేదిక ఒకటి వచ్చి రాజకీయ చదరంగంలో శ్రీ హెగ్డేని- "త్రోసిరాజు" అనంటూ బెదిరిస్తున్నది. శ్రీ కులదీప్ సింగ్ కమిషన్ నివేదికలో తాను నిర్దోషిగా బయటపడతానన్న నమ్మకం శ్రీ రామకృష్ణకి లేదు ! మొదటి నుంచి ఆయన కుల్‌దీప్ సింగ్ మీద అనుమానాలు వ్యక్తం చేస్తూ- "పక్షపాతి" యని ప్రచారం చేస్తూనే వున్నారు. అయినప్పటికీ యిప్పుడు దాని నివేదిక మంత్రివర్గ పరిశీలక సంఘం ముందు వున్నది. దీన్నిబట్టి మనం శ్రీ హెగ్డేకి 'పార్టీ'లో గల పలుకుబడిని గురించి అటూ యిటూ కూడా అంచనా వేయవచ్చును!- శ్రీ సింగ్ నివేదిక శ్రీ హెగ్డేని "దోషి"గా నిలబెడుతుందా? లేదా? అన్న ప్రశ్నకన్నా యిప్పుడు అందర్నీ ఆకర్షిస్తున్న విషయం శ్రీ రామకృష్ణ పార్టీలోని వ్యతిరేక వర్గాల "పన్నాగాల"ను యెదుర్కొని వైకుంఠపాళి నిచ్చెనలు ఎట్లా ఎక్కుతారా? అన్నదే!- రాజీనామా వల్ల- శ్రీ "హెగ్డే" పలుకుబడికి దోహదం ఏమైనా వుంటుందా? లేదా? అన్నది- పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చనీయాంశంగా వుంటున్న దశలో "రాజకీయ నీతి" రంగంలో లోగడ మంచి పేరు సంపాదించుకున్న శ్రీ రామకృష్ణ హెగ్డే- "పాము" నోటగాక నిచ్చెన దారినే పడాలని కోరేవారి సంఖ్యయే యెక్కువ!- అయినా ఆ ప్రమాదం మాత్రం గట్టిగా వున్నది! (3-7-'90)

మంగా.. మంగా..

శ్రీమతి ఆర్. ఎస్. హైమవతి

"అమ్మగోరూ! బట్టలిడదీశాను. లెక్క సూసుకోండి." అంది రజకుల పిల్ల మంగ. అది పిల్లంటే చిన్న పిల్లేమీ కాదు. ముప్ఫైదాటిన పెళ్ళికాని అమ్మాయి!

"ఆఁ! వస్తున్నా!" అంటూ పద్దు పుస్తకం తీసుకెళ్ళాను. బట్టలు పద్దు చూశాను. ఎప్పుడూ తేడా ఉండదు. ఒక్క బట్ట కూడా బాకీ పెట్టడం గాని, చింపడం గాని చెయ్యదు.

మళ్ళీ బట్టలు వేశాను. లెక్క పెట్టి దేనికది విడదీసింది. అదలా విడదీస్తూంటే – దాని తలలో అక్కడక్కడా నెరిసిన వెంట్రుకలు కనబడ్డాయి.

హూఁ! దీనికి జుట్టు కూడా నెరిసి పోతోంది. దగ్గిర దగ్గిర ముప్ఫై ఐదు వచ్చాయి. మరి నెరవకేం చేస్తుంది? అయినా దీని పట్టు మాత్రం వదలడం లేదు.

చదువుకున్న వాళ్ళు సంపన్న వర్గాలు అగ్రవర్ణాలు వాళ్ళే తమ ఆశల్ని చంపుకుని – సంఘానికి భయపడి – తప్పని సరిగా రాజీ మార్గం పడుతున్నారు. కాని, మంగ మాత్రం తను కోరుకున్న కోరిక తీరాలని పట్టుదలగా కృషి చేస్తోంది. కాని, అది తీరుతుందని నాకు తోచడం లేదు. పిచ్చి మంగ. ఆఖరికి దీనిగతి ఏమౌతుందో? ఇలా ఆలోచిస్తున్న నేను–

"ఏటమ్మగోరూ? ఆలోసిత్తన్నారు! బేగ పద్దేయండి. పోవాల." అన్న మంగ మాటలతో వాస్తవానికి వచ్చాను.

"నీగురించే ఆలోచిస్తున్నానే! ఇంకా ఎప్పుడు పెళ్ళి చేసుకుంటావు? దగ్గిర దగ్గిర ముప్ఫై ఐదేళ్ళు వచ్చాయి. జుట్టు అక్కడక్కడా నెరుస్తోంది. మీ అమ్మ, నాన్న ముసలి వాళ్ళయ్యారు. వాళ్ళు కాస్త హరి మన్నారంటే నిన్నెవరు చూస్తారే?" అన్నాను.

"ఏటమ్మగోరూ? ఇప్పుడు మాత్తరం ఆళ్ళు సంపాయించి నాకు కూడెడతన్నా రేటండి? నేనేకదా సంపాయించి ఆళ్ళని పోసిస్తుండాను. అన్నగా డుండాడని పేరేగాని – ఆడికి ఇంటి గొడవే పట్టదాయె! ఆడుసంపాదించిన నాలుగు డబ్బులు ఆడికి తాగి తందనా లాడటాకే సాలవు. ఆడి పెళ్ళాం బిడ్డలే అడుక్కు తింటావుంటే ఇక ఆడేం అమ్మనీ అయ్యనీ సూత్తాడు? నాకు పెళ్ళి నేకపోతేనేం?అమ్మగోరూ! నదా నట్టా నేక సంపాయించిన నాలుగు డబ్బులూ తాగి తందనాలాడే దొంగ నాయాళ్ళని పెళ్ళి సేసుకునే కన్నా ఇలాగే కట్టపడి సంపాయించి అమ్మని, అయ్యని సాకుతా గడిపెయ్యడమే మంచి దమ్మగోరూ!" అంది మంగ స్థిరంగా.

అది తొందర పెయ్యడంతో బట్టలు పద్దు చూసి పంపించాను. కాని, అమె వెళ్ళినా ఆమె గురించిన ఆలోచనలు నన్ను చుట్టు ముడుతూనే ఉన్నాయి.

* * * * * *

ఇరవై ఏళ్ళ క్రితం నేను కొత్త కోడలిగా ఈ ఇంట్లో అడుగు పెట్టాను. అప్పుడు మంగకి పదమూడు, పధ్నాలుగు ఏళ్ళుంటాయి. అప్పుడే కొత్తగా యవ్వనంలో అడుగు పెడుతూన్న మంగ నల్లగా వున్నా ఎంతో అందంగా వుండేది. చక్రాల్లాంటి పెద్ద పెద్ద కళ్ళు, పొడుగాటి జడ. నవ్వితే సొట్టలు పడే బుగ్గలు. చక్కని పలువరుస. ఎంతో ముచ్చటగా వుండేది. అది కొత్త పెళ్ళి కూతురి నైన నన్నే తదేకంగా చూస్తూ వుండేది.

కొత్త కోడలి గృహప్రవేశ సమయంలో – బట్టలుతకడం, పక్క లెయ్యడం, ఇంట్లో చిన్న చిన్న పనులు చెయ్యడం కోసం – ఓ నాలుగు రోజులు దాన్ని రాత్రింబగళ్ళు ఇంట్లో వుండమన్నారు అత్తగారు వాళ్ళూ.

అది ఏప ని చేస్తున్నా దాని చూపులు మాత్రం నామీదే వుండేవి. నేను ఏదైనా అడిగితే చాలు. వెంటనే తెచ్చిచ్చేది.

తరువాత కూడా వాళ్ళమ్మ బట్టలు తెచ్చినప్పుడల్లా తనూ కూడా వచ్చి నాతో కాసేపు కబుర్లు చెప్పే గాని వెళ్ళేది కాదు.

క్రమేపీ దానికి పని ఎక్కువ అయిపోయింది. కారణం వాళ్ళమ్మ పక్షవాతం వచ్చి మంచాన పడింది. అయ్యకి వయసయిపోయి నందువల్ల – దగ్గు, ఆయాసం, నీరసంతో ఏ పనీ చెయ్యలేక ఇంట్లోనే వుంటాడు. అన్న మామకూతుర్ని చిన్నప్పుడే పెళ్ళి చేసుకుని వేరెళ్ళి పోయాడు. అతగాడు ఎనిమిది మందిని కన్నాడే గాని, వాళ్ళకి కూడు, గుడ్డ పెట్టాలన్న ఇంగితం లేకుండా సంపాదించిన నాలుగు డబ్బులూ తాగుడుకే తగలేస్తాడు. ఆ వదిన ఏదో నాలుగిళ్ళల్లో బట్టలుతికి ఆ పిల్లలకి కాసిని గంజి నీళ్ళు పోస్తుంది. ఒక్కొక్కప్పుడు ఆ డబ్బులు కూడా అతగాడు తన్ని లాక్కుంటూ వుంటాడు.

మంగకి అత్త కొడుకు వున్నాడు. మంగని వాడికిచ్చి చెయ్యమని వాళ్ళత్త చిన్నప్పటి నించీ అడుగుతోంది. కాని, మంగకి అతగాడిని చేసుకోడం ఇష్టంలేదు. కారణం – అతగాడికి చదువులేదు. మంగ అన్న లాగే అతడూ కులవృత్తితో సంపాదించిన నాలుగు డబ్బులూ తాగుడుకి తగలేస్తాడు. షోకు లెక్కువ. సినిమాలు, సిగరెట్లు లాంటి దుబారా ఖర్చు లెక్కువ.

అవన్నీ మంగకి నచ్చవు. అది ఎనిమిదవ తరగతి వరకూ చదివింది. కనీసం ఎస్. ఎస్. ఎల్. సి అయినా చదివి చిన్న ఉద్యోగమైనా చేసే వాడు కావాలని దాని ఆశ. ప్యూను ఉద్యోగమైనా చేసి భార్యా పిల్లలని బాధ్యతగా చూసుకునే వాడు కావాలని దాని కోరిక.

దాని తల్లి, తండ్రి దాన్ని అత్త కొడుక్కి ఇచ్చి చేద్దామని చూశారు. తను ఉరేసుకుని చస్తాను గాని వాణ్ణి మాత్రం పెళ్ళి చేసుకోనని పట్టు పట్టింది మంగ. ఇక చేసేది లేక ఊరుకున్నారు వాళ్ళు.

ఒక సారి ఓ పెళ్ళికొడుకు మంగని చూడ్డానికి వచ్చాడు. అతడు బి. ఎ. పాసై తాలూకాఫీసులో గుమాస్తాగా చేస్తున్నాడట. అతనికి ఇది నచ్చింది. దీనికీ అతను నచ్చాడు. కాని, అతగాడి తల్లిదండ్రులు పదివేలు కట్నం అడిగారు. అంతకట్నం వీళ్ళెక్కడ ఇవ్వగలరు? రోజూ తిండి గడవడమే కష్టంగా వుండాయె!

ఆ మాట విన్న నేను– "ఏమిటే మంగా? మీ కులంలో కూడా కట్నాలు ఉన్నాయా?" అడిగాను ఆశ్చర్యంగా.

"అదేంటమ్మగోరూ? అట్టా ఆశ్చర్య పోతుండారు? కట్నం మాలోనే ఎక్కువ ఆ మాటకొస్తే! ఎందుకంటేనండీ మీలో సదూకున్నోళ్ళు శానామంది ఉంటారు. కనుక సదూకున్నోళ్ళకి మీలో అంత యిలువ లేదు. మాలో సదూకున్నోళ్ళు శానా తక్కువ కదమ్మా! అందుకే సదూకున్నోళ్ళకి కళ్ళు

టానా-ఆంధ్రసచిత్ర వార పత్రికల సంయుక్త సాహితీ సంబరంలో రు.500/- బహుమతి పొందిన కథ

నెత్తికెక్కుతాయి. ఆడు పూను ఉద్యోగం సేసినా సరే! కలెక్టరు ఉద్యోగం సేస్తున్నట్టు పోజు కొడతాడు" అంది.

"అయితే మీలో కూడా అంతంత కట్నాలిచ్చేవాళ్ళు ఉన్నారా మరి?"

"ఎందుకు లేరండి? బోలెడు మంది బాండ్రి లెట్టుకుని, బట్టల కొట్టు లెట్టుకొని సంపాయిత్తా ఉండారు. కొందరు సదూకుని ఉద్యోగాలు సేత్తా వుండారు. అలాంటోళ్ళంతా ఇలాంటోళ్ళకి ఎంత కట్న మడిగినా ఇత్తా వుంటే నాలాంటోళ్ళని ఎలా సేసుకుంటారు సెప్పండి" అంది మంగ.

అది చెప్పిందీ నిజమే! డబ్బున్న వాళ్ళు ప్రతీకులంలోనూ పోటీలుపడి కట్నాలు ఇస్తూ వుండేసరికి అసలీకట్నాలిలా పెరిగి పోతున్నాయి.

"అయితే మరి నీకు డబ్బు లేదు. కట్నం ఇస్తేగాని చదువుకున్నవాడు రాడు. చదువుకుని ఉద్యోగం చేసేవాడినేగాని నువ్వు చేసుకోవు. మరి ఈ సమస్య తీరేదెలా? నీ పెళ్ళి అయ్యేదెలా?" అన్నాను.

"మీరు యారి కూడా సెప్పనంటే సెప్తా నమ్మగోరూ!" అంది సిగ్గుపడుతూ-

"ఏంటి? ఎవరినైనా ప్రేమించావా?" అడిగాను.

"ఛీ! పోదు. ఆ ప్రేమ, దోమ నాకు తెల్దండి."

"మరి ఏమిటీ అంత రహస్యం?"

"ఏం లేదండి! మొన్న సూసుకెళ్ళి సతను— ఆడేనండి గోపాలం. ఆడు తాలూకాఫీసులో పన్జేత్తున్నాడు కదండీ! ఆడు సానా మంచోడండి. ఆడు నన్ను తప్పకుండా సేసుకుంటా నన్నాడండి. కాని, ఆళ్ళ అయ్యే కట్నం కావాలంటూ వుండాడు. ఆడి మాట కాదన్లేకండా వుండాడండి ఈడు. ఆడికి ఒక్క సెడు అలవాటు కూడా నేదంటండి. తెలుసుకున్నోళ్ళు సెప్పారు. సేసుకుంటే అసుంటాడినే సేసుకోవాలండి. అందుకే ఈ మద్దె— మనింటి బట్టలు, రావుడమ్మగోరి బట్టలు, ఈరయ్యగారి బట్టలు కాకుండా ఏరే కాలేజి ఆస్టల్లోళ్ళ బట్టలు కూడా ఉతుకుతున్నానండి. మొత్తం నెలకి సోడా, సబ్బు పొడి, బొగ్గులు, నీలిమందు కరుసులు పోగా ఎనిమిది వందలు మిగులుతున్నాయండి. అందులో ఇంటికి, అమ్మకి, అయ్యకి మందులకి పోగా మిగిలింది నెలకి బాంకిలో ఏత్తున్నానండి. ఇప్పటికి ఐదు వేలు దాకా పోగయ్యిందండి! మరో పదివేలు పోగయితేనండి ఉద్యోగం సేసే బోడు వత్తాడండి" అంది మంగ. దాని దృష్టి ఆ గోపాలం మీదే వుందని గ్రహించాను.

దాని పట్టుదలకి, ఓర్పుకి, కృషికి ఆశ్చర్యపోయాను. ఈమధ్య చాలామంది వాషింగ్ మెషను కొనేసుకుంటున్నారు. ఇళ్ళల్లో పని మనుషులచేత ఉతికించుకుంటున్నారు. ఇస్త్రీకి కూడా కొందరు ఇస్తారు. కొందరు వాళ్ళే చేసుకుంటారు. అందువల్ల మంగలాంటి వాళ్ళకి పని దొరకడం లేదు.

ఈ మధ్య మంగ ఇంకా ఎక్కువ డబ్బు సంపాదించాలనే పట్టుదలతో ఒక చిన్న స్కూలు పని కూడా ఒప్పుకుంది.

మంగ తెల్లవారు ఝామునే నాలుగు గంటలకల్లా



వాళ్ల వాళ్లతో చెరువు గట్టుకి వెళ్ళి బట్టలుతుకుతుంది. అవన్నీ ఉతికి అరేశాక ఇంటికి వచ్చి కాస్త చద్దన్నమో, గంజో కడుపులో వేసుకుని హాస్టలు కెళ్తుంది. అక్కడ బట్టలు తీసుకుని ఇంటికి వచ్చి ఉడకేసి తీసుకెళ్ళి చెరువు గట్టున ఉతికి ఆరేస్తుంది. తొమ్మిది గంటలకల్లా సరిగ్గా స్కూలుకి వెళ్ళి స్కూలంతా ఊడిచి అన్ని డ్రమ్ముల్లోనూ నీళ్ళు తోడి పోసి వస్తుంది. అప్పుడు ఇంట్లో కాస్త అన్నం వండి అమ్మకి, అయ్యకి పెట్టి తాను తింటుంది.

ఆరిన బట్టలన్నీ తెచ్చి మెల్లిగా మడతలు పెట్టి ఇస్త్రీ చేసి ఎవరిళ్లవి వాళ్లకి, హాస్టలుకి సాయంకాలం లోపల వప్పచెప్తుంది. మధ్యలో బైటవాళ్ళెవరైనా అడిగితే బట్టలు ఇస్త్రీ చేసి ఇస్తూంటుంది.

ఇంట్లో ముసలి తల్లి దండ్రుల పని చూసుకుంటూ బైట ఇన్ని పన్లు చేసి సంపాదించి డబ్బు నిలవ చేసుకుంటున్న మంగని చూస్తే నాకు ఆశ్చర్యం వేస్తుంది. దాని లక్ష్యసాధన కోసం అది చేసే కృషి చూస్తుంటే జోహారు లర్పించాలని పిస్తుంది. దాని ఓర్పుకి, సత్ప్రవర్తనని అభినందించాలనిపిస్తుంది.

ఓరోజు అడిగాను. "ఏం? మంగా ఇప్పటికి ఎంత పోగయిండి? పదివేలు పోగయిందా?" అని.

"ఆఁ! పోగయిందమ్మగోరూ!"

"మరి పెళ్ళెప్పుడు?" అడిగాను.

"ఆ గోపాలం ఎక్కడున్నాడో? ఎలా ఉన్నాడో తెల్దమ్మగోరూ!"

"పోనీ మరో చదువుకున్నవాడిని చేసుకోవచ్చుగా!" అన్నాను.

"సేసుకోవచ్చునుకోండి. అయినా నా ఈడు మొగోళ్ళకి పెళ్లిళ్ళు అయిపోయినాయంటండి! మరో ఒకరిద్దరు సదుకున్నోళ్ళు ఉంటారు. ఆళ్లకి ఇప్పుడు రేటు ఇంకా పెరిగినాదంటండి. పదివేలు

మంగా! మంగా!



సాలదంట. ఇప్పుడు కూలి పని సేసుకునేటోడికే ఐదు వేలు. పదివేలు అడుగుతున్నారంట" అంది నీరసంగా.

హతవిధీ! దీని శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరేనా? అనుకున్నాను.

* * * * *

"అమ్మగోరూ! అమ్మగోరూ!" అంటూ ఉషారుగా కేకలు పెట్టింది ఒకరోజు మంగ ఉదయం వేళ.

వంట పనిలో మునిగి వున్న నేను "ఏమయిందే? అలా కేకలు పెడతావు. ఇప్పుడేగా వచ్చావు. బట్టలు తీస్తూ వుండు. అంతట్లోకే అంత తొందరేమిటి?" అంటూ వంటింట్లోంచే అరిచాను.

"లేదమ్మగోరూ! తొరగా రండి. మీకో మంచి సుభవార్త సెప్పాల."

"అబ్బో! ఏమిటేవ్ అది?" అంటూ వంటింట్లో స్టౌ సిమ్‌లో పెట్టి వచ్చాను.

మంగ సిగ్గుపడుతూ మెల్లిగా చెప్పడం ప్రారంభించింది.

"ఆడు ఒచ్చినాదండి."

"ఎవడే?"

"ఆడేనండి! తాలూకాపీసులో గుమాస్తాగా సేస్తున్న గోపాలం అనేటోడు."

"ఆఁ! వచ్చి? ఏమన్నాడేమిటి? పదివేలు పోగయిందా? అన్నాడా? లేకపోతే మరో పదివేలు పోగుచెయ్యమన్నాడా?"

"ఛ! ఏటమ్మగోరూ? మీరు. ఆడు అలాంటోడు కాదండి. ఆడు నాకోసమే ఇన్నాళ్ళూ పెళ్లి సేసుకోకండా ఆగిపోనాడంటండి. ఆళ్లమ్మ ఆళ్ళు ఎందరో కట్నం ఇచ్చేటోళ్లని తెచ్చి సూపినారంటండి. అయినా ససేమిరా! అన్నాడంటండి. సివరికి ఆళ్లమ్మ కొడుకు పెళ్లి సూడకుండానే సచ్చి పోనాదంటండి. ఆళ్లయ్యేమో ఈడితో 'యార్నో ఒకర్ని నీకు నచ్చినదాన్ని సేసుకోరా! పో!' అన్నాడంటండి. ఈడు ఎంటనే ఈడకి లగెత్తుకొచ్చిండు. అమ్మతోనూ, అయ్యతోను నిన్న మాటాడాడండి. ఆళ్లయ్యతో పాటు మా అమ్మనీ, అయ్యనీ కూడా సూత్తానన్నాడండి. రేపు శుక్రవారం శివాలయంకాడ మా పెళ్లండి. మీరు తప్పకండా రావాలండి." అంది ఆనందంతో గుక్క తిప్పుకోకుండా మంగ.

నా మనసు తృప్తిగా నిట్టూర్చింది. దానికేదైనా మంచి ప్రెజంట్ ఇవ్వాలి. దాని పెళ్ళి కుదిరి పెళ్ళి చేసుకుంటున్నందుకు ఆనందంగా వున్నా- అలాంటి మనిషి నాకు తిరిగి దొరకదని అది వెళ్ళి పోతున్నందుకు ఓ పక్క బాధగా వుంది. చిరకాల నేస్తం దూరమౌతున్నందుకు మనసు మూలిగింది. నాకు తెలియకుండానే నా కనుకొలకుల్లో నీళ్ళు నిలిచాయి.

"అదేంటమ్మగోరూ! నాకు పెళ్ళవుతున్నాదంటే ఏడుత్తున్నారు? మీ కిట్టం నేదా?" అంది బిక్కమొహం పెట్టి.

"ఛ! అదేం లేదే! నీవు దూరంగా వెళ్ళిపోతావంటే ఎందుకో బాధగా వుంది. అంతే! అయినా నువ్వు స్థిరచిత్తంతో ఇన్నాళ్ళూ నీ లక్ష్య సాధనకి కృషి చేశావు. ఓపిగ్గా ఎదురు చూశావు. ఈనాటికి నీ ఆశ ఫలించింది. నీ కోరిక నెరవేరింది. ఇంతకన్నా నాకు సంతోషం ఏముంటుందే? తప్పకుండా నీ పెళ్ళికి వస్తాను.

నిజంగా నువ్వు అదృష్టవంతురాలివి మంగా! నీ కష్టం, ఓర్పు, మంచితనం అన్నీ కలిసి నీకు మంచి ఫలితాన్నిచ్చాయి. నీ ధ్యేయాన్ని నెరవేర్చుకో గలిగావు. నా ఆశీస్సులు నీ కెప్పుడూ వుంటాయి." అన్నాను మనస్ఫూర్తిగా అభినందిస్తూ-

మంగ కనుకొలుకుల్లో కూడా నీళ్ళు తిరిగాయి. దాని కళ్లల్లో నీళ్ళు తిరగగా నేను ఏనాడూ చూడలేదు. ధైర్యానికి మారు పేరే మంగ. అటువంటి మంగ కళ్లల్లో కూడా నీళ్ళు తిరగడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. అవి ముమ్మాటికీ ఆనందబాష్పాలే అని నిశ్చయించాను.


శ్రీమతి ఆర్.ఎస్. హైమవతి



శ్రీమతి ఆర్.ఎస్. హైమవతి "మంగా! మంగా!" కథానిక రచయిత్రి. పూర్తి పేరు రెట్టిగంటి సీతాహైమవతి. నలభై సంవత్సరాల క్రితం పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం తాలూకా భీమలాపురం గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు దీదువాను వెంకట నరసింహారావు, దీదువాను కామేశ్వరమ్మ గార్లు. పి.యు.సి. వరకూ నరసాపురంలో చదివి, వివాహానంతరం ప్రైవేటుగా చదివి బి.ఏ. డిగ్రీ పొందారు. రచయిత్రి తనను తాను పరిచయం చేసుకుంటూ-

"వివిధ పత్రికల వారు నిర్వహించిన వ్యాసరచన, మినీకథల, అనుబంధ నవలల పోటీలలో బహుమతులు లభించాయి. ఇప్పుడీ కథకు బహుమతినిచ్చి ప్రోత్సహిస్తున్న టానా-ఆంధ్రసచిత్ర వారపత్రికవారికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

వివిధ పత్రికలలోను, రేడియోలోను వెలుగు చూసిన కథలు పాతిక దాటాయి. మూడు నాటికలు మద్రాసు కేంద్రం నించి ప్రసారమయ్యాయి. పది వ్యాసాలు, బాలసాహిత్యంలో కథలు, గేయాలు, మినీ కథలు అన్నీ కలిపి ఏభైకి పైనే వెలుగు చూశాయి." అంటున్నారు.



నొప్పి, బాధ వచ్చినప్పుడు ఉపశమనానికి మీరు ఎవరి దగ్గరికి వెళ్తారు?

అమృతాంజన్. సుమారు నూరు సంవత్సరాలుగా అమృతాంజన్ మీ తలనొప్పులకు, వెన్ను నొప్పులకు, బెణుకులకు, ఇతర శారీరక బాధలకు ఉపశమనం కలగచేస్తోంది. విశ్వసించిన, ఉపశమనం కలగచేసే అమృతాంజన్ — మీ జీవిత కాలమంతా మీ వెంటవుండే సహాయకారి.





అమృతాంజన్

పెయిన్‌బామ్

అమృతాంజన్ లిమిటెడ్

O&M 1782 TG

భలే పెళ్ళిళ్ళు!!

మనదేశంలోని కొన్ని రకాల ఆదిమ జాతి, కొండజాతులవారి వివాహ పద్ధతులు భలే విచిత్రంగా వుంటాయి. ఇక్కడ కొన్ని వివాహ పద్ధతుల గూర్చి తెలుసుకుందాం.

బోండా పోర్జా అనే కొండజాతివాళ్ళు పురాతన పద్ధతిలో తమ జీవిత భాగస్వామిని ఎన్నుకొంటారు. ఈ జాతిలో పెళ్ళికావలసిన యువతులు వసంతఋతువులో ముందుగా నేలలో త్రవ్విన గొయ్యి చుట్టూ గుంపుగావచ్చి చేరతారు. అపుడు పెళ్ళికాని యువకుడు వారిలో వొకరిని పెళ్ళి చేసుకుంటానని చెప్తాడు. ఒకవేళ ఆ అమ్మాయి తిరస్కరిస్తే ఇంకో అమ్మాయి నడుగుతాడు.

ఆదిమజాతిలోని ఒక తెగ వారిలో అబ్బాయి, అమ్మాయి కలసి అడవికి వెళ్తారు. అక్కడ కట్టెలతో నిప్పు అంటించి, కాలేకట్టెను తీసుకుని అమ్మాయి అబ్బాయి వీపుకు అంటిస్తుంది. అతడు బాధను తాళలేక అరిస్తే పెళ్ళి చేసుకోదు ఆ యువతి. ఆ బాధను సహించి మెదలకుండా వుంటే వారికి వివాహమవుతుంది.

ఇంకోరకం పద్ధతి ఏమంటే యువకుడు తమకునచ్చిన అమ్మాయిని-ఆ అమ్మాయి యింటి నుండి అక్రమంగా తీసుకుని అడవి లోకి పారిపోతాడు. కానీ వారిని వెతకటానికి బయలుదేరిన బృందానికి కనబడకుండా చెట్ల చాటున, పుట్ల చాటున దాక్కోవాలి. అలా దాక్కో గలిగితే ఆమెను పెళ్ళి చేసుకో వచ్చు.


ఇంకొక విధానం 'బంధం'. ఈ పద్ధతి 'మురియార్స్' అనే తెగలో అమలులో వుంది. పెళ్ళి నిశ్చయమవగానే ఆ జంట గ్రామం నుండి మాయమై ఏ గృహం లోనో కొద్దిరోజులు గడపాలి. అప్పుడువారు తాము కలిసి జీవితం గడపగలమని అనుకుంటే ఆ యువకుడు ఆ యువతికి ఒకగాజు, బట్ట, కొయ్యదువ్వెన ఇస్తాడు. ఇంక వారి పెళ్ళి అయినట్లే.

కోండ్‌జాతి వాళ్ళలో, పెళ్ళి కూతురి తరఫున ఊరేగింపుగా వచ్చిన ప్రజలు గ్రామ శివార్లలో పెళ్ళికొడుకును కలుస్తారు. వారు కర్రలు చేతబట్టుకు వస్తారు. పెళ్ళికూతురి తరఫు వచ్చిన స్త్రీలు పెళ్ళికొడుకు వెంట ఊరేగింపుగా వచ్చిన జనాన్ని కర్రలతో, రాళ్ళతో కొడుతూ వస్తారు. గ్రామం సమీపించేంత వరకు యీ తంతు. అపుడు కొట్లాట ఆపేసామని ప్రకటిస్తారు. పెళ్ళికొడుకు మామ పెళ్ళికూతురిని ఎత్తుకుని పెళ్ళి కొడుకు ఇంటికి తీసుకురావాలి. అపుడు వారికి వివాహం అవుతుంది.

లేవదీసుకుపో!

కొండజాతి ప్రజలలో ఎత్తుకు పోయి పెళ్ళి చేసుకోవటం అనే పద్ధతి ఎక్కువ అమలులో వుంది. నాగపూర్ దగ్గరి అడవులలోని ఆదిమజాతి వారిలో పెళ్ళి కుదిరిన వెంటనే పెళ్ళికూతురు అడవి లోకి వెళ్ళిపోతుంది. పెళ్ళికుమారుడు ఆమెను వెతికి పట్టుకోవటంతో వారి పెళ్ళి అయినట్లే. గోండ్లజాతిలో స్త్రీ, పురుషులు వేరువేరుగా పొలాల్లో పని చేస్తారు. గోండ్లజాతి యువకుడు ఎవరినైనా అమ్మాయిని యిష్టపడితే తన స్నేహితుల బృందంతో ఆ అమ్మాయి వెంట పడతాడు. అతడు ఆమె చేయి పట్టుకునే వరకు అతని స్నేహితులు ఏమి సహాయం చేయరు. అయితే ఆమె గ్రామ శివార్లలోకి ప్రవేశించేలోపలే అతడు ఆమె చేయి పట్టుకో గలగాలి. ఒకవేళ ఆ అమ్మాయి కూడ అతనంటే యిష్టపడు తున్నదనుకోండి. ఆమే అతనికి త్వరగా దొరికి పోతుంది. ఆమె చేయి అతడు పట్టుకోవటంతో వారి పెళ్ళి అయి నట్లే.

'గనుగం' జాతిలోని కొండ్ల తెగలో వివాహం విచిత్రంగా వుంటుంది. వివాహ విందు సమయంలో పెళ్ళికూతురి మామ పెళ్ళి కుమార్తెను, పెళ్ళికొడుకు మామ పెళ్ళికుమారుడును భుజాలమీద ఎక్కించుకుని తీసుకువచ్చి ఒకరి కొకరు మార్చుకుంటారు. పెళ్ళికుమారుడి మామ పెళ్ళికూతురిని తీసుకుని పారిపోతాడు. అపుడు పెళ్ళికుమారుడి తరఫువారు, పెళ్ళికుమార్తె తరఫు వాళ్ళు పోట్లాడుకున్నట్లు నటిస్తారు. కాని పెళ్ళికుమారుడి తరఫువాళ్ళే తప్పక గెలుస్తారు. (గెలవాలి). దానితో వారికి పెళ్ళి అయినట్లే. (జె. శాంతి)





సీరియల్

సూపర్ హీరో



మన్నెం శారద

సరిగ్గా సాయంత్రం అయిదు గంటలకి నిఖిలేశ్వరి కారులో కొడుకుని నిర్బంధించిన జైలు ఆవరణలోకి ప్రవేశించింది. ఆ వాతావరణం చూడటం ఆమె కదే మొదటిసారి.

జైలు వార్డెన్ దగ్గరకెళ్లి ఆమె అతన్ని విష్‌చేసి తన కొడుకుని చూడటానికి అనుమతించిన పత్రాన్ని ఆయనకి చూపించింది. ఆయన ఆమెని కూర్చోబెట్టి "మాకూ వచ్చింది. ఇప్పుడే మీ అబ్బాయిని పిలిపిస్తాము" అని చెప్పేడు.

నిఖిలేశ్వరి మొహాన పట్టిన చెమటని తుడుచుకొంటూ కూర్చుంది. కాస్సేపటిలో తన కొడుకు తన ఎదుటకి వస్తాడు. అతన్ని చూసి తను దుఃఖాన్ని ఆపుకోగలదా! తను బరస్టయి ఏడిస్తే అతను యింకా డీలాపడిపోతాడేమో! చుట్టూ మనుషులుకూడ తమకదేకావాలని ఆనందిస్తారేమో! అసలింతకీ విజయ్‌ని ఈ జైల్లో ఎలా ట్రీట్‌చేస్తున్నారో - కొడుతున్నారేమో తెలీదు. పేపర్లు కొన్ని అతన్ని మాన్‌హేండిల్ చేస్తున్నారని, గుండుసూదులు గోళ్లలో గుచ్చి బాధిస్తున్నారని - ఏమేమో రాస్తున్నాయి. నిఖిలేశ్వరి ఆందోళనగా ఆలోచిస్తూ కూర్చుండగా ఎస్.ఐ. జేమ్స్ వచ్చేడక్కడికి. అతను భృకుటి ముడిచి వంకరగా నిఖిలేశ్వరిని గమనిస్తూ "వాణ్ణి యిక్కడకి పిలవడానికి పర్మిషనివ్వలేదు కమీషనర్‌గారు. ఈవిణ్ణే సెల్ దగ్గరకెళ్లి చూడమనండి" అన్నాడు ఈసడింపుగా.

జైలు వార్డెన్ నిఖిలేశ్వరి వైపు చూసి "సారీ మేడమ్! అతన్ని బయటకి తీసుకురావడానికి పర్మిషన్ లేదు. మీరు మీ అబ్బాయిని చూడదలుచుకుంటే సెల్ దగ్గరకి వెళ్లండి" అన్నాడు.

నిఖిలేశ్వరి లేచి నిలబడింది.

"రా!" అన్నాడు జేమ్స్ మోటుగా.

నిఖిలేశ్వరి అతన్ని గమనిస్తూ అతని వెంట నడిచింది.

గుండె ఎందుకో దడదడలాడుతోంది.

(గతసంచిక తరువాయి)

తను చదువుకొంది. రూల్స్ తెలుసు. కాని వాటికి విరుద్ధంగా జైల్లో తన కొడుకు పట్ల చూపుతోన్న కక్షసాధింపు ధోరణి చూసి కూడా తను అసహాయురాలై పోతున్నది. ఇక సామాన్య నిరక్షరాస్యులకి ఈ దేశంలో న్యాయం జరుగుతుందా! అన్యాయాన్ని ఎదిరించి అడిగే హక్కుందా?

జేమ్స్ జనరల్ సెల్స్ దాటి వెళ్తున్నాడు. ప్రతిసెల్‌లోంచి నేరస్థులు తొంగి తొంగి చూస్తున్నారు. ఏ సెల్‌లో తనకొడుకుని బంధించేరో ఎలా చూడాల్సి వస్తుందోనని గుండె చిక్కబట్టుకొని ఆమె అడుగులు ముందుకేస్తోంది.

"ఎక్కడ పెట్టేరు వాణ్ణి?" అనడిగింది హీనస్వరంతో.

"చాలా ఘనకార్యం చేసిన పెద్దమనిషి కదా! స్పెషల్ రూమ్‌లో మర్యాదగా వుంచేం. చూస్తావుగా, పద!" అన్నాడతను.

"మీదే వూరు?" అనడిగింది నిఖిలేశ్వరి.

"ఎందుకట?" వెటకారంగా అడిగేడు జేమ్స్.

"నాకు ఆంధ్రలో తెలియని జిల్లాలు చాల తక్కువ. ఆప్యాయతకి మర్యాదకి పెట్టిన పేరుంది ఆంధ్రులకి. ఆంధ్రలో ఏ ఇంటికి వెళ్లిన మాటలు రాని పెంపుడు కుక్కలు కూడా తోకలూపి మన్నన ప్రకటిస్తాయి. ఈ స్టేట్‌లో నాకు తెలియని ఏ ఊరో మీదని తెలుసుకుందామని!" అంది నిఖిలేశ్వరి.

జేమ్స్ నిఖిలేశ్వరి మాటలోని శ్లేష అర్థమయి కడుపుమండినట్లయింది.

"ఆడాళ్ల గుడ్డలిప్పి సినిమాలుతీసే నీ కొడుక్కి- వాడికి కొత్తగా సినిమాల్లో కొచ్చిన పిల్లల్ని అప్పగించే......"

"మిస్టర్ ఇన్స్‌పెక్టర్! అధికారముందని నోటికొచ్చినట్లు మాట్లాడకండి. నా కొడుకు మీద కొన్ని నేరాలు మోపబడి వుండవచ్చు. కాని వాడు క్రిమినల్ అని నిరూపించబడలేదు. అంతవరకూ వాడి గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడే అధికారం మీకు గాని- మరెవరికి గాని లేదు" అంది.

జేమ్స్ కోపాన్ని దిగమింగుకొని ముందుకి నడిచేడు.

చీకటి క్రీనీడల్లోంచి రేపోమాపో ఉరితీసే వారిని పెట్టే క్లోజ్‌డ్ సెల్స్‌లో నిర్బంధింపబడివున్న కొడుకుని చూసి మొదట నిర్ఘాంతపోయిందామె.

చుట్టూ వలయాకారంలో వున్న ఆ సెల్స్‌లోని నేరస్థులకి అక్కడ ఉరితీయబడటం స్పష్టంగా కన్పించేట్లు కట్టేరు వాటిని. అంతా నాల్గు చదరపు మీటర్లు కూడా లేని ఆ సెల్‌లో విజయేంద్రతో పాటు మరో ముగ్గురు ఖైదీలున్నారు. వారు ముగ్గురూ పిచ్చి వాళ్లు కావడం ఇంకా విశేషం.

తల్లిని చూడగానే విజయేంద్ర కళ్లలో కాంతి మెరిసింది.

ఇంత వరకూ సాగిన కథ 18: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిఖిలేశ్వరి తన కొడుకు విజయేంద్రకు చిత్రసీమలో వస్తున్న పేరుప్రఖ్యాతులకు ఆనందిస్తుంటుంది. సుధీర్ మాటలు నమ్మి హోటల్‌కు వెళ్లిన దమయంతిని వ్యభిచార నేరం క్రింద అరెస్టు చేయటంతో అవమానాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకుంటుంది. అమ్మాయిల్ని రేప్ చేసి బ్లూ ఫిల్ములు తీస్తున్నాడన్న నేరంపై విజయేంద్రను పోలీసులు అరెస్టు చేస్తారు. దమయంతి యింట్లో నిఖిలేశ్వరికి దొరికిన ఉత్తరం గురించి ఆరాతీయవలసిందిగా హోం మంత్రి రాయుడు పోలీసు కమీషనర్ గాంధీని ఆదేశిస్తాడు.



మాసినగడ్డం, పీక్కుపోయిన మొహంతో వున్న కొడుకుని చూడగానే ఆమె హృదయంలో కన్నీటి కెరటం ఎగయడానికి ప్రయత్నించింది. అంతే! ఆమె మనసుని గట్టిగా నొక్కేసి చిరునవ్వు కొనితెచ్చుకొని "ఈ జైలు వాతావరణం మీరు సినిమాల్లో తీసినట్లు లేదుకదూ!" నిజానికి ప్రతిమనిషి ఒకసారి జైలు కొస్తే నిజంగామనిషిలా బ్రతగ్గలరేమో!" అంది.

విజయేంద్ర తల్లివైపు నిర్ఘాంతపోయి చూశాడు.

"అమ్మా!" అన్నాడు ఆర్తిగా.

నిజానికి కటకటాల వెనుక వున్న కొడుకుని చూస్తే ఆమె మనసు నలిగిపోతోంది. దుఃఖాన్ని ఆపడం అసాధ్యమైపోతోంది.

అయినా బయట పడదలచుకోలేదామె.

"ఇది చూశావా విజయ్! నాకు అవుటాఫ్ సీనియారిటీ ప్రమోషన్ 'ఇచ్చింది ప్రభుత్వం. ఆ సంతోషం నీతో పంచుకోవాలని వచ్చేను!" ఆమె క్రీగంట ఆ సెల్‌లోపునే మలమూత్రాలు విసర్జిస్తున్న మరో ఖైదీని గమనిస్తూ చెప్పింది.

విజయేంద్ర శుష్కంగా నవ్వుతూ "కంగ్రాచ్యులేషన్ అమ్మా!" అన్నాడు.

"ఇక్కడేం పెడుతున్నారు కొద్దిగా లావయినట్లున్నావు!" అంది.

సెల్ అంతా చెదురు మదురుగా పడి వున్న చపాతీ ముక్కలు ఏరుకొని తింటున్నారు మిగతా ఖైదీలు ముగ్గురూ.

బదులుగా విజేయేంద్ర కళ్లలో నీరు మెరిసింది.

"ఒక చపాతీ ఇస్తారు. కాని వీళ్ల తిననివ్వరు. ఒకడు ముక్కలు చేసేస్తాడు. మరొకడు ఊస్తాడు. పడుకోనివ్వరు. నిలబడనివ్వరు. వాళ్ళు మతిస్థిరంలేని వాళ్ల. వాళ్లనేం అనలేం కదా!" అన్నాడు.

ఆ మాటలకి ఆమె గుండె కోసినట్లయింది.

"పోనీలే విజయ్! నిన్ను చిన్నప్పటి నుండి ఎంతో మంచి ఆహారం ఇచ్చి పెంచేను. ఎందుకో తెలుసా! ఇలాంటి నికృష్టమైన స్థితి వచ్చినప్పుడు ఆ బలమే నిన్ను ఆదుకోవాలని. నాలుగ్రోజులు తిండిలేకపోతే నిలవలేని స్థితికాదుగా నీది!" అంది.

విజయేంద్ర తల పంకించేడు.

"ఏ స్థితి ఎప్పుడెందుకొస్తుందో తెలీదు. నిన్ను చూస్తుంటే పోలీసులు నీమీద చెయ్యి వెయ్యలేదని తెలుస్తోంది. నువ్వు చేసిన నేరమేమిటో నిర్ధారణ కాకుండానే నిన్ను ముందే ఇంత కఠినంగా శిక్షిస్తున్నారంటే ముందు ముందు నీ జీవితంలో ఎదురులేని విజయాలున్నాయని నా మనసు చెబుతోంది. పోతే చిన్నప్పటి నుండి నువ్వు ఒంటరిగానే పెరిగేవు

సూపర్ హీరో

అదే నీకిప్పుడు తోడు" అంది నిఖిలేశ్వరి.

"పద ఇక టైమయ్యింది!" అన్నాడు జేమ్స్ అసహనంగా.

"వస్తాను. నేను దేవుణ్ణి నమ్ముతానని నీకు తెలుసు. నువ్వు తప్పు చేసి వుంటే ఈ శిక్షకి నువ్వు అర్హుడివే! లేనిపక్షంలో ఈ అన్యాయానికి కారకులైన వాళ్లని భగవంతుడే నాటికీ క్షమించడు" అంటూ ఆమె సర్రున వెనుతిరిగింది.

తల్లి వెళ్తోన్న అడుగుల సవ్వడి విన్పించినంతవరకు విని బాధ గా ఇనుప చువ్వలకి తలానించి కళ్లు మూసుకున్నాడు విజయేంద్ర. మూసిన కనురెప్పల కొసల్లో కరిగిన హృదయం మంచుబిందువులా నిలిచింది.

"హాయ్ బ్రదర్! ఏంటి సినిమా ఫోజిస్తున్నావు!" అన్నాడొక ఖైది విజయేంద్రని కుదుపుతూ.

"నువ్వు సినిమా హీరో వంటగా! ఒక పాట పాడు గురూ!"

వాళ్లు అర్థమెరుగని చేష్టలతో ఎగురుతూ నవ్వుతుంటే నిస్త్రాణగా చూస్తూ క్రింద కూర్చున్నాడు విజయ్.

* * * * * *

"అమ్మా! భోజనానికి రండి!" వంటమనిషి పిలుపుకి నిఖిలేశ్వరి కళ్లుతెరచి చూసింది.

"ఏం చేసేరు?"

వంటతను ఆమెవైపు ఆశ్చర్యంగా చూసి "ఎప్పుడూచేసే వంటే తల్లీ! పచ్చడి, కూర, సాంబారూ....."

"అవేం వద్దండి. ఒక్క చపాతి! అదీ కూరలేకుండా!"

వంటతను ఆమెవైపు ఆశ్చర్యంగా చూశాడు.

"అవునండీ రేపటినుండి నా భోజనం అదే! ఈపూటకి మజ్జిగివ్వండి చాలు!" అంది క్రింద కూర్చోని.

"అదేంటమ్మా క్రింద కూర్చున్నారు!" అన్నాడు వంటవాడు నొచ్చుకుంటున్నట్లుగా.

నిఖిలేశ్వరి నిర్లిప్తంగా నవ్వింది.


"మన కాళ్లు ఎప్పుడూ ఈ నేల నంటి పెట్టుకొనే నడుస్తాయి. ఈ నేలమీద ఆధార పడే మనం తిండి తింటున్నాం. మనం కట్టే ఆకాశ హార్మ్యాలకి పునాదులు ఈ నేలక్రిందే వుంటాయి. క్రింద కూర్చుంటే తప్పేమిటి?" అంది.

వంటతను అర్థంకానట్లు చూసి ఆమెకు మజ్జిగ యిచ్చి వెళ్లేడు.

ఆమె గ్లాసందుకొని తాగబోయి ఆగింది.

అక్కడ తన కొడుకు, గారాలపట్టి యిరుకుజైల్లో, మురికి వాసనలో, తిండిలేకుండా





తారాపథానికి నిచ్చెనలు...

మహానటుడు

తారలు ఆకాశంలో తళుక్కు మంటాయి. తెల్లారగానే మాయ మవుతాయి. అయితే వాటి పని అయిపోయిందనుకుంటే పొర పాటే! మర్నాడు రాత్రి మళ్ళీ ప్రకాశిస్తాయి. మహానటుడు నికొల్సన్ జీవితం కూడా అలాగే వుంది.

అయితే జాక్ నికొల్సన్‌ని తార అనేకన్నా సూర్యుడు అనడం సబబుగా వుంటుంది. 'ఈజీరైడర్' చిత్రంలో నటునిగా జనం నికొల్సన్‌ని గుర్తించారు. నటనా సామర్థ్యంతో పాటు వ్యక్తిగా కూడా గొప్ప తెలివితేటలుగల వాడిగా పేరు తెచ్చుకున్నాడాయన.

మహానటుడు మార్లెన్ బ్రాండో లాగానే నికొల్సన్ ఒక్కమాట మాట్లాడేముందు చాలాసేపు ఆలోచిస్తాడు. సినిమాల్లో నటునిగా గుర్తింపు పొందడానికి నికొల్సన్ చాలాకాలం స్ట్రగులయ్యాడు. అనేక సంవత్సరాల కృషి అనంతరం 'ఈజీ రైడర్' చిత్రంలో పైకి వచ్చాడు. ఆ తర్వాత అనేక చిత్రాల్లో నటించాడు, నిర్మించాడు, స్క్రిప్ట్ వ్రాశాడు.

ఒకచిత్రం పూర్తి అయ్యాకనే మరో చిత్రంలో నటిస్తాడు నికొల్సన్. "నేను నటించిన గోయింగ్‌సౌత్, ది షైనింగ్, రెడ్స్, ది బోర్డర్స్.ది పోస్ట్‌మాన్, ఆల్వేస్‌రింగ్స్ ట్వైస్- ఇలా అన్ని చిత్రాలు ఒక దాని తర్వాత మరొకటి చేశాను. ఏక కాలంలో రెండు చిత్రాలు ఎప్పుడూ చెయ్యలేదు" అన్నారు. చాలా అలసిపోయినట్లయినప్పుడు నికొల్సన్ సినిమాల్లో నటించడు. కొంతకాలం

తల్లడిల్లిపోతుంటే, తనీ మజ్జిగమాత్రం ఎలా తాగగలదు.

తను యిందాక చూసిన దృశ్యాలు రాళ్లలా కళ్లలో తిరుగుతున్నాయి. అప్పుడు తన్నుకొచ్చింది గుండెల్లో నొక్కిపెట్టిన దుఃఖం. ఆమె మజ్జిగ వాష్‌బేసిన్‌లో పోసి కాళ్ల కడుక్కొని పూజామందిరంలోకి ప్రవేశించింది.

ఆమె దైవాన్ని నమ్ముతుంది. మనల్ని శాసించే మహత్తరశక్తే దైవమని భావిస్తుంది. మతానికి సంబంధించిన గ్రంథాలన్నీ చదువుతుంది. అది ఏ మతమైనా సరే! మనిషిని మనిషిలా బ్రతికించే మంచిని చెప్పేదే మతమని ఆమె నమ్మకం.

మొదటిసారిగా ఆ గదిలో ఆమెకు కన్నీరొచ్చింది. దుఃఖాన్ని అదుపులో పెట్టుకొని కాసేపు ధ్యానంలో గడిపి బయటకొచ్చింది.

ఆమెలో ఒకలాంటి ధైర్యం ప్రవేశించింది.

ఈ బాధలన్నీ తాత్కాలికమనే నమ్మకం కుదిరింది.

ఆమె హాల్లోకి రాగానే ఫోను రింగయ్యింది.

ఆమె రిసీవర్ అందుకోగానే 'హలో! మిసెస్ నిఖిలేశ్వరీ! కొడుకుని చూసుకొన్నట్లున్నారు!' అంది అవతలి కంఠస్వరం.

"మీ రెవరు?"

"మీ ప్రత్యర్థిని. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీని."

ఆ పేరు వినగానే ఆమె శరీరం జలదరించింది.

"అర్థమయ్యిందిగా నాతో తలపడితే పరిస్థితి ఎలా వుంటుందో! ఇక వాడు బయట కొచ్చే ప్రసక్తేలేదు. మైండిట్!" అన్నాడు.

"ఆ సంగతి మీ రెలా చెబుతారు! దేన్నయినా శాసించగల్గేది కాలం. కేవలం మీ అమ్మాయిని ప్రేమించేడన్న ఉక్రోషంతో వాడి కెరీర్ నాశనంచేసి, చేయని నేరానికి వాడిని హేంగ్‌చేసే వారినిపెట్టే జైల్లో పెట్టి మీ చిన్నబుద్ధి చూపించుకొన్నారు. అధికార దుర్వినియోగం చేసేరు. కాలం ఎప్పుడూ మీ గుప్పెట్లోనే వుండదు. మబ్బులు కమ్మినట్లే కమ్మి విచ్చిపోవడం చూడలేదా? నా కొడుకు అనుభవిస్తున్న శిక్షవలన నాకన్నా కృంగిపోయే వ్యక్తి మరొకరున్నారు. ఆమె నీ కూతురు" అంది నిఖిలేశ్వరి తీవ్రమైన కంఠస్వరంతో.

"పట్టుదల వస్తే, కఠినత్వంలో నాకు తరతమ బేధంలేదు. నా కూతురెప్పుడో గృహనిర్బంధంలోవుంది" అన్నాడు గాంధీ.

నిఖిలేశ్వరి హేళనగా నవ్వి "ఇక మీరు మాత్రం ఏం సుఖపడుతున్నారని నన్ను అవహేళన చేయడానికి ఫోను చేసేరు? నాకన్నా మీరే దురదృష్టవంతులు. ఏవిధంగానంటే నీ కన్నకూతుర్ని నీ చేతులతోనే నిర్బంధించుకొన్న దురదృష్టవంతుడివి. కాని మీకు తెలియంది ఒక్కటే! వాళ్ల మనసుల్ని మీరు బంధించలేరని తెలుసుకోండి" అంది.

"మాటలు నేర్చేనని మిడిసిపడకు నిఖిలేశ్వరీ! ముందుముందు నీ కొడుకుపడే అగచాట్లు చూసి, విని కృంగి కృశించిపోతావు. బి కేర్‌ఫుల్! దమయంతి లాస్ట్‌స్టేట్‌మెంటు నీ దగ్గరుందని మిడిసిపడకు. దాంతో నువ్వు నాలుకకూడ గీసుకోలేవు" అన్నాడు గాంధీ కఠినంగా.

ఆ మాటకి నిఖిలేశ్వరి నివ్వెరపోయింది.

"దమయంతి లాస్ట్‌స్టేట్‌మెంటు నా దగ్గరుందా? ఏమిటి మీరనేది!" అంది దిగ్భ్రమగా.

"నటించకు."

"నటించడమే వస్తే నేను మీలానే వుండేదాన్ని. లేనిపోని నిందలు నామీద వేసి మాకు మనశ్శాంతిలేకుండా చెయ్యాలని చూస్తున్నారా?"

గాంధీ హేళనగా నవ్వి "నా దగ్గర నీ నాటకాలు పనిచెయ్యవు నిఖిలేశ్వరీ! నేను కమీషనర్ ఆఫ్ పోలీస్‌ని. రేపు నీ కొడుకుని కోర్ట్కి హాజరుపరుస్తున్నాం. ఆ సంబరాన్ని ఎవరికళ్లన్నా అరువు తెచ్చుకొని మరీచూడు. జన్మతరిస్తుంది" అంటూ ఫోను పెట్టేసేడు.

నిఖిలేశ్వరికూడ రిసీవర్ క్రెడిల్‌చేసి ఆలోచనలోపడింది. దమయంతి రాసిన ఉత్తరానికి, విజయేంద్ర అరెస్టుకివున్న సంబంధం ఏమిటి? అసలేం జరుగుతోంది! తన కొడుకుబయటకొచ్చే మార్గం ఏమైనా వుందా!

ఆమె ఆలోచనలతో సతమతమవుతుండగా కాలింగ్‌బెల్ మోగింది.

నికొల్సన్ క్లర్క్‌గా పనిచేశాడు

విశ్రాంతి తీసుకుని మళ్ళీ నటించగలనను కున్నప్పుడే నటిస్తాడు..

జయాపజయాలన్నవి సర్వ సాధారణమైన విషయాలు. రెడ్, ది బోర్డర్ చిత్రాల తరువాత ఆయన నటునిగా మూలపడిపోయాడు.

రెడ్స్ చిత్రంలో నికొల్సన్ ప్రదర్శించిన నటనకు బెస్ట్ సపోర్టింగ్ రోల్‌గా అకాడెమీ అవార్డుకు ప్రపోజ్ చేశారు.





చిన్నతనంలో నికొల్సన్ చాలా కష్టపడ్డాడు. తండ్రి న్యూ జెర్సీలో సైన్ బోర్డులు పెయింట్ చేసి వచ్చిన డబ్బంతా తాగేసేవాడు. నికొల్సన్ చాలా కష్టపడి పైకొచ్చాడు. "నాకు తెలివితేటలున్నాయి. అయినా చదువుకోలేదు. కారణం స్కూలంటే ఇష్టం లేకపోవడమే!" అన్నాడు నికొల్సన్.

ఎం.జి.ఎం. స్టూడియోస్‌లో ఉత్తరాలు పుచ్చుకుని ఎవరివి వారికి పంపే క్లర్క్‌గా పనిచేసిన నికొల్సన్ (జీతం వారానికి 30 డాలర్లు) మహానటుడై మూలపడి మళ్ళీ లేచి నిలబడి మరింత ఎత్తుకు ఎదిగాడు.

సూపర్ హీరో

ఆమెవెళ్లి తలుపు తెరచింది.

ఎదురుగా శ్యామసుందర్!

"రాబాబూ!" అందామె దారియిస్తూ.

శ్యామసుందర్ లోనికొచ్చి కూర్చొని "విజయేంద్రని చూసొచ్చేరట కదా మాడమ్!" అన్నాడు.

ఆమె తలపంకిస్తూ అతనికి ఫ్రిజ్‌లోని వాటర్ తెచ్చిచ్చి క్రింద కూర్చుంది.

"అదేంటి మాడమ్ మీరు క్రింద కూర్చున్నారు!" అన్నాడు శ్యామసుందర్ లేచి నిలబడుతూ.

ఆమె అతన్ని కూర్చోమని సైగచేస్తూ "నా బాబు జైల్లో ఎంత నికృష్టజీవితం గడుపుతున్నాడో తెలుసా! వాడు సరిగ్గా కాళ్లుచాపుకుని పడుకునేందుకు చాలని గదిలో ముగ్గురు మతిస్థిమితంలేని ఖైదీలతో కలిపి బంధించేరు. వాడికి తిండిలేదు. టాయిలెట్ లేదు. మానసికంగా వాణ్ణి చిత్రహింస పెట్టాలన్నదే వాళ్ల ధ్యేయమనిపిస్తోంది" అంది వేదనగా.

శ్యామసుందర్ కూడ క్రింద కూర్చుంటూ "కృంగిపోకండి మాడమ్! ఎంతటి బాధకయినా అంతం వుండి తీరుతుంది. ఇదంతా రాయుడి ప్లానని నాకు తెలిసింది. ఈ అవకాశాన్ని వ్యక్తిగతంగా వాడుకొంటున్నాడు గాంధీ! నిజానికిప్పుడు రాజన్నగారి హస్తంకూడ ఏమీ లేదు. కాని ఆ కరుణాకర్.....రోగ్.....వాడే తిన్న ఇంటి వాసాలు లెక్కపెడుతూ విజయ్‌దగ్గర సహాయం పొందికూడ వ్యతిరేక సాక్ష్యాలు తయారుచేస్తున్నాడని విన్నాను" అన్నాడు.

నిఖిలేశ్వరి మౌనంగా కాస్సేపు కూర్చొని "లాయర్ సంగతి ఏమయ్యింది?" అంది.

"ఆ విషయం చెప్పాలనే వచ్చేను. ఈ కేసులో ప్రభుత్వహస్తం వుందని తెలీడంతో మన విజయేంద్ర తరపున వాదించడానికి ఏ లాయరూ ముందుకి రావడం లేదు. వచ్చినా వెంటనే మనసుమార్చుకుంటున్నారు" అన్నాడు శ్యామసుందర్.

"మరేం చెయ్యాలి?" ఆమె హతాశురాలయినట్లు చూసింది.

"నిరాశపడకండి. విజయవాడలో జగన్నాధనాయకర్ ప్రభుత్వానికి ఎదురుతిరిగి సవాల్‌చేసి వాదించే కేసుల్లో ప్రతీతుడు. అతన్ని ట్రయ్ చేస్తాను."

"మన కేసు టేకప్ చేస్తాడంటారా?" ఆశగా అడిగింది నిఖిలేశ్వరి.

"తప్పకుండా. అదంతా నా కొదిలేయండి. రేపే నేను బయల్దేరతాను."

"రేపు విజయ్‌ని కోర్టుకి హాజరుపరుస్తారట!"

"విన్నాను."

"గాంధీ కక్షసాధింపుగా వున్నాడు. దమయంతీ ఆఖరు ఉత్తరం నాదగ్గరుందంటాడు. నిజానికి అలాంటిదేమీ నాకు తెలీనే తెలియదు" అందామె బాధగా.

బదులుగా శ్యామసుందర్ కళ్లు మెరిసి "నా ట్రిక్ పనిచేసిందన్నమాట!" అన్నాడు.

"అంటే?" ఆమె అర్థంకానట్లు అడిగింది.

శ్యామసుందర్ జరిగిందంతా చెప్పేసరికి ఆమె నివ్వెరపోయి "దీనిప్రభావం విజయ్ మీద పడుతుందేమో ఆలోచించావా?" అంది బాధగా.

"లేదమ్మా! ఆ దెబ్బకే వాళ్లు మీకు ప్రమోషనిచ్చి, మిమ్మల్ని విజయ్‌ని చూడటానికి పర్మిషనిచ్చేరు. విజయ్‌ని ఏం చెయ్యాలన్నా వాళ్లకి జంకుగానే వుంటుంది. మీరు బింకంగా వుండండి. ఆ ఉత్తరం బయటికి వస్తే రాయుడు, సుధీర్ యిరుక్కుంటారు. ఆ ఉత్తరం దొరకందే మిమ్మల్నేం చెయ్యలేరు. లేని వుత్తరం వాళ్లచేతికి దొరికే సమస్యే లేదు కదా!" అన్నాడు శ్యామసుందర్.

"సరే! విజయవాడ బయల్దేరడానికి డబ్బిస్తాను" అంటూ లేచి నిలబడింది నిఖిలేశ్వరి.

"వద్దమ్మా! నేవెళ్లి రాగలను. రేపు విజయేంద్ర కోర్టుకి ఎలా హాజరు కాబడతాడో చూసి....." అంటూ లేచి నిలబడ్డాడు శ్యామసుందర్.

నిఖిలేశ్వరి అతనెళ్తుంటే మౌనంగా లేచి నిలబడింది నిర్లిప్తమైన దృక్కులతో.

(ఇంకావుంది)

'ఛాంపియన్‌లకు ఛాంపియన్'

పిట్స్‌బర్గ్‌లోని కార్నెగీ మెలాన్ యూనివర్శిటీలో ఒక భారతీయ విద్యార్థితో సహా అయిదుగురు పరిశోధకులు రూపొందించిన చదరంగం ఆడే కంప్యూటర్... చదరంగంలో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ని మానవ క్రీడాకారులనుంచి కైవసం చేసుకునేలా కనిపిస్తోంది.

"సన్ మైక్రోసిస్టమ్స్ కంప్యూటర్" పైన నడిచే "డీప్‌థాట్" అనే ఈ చదరంగ క్రీడా సంబంధిత కంప్యూటర్ కార్యక్రమం కాలిఫోర్నియాలోని లాంగ్ బీచ్ వద్ద ఇటీవల జరిగిన "సాఫ్ట్‌వేర్ టూల్ వర్క్స్ ఓపెన్ టోర్నమెంట్"లో పలువురు గ్రాండ్ మాస్టర్లను ఓడించి వేసింది. "టోర్నమెంటు" ముగిసిన వెంటనే 'డీప్‌థాట్' కంప్యూటర్ కార్యక్రమాన్ని ప్రథమశ్రేణి విజేత కోవకు చేరుకున్నట్టు ప్రకటించారు. మనుషులు, యంత్రాలు కలసి పాల్గొన్న ఒక పోటీలో ఒక కంప్యూటర్ ఈ విధంగా అగ్రస్థానాన్ని పంచుకోవడం ఇదే మొదటిసారి.

ఇదే సమయంలో ఈ చదరంగం కంప్యూటర్ ప్రపంచ చదరంగం ఛాంపియన్ అయిన గారీకాస్పరోవ్‌తో న్యూయార్క్‌లో పోటీ పడింది. అయితే ఈ రెండు 'గేమ్'ల పోటీలో 'డీప్‌థాట్' ఓడిపోయింది.

కార్నెగీ మెలాన్ యూనివర్శిటీ కంప్యూటర్ పరిశోధకుల బృందం రూపొందించిన ఈ 'చదరంగం కంప్యూటర్' అద్భుతమైన వేగాన్ని, లెక్కలు వేసే శక్తిని కలిగి వుండడంతో పాటు అత్యాధునికమైన విశ్లేషణా పరిజ్ఞానాన్ని కూడా పుణికి పుచ్చుకుంది. ఆట ఏ దశకు చేరుకున్నదనే విషయాన్ని, అలాగే వివిధ రకాల ఎత్తుగడల ఫలితాలు ఎలా వుంటాయనే సంగతిని విశ్లేషించగల సామర్థ్యం ఈ కంప్యూటర్ కార్యక్రమానికున్నది.

ఇదివరలో కూడా కొన్ని చదరంగం కంప్యూటర్లు వున్నప్పటికీ ఈ 'డీప్‌థాట్' కంప్యూటర్ చదరంగం గ్రాండ్ మాస్టర్లను తొలిసారిగా ఓడించిన కంప్యూటర్‌గా విశిష్టస్థానం పొందింది. కాగా థామస్ అనంతరామన్ అనే భారతీయ సంతతి పరిశోధకుడు (ఈ కంప్యూటర్ కార్యక్రమాన్ని రూపొందించిన అయిదుగురిలో ఒకరు) ఈ చదరంగం ఆడే కంప్యూటర్‌ని రూపొందించటంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు. ఆటలో అందుబాటులో కనిపించే వందలాది 'ఎత్తుగడ'లలో దీనిని ఎంచుకోవాలనే అంశాన్ని నిర్ణయించే 'డీప్‌థాట్' కార్యక్రమ భాగాన్ని ఆయన రూపొందించారు. అనంతరామన్ వయస్సు 29 ఏళ్ళు.

ఈ 'డీప్‌థాట్' కంప్యూటర్ ప్రతి సెకనుకు 7 లక్షల 20 వేల చదరంగం వ్యూహాలను విశ్లేషించ గలుగుతుంది. రెండు 'కస్టమ్ బిల్ట్ ప్రాసెసర్ల'వల్ల ఈ కంప్యూటర్‌కి ఇంత వేగంగా లెక్కలు వేసుకునే సామర్థ్యం ఏర్పడింది. ఈ 'ప్రాసెసర్ల'లో ఒక్కొక్కటి బాగా పెద్దదిగా వున్న 'ఇంటిగ్రేటెడ్ చిప్'ని కలిగి వుంది.

ఇలా వుండగా మహా వేగంగా లెక్కలు వెయ్యడం మాత్రమే 'డీప్‌థాట్' కంప్యూటర్ ఏకైక విశిష్ట లక్షణం కాదు. ఒక 'పావు'ను ఇతర 'పావులు' దిగ్బంధనం చేశాయా అనే అంశాన్ని, ఇలాంటివే... ఆటకు సంబంధించిన మరికొన్ని స్థితిగతులను కూడా ఈ చదరంగం కంప్యూటర్ ఎప్పటికప్పుడు విశ్లేషించుకుంటుంది.

అయితే... ఇంత సామర్థ్యం గల ఈ కంప్యూటర్ యంత్రం ప్రపంచ చదరంగం ఛాంపియన్ అయిన 'మానవ మాత్రుడు' వివిధ సవాళ్లను ఎదుర్కొన గలుగుతుందా?

'డీప్‌థాట్' సృష్టికర్తలు దానికి ఆ సామర్థ్యాన్ని సైతం కల్పించేందుకు ఇప్పుడు కృషి చేస్తున్నారు. దీనికోసం ముందుగా ఈ కంప్యూటర్‌కి సెకనుకు వంద కోట్ల అంచనాలు వెయ్యగల శక్తిని సమకూర్చవలసి వున్నదని, దానికై మరింత శక్తివంతమైన 'చిప్'ని సమకూర్చుకోవాలని వారు పేర్కొన్నారు.

'డీప్‌థాట్' చదరంగం కంప్యూటర్ అతి తక్కువ పొరపాట్లు మాత్రమే చేస్తుంది. ప్రత్యర్థి పొరపాటు చేస్తే మాత్రం చిటికెలో దెబ్బ తీసి చిత్తు చేసి పారేస్తుంది. ఈ వేగమే దీని బలానికి మూల ప్రాతిపదిక.

అయితే ఒక కంప్యూటర్ మనిషికి గల ఊహాత్మక, సృజనాత్మక శక్తిని ఎప్పటికైనా సంతరించుకుంటుందా అనేది సందేహాస్పదమేనని కాస్పరోవ్ అన్నారు.

కాగా, చదరంగం ఆటలో సెకనుకు వంద కోట్ల అంచనాలు వెయ్యగల మరింత సమర్థమైన క్రొత్త 'డీప్‌థాట్' కంప్యూటర్ రూపకల్పన సుమారు అయిదేళ్లలో సిద్ధమవుతుందని భావిస్తున్నారు. ఈ సంగతి చెప్పినప్పుడు కాస్పరోవ్... "అంటే... నేను మరొక అయిదేళ్లపాటు ఛాంపియన్‌గా వుండవచ్చునన్న మాట" అన్నారు. ○

రిషీ కొత్త స్టూడియో



'సాగర్' చిత్రంలో నటించేప్పుడే రికార్డింగ్ స్టూడియోను ప్రారంభించాలనుకున్న రిషీకపూర్ ఆశ యిప్పటికి నెరవేరింది. ఇటీవలే ఆ స్టూడియోను బొంబాయిలో ప్రారంభించాడట. రికార్డింగ్, డబ్బింగ్, ఎడిటింగ్, బ్యాక్‌గ్రౌండ్ ఎఫెక్టులు కలిగి అన్ని సౌకర్యాలతో ఈ స్టూడియో ఏర్పాటయింది. ఇక రిషీకి సినిమాలు లేకపోయినా ఫరవాలేదు. స్టూడియో వుందిగా!

పార్కు కాదు, జంతర్ మంతర్



నేటి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయిని రైల్వేస్టేషన్‌కు దక్షిణ దిశగా 4 కి. మీ. దూరంలో షిప్రానది తీరాన ఫోటోలో చూపినటువంటి ఒక కట్టడం కనిపిస్తుంది. చూపరులకు ఆ నిర్మాణం అదేదో పిల్లలు ఆడుకోడానికి పార్కులలో నిర్మించే కట్టడంలాగ గోచరిస్తుంది.

వాస్తవానికి అది పిల్లల పార్కు కాదు. ప్రపంచ ప్రఖ్యాతి వహించిన పురాతన గ్రహ వేధశాల అది. స్థానికులు దీనిని "జంతర్ మంతర్" అని పిలుస్తారు. జంతర్ మంతర్ యంత్రసాధనాలు అపూర్వమైనవని, అద్వితీయమైనవని బ్రిటిష్ భూగోళ శాస్త్రజ్ఞుడు అయిన హెరాల్డ్ స్పెన్సర్ జోన్స్ శ్లాఘించారు.

సమర్‌ఖండ్‌లోని ఉల్గ్ నక్షత్ర వేధశాల నమూనాలో జైపూర్ మహారాజా అయిన జయసింగ్ దీనిని క్రీస్తు శకం 1733లో నిర్మించాడు. ఇది రాయి, సున్నంతో నిర్మించబడింది. మొదట జయసింగ్ ప్రాక్పశ్చిమ ఖగోళ శాస్త్ర విజ్ఞానాన్ని, పద్ధతులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి మొత్తం అయిదు చోట్ల ఢిల్లీ, ఉజ్జయిని, వారణాసి, జైపూర్, మధుర పట్టణాలలో గ్రహ వేధశాలలు నిర్మించాడు. వీటిలో మధుర గ్రహవేధశాల మాత్రం కాలపు కాటుకు బలై శిధిలాలతో సహా అదృశ్యమైనది.

ఉజ్జయినిలోని 'జంతర్‌మంతర్' ఆవరణలో మొత్తం నాలుగు కట్టడాలున్నాయి. వీటిలో 'సామ్రాట్ యంత్ర' అనే కట్టడం అన్నింటికంటే పెద్దది. స్థానిక కాలమాన నిర్ణయం, గగన వీధిలో సూర్యుని సంచారగతిని సూచించడం దీని ప్రయోజనం.

రెండో కట్టడం పేరు "నాదవల యంత్ర" సూర్యుడు, ఇతర గ్రహాల స్థితిగతులను దీని సహాయంతో నిర్ణయించేవారు. మూడవది 'దిగంశయంత్ర' దీనిలో రెండు స్తంభాలున్నాయి. వీటి సహాయంతో సంవత్సరంలోని దీర్ఘ దిన రాత్రులను నిర్ణయించేవారు.

నాలుగవది 'భిత్తియంత్ర' నక్షత్ర రాసుల స్థితిగతులను ఆయా సమయాలలో తెలుసుకొనేందుకు సహాయపడే పటాలు, సూచికలు దీని గోడలపై చిత్రీకరించబడ్డాయి. ఈ కట్టడాలు శిధిలావస్థలో ఉండగా 1925లో మహారాజ మాధవ్‌రావ్‌సింధియా పునర్నిర్మించారు.

దీర్ఘరేఖ ఉజ్జయిని మీదుగా వెళ్తున్నందువల్ల ప్రాచీన కాలం నుంచి భూగోళ, జ్యోతిష్య శాస్త్రవేత్తలు ఉజ్జయిని మీద ప్రత్యేక శ్రద్ధాసక్తులు కనపరుస్తూ వచ్చారు. గుప్తరాజుల కాలం నాటి ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త అయిన వరాహమిహిరుడు ఉజ్జయినికి చెందినవాడే!

-డాక్టర్ పి.వి. సుబ్బారెడ్డి

ఎవడు కొడుకు

భమిడిపాటి భాస్కర రామారావు



సూర్యోదయానికి ముందే స్నానం ముగించాడు రామశాస్త్రి. శరీరంపై విభూతి ధరించి కాలవ గట్టున ఉన్న రావిచెట్టు తిన్నె మీద కూచున్నాడు.

సరిగ్గా సూర్యోదయం అయ్యే వేళకు అర్ఘ్యప్రదాన కార్యక్రమం ముగించాడు. తరువాత ధ్యాన ముద్రలో మునిగిపోయాడు.

అతడు కళ్ళు తెరిచే సరికి తాను కూచున్న తిన్నెకు కాస్త దూరంగా ఎవరో నిలబడి తన వైపే చూస్తున్నట్టు గమనించాడు. 'ఎవరా' అని కాస్త పరకాయించి చూశాడు. ఆ నిలబడ్డ వ్యక్తి రాజన్నగా గుర్తించాడు. రాజన్నను అనుకుని ఓ కుర్రవాడు కూడా కనిపించాడు. ఆ కుర్రాడి వయసు మహా ఉంటే ఏడెనిమిది సంవత్సరాలుండవచ్చు ననుకున్నాడు రామశాస్త్రి.

ఎదురుగా నిలబడి శాస్త్రి ఎప్పుడు కళ్ళు తెరుస్తాడా అని జాగ్రత్తగా చూస్తున్న రాజన్న, "దండాలండయ్యగోరూ!" అన్నాడు చేతులు రెంటినీ శిరసు మీద దోసిలిగాపట్టి.

"నువ్వటరా రాజన్నా! ఏమిటిలా వచ్చావు?" అడిగాడు శాస్త్రి.

రాజన్న నిలబడ్డ చోటునుండి అంగుళం కూడా ముందుకు రాకుండా అక్కడి నుండే ఏదో చెప్పబోయాడు.

"నీ మొహంలా ఉంది. అంత దూరం నుండి అరచినట్టు చెప్పడం దేనికిరా! ఇలా దగ్గరగారా!" అన్నాడు శాస్త్రి.

రాజన్న సందేహిస్తూ అలాగే నిలబడి పోయాడు.

"ఒరేయ్! ఎందుకురా ఆ సందేహం? ఇలారా!" అన్నాడు శాస్త్రి తిరిగి.

"మా బోటోల్లు తమకు దగ్గరగా వస్తే తమరంటొడి పోతారండయ్యగోరూ!" వినయంగా అన్నాడు రాజన్న.

రామశాస్త్రి గాంధీ సిద్ధాంతాలన్నీ ఆకళింపు చేసుకున్న వ్యక్తి. గీతాసారం అంతా కాచి వడపోసిన దిట్ట. గాంధీగారి పేరు చెప్పుకుంటూ ఆయన సిద్ధాంతాలకు బద్ధ వ్యతిరేకంగా బ్రతుకీడ్చే రాజకీయ వాదికాడు రామశాస్త్రి. చేత నయినంత వరకూ గాంధీగారి సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకునే సామాన్య మైన బడిపంతులు. నిజానికి అతడే అసలు సిసలైన గాంధీయుడు.

రాజన్న మాటలలోని దైన్యం, బెరుకు రామశాస్త్రి హృదయాన్ని కదిలించి వేశాయి. ఇక తానెంతగా చెప్పినా రాజన్న తనకు దగ్గరగా వచ్చే సాహసం చేయలేడని అర్థమవడానికి అర్ధ క్షణం కూడా పట్టలేదు రామశాస్త్రికి. తానే లేచి రాజన్న దగ్గరకు వెళ్ళాడు. అది చూసిన రాజన్న తనేదో మహా పాతకం చేస్తున్న వాడిలా నిలువెల్లా ఒణికి పోయాడు.

రామశాస్త్రి రాజన్నకు ధైర్యం చెప్పి, "ఏరా! ఎవరీ కుర్రాడు? నీ కొడుకా?" అని అడిగి, "నా గురించే వచ్చావా?" అని కూడా అడిగాడు.

"సిత్తమండయ్యగోరూ!" రాజన్న వినయ పూర్వక సమాధానం.

"మరి చెప్పడానికి సందేహం ఎందుకురా!" రామశాస్త్రి ఆదరణ పూర్వకమైన మందలింపు.

"మరేం లేదండయ్యగోరూ! ఈడు..." అని కొడుకును చూపించి, "సదుంకోవా లంటున్నాడండి" అన్నాడు.

రామశాస్త్రి పెద్దగా చదువుకోలేదు. స్వాతంత్ర్యం రావడానికి ముందు కాలంలో ధర్డుఫారం వరకూ చదువుకుని టీచరు ట్రయినింగయ్యాడు. ఈనాడు మెట్రిక్యులేషన్ పిల్లలకు కూడా సునాయాసంగా అన్ని పాఠ్యాంశాలూ బోధించగలడు. ఆయన దగ్గర తొలి చదువులు చదివిన ఎందరో వ్యక్తులు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండిటా కూడా ఉన్నత పదవులలో ఉన్నారు.

"ఈడు తమకాడె సదవాలంటున్నాడయ్యగోరూ!" అన్నాడు రాజన్న.

ఆనాటికి కులంతో నిమిత్తం లేకుండా ఎవరయినా పాఠశాలకు వచ్చి చదువుకోవచ్చునని ప్రభుత్వ ఆజ్ఞలున్నా రామశాస్త్రి నివశిస్తున్న ఊళ్ళవంటి చోట్ల రాజన్న కులం వంటి వాళ్ళు తమ పిల్లలను పాఠశాలలకు పంపడంలేదు. దానికి ముఖ్యమైన కారణాలు రెండు. పెద్దింటి దొరల ఆగ్రహానికి గురవుతామనే భయం ఒక కారణం. ఆ చిన్న వయసు నుండీ తమ పిల్లలను ఏ దొరదగ్గరో పశువులు మేపే పనిలో పెడితే వాడికి కడుపునిండా తిండి దొరకడంతో బాటు ఇంటికి నాలుగు గింజలు కూడా వచ్చి పడతాయన్నది రెండో కారణం.

రామశాస్త్రి మనసులో ఈ ఆలోచనలన్నీ సుళ్ళు తిరుగుతున్నాయి.

శాస్త్రి మౌనాన్ని మరో విధంగా అర్థం చేసుకున్న రాజన్న, "అక్కడికి ఎవరికి [illegible] మరీ చెప్పానండి. ఎవరూ [illegible]! [illegible] దొరగారింటో పాలేరు తనానికి కుదిరావంటే రోజెల్లి పొద్దిరా అని. కాని ఇనిపించుకోటం లేదండయ్యగోరూ!" అన్నాడు.

"రాజన్నా! మీ వాళ్ళ కుర్రాళ్ళని కూడా స్కూళ్ళకు పంపించండిరా! చక్కగా చదివించండిరా! ప్రభుత్వం కూడా ఎన్నో రాయితీలు కల్పించడమే కాక ఎన్నో సదుపాయాలు కూడా చేస్తోందిరా! అని నేనెన్నిమార్లు మీకు చెప్పాను? ఎవరైనా నా మాట విన్నారా? వాడు చదువుకుంటానన్నదే చాలని సంతోషంతో ఎగిరిగంతేసి బడికి పంపాలి కాని, దూడలను కాచుకుని బతకమనడం ఏమిట్రా!" అని, "మీవాడి పేరేమిట్రా?" అన్నాడు రామశాస్త్రి.

"ఆడి పేరాబాబూ! ఎనకయ్యండి" అన్నాడు రాజన్న.

రాజన్న భాషలో ఎనకయ్య అన్న పేరు వెనకయ్య శబ్దానికి వికృతి.

"బాగుందిరా రాజన్నా! కొడుక్కి వినాయకుడి పేరు పెట్టుకున్నావన్నమాట."

"నా నెట్టలేదండయ్యగోరూ! ఈడి ముద్దూ ముచ్చటా చూసుకో గలిగిన బాగ్గెం లేకపోయినా మా ఆడదే ఆ పెరెట్టుకుందండి. దానికి ఎనకయ్య మీద శానా బగితండి." చనిపోయిన తన భార్య తాలూకు భక్తి గురించి తన్మయంగా చెప్పసాగాడు రాజన్న.

"సరేరా రాజన్నా! ఈ రోజు నుండీ మీ వాడి పేరు గణేష్‌గా మారుస్తున్నాను." అని, ఆ నామ నక్షత్రాన్ని బట్టి ఏవో గుణకారాలూ భాగహారాలూ మనసులోనే లెక్కించి. "రాజన్నా! మీ వాడిని రేపట్నుండి బడికి పంపించు" అన్నాడు రామశాస్త్రి.

"అయ్యబాబోయ్! అయ్యబాబోయ్! బడికేనాండి! పెద్దొర లూరుకుంటారాండి! నా కొంపపైకి పందిరెయ్యరండీ! నా నోటికాడ కూడు మట్టిలో కలపరంటండయ్యగోరూ!" అన్నాడు రాజన్న భయంతో ఒణికిపోతూ.

అనాదిగా వస్తున్న అచారం పేరిట చెలామణీ అవుతున్న అన్యాయమే న్యాయమని మూఢంగా నమ్ముకుంటూ వస్తున్న రాజన్నను చూసి జాలిపడ్డాడు రామశాస్త్రి. 'అవును, వాడు చెప్పినట్టు ఊరిపెద్దలు ఎంతకయినా తెగించగలరు. రాజన్నను అనవసరంగా ఎందుకు ఉసురుపెట్టడం?' అని మనసులో అనుకుని. "పోనీ ఓ పని చెయ్యి రాజన్నా!" అన్నాడు రామశాస్త్రి.


"సెలవిప్పించండయ్యగోరూ!"

"ఏమీలేదురా! మీ గణేష్‌ను రేపటినుండి మా యింటికి పంపించు."

"అయ్యగోరూ! తమరు యిబ్బందిలో పడతారేమో బాబూ!" రాజన్న సందేహం.

"అంతా నేను చూచుకుంటానులేరా!" చెప్పాడు రామశాస్త్రి.





రామశాస్త్రి చెప్పిన ప్రకారం మర్నాడు సాయంత్రం రామశాస్త్రి యింటికి వచ్చాడు గణేష్. చినిగిపోయి వదులుగా మొలమించి జారిపోతున్న నిక్కరును పైకి ఎగలాక్కుంటూ బిక్కు బిక్కుమంటూ దిక్కులు చూస్తూ రామశాస్త్రి ఇంటిముంగిట్లో తచ్చాడసాగాడు గణేష్.

లోపలినుండి వాణ్ని చూసిన రామశాస్త్రి భార్య గయ్యిమంటూ వచ్చి "ఒరి వెధవా! ఎంత ధైర్యంరా నీకు! ఏకంగా వాకిట్లోకే వచ్చేశావే!" అంది.

ఆమె మాటలకు గణేష్ భయపడిపోయాడు. ఒక్క ఉదుటున రోడ్డుమీదకు పరుగెత్తబోయాడు. ఆమె కంఠస్వరం విని బయటకు వచ్చాడు రామశాస్త్రి. బయటకు పోబోతున్న గణేష్‌ను చూచి, "ఒరేయ్ గణేష్! వెళ్ళిపోతున్నావేంరా? ఇలారా!" అనునయంగా పిలిచాడు.

రామశాస్త్రి భార్యవైపు బెదురు చూపులు చూస్తూ తిరిగి యింటి వాకిట్లోకి వచ్చాడు గణేష్. గణేష్‌ను అరుగుమీద కూచోబెట్టాడు రామశాస్త్రి.

చోద్యంగా చూస్తూ నిలబడింది రామశాస్త్రి భార్య రాజ్యం.

రామశాస్త్రి యింట్లోకి వెళ్ళి కొద్ది క్షణాల్లోనే తిరిగివచ్చాడు. అతడి చేతిలో ఒక పలక బలపం ఉన్నాయి. ఇంటరుగుమీద ఓ మూలగా భయం భయంగా చూస్తూ కూచుని ఉన్న గణేష్‌ను బుజ్జగించాడు రామశాస్త్రి. రామశాస్త్రి చేతిలో ఉన్న పలకా బలపాలవైపు ఆశగా ఆరాధనాపూర్వకంగా చూస్తున్నాడు గణేష్. రామశాస్త్రి పలకమీద 'అ ఆ' అని రాసి గణేష్ ఒడిలోపెట్టి, చేతికి బలపంయిచ్చి వాడి చేయిపట్టుకుని దిద్దడం నేర్పసాగాడు.

అంతవరకూ చోద్యంగా చూస్తూ నిలబడి ఉన్న రాజ్యానికి ఆ దృశ్యం కళ్ళబడింది. ఆవిడలో ఆగ్రహం ఆజ్యం తోడయిన అగ్నిలా పెల్లుబికింది. ఆవేశం హద్దుమీరింది. ఒక్క ఉరుకున అరుగుమీదకు వచ్చి, "అయ్యయ్యో! అయ్యయ్యో! ఎంత అఘాయిత్యం! ఎంత అఘాయిత్యం!" అని దవడలు నొక్కుకుని ఇంటి ఆచారం అంతా మంటకలిపారనీ, యిల్లంతటినీ మైల చేసిపారేశారనీ చిందులు తొక్కసాగింది..

రామశాస్త్రి లేచి ఆమె దగ్గరగా వెళ్ళాడు. ఆమెను అనునయించబోయాడు.

"చూడు రాజ్యం!" అంటూ భుజంమీద చేయివేయబోయాడు.

రాజ్యం చటుక్కున రెండడుగులు వెనక్కివేసింది. "అక్కడే ఆగండి! నన్ను ముట్టుకోకండి. అపవిత్రమైన మీ చేతులతో నన్ను తాకకండి. మా తాత తండ్రుల నందరినీ నరకకూపంలోకి నెట్టకండి." అంది ఉరిమిచూస్తూ.

ఆమె మాటాడిన తీరుకు రామశాస్త్రి నిర్విణ్ణుడయాడు.

"రాజ్యం! అనవసరంగా ఆవేశపడకు. నేనేం కానిపని చెయ్యలేదే!" అన్నాడు.

"ధర్మవిరుద్ధంగా నడుచుకుంటున్నారు. పైగా సమర్థించుకుంటుంటున్నారు!" అంది ఉరిమి చూస్తూ.

రామశాస్త్రి భగవద్గీత, పురాణేతిహాసాల నుంచి సూక్తులు కొన్నిటిని చెప్పి ఆమెను సమాధానపరచ చూశాడు.

"చాలిక! ఆ అంటరానివాడిక! చదువా? అది మీరు చెప్పడమా? పిచ్చెక్కి! నలుగురూ చూస్తే నవ్విపోరూ? అప్రదిష్టకాదూ? కులం నుంచి వెలియ్యరూ?" ఆవేశంగా అంది రామశాస్త్రి భార్య రాజ్యం.

"పోనీలే! రేపటినుంచి మనపాలెం గట్టుమీది పాకలో వాడికి చదువు చెబుతాను. నీ మనసు కష్టపెట్టడం ఎందుకు?" అన్నాడు రామశాస్త్రి రాజీధోరణిలో.

ఆమె ఆ రాజీపద్ధతికి ససేమిరా అంది.

ఇక ఆమెకు ఏమిచెప్పి లాభంలేదన్న నిర్ధారణకు వచ్చాడు రామశాస్త్రి. తన విద్యుక్తధర్మం తాను నెరవేర్చుకుంటూ పోయాడు. ఊరి పెద్దల పిల్లలు చాలామంది అతని దగ్గర ట్యూషన్ చెప్పించుకుంటున్నారు అంతవరకూ. ఎప్పుడయితే రామశాస్త్రి గణేష్‌ను చేరదీశాడో అప్పుడు ఊరి పెద్దలందరూ మందలించి చూచారు. రామశాస్త్రి వారందరికి వినమ్రంగా తాను చేస్తున్న పనిలో దోషం ఏమిలేదని నచ్చచెప్ప చూచాడు. కాని వారందరికి అతడి మాటలు చెవిటివానిముందు శంఖునాదం చందమే అయాయి.

ఆ మరునాటినుంచి వారిపిల్లలు రావడం మానుకున్నారు. నిజానికి అది రామశాస్త్రికి చెప్పుకోతగ్గ ఆదాయలోపమే! అయినా అతడు వెనక్కు చెదరలేదు. ఒక్క వ్యక్తినైనా ఉద్ధరించకలిగితే తానుయిన్నాళ్ళూ అనుసరిస్తూ వస్తున్న గాంధేయ సిద్ధాంతాలకు సార్థకత చేకూర్చినట్లే అనుకున్నాడు.

భార్య రామశాస్త్రికి వెరటి వరండాలో అనువేలు అన్నం పెడుతోంది. ఆమెతో అనవసరంగా ఘర్షణకు దిగడం రామశాస్త్రికి యిష్టంలేదు. అందుకని తన విస్తరి తానే ఎత్తి వీధిలో పారవేసి తిన్నచోట పేడతో అలుకుతున్నాడు. అదే వరుసలో పడుకుంటున్నాడు. అయినా అలవాటుగా వస్తున్న తననిత్య కర్మానుష్ఠానాలలో మాత్రం ఏ లోటూ రానివ్వడంలేదు.

మరో రెండు రోజులకు తల్లి నమ్మకున్న మేనమామ యింటినుంచి వచ్చాడు రామశాస్త్రి కొడుకు. అతడికి చదువు సంధ్యలు అబ్బలేదు. మేనమామకు ఒక్కతే ఆడపిల్ల కావడంతో తల్లిదండ్రుల యిష్టం మీద ఇల్లరికం వెళ్ళిపోయాడు. మామగారి సమతం మీద అజమాయిషీ చేస్తున్నాడు.

ఒకరికి మరొకరు తోడు కావడంతో గణేష్ విషయంలో రామశాస్త్రిమీద ఒత్తిడి మరింత పెరిగింది. తనకు తోచినది, అదీ ఓ మంచి పని చేద్దామని పూనుకుంటే వీళ్ళకు ఇంత అభ్యంతరం

దేనికి? కనీసం యింత వయసు వచ్చిన తనకూ ఓ వ్యక్తిత్వం ఉంటుందన్న ఇంగితజ్ఞానం కూడా లేదేమి వీళ్ళకు?

అక్కడికీ తనే రాజీపడి గణేష్‌కు ఎక్కడో యింటికి దూరంగా పొలం గట్టుమీద చదువు చెప్పుకుంటానన్నా వీళ్ళకేమిటి బాధ? పోనీ, లేని పోని రభస ఎందుకని గణేష్‌ను యిక చదువుకుందుకు రావద్దని చెబుదామా అనుకున్నాడు. కాని మరుక్షణంలోనే జ్ఞాపకం వచ్చింది రామశాస్త్రికి. తను యిలా అక్షరాలు రాసి యిచ్చి ఇలా దిద్దాలని నేర్పాడో లేదో అలా వాటిని తిరిగి రాసి చూపించాడు గణేష్. శుద్ధ మొద్దుకు కూడా ఏదో విధంగా విద్యను వంట పట్టించాలని చూస్తారు రామశాస్త్రి వంటి మంచి ఉపాధ్యాయులు. అలాటిది ఒక వారం మించకుండానే అక్షరమాల నేర్చిన విద్యార్థిపట్ల ఎంతటి ఆదరం ఉంటుంది!

రామశాస్త్రి గణేష్‌కు చదువు మొదలుపెట్టి నెలకూడా పూర్తిగా అవలేదు. అయినా వాడప్పుడే గుణింతాలు కూడా నేర్చి చిన్న చిన్న పదాలను చదవడమేగాక రాసి చూపిస్తున్నాడు కూడాను. అలాటి మేధావికి చదువు చెప్పే అదృష్టం కలగడం తన పూర్వజన్మ సుకృతమే అనుకున్నాడు రామశాస్త్రి.

దాంతో తన నిర్ణయం ఏమిటో కుండ పగులగొట్టినట్టు చెప్పేశాడు రామశాస్త్రి.

"అయితే యిక నీకూ నాకూ మధ్య ఉన్న ఋణబంధం ఈనాటితో తెగిపోయినట్టే!" కోపంతో ఊగిపోతూ చెప్పాడు కన్న కొడుకు.

రామశాస్త్రి ఏమీ మాట్లాడలేదు.

"ఇలాంటి అప్రాచ్యపు కొంపలో మరో క్షణం కూడా ఉండలేను. నేనూ నా బాబుతో బాటు మా అన్నయ్య ఇంటికి వెళ్ళిపోతాను. ఎవరి కర్మానికి ఎవరు కర్తలు "?" రుసరుసలాడుతూ చెప్పింది ధర్మపత్ని. సహధర్మచారిణి రాజ్యం.

ఆమె మాటలకూ రామశాస్త్రి మౌనమే జవాబయింది.

తమ మాటను ఏమాత్రం ఖాతరు చెయ్యలేదన్న ఉక్రోషంతో తల్లీ కొడుకు లిద్దరూ అపూటే ప్రయాణం కట్టారు.

రామశాస్త్రి వాళ్ళను అభ్యర్థించనూ లేదు. అభ్యంతరమూ పెట్టలేదు.

ఆ మరునాడు రాజన్న వచ్చాడు. రాజన్న రోగంతో తీసుకుంటూ ఈసురోమంటూ ఉన్నాడు. అయినా ఓపిక చేసుకుని కర్ర ఊతంతో వచ్చాడు. "అయ్యాగోరూ! మా కుర్రెదవ సదువుకోసం మీ బతుకు బుగ్గికాకూడదు బాబూ! ఆణ్ణి ఇంక సదుంకుందుకు రమ్మనకండి. అమ్మగారిని రమ్మని కబురెట్టండి బాబయ్యా!" అని బావురుమన్నాడు.

రామశాస్త్రి రెండు క్షణాలు మౌనంగా ఉండిపోయాడు. మంచో చెడో తానో నిర్ణయం తీసుకున్నాడు. తను తీసుకున్న నిర్ణయం ఇంట్లో దుమారం లేవదీయవచ్చుననే అనుమానం అతడికి

ఎవడు కొడుకు?

లేకపోలేదు. అయితే అది అంత తీవ్రస్థాయి పెనుతుఫానుగా ఉంటుందని ఊహించ లేకపోయాడు. తాను ఒంటరివాడినై పోయానా అన్న దిగులు అతడి గుండెను కుదిపింది. అదయినా ఒక్క క్షణంపాటే! 'ఆపదలందు ధైర్య గుణము...' అనే సుభాషితరత్నాన్ని గుర్తుకు తెచ్చుకుని ధైర్యం వహించాడు. రాజన్నకు చెప్పవలసిన విధంగా నచ్చచెప్పి పంపించాడు.

అది జరిగిన కొద్ది రోజులకే రాజన్న మరణించాడు. ఉన్న దిక్కును కూడా కోల్పోయిన గణేష్ భారం రామశాస్త్రి తనకు తానుగా పూర్తిగా భుజాలమీదకు ఎత్తుకున్నాడు. గణేష్ ఆలనా పాలనా, తిండి తిప్పలూ అన్నీ రామశాస్త్రి స్వయంగా స్వీకరించాడు. గణేష్ చదువు నిర్విఘ్నంగా కొనసాగేటట్టు చూస్తున్నాడు

రామశాస్త్రి.

ఊరి బ్రాహ్మణ్యం రామశాస్త్రిని వెలి వేసింది.

కొంతకాలం గడిచింది. ఆ చుట్టుపక్కల పరగణాలో ఘనాపాఠీగా పేరుగాంచిన చైనులు రామశాస్త్రి దగ్గరకు వచ్చాడు. రామశాస్త్రి కూచున్నవాడు లేచి చైనులును వచ్చి అరుగుమీద కూచోమని అడిగాడు.

"కూచుందుకేంగాని రామశాస్త్రీ!" అని. "ఎందుకొచ్చిన గొడవ చెప్పు! ఆ దిక్కుమాలినవాడేమయిపోతే నీ కెందుకు? ఇప్పటికైనా వాణ్ణి వదలించుకో! వాడేం చదివి ఊళ్ళేలినా ఎవరిని ఉద్ధరించేను. ఎక్కడ వాళ్ళను అక్కడే ఉంచాలయ్యా! అర్హతలేని వాళ్ళను, అందలం ఎక్కించకూడదు. నా మాట విను. వాణ్ణి పొమ్మను. లక్షణంగా అందరితో కలిసి ఉందువుగాని. నీమీద ఉన్న వెలి నిముషాలమీద ఎత్తించేసే పూచీ నాది!" అన్నాడు చైనులు ముక్కుపొడుం బర్రున ఎగపీలుస్తూ.

రామశాస్త్రి చైనులు చెప్పినదంతా శ్రద్ధగా విన్నాడు. విషాదంగా ఓ చిరునవ్వు నవ్వి "చూడండి చైనులుగారూ! మీరు వేదం అంతా పరిపూర్ణంగా చెప్పుకున్నారు. మనిషికి మనిషికి మధ్య కులమనే అడ్డు గోడ మీకు వేద పనసల మధ్య ఎక్కడయినా తారసపడిందా? పోనీ, నేడు మనవాళ్ళు పరమ ప్రామాణ్యంగా భావించే భగవద్గీతనే తీసుకుందాం! అస్పృశ్యత అనే పదం అందులోని పద్దెనిమిది అధ్యాయాల్లోనూ ఎక్కడయినా లిఖించబడిఉందా? "చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః!" అన్నాడు గీతాకారుడు. ఆ శ్లోకం ప్రకారం చూస్తే వ్యవసాయం చేసుకుంటూ బ్రతుకుతున్న నా కొడుకు కులం ఏమిటి? సారా తాగి, కారాకిళ్ళీ బిగించి సానికొంపల వెంబడి తిరుగుతూ సప్త వ్యసనాలకూ బానిస అయిన మీ కొడుకు కులం ఏమిటి?" అని అడిగాడు రామశాస్త్రి.

దానితో చైనులు కోపం తారాస్థాయి నందుకుంది. "ఏదో పోనీదో చెప్పుదో కొంత్ర ఉండనేకమా నీ అహంకారం? తలదాచుకుందుకో గూడుండనేకమా నీ గిర? ఉండు చెబుతాను! నిన్ను వీధులు పట్టించకపోతే నా పేరు చైనులే కాదు" అంటూ సభ్య ప్రపంచం ఉచ్చరించడం మాట దేవు డెరుగు కనీసం వినడానికి కూడా సిగ్గుపడే అసభ్య పదజాలంతో తిడుతూ వెళ్ళిపోయాడు.

మరో పక్షం రోజులు గడిచాయి. రామశాస్త్రి పేర ఓ రిజిష్టర్డు నోటీసు వచ్చింది. రామశాస్త్రి అనుభవిస్తున్న పొలం, నివశిస్తున్న యిల్లు తన తాత ద్వారా రామశాస్త్రికి సంక్రమించినవి కావడంచేత వాటిలో తన వాటా తనకు పంచి యివ్వకపోతే కోర్టు ద్వారా న్యాయం పొందవలసి ఉంటుందని కొడుకు లాయరు ద్వారా యిప్పించిన నోటీసది.

రామశాస్త్రి వెంటనే తన పేరనున్న ఆస్తి కొడుకుపేర మార్పించి దస్తావేజు తిరుగు టపాలో పంపించాడు. అప్పటికి గణేష్ మెట్రిక్ పాసయ్యాడు. అది యూనివర్సిటీకంతా సర్వోత్కృష్టుడుగా.

రామశాస్త్రి గణేష్‌ను కాలేజీలో చేర్పించాడు. అతడు మెట్రిక్‌లో తెచ్చుకున్న మార్కుల ఆధారంగా అయితేఏమి, అతడు జన్మించిన కులం ఆధారంగా అయితేనేమి ఆనాటినుండి గణేష్ భారం యావత్తూ ప్రభుత్వమే తీసుకుంది.

గణేష్ అప్పటికి కొద్ది సంవత్సరాల పూర్వం నుండి రామశాస్త్రిని 'బాబయ్యగారూ!' అని పిలవసాగాడు. రామశాస్త్రి కూడా 'నాయనా!' అనే గణేష్‌ను పిలిచేవారు. గణేష్‌ను కాలేజీలో చేర్పించి తిరుగు ప్రయాణం కట్టిన రామశాస్త్రి నుద్దేశించి, "బాబయ్యగారూ! ఉన్న యిల్లు, భూమి మీ అబ్బాయి హస్తగతం చేసుకున్నారు. మరి నా చదువు గట్టెక్కి నాలుగు రాళ్ళు సంపాదించుకునే వరకూ మీరు కాలక్షేపం చెయ్యడం ఎలా? నాకు నెలనెలా వచ్చే స్కాలర్‌షిప్పులో ఏదో కొంత మీకు

పంపిస్తాను" అన్నాడు.

"చూడు నాయనా! నీకు వచ్చే స్కాలర్‌షిప్పు గోచీకి పెద్ద అంగోస్త్రానికి చిన్న. నువ్వు ఎంతో పొదుపుగా వాడుకుంటేనే గాని అది నీ అవసరాలకే అంతంత మాత్రంగా ఉంటుంది. నా సంగతి అంటావా? జీవితంలో చరమాంకానికి చేరినవాణ్ని. ఏవో నాలుగు ప్రయివేట్లు చెప్పుకుంటే బ్రతుకు వెళ్లమారిపోతుంది. నా గురించి నువ్వేం దిగులుపడకు. నువ్వు ఐ. ఏ. ఎస్. ఆఫీసరువి కావాలన్నది నా ఆకాంక్ష. అదే నీ ధ్యేయంగా పెట్టుకో!" అని వెళ్లిపోయాడు రామశాస్త్రి.

శరవేగంతో పరుగెత్తడం కాలం లక్షణం.

ఓడలను బళ్ళుగానూ, బళ్లను ఓడలనుగానూ మార్చడం కూడా కాలం తాలూకు ఓ విచిత్రం.

రామశాస్త్రి ఆకాంక్షకు అనుగుణంగా గణేష్ ఐ. ఏ. ఎస్. అయ్యాడు. తమ పక్క జిల్లాకు కలక్టరయ్యాడు.

తాను కలక్టరు కాగానే రామశాస్త్రిని తన దగ్గరకు వచ్చి ఉండమని ఉత్తరం కూడా రాశాడు.గణేష్ చదువు సాగుతున్న కాలంలో పడరాని పాట్లు పడ్డాడు రామశాస్త్రి. ఎక్కడ పని దొరికితే ఆ పని చేసుకుంటూ ఎన్నో ప్రదేశాలు తిరిగాడు. తిరిగి స్వగ్రామానికే చేరుకోవాలన్న తపన ఎక్కువకావడంతో అక్కడికే చేరుకున్నాడు.

బ్రాహ్మణ్యంలోఎలాగూ తనను చేరనివ్వరు. తలదాచుకుందుకు గూడు కూడా లేదు. ఎలాగా అని రామశాస్త్రి మథనపడుతున్న సమయంలో ఆపద్బాంధవుడులా ఆదుకున్నాడు పెదకాపు.

పెదకాపు తన కొబ్బరితోటలో వున్న పశువుల కొట్టంలో కొంత మేర శుభ్రం చేయించి శాస్త్రికి వసతి ఏర్పాటు చేశాడు. తన మనుమలను శాస్త్రి వద్ద చదువుకుందుకు పంపిస్తూ స్వయంపాకం ఏర్పాటు చేశాడు. మధ్య మధ్య వృద్ధాప్యం కారణంగా

ఎవడు కొడుకు?

అనారోగ్యానికి గురవుతూ లేచిన రోజున లేస్తూ లేవలేని రోజున పడకేస్తూ రోజులు దొర్లించుకు వస్తున్నాడు రామశాస్త్రి.

సరిగా అలాటి తరుణంలో గణేష్ ఉత్తరం అందింది శాస్త్రికి. కాని వెంటనే వెళ్లి తన భారం అతడిపై మోపడం భావ్యంగా అనిపించలేదు రామశాస్త్రికి. కాకపోయినా "తను గణేష్‌కు చేసిందేపాటి?' అని కూడా అనుకున్నాడు.

ఒకసారి జ్వరపడి ఆ పట్టు పట్టు పదిరోజులు లేవలేకపోయాడు రామశాస్త్రి.

"గణేష్‌కు కబురు పెట్టమంటారా?" అని అడిగాడు పెదకాపు.

శాస్త్రి అంగీకరించలేదు. జ్వరం తగ్గింది. కాని నీరసం తగ్గటంలేదు. పెదకాపు అతడిని ఆదుకుంటున్నాడు.

"బాగా నీరసపడిపోయారు. కనీసం మీ అబ్బాయి దగ్గరకైనా వెళ్లండి. ఎంతయినా కన్న కొడుకు. మీ ముప్పు గడపవలసిన వాడు. పైగా మీరు అతడికి ఆవగింజంతయినా అన్యాయం చెయ్యలేదు. ఏదో అప్పట్లో మాట మీద మాట అనుకున్నా అతడు మీకు కొడుకు కాకపోతాడా మీరతనికి తండ్రి కాకపోతారా? రక్త సంబంధాలంత సులువుగా తెగిపోతాయా చెప్పండి! పెద్దవారై పోయారు. ఎన్నాళ్లిలా ఒంటరిగా బాధపడ్తారు!" పెదకాపు అభ్యర్ధన కాదనలేక కన్నకొడుకు దగ్గరకు వెళ్లడానికి ఒప్పుకున్నాడు రామశాస్త్రి.

మరునాడుదయం పెదకాపు స్వయంగా దగ్గరుండి బస్సెక్కించాడు రామశాస్త్రిని. కొడుకు ఉంటున్న ఊరికి భోజనాల వేళకు చేరుకున్నాడు శాస్త్రి. తన బావమరిది యిల్లే కనుక తనకు తెలిసినదే కనుకనడిచి ఇంటికి చేరుకున్నాడు.

ఇంటి వాకిటనే ఎదురుపడ్డాడు కొడుకు. రామశాస్త్రి కొడుకు వైపు ఉత్సాహంగా నడిచి, ఆనందంగా పలకరించబోయాడు.

"ఆగక్కడ!" గద్దించాడు కొడుకు.

రామశాస్త్రి చటుక్కున ఆగిపోయాడు.

"ఎవరు నువ్వు?" పెడసరంగా అడిగాడు కొడుకు.

కొరడా దెబ్బ తగిలినట్టు విలవిలలాడింది రామశాస్త్రి మనసు. కళ్లు చెమర్చాయి. తమాయించుకుని, "నీ తండ్రినిరా!" అతడి గొంతులో జీర.

"వెళ్లు వెళ్లు! ఏనాడయితే నువ్వు నా మాటకు విలువివ్వలేదో ఆనాడే తెగిపోయింది ఆ బంధం. పెంచుకున్నావుగా ఒకణ్ని! వాడి దగ్గరికే వెళ్లు!"

లోపల నుండి అప్పుడే బయటకు వచ్చిన రాజ్యం కళ్లబడింది ఆ దృశ్యం.

"అదేమిటిరా నాయనా! చెట్టంత తండ్రిని పట్టుకుని అలా అంటావు?" అంది.

"ఓహో! అలాగా! ఇవాళ నీకూ పుట్టుకొచ్చిందన్న మాట! అయితే ఇకనేం? నువ్వూ వెడితే సరి!" అన్నాడు. 'మీరిద్దరూ దారినిపోయే తద్దినాలు సుమా!' అన్నట్టుందతడి కంఠస్వరం.

రాజ్యం ఖిన్న వదనంతో నిలబడిపోయింది.

రామశాస్త్రి వెనక్కు తిరిగాడు. లాల్చీ జేబుపై నుండే తడిమాడు. ఉత్తరం చేతికి తగిలింది. గణేష్ ప్రేమగా తనను రమ్మని పిలుస్తూ రాసిన ఉత్తరం అది.

రామశాస్త్రి నెమ్మదిగా నడవసాగాడు. తనే కొడుకు నిర్దాక్షిణ్యంగా తనను తరిమివేశాడన్న విచారం యిప్పుడతని మనసులో ఎంత మాత్రం లేదు.

తన గమ్యం నిర్ధారణ అయిపోయింది.


మిథున్-సుమలత



మిథున్ చిత్రాలు అనేకం ఫ్లాప్ అయినప్పటికీ యిటీవలి కొన్నిచిత్రాల (అంత హిట్ కాకపోయినా) పుణ్యమా అని బిజీ హీరో అయిపోయాడట. 'త్రినేత్ర', 'స్వర్గ్‌యహా నరక్‌యహా' అనే చిత్రాల షూటింగ్ కార్యక్రమంలో నిమగ్నమయ్యాడు మిథున్. విమల్‌కుమార్ దర్శకత్వంలో తయారవుతున్న 'స్వర్గ్ యహా...' చిత్రంలో మిథున్ సరసన సుమలత నటిస్తోంది.

ఈ చిత్రంలో ద్విపాత్రాభినయం చేస్తున్న మిథున్ తండ్రీ కొడుకుల పాత్రల్లో కనిపిస్తాడు. తండ్రిగా వేస్తున్న మిథున్‌కు జంటగా సుమలత, కొడుకు జంటగా శిల్పా శిరోద్‌కర్ నటిస్తున్నారట.

యువతా కవితా



కంపు ప్రయాణం

క్రిక్కిరిసి ఉంది హౌరా ఎక్స్‌ప్రెస్!
ఔరా! పెట్టెల నిండా మగవాళ్ళే!
ఎక్కడ చూసినా ఆడవాళ్ళేనని వాపోతా రెందుకో!
ఒకడి దగ్గర సిగరెట్టు కంపు,
మరొకడి దగ్గర బ్రాందీ కంపు,
ఇంకొకడి దగ్గర చుట్ట కంపు,
వేరొకడి దగ్గర బీడీ కంపు,
కొందరి దగ్గర చెమట కంపు,
మరి కొందరి దగ్గర పేకాట కంపు.
కొందరి దగ్గర
ఆడవాళ్ళను చూడగానే వెధవ్వేషాలు వేసే,
కుళ్ళు కంపు!
మరి కొందరి దగ్గర బడాయి కంపు.
వెరసి, బండి నిండా ఓ 'మగ కంపు'
తప్పుకుని నిలబడదామంటే,
ప్రక్కన టాయిలెట్ కంపు!
బొగ్గు ఇంజనయితే పొగ కంపు!
స్టేషన్లో ఆగితే మురుగు కంపు!
ప్లాట్ ఫారం మీద,
కుళ్ళి పోయిన పళ్ళ కంపు!
వద్దు బాబోయ్! రైలుబండి ప్రయాణం!!

–డి. హేమలత

నిరీక్షణ

రమ్ము స్వామీ! ఈ నిషిద్ధ గృ
హమ్ము చెంతకు చేరగా
రమ్ము స్వామీ! నా హృదయక్షే
త్రమ్ము వెన్నెలలూరగా!
కరకు బండలు కరిగి విలస
త్కరుణ జలములు నిండగా...
తరుణ కాలపు పైరు పచ్చలు

తరుగకుండగ పండగా!
ముళ్ళకంచెల ఛిద్ర భావము
ముక్కలౌచు నశింపగా...
జాజిల్లి సమతా మమత ప్రతి
రోజు రోజు హసింపగా!

నిట్ట నిలువున కూల్చగలవిక
అట్టహాసము మాయగా...
విశ్వ సమ్మోహన వినిర్మల
వేణుగానము మ్రోయగా!

బంధజారిన నేల యెకను
పండువై కనిపింపగా...
పావనం భైప త్యాణువు బ్బృం
దావనిని తల పింపగా!!!

–ఎం. పి. జానుకవి

వాడు-వీడు

వాడు నడిచేది రాజవీధిలో
వీడు నడిచేది మరుభూమిలో!
వాడు తిరిగేది రమ్య హర్మ్యాల్లో
వీడు తిరిగేది మురికి కూపాల్లో!
వాడు కదిలితే వీవన సంరంభం
వీడు కదిలితే వంత తాపనం!
వాణ్ణి చూస్తే ఆరాధ్యం
వీణ్ణి చూస్తే అపహాస్యం!
వాడు పలికితే వేదఘోష
వీడు పలికితే వెధవ భాష!
మరి తేడా...?
వాడు మేయరే!!!
వీడు బెగ్గరే!!!

- వెఱద కవీంద్ర

గుర్తింపు


ఠాగూరు కవిత్వంలో
తప్పుల గుంతలు తవ్వి
కుప్పలు పోసిన మహానుభావులే–
గొప్పగా ఉంచన్నారు కడకు!
శ్రీశ్రీ వ్రాసిందంతా
సినాదాల హోరు తప్ప
కవిత్వపు జోరు లేదని
మడత పేచీ పెట్టిన వారే–
యుగ కవి శ్రీశ్రీ
యుగ కవిత అతని కవిత– అని
మడత విప్పి జెండా
ఎగుర వేశారు మరి!
దీక్ష– దక్షత ఉన్నపుడు
కాలం– కర్మం కలిసి వస్తే
బతికి ఉన్నపుడో – లేక
గతించిన తర్వాతో కవికి–'గుర్తింపు'!

కాణిపాకం లింగన్న

పొలిటీషియన్

ఓ అబ్బాయి పుట్టాడు
అమావాస్యనాడు...
అయితే దొర
లేకుంటే దొంగ
అవుతాడనుకున్నాం ఆనాడు...
ఈనాడు-
అతను 'దొంగల్లో దొర' అయ్యాడు!

- సాదనాల వేంకటస్వామినాయుడు



ఇంతవరకూ సాగిన కథ : 2 ప్రేమజంట శౌరి, ధీరలవి ఎదురు బదురు యిండ్లు. వారి ప్రేమకు మొదట పచ్చజండా వూపిన పెద్దలే తుదకు అడ్డుగోడలై నిలుస్తారు. ఎన్నికల్లో ఓడిపోయిన పెద్దలు తమ పిల్లల పెళ్లిళ్ల చేయాలని తాపత్రయపడటం ప్రారంభిస్తారు. ధీర, శౌరీ తాము ఉద్యోగాలు సంపాదించుకుని తమ కాళ్లపై తాము నిలబడితేకానీ తమ ప్రేమ ఫలించదనే నిర్ణయానికి వస్తారు. ఉత్తరమో, దక్షిణమో సమర్పిస్తేకానీ ఉద్యోగాలు రావనే ఉద్దేశ్యంతో ఆ వేటలో పడతారు.

"ఇక ఎక్కువగా వాగితే నీ బొట్టు చెరిపేసి సన్యాసుల్లో కలుస్తాను. జాగ్రత్త. ఆ సప్తగిరిగాడి కూతురి పిల్లలా మన వంశోద్ధారకులు. ఆ పిల్లలు పెట్టే తద్దినం కూడు తినలేక నా ఆత్మచస్తుంది. వద్దు.... గంగా... వద్దు...

ఆ పిండాలు మనింటి పిల్లులు కూడా తినవు. ధీరని కలలో కూడా కోడలిగా వూహించకు. ఇక ఆ సప్తగిరిగాడి ఊసెత్తితే చాలు నీ బొట్టు చెరిపేస్తాను. జాగ్రత్త".

సప్తగిరిని ఎదుర్కోడానికి శారీరకంగా, ఆర్థికంగా బలం లేక ఒంటికాలిపై గంగమ్మ మీద విరుచుకు పడుతున్నాడు శ్రీశైలం.

"మీ పెదధోరణి మీదే గాని నా మాట చెవిన పడనీయరుకదా. శౌరి ఉద్ధరించింది గుమాస్తా చదువు. ఉద్యోగమా లేదు. ఆస్థికి తగ్గ అప్పులున్నాయి. ఏదో వాడు ధీర అంటే మనసు పడుతున్నాడని-"

గంగమ్మ మాటలు తుంచేస్తూ "వాడి ముద్దు చెల్లించ మంటావు. అదేగా నీ ఏడుపు. ఆడపిల్ల తండ్రైన ఆ సప్తగిరిగాడికే అంత పొగరుంటే నాకెంత గీరవుండాలి. నువ్వేం కంగారుపడకు. ఇప్పటికిప్పుడు మన శౌరిని బేరానికి పెడితే కోట్లకి కోట్లిచ్చి తన్నుకు పోతారు. నీ కింకా అనుమానమా. చూపిస్తా నా తడాఖా. ఇప్పటికప్పుడే హైదరాబాద్ వెళ్లి మన అబ్బాయిని అమ్మేస్తా" మీసాలు మెలేస్తూ ప్రగల్భాలు పలికాడు శ్రీశైలం.

"రాజకీయం చేయడానికేగా మీరు హైదరాబాద్ వెళ్ళేది. పరస్త్రీ పదవి వ్యామోహం కన్నా అత్యంత నికృష్ట దుర్వ్యసనం పదవీ వ్యామోహం."

అతని అంతరంగం బాగా తెలుసు కాబట్టి అతి సులభంగా ఊహించింది గంగమ్మ. ఆమె అనుమానం ఆమెకుంది.

"ఛఛ. నోర్మూయి. ల్యాండ్ సీలింగ్ పుణ్యమాని భూస్వాములు పట్నాలకి పలస వెళ్ళి బిల్డింగ్ స్వాముల్లా మారారు. ఇళ్ళ స్థలాలకున్న విలువ పంట పొలాలకి లేదు. అందుకే సిటీకి వెళ్తున్నాను. మన అబ్బాయిని కోటికి తక్కువకి అమ్మను. మనవాడికి అంత రేటు పలికే వరకు హైదరాబాద్ వదలను. ఇక మాటలు పెంచకు. పెంచావా బొట్టు చెరిపేస్తాను."

గంగమ్మ సెంటిమెంట్‌పై చిందులేస్తూ అఘమేఘాలపై హైదరాబాద్ బయలుదేరాడు శ్రీశైలం. పోయేవాడు తన దారిన తానుపోక "మా అబ్బాయి అసహ్యించుకునేలా ధీర జీవితాన్ని నాశనం చేయాలి" అంటూ నంది చెవికి తడిచేశాడు.

శ్రీశైలం హైదరాబాద్ వెళ్ళాకా, ఎప్పుడు ఎటువంటి దుర్వార్త వినవలసి వస్తుందోనని భయపడుతూ కుంకుమ భరిణని చేతికి అందుబాటులో వుంచుకుంది.

భర్త శాడిస్టు మెంటాలిటీని మరవడానికి ప్రయత్నిస్తూ గత స్మృతుల నుంచి బయటపడి కొడుక్కి ధైర్యం చెబుతూ అతని వెన్ను నిమురుతూ దైవధ్యానం చేయసాగింది గంగమ్మ.

సరిగ్గా అదే సమయంలో "టెలిగ్రాం" అని కేక వినబడగానే ఆమె గుండె వడిగా వడివడిగా కొట్టుకుంది. చెమట పట్టింది.

విసురుగా వీధి తలుపు తీసి టెలిగ్రాం అందుకున్నాడు శౌరి.



టానా-ఆంధ్ర సచిత్ర వారపత్రిక సాహితీ సంబరంలో రు. 5 వేల బహుమతి పొందిన నవలిక

"ధీర... డాటర్ ఆఫ్ సప్తగిరి" అని చదివి "ఇది మాది కాదయ్యో" అంటూ విసుక్కుని తిరిగ్గా నాలిక్కరచుకున్నాడు.

"సారి సార్... ఇది మీది" అంటూ ఇంకో టెలిగ్రాం ఇచ్చాడు మెసెంజర్.

"మీ నాన్న కేమయిందిరా" నిలువెల్లా వొణుకుతున్న గంగమ్మ కంఠంలో జీర.

"ఇప్పటి వరకు బాగానే వున్నారు. ఉన్నపళంగా నందిని హైదరాబాద్ పంపమని టెలిగ్రాం ఇచ్చారు" గంభీరంగా అన్నాడు శౌరి.

"ఇక్కడ పోరు ఛాలక అక్కడ కూడా సప్తగిరితో గొడవ పడుతున్నారా.... నేనేం చేయాలి దేవుడో" బిగ్గరగా రాగాలు తీస్తూ ఏడవసాగింది గంగమ్మ.

అంతవరకు పడుకుని వున్న నంది చివ్వున లేచి "మీరేం దిగులు పడకండి. అయ్యగారికి కాపు కాస్తూ సప్తగిరి చేత మట్టి ఎలా కరిపించాలో నాకు బాగా తెలుసు. హైదరాబాద్‌లో నా దోస్తులు చాలామంది వున్నారు" అంటూ ధైర్యం చెప్పసాగాడు.

శ్రీశైలం బస చేసిన విడిది వివరాలు చెబుతూ నందికి వంద నోటిచ్చాడు శౌరి.

సరిగ్గా అదే ముహూర్తంలో సప్తగిరి ఇంటి మైన్‌గేటుదాటి రోడ్డుమీదికి వస్తున్న గరుడ కంఠం బిగ్గరగా వినబడింది.

"హైదరాబాద్ జైలు నాకు కొత్తేమీ కాదు. శ్రీశైలం అంతు చూస్తాను అయ్యగారిని క్షేమంగా తీసుకు వస్తాను మీరు మాత్రం జాగ్రత్తగా వుండండి పోకిరి వెధవలు పొంచి వున్నారు."

రోడ్డు మీదికి వచ్చిన నందీ, గరుడా ఢీకొనలేదు గాని, ఒకరినొకరు గుర్రుగుర్రుగా చూసుకుని రంకె వేశారు.

3

సూర్యుడి కన్నా ముందే నిద్రలేచిన శౌరి ఏడు గంటలకల్లా ట్రిమ్‌గా తయారైనాడు. భుజానికి తగిలించుకున్న బ్యాగ్‌లో పదివేల నోట్లకట్టలు కొప్పెట్టేశాడు.

"అమ్మా.... ఉద్యోగాల వేటకి వెళ్తున్నాను" అంటూ హుషారుగా రోడ్డు మీదికి వచ్చాడు.

చాటుగా, ఓరగా, అలవాటుగా ఎదురింటికేసి చూశాడు.

ధీర జాడ కనపడక పోవడంతో ఈ సారి కూడా ఫైలయ్యిందని దిగులు పడ్డాడు. గుప్పుమని కోపం పొంగింది. ఆమెపై కాదు. తనని పత్తేదార్‌లా పరిశీలిస్తున్న తల్లిని చూసి. అలానే నిల్చుంటే ప్రమాదమని ముందుకు సాగాడు.

శౌరి పోకడకి మనసారా దీవించలేక అలాగని కసితీరా శపించలేక ఎటూ తోచనట్లుగా వరండాలో పచార్లు చేస్తున్నది గంగమ్మ.

ఎంతైనా తల్లి మరి!

ఆఫీసర్ దిగంబరానికి ఇలా పైకం చదివించి అలా అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకోవాలని వువ్విళ్ళూరుతూ గబగబా నడుస్తున్నాడు శౌరి. కాదు, కాదు గాలిలో తేలిపోతున్నాడు.

ఆఫీసరుండే 'సంపద కాలనీ'కి వచ్చాడు. అది కాకులు దూరలేని కాంక్రీట్ కట్టడాల కాలనీ. అక్కడ కార్లు కనబడుతున్నాయి గాని పాదచారులు కనిపించడం లేదు. నిర్మానుష్యంగా మోటర్ కాలుష్యంతో నిండి వున్నాయి రోడ్లు.

తనకి ఎదురుగా వస్తున్న ఎలుగు గొడ్డుని చూడగానే శౌరి వెన్నులో భయం జరజరా పాకింది. అతనికి చెమటలు పట్టాయి. కళ్ళు విప్పించి చూశాడు.

అది భల్లూకం కాదు. ఏ నడివయసు లంబోదరుడు రొప్పుతూ, రొజుతూ నడకలాంటి పరుగుతో దొర్లుతూ వస్తున్నాడు. బ్లాక్ కలర్ కట్ డ్రాయర్, నీరుకావి రంగు చేతుల బనీను ధరించాడు. దూరంగా వినబడుతున్న చావు మేళానికి వొళ్ళంతా కదిలిస్తూ ఆనంద తాండవం చేస్తున్నాడు.

అతని విచిత్ర వైఖరికి విస్తుపోతూ, చివరికి ఎలాగైతేనేం ఆఫీసర్ బంగళాకి చేరాడు శౌరి. మైన్‌గేటు కిరువైపులా 'సంపద కోట' 'దిగంబరం ఆఫీసర్' అనే నేమ్ బోర్డులు వ్రేలాడు తున్నాయి. బంగళాముందు ఆవరణలో లెక్కకి అందని మనుషులు హడావిడిగా తిరుగుతున్నట్లు, బిగ్గరగా అరుస్తున్నట్లు శబ్దాలు వినబడుతున్నాయి.

శౌరి మనస్సేదో కీడు శంకిస్తున్నది. కుడికన్ను మాత్రం ఎడతెరిపి లేకుండా అదురుతున్నది. అంటే తనకు అంతా శుభమే జరుగుతుంది. అయినా ముందుకెళ్ళడానికి జంకాడు. వాహనాల గుంపులో పోలీస్ జీప్ కనబడగానే అతని గుండె గుభిల్లుమంది. వెనక్కి రెండడుగులు వేశాడు.

"మీరూ ముడుపు చెల్లించడానికే వచ్చారా" అని పాము బుసలా వినబడేసరికి గిర్రున వెనక్కి తిరిగాడు శౌరి.

ప్రశ్నించిన వ్యక్తి పంచె, లాల్చీ కట్టినా, అతని బుజంపై పాంట్ షర్ట్ వ్రేలాడుతున్నాయి.

"ట్రాన్స్‌ఫర్ కోసం తెల్లవారు ఝామున ఆఫీసర్ గారికి నిలువుదోపిడీ ఇచ్చినవాడు పిచ్చొడై పరారైనాడు. మీకు ఎదురుబడే వుంటాడు." తాపీగా అంటూ బీడి వెలిగించాడా వ్యక్తి.

అసలు విషయం అర్థంగాక "వివరంగా చెప్పండి" అంటూ ముఖం చిట్లించాడు శౌరి.

"నేనూ ఆఫీసర్ గారి బాపతు క్లాత్‌నే. బేవర్సుగా చెప్పలేను" చిట్కా చేస్తూ చేయి చాపాడు.

ఈ తద్దినం తప్పదని పది చదివించాడు శౌరి.

"యాంటీ కరప్షన్ డిపార్ట్‌మెంట్ వారు ఆఫీసర్‌గార్ని చుట్టుముట్టి కరన్సీకట్టలూ, బంగారు కడ్డీలూ, వెండి ముద్దలు, ఇళ్ళూ పొలాల తాలుకు–"

ఆ వ్యక్తి చెప్పే మాటలు వినలేక, అక్కడ వుంటే పోతే ప్రమాదమని తోక ముడిచాడు శౌరి. పరిపరి



విధాల విలపిస్తున్నాడు.

ఈ రైడింగ్ రేపు జరిగితే బాగుండేది. ఈ రోజు ఉద్యోగం దొరికే ఛాన్సు పోయిందనే దిగులు ఒకవైపు. లేటుగా రావడం వల్ల పదివేలు మిగిలాయనే ఆనందం మరో వైపు లాగగా, ఆ టగ్‌ఆఫ్‌వార్‌లో అతని శిరో వేదన పెరిగింది.

అంతా మంచికే జరిగిందని రాజీ మనస్తత్వంతో కాళ్ళీడ్చుకుంటూ నడుస్తున్నాడు శౌరి.

తండ్రి– పెళ్ళి గుర్తుకు రాగానే అగ్నిలో ఆజ్యం వేసినట్లు భగ్గున మండాడు. ఎదిరిస్తే, తండ్రి తన చేతికి చిప్పనిస్తాడు.

కూలి పని చేసైనా కడుపు నింపుకోవాలని అటూ ఇటు చూసి నేరుగా చిటుల్లై కంపినీ ఆఫీసులోకి దూరాడు శౌరి.

మేనేజర్ని కలిశాడు.

"సార్....నాకు జాబ్ కావాలి. ఏ పనైనా చేస్తాను. ఏదో ఒక ఉద్యోగం ఇవ్వండి" బ్రతిమాలకుండా కొంచెం దాష్టికంగానే దేబిరించాడు శౌరి.

అతని చొరవకి కోపించక, అలా అని కరుణించక, యాంత్రికంగా అడిగాడు మేనేజర్.

"ఏమైనా అనుభవం వుందా?"

"క్లర్క్‌గా లేదు. కూలీగా వుంది. ఎల్. కె. జీ నుంచి పుస్తకాల మోపులు మోయడం వల్ల ఎంత బరువైనా అవలీలగా ఎత్తగలను."

"వెరీగుడ్. వృద్ధిలోకి వస్తావు. సరైన థింక్ వచ్చావు. వీధి బడిలో తెలుగు చదవడం వల్ల నీ అనుభవం నాకు లేదు. ఈ కంపెనీ ఎత్తేస్తున్నారు. ఫర్నిచరంతా లారీల్లో లోడ్ చేయాలి.... నాకు తోడుగా నువ్వు కూడా–"

మేనేజర్ మాటలు పూర్తి కాలేదు. ఆవేశంతో ఆకాశమంత ఎత్తు ఎగరబోయిన శౌరికి రూఫ్ అడ్డు తగిలి తల బొప్పి కట్టింది. రెండు కిలోల పౌడర్ పులిమినా తెల్లబడని నల్లటి ముఖంతో రోడ్డెక్కాడు.

యాదృచ్ఛికంగా అతన్ని కలిశాడు యోగి. వాళ్ళిద్దరూ క్లాస్ మేట్స్ కావడంతో అవలీలగా కాఫీ హోటల్లో చోటు చేసుకున్నారు.

తన ఉద్యోగ వేట అనుభవాలు ఏకరువు పెడుతూ, ఉదాసీనంగా వున్న యోగి వంక గుచ్చిగుచ్చి చూస్తూ "నీకేం కర్మకాలిందిరా... ఆముదం తాగుతున్నావు" ఎద్దేవా చేస్తూ ఆరాలు ప్రారంభించాడు శౌరి.

ఆముదం తాగిన వాడిలా రోజులు దొర్లించ వలసిన దుస్థితి యోగికి లేదు. గవర్నమెంట్ ఉద్యోగం వెలగబెడుతున్నాడు.

వాడు మేనత్త కూతుర్నే పెళ్ళాడ బోతున్నాడు. అంతా బాగానే వుంది కాని పెళ్ళెప్పుడని అతని బాధ?!

తాను రచయిత్రిగా ఎదిగితేనే పెళ్ళంటుంది అతని మరదలు సప్తమి.

అక్కడే అతనికీ, సప్తమికి పేచీ వస్తున్నది. ఓనమాలుతో గాక ఎ. బి. సి. డి లతో అక్షరాభ్యాసం చేసిన సప్తమి ఎం. కాం పూర్తి చేసింది. ఇప్పుడు తెలుగు గుణింతాలు నేర్చుకుంటూ సైన్స్ ఫిక్షన్ రాసే ప్రయత్నంలో వుంది. ఆమె రచనలు తెలుగు అచ్చులో ఎప్పుడొస్తాయో, తనకి పెళ్ళి గీత వుందో లేదో తెలీక తల్లడిల్లుతున్నాడు యోగి.

"సప్తమి రచయిత్రిగా ఎదగాలని నాకూ వుంది: తాను ఏపుగా ఎదిగిన తరువాత ఒడలాంటి కారూ, ఆరడుగుల వరుడు కావాలంటే నేను ఖర్చైపోతాను" వలవలా వాపోయాడు యోగి.

"మేనమామా, మేనత్తల బిడ్డలు. చిన్నప్పటి నుంచి ఆలు మొగల్లా పెరిగారు. తాను ఎంత ఎత్తుకు ఎదిగినా నీ ప్రేమని కాదనదు సప్తమి" నచ్చచెప్ప సాగాడు శౌరి.

"మనం మనుషులంరా. అయినా నువ్వు మాత్రం తక్కువ తిన్నావా? ఆలస్యం చేస్తే ధీరని ఎవరైనా ఎగరేసుకు పోతారని విఫల ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నావు."

శౌరి ముఖం వివర్ణమయింది. విసరంత పరుషంగానే అన్నాడు. "మా ప్రేమని శంకించకురా. సాక్షాత్తు కుబేరుడు వచ్చినా తలవంచదు ధీర."

"అది నీ అభిప్రాయం." క్షణం ఆగి "మీ ప్రేమకి చిన్న షాక్ తగిలితే గాని మీ అంతరంగాలు బయట పడవు" దురాలోచన చేయటం లేదు యోగి. దూరాలోచన చేస్తున్నాడు.

* * * * * *

"అమ్మా... ఏం తోచటం లేదే... అలా... సప్తమి వాళ్ళింటికి వెళ్ళి వస్తాను" మారం చేస్తూనే చెప్పు తేసుకుంది ధీర.

ధీర ఫ్రెండ్ సప్తమి. అందుకే కూతురిపై ప్రశ్నల వర్షం కురిపించలేదు మంగమ్మ.

పొరలి పొరలి వస్తున్న ఆనందంతో చరచరా ఆఫీసర్ ఇంటికి చేరింది ధీర .

అదొక పెద్ద కొంప. అంత వరకు హుషారుగా వచ్చిన ధీర లంకంత కొంపలోకి దూరబడ్డానికి జంకింది. శౌరిని తలచుకుని, లేని ధైర్యం తెచ్చుకుని, తడబడుతూనే కుడికాలు పెట్టబోయి ఆ ఇంట్లో ఎడంకాలు పెట్టింది.

సోఫాలో కూర్చుని పేపరు చదువుతున్న శఠగోపం, ఆమె వచ్చిన అలికిడికి పేపరు అడ్డు తొలగించాడు.

"నమస్కారం. నా పేరు ధీర. శ్రీ కామిగారు పంపారు." అంటూ తన హాండ్‌బాగ్‌లో భద్రపరిచిన కవరు ఆయనకిచ్చింది.

ఆమెని ఆపాద మస్తకం గుచ్చిగుచ్చి చూస్తున్న శఠగోపం ముఖంపై మందహాసపు ముసురు క్రమ్మింది.

ఆఫీసర్ చూపుకి తన నాటకం బెడిసి కొట్టిందని కంపిస్తూ చెమట్లు చిమ్ముతున్న ముఖాన్ని జేబు రుమాలుతో అద్దుకుంది ధీర.

"లోకజ్ఞానం లేనినీకు ఉద్యోగం కావాలి. నీకు కాబోయే మినిష్టర్ రికమండేషన్" ఈసడిస్తూ ఆమె ఇచ్చిన కవర్ని చింపేసి విసిరేశాడు ఆఫీసర్.

తనని దోషిగా నిరూపించగల సాక్ష్యం చిన్నా భిన్నమై పోగానే ఆమెలో బలం పెరిగింది.


గొంతు చించుకుంది.

"కామిగారిని ఇలా చిత్రవధ చేసినందుకు మీకేం శిక్షపడుతుందో తెలుసా"

"తెలీదు. చెప్తే వింటాను."

"నేను ఫోన్ చేస్తే చాలు మిమ్మల్ని అండమాన్ దీవులకి ట్రాన్స్‌ఫర్ చేస్తారు."

కెరటాలు- కేరింతలు



"తొందరపడకమ్మా" ఆ దీవులు ఆంధ్రప్రదేశ్ ఆధీనంలో లేవు. సైన్సు స్టూడియెంట్‌వా? చరిత్ర తెలియదా? ఈ రోజు పేపరు చూడు తెలుస్తుంది.

అనాలో చితంగా పేపరువంక చూసిన ధీర వొంట్లో రక్త ప్రసారం అరక్షణం ఆగింది.

'కాబోయే మంత్రి శ్రీ కామికి ఈ సారి కూడా మొండిచేయి. వచ్చే మంత్రివర్గ విస్తరణలో ఖాయమని హైకమాండ్ ఉత్తరములు.

"సార్థక నామధేయుడు కామి. జీవితాంతం కాబోయే మినిష్టర్‌గా చెలామణి అవుతాడు. ఆయన రికమండేషన్ నా దగ్గర చెల్లదు. అయినా నీ కులం నా కాస్టు వొకటే కాబట్టి పదివేలు సర్ది గుమాస్తా గిరిలో స్థిర పడు. నీదే ఆలశ్యం–" ఇంకా ఏదో వాగుతూనే వున్నాడు ఆఫీసర్ శఠగోపం. కందిపప్పు వున్నదా అన్న బేరానికి కందులు మా కొట్లో కారు చవకనే వ్యాపార ధోరణిలో మాట్లాడుతూనే వున్నాడు.

ఆ డబ్బే వుంటే ఈ నాటకం ఎందుకు ఆడుతానని సణుక్కుంటూ, ఆ రోజు పేపరు చూడనందుకు నాలిక కొరుక్కుంటూ రోడ్డెక్కింది ధీర.

రోడ్డుకిరువైపులా వున్న షాపులవంకా, ఆఫీసుల వంకా కన్నార్పకుండా చూస్తున్నది. ఆమెకి చిర పరిచితమైన బోర్డు కనబడలేదు.

ఫారిన్ గూడ్సు కంపెనీలో సేల్స్‌గరల్ ఉద్యోగానికై యాభై రూపాయలు తగలేసి అప్లై చేసింది. ఇంకా కాల్‌లెటర్ రాలేదు. అసలు విషయం ఆరాతీయాలని ఆ కంపెనీ కోసం వెతుకుతున్నది.

ఆమెకా కంపెనీ బోర్డు కనబడలేదుగానీ ఆ షాపుని గుర్తించింది. ఆ షాపుపై పసుపుకుంకుమలు రాసిన కొత్త బోర్డు వ్రేలాడుతున్నది.

కళ్లు చిట్లించి అక్షరాలు కూడ బలుక్కుని అతికష్టంగా చదివింది ధీర.

'ఇక్కడ అందంగా క్షౌరం చేయబడును. నేడే క్షౌరం చేయించుకోండి.

అంతా మోసం. కుట్ర. ఉద్యోగాలిస్తామని అప్లికేషన్‌కి యాభై దండుకుని ఫారిన్ కంపెనీ ఉడాయించింది.

నిరాశతో నీరుగారిపోయింది ధీర. కాసేపు సేద తీరడానికి సప్తమి ఇంటికి వెళ్లింది.

"టేబుల్‌పై గుట్టలు గుట్టలుగా పడివున్న బైండ్ పుస్తకాలవంక చూస్తూ చూచి వ్రాత రాస్తున్న సప్తమివంక ఆశ్చర్యంగా చూస్తూ ఆశ్చర్యంగా అడిగింది ధీర.

"ఏమిటి రాస్తున్నావు"

"ప్రేమ కాలుష్యం నవల సైంటిఫిక్ రీజనింగ్‌తో ఇనఫర్‌మేటివ్ నవల రాస్తున్నాను" టెక్కుగా తల ఎగరేసింది.

"చాలా పుస్తకాలు చదివి రాస్తున్నావే."

"చదవడమా... నా బొంద. నా లక్కీ నెంబర్ సెవెన్. డెబ్బై రిఫరెన్సు పుస్తకాలు సేకరించాను. గర్భిణీ స్త్రీ తీసుకోవలసిన జాగ్రత్తల దగ్గర నుంచి అంతరిక్ష విజ్ఞానం వరకు అన్ని గ్రంథాలు పోగు చేశాను. ప్రతీ



సెక్స్ పాత్రలంటే ఇష్టపడే కిమీ కట్కార్ పెళ్లి కాగానే సినిమాలకు గుడ్‌బై కొట్టవచ్చునని అనుకుంటున్నారు. ఈ లోగా వచ్చిన అవకాశాలను జారవిడుచుకోకుండా ఎటువంటి పాత్రనైనా చేసేందుకు ఆరాటు పడుతోందట. ఇటీవల సంతోష్‌కుమార్ చౌహాన్ తాను తీస్తున్న 'జిమ్మేదార్' చిత్రానికి సంబంధించి ఒక రొమాంటిక్ పాటను చిత్రీకరించాడట. అది వర్షంలో తడుస్తూ పాడేపాట. అప్పుడు ఎలాంటి డ్రస్ ఎలా అయిపోతుందో మనం ఊహించుకోవచ్చు కదూ! అందులోనూ తెల్లదుస్తులైతే ప్రేక్షకులు చెప్పిపోతారు కూడా! అలాంటి దుస్తుల్లోనే ఆ పాట చిత్రీకరణలో పాల్గొన్న కిమీ ఆనందం చెప్పనలవి కానిదట. పెళ్లయితే ఈ ఆనందం దక్కదనుకుందో ఏమో? అటువంటప్పుడు పెళ్లి చేసుకోకుండా వుంటే పోలా! ఎంచక్కా యిటువంటి సీన్లలో పాల్గొవచ్చు.

పుస్తకంలో ఏడోపేజిలో ఏడోలైన్ నుంచి పదహారోలైన్ వరకు యథాతథంగా నవల్లో కలిపేస్తున్నాను." ఆపసోపాలు పడుతున్నది సప్తమి.

"నీ నవల కామంగాని ఏ పాప యోగి బెంగ పడుతున్నాడు."

"యోగికెంత భ్రమాంతంగా వున్నాడు. మొన్న వచ్చినాడు మా అత్తయ్య గుంటూరులో ఒక మ్యాచ్ చూసిందట. యాభైవేల కట్నంతో మా బావని తన్నుకు పోవడానికి సిద్ధంగా వున్నారని గొప్పలు చెప్పింది" నిర్లక్ష్యంగా అంది.

"యోగి నిన్ను కాదని మరో మనువు చేసుకుంటాడా"

"ఆ అనుమాన నివృత్తికే నవల పేరుతో నా పెళ్ళి వాయిదా వేస్తున్నాను."

"ఇది చాలా అన్యాయమే సప్తమి"

"నిక్కార్సైన ప్రేమికుడైతే నా నవల అచ్చులో వచ్చే వరకు ఆగాలి."

"నీ కథలతో యోగిని హింసిస్తున్నావు"

నేరం మోపింది ధీర.

"నా కథలు– నేనూను. మొన్న ఓ ఎడిటర్ వినమర్యాదగా అడిగాడు. మీకేమైనా కథ వుందమ్మా అని"

తెల్లబోయిన ధీర తిరకాసు అందక తల గోక్కుంది.

"లేదని జవాబివ్వగానే ఇకనువ్వేం కథలు రాస్తావమ్మా అని మర్మగర్భంగానే మందలించాడు. సాఫీగా సాగితే లైఫ్‌లో థ్రిల్ వుండదు. అందుకే ఈ ప్రయోగం అన్నట్టు మరిచాను. నువ్వూ మాకోవ లో నిదానివేగా. మీ ప్రేమ కథకి ఉద్యోగాలొచ్చి పెద్దలు కత్తులు నూరుతూ వుండగా పోలీస్‌స్టేషన్‌లో పెళ్లి జరిగితే అది సర్వసాధారణ పేపరు వార్త అవుతుంది. ఇట్స్ పోగ్గ ఏ ఫాక్ట్ నాట్ ఫిక్షన్" మందహాసం చేస్తూ ఆగింది సప్తమి.

"తలా తోకాలేని వాగుడుతో నాకు పిచ్చెక్కించకు. శౌరి నాకోసం పార్క్‌లో వెయిట్ చేస్తూ వుంటాడు. నేను వెళ్లాలి. నాకేమైనా ఉత్తరాలు వచ్చాయా" బొప్పికట్టిన తలతో వేగిరపడుతున్నది ధీర.

తన ఉద్యోగాల వేట తల్లిదండ్రుల కంట పడకూడదని కెరాఫ్ సప్తమి ఎడ్రెస్ ఇస్తుంది ధీర.

"ఆ... వచ్చాయి. రెండు రిగ్రెట్‌లు, ఎటువంటి కారణాలు చూపకుండా దరఖాస్తు తిరస్కరించే అధికారం మా కుందని మూడు కార్డులు. అది సరేలేవే. నువ్వింత అర్జంట్‌గా వెళ్ళకపోతే శౌరి ఏ పిల్ల కొంగైనా పట్టుకుంటాడని భయమా" కిసుక్కున నవ్వింది సప్తమి.

"లేదు. మా ప్రేమని చులకన చేయకు. మమ్మల్ని ఎవరూ వేరు చేయలేరు." ధృఢంగా అంది ధీర.

"మీ ప్రేమకి పరీక్ష పెడతాను. తట్టుకోగలరా" సూటిగా అన్నా చిలిపిగా చూసింది సప్తమి.

'సై' అంటూ కళ్ళు ఎగరేసింది ధీర.

(ఇంకా వుంది)

ప్రశ్నావళి కె.రామలక్ష్మి

శ్రీకొండ నవీన, గూడూరు.

భారత దేశం తన్ను తాను రక్షించుకొంటూ దుర్భేద్యమైన దుర్గంగా ఎప్పుడు ఏర్పడుతుంది?

● దేశం ఓ రాజాకింవకో ఓ నియంత కింవకో వస్తే ఏమో చెప్పలేం గాని- ఇప్పుడు ఇంపాసిబుల్.

ఎం. కోటేశ్వరరావు, గుండాలపాడు.

నాకు తోచిందే న్యాయ మంటాను. మీరే మంటారు?

● ఒక్క మూర్ఖులు తప్ప ఎవరూ అలా అనరంటే మీరే మంటారు??

తనకి తప్పని పించక పోతే ఏ పని అయినా చెయ్యొచ్చు అంటాను.

● చిత్రం. అందులో ఎదుటి వ్యక్తికి బాధ లేకపోతే!

డి. రమేష్, బళ్ళారి.

రోజు రోజుకు ఆత్మహత్యలు ఎందుకు పెరుగుతున్నాయి? వీటికి పరిష్కారం ఏమిటి?సమాజం ప్రభుత్వం ఎంత వరకు బాధ్యత వహిస్తాయి వీటిని తగ్గించేందుకు?

● యువతనే కాదు ముదిమిని కూడా ఈ రోజు నిరుత్సాహం, నిస్తేజం పట్టి పీడిస్తోంది. తీర్చుకోలేని ఆశలని పెంచుకోడం, తీరలేదని బాధ పడడం మామూలై పోయింది. మానసికంగా బలం పుంజుకుందుకు ఇంటి వాతావరణం, సమాజపు పోకడ కూడా దోహదం చెయ్యడం లేదు.... ఆత్మహత్యా ప్రయత్నం ప్రభుత్వ దృష్టిలో నేరం. సంఘ సేవికుల దృష్టిలో అదో రుగ్మతకు చిహ్నం... ఎవరి పనులు వారు చేస్తూనే వున్నా - ఫలితాలు కనపడ్డం లేదు- కారణం ఈ రోజు ఈ సమస్య అంత తీవ్రరూపం దాల్చడమే. మద్రాసులో మహిళా సంఘాలు - కౌన్సెలింగ్ చేసి మనసు మార్చి కాస్త ధైర్యం యిచ్చే ప్రయత్నాలు ఎక్కువగానే చేస్తున్నాం. మరి ఆంధ్ర సంగతి నాకు తెలియదు.

చెల్లెలి పెళ్ళయ్యే దాకా అన్న పెళ్ళి చేసుకోకూడదా?

● మహారాజులాగా చేసుకోవచ్చునయ్యా. అదే మంచి పద్ధతి లేకుంటే నీ పెళ్ళి ఎప్పుడయ్యేను? నా పెళ్ళి ఎప్పుడయ్యేనని సాధించి పోసే అవకాశం వుండదు!

ముత్యం రమాదేవి, బళ్ళారి.

వనిత పత్రిక ముఖ చిత్రంగా మి ఫొటో పడినప్పుడు మీకు ఎలాంటి ఫీలింగ్ కలిగింది?

● అయ్యో -- ఇంకాస్త నాలాగా వుంటే బాగుండేది! అనిపించిందేమో మరిచి పోయాను! అయినా- నా నిజస్వరూపం మా వి ఏకే గారికీ, మా భూషన్ గారికే తెలుసు- చక్కగా తీసారు!!

జవాబుల కోసం మీ రెప్పుడైనా ఆరుద్రగారి దగ్గరకి వెళ్ళారా?

● ఎందుకూ? నేనేం నర్సరి స్టూడెంటునా??

లక్షలాదిని ఆకట్టుకున్న మహాభారత్, రామాయణం మిమ్మల్ని ఆకట్టుకోలే దెందుకని?

● వాటికి కావ్య లక్షణాలివ్వాలే గాని మత ప్రాముఖ్యం యివ్వడం బాగాలేదు. సినిమాగా హాయిగా చూడ కల్గిన నేను యీ వారం వారం సుత్తి భరించలేను. అయినా ఓ పక్క సెక్యులర్ అని చెప్పుకుంటూ ఇంత పవిత్ర మైన వంటూ టి. వికి పూజలు చేయించడం ఏమిటి? డబ్బు కోసం ప్రభుత్వం సారా, సిగరెట్లు అమ్మినట్టే కదా యిది కూడా?!

శ్రీనివాసులు పి. అనంతపురం.

నా వయస్సు 19. ఒక అమ్మాయిని ప్రేమించాను. ఆమె నా మనసంతా ఆక్రమించుకుంది...

* నీ ఉత్తరం సాంతం చదివానయ్యా, ఈ ఉత్తరం- నువ్వు ఏ సమరంగారికో రాస్తే- హాయి! సైంటిఫిక్ బదులిస్తారు. నేనైతే- 19 ఏళ్లకి ప్రేమేమిటి పిచ్చా వెర్రా? ముందు చదువు, అనికూకలేస్తాను.

జి. రమేష్‌బాబు, ప్రత్తిపాడు.

నేడు కులం మతం నుండి రాజకీయాలను విడదీసే మార్గం లేదంటారా?

* లేదు. కులాన్నే నమ్ముకుని పైకొస్తూన్న వాళ్లంతా ఏమైపోవాలని మీ ఉద్దేశ్యం??

మహమ్మద్ రఫీ, అయితానగర్.

కె.రా.గారూ మహిళా సంఘాలు అభివృద్ధి చెందాలంటే మహిళలు ఏం చెయ్యాలి?

* సలహా, సహకారాలకోసం- ఎదురు చూడకుండా పని చేయడం నేర్చుకావాలి.

మగవారిని ఆడవాళ్లు కట్నం అడిగేరోజు వస్తుందా?

* నేటి వివాహ వ్యవస్థ కుళ్లుతున్న తీరును చూస్తుంటే ఆ రోజు- వస్తుందని పిస్తుంది- పెళ్లంటే విముఖత చూపుతూ- తమ చదువులో, చేపట్టిన వృత్తిలో నిలదొక్కుకోవాలని చూస్తూన్న అమ్మాయిల సంఖ్య- ఎలా పెరిగిపోతోందో- చూడడం లేదా?!

డి. శ్రీకాంత్, పాపరాజుతోట.

కె.రా.గారూ మీరు రాస్తున్న రచనలో ఆరుద్రగారు 'ఇలా కాదు అలా' అని అంటే మీరు సరిచేస్తారా? లేక మీకు నచ్చినట్టే ఉంచుతారా?

* నేను రాసే రచన నా స్వంతం. దీన్ని ఎవరినీ చదవమని గాని, మెరుగుపరచమని గాని- యిచ్చే అలవాటు నాకులేదు. అయినా ఆరుద్రగారి కింకేంపని వుండదా- పెళ్లాం రచనలు చదువుతూ సరిచేస్తూ కూర్చుందుకు. చాలా మంది భార్యాభర్తలు రచయితలయినంత మాత్రాన వూహలు కలబోసి ఎలా రాయకల్గుతారు?- నాకర్థం కాదు.


మీరు ఎప్పటి నుంచి పాఠకులకు జవాబులిస్తున్నారు.

* చాలా ఏళ్లనుంచే?

గొట్టాపు దుర్గారావు, గోపాలపురం.

బ్రతుకు బాధలన్నీ మరిచిపోడానికి ఎంత ప్రయత్నిస్తున్నా మర్చిపోలేక పోతున్నా, ఏం చెయ్యాలి?

* బాధలే లెక్క పెట్టుకుంటూ కూర్చుంటే- అలాగే అనిపిస్తుంది.. కౌంట్ యువర్ బ్లెస్సింగ్స్ ఆల్సో. ఉత్సాహం- లేకుంటే కావాలని తెచ్చుకోవాలి. పనిలో పడి బాధలు మర్చిపోవాలి గాని బాధ పడుతూ కూర్చోకూడదు- ఆలోచించుకోండి. ○



ఈవారంలో మీ యోగం

20-7-1990 శుక్రవారం మొదలు
26-7-1990 గురువారం వరకు

మేషం: మీరు పత్రికాధిపతులా? మెరుగైన సమయం. పంపిణీదారులా? అధిక లాభాపేక్ష తగదు. గనుల వ్యాపారం చేయువారా? మేలే. రాజకీయరంగాన పెద్దగా కలిసిరాదు. అప్పులుంటే తీసూలయ్యే అవకాశమున్నది, ప్రయత్నించండి. స్త్రీలకు: వృత్తి పెంపు, ఆదాయమందు వృద్ధి, ఆరోగ్యవృద్ధి.

వృషభం: ఇంట 'శుభకార్య యత్నాలు' కొనసాగుతాయి. పూర్వం చెడిన వ్యవహారాలు సానుకూలమవుతాయి. వృత్తి యందు పూర్వపు స్నేహితుల వలన పెంపు చెప్పవచ్చు, ధనలోపం ఏమాత్రం రాదు. చిత్రరంగాన శ్రమించు వారికి చక్కని అవకాశాలు, దూరప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యం కొందరకు, స్త్రీలకు : పదిమందిలో ప్రసిద్ధి, గృహకార్యాచరణ మందు పెంపు.

మిధునం: నూతన మిత్రులు చేరుతారు. వ్యాపారం సాగించాలనే యత్నం సానుకూలం కానున్నది. అప్రయత్నాదాయమున్నది. 'లాటరీ', 'స్పెక్యులేషన్' లందు కొందరకు అనుకూలం. పత్రికాధిపతులకు, 'జాయింటు' వ్యాపారం సాగించే వారికి, కళారంగాన ప్రతిభగల వారికి అనుకూలం. స్త్రీలకు : నూతన వ్యాపార యత్నాలు కొనసాగుతాయి, సభాగౌరవం.

కర్కాటకం: సజ్జన సాంగత్యం, సర్వవిధాలా శ్రేయోదాయకం. ముఖ్యంగా ఈ వారం మిత్రవర్గ సహాయం, ధనవంతుల ఆదరణ, రాజకీయ నాయకులకు, ఖాదీ వ్యాపారం సాగించే వారికి అనుకూలం, ముద్రణా యంత్రాంగాన శ్రమించు వారికి, పత్రికారంగాన అనుభవం గలవారికి, కళారంగ ప్రసిద్ధులకు అనుకూలం. స్త్రీలకు : వృత్తి పెంపు, ఆదాయం.

సింహం: ఇంకా కొన్ని వారాలు జరిగితే గాని, ఈ రాశి జాతకులకు మేలు చేకూరదు. గ్రహ గమనం ఏవిధంగా అనుకూలం కాదని గ్రహించాలి. వ్యాపారానుకూలత చెప్పదగిన అంశంగాదు. ఆరోగ్యమందు కూడ జాగరూకత అవసరం. ఇప్పట్లో పుణ్యకార్యాచరణం, వివాహ యత్నాలు క్షేమకరం గాదు. స్త్రీలకు : ధనలాభం, వృత్తి యందు మెరుగు చెప్పవచ్చు.

కన్య: ఆరోగ్య విషయంలో జాగరూకత అవసరం. కళా సాహితీ రంగాన ప్రావీణ్యత గలవారికి, పత్రికా రచయితలకు, దర్శకులకు, చిత్రరంగాను కూలురకు, గాయకులకు, చివరకు గనులందు, కార్ఖానాలందు శ్రమించు వారికి అనుకూలం. స్త్రీలకు : దూరప్రాంతాలకు ప్రయాణావకాశాలు, ఉద్యోగమందు పెంపు చెప్పదగిన ముఖ్యాంశాలు గ్రహించాలి.

తుల: ఈ వారమంతా, ఆటపాటలందు ప్రావీణ్యత గలవారికి అనుకూలం, ఉద్యోగయత్నం సఫలీకృతం, రచయితలకు, గాయకులకు, పాత్రికేయులకు, పంపిణీవారులకు చక్కని అవకాశాలున్నవి, ప్రయత్న లోపం చేయకండి. స్త్రీలకు : ఉద్యోగ రీత్యా పెంపు, ఆదాయమందు అభివృద్ధి.

వృశ్చికం: ధనలోపం లేదు. చిన్న వ్యాపారస్తులకు వారమంతా సదవకాశాలు, వృత్తి యందు పెంపు, కృషి లోపం లేకపోతే, అన్నిరంగాలందు సదవకాశాలు. పత్రికా ప్రకటనకారులకు, పంపిణీదారులకు, పాత్రికేయులకు సదవకాశాలు. రాజకీయరంగాన శ్రమించువారికి చక్కని అవకాశాలు. స్త్రీలకు : వృత్తి పెంపు, ఉద్యోగ రీత్యా మేలు.

ధనుస్సు: మిత్రవర్గం దూరం కాపటం గమనిస్తారు. రాశియందు స్థితుడైన 'శని' బాధాకరుడు. రాజకీయాలందు, ప్రవేశమున్న వారికి అనుకూల సమయం. నూతన వ్యక్తుల పరిచయం, బహుదూర ప్రాంతాలకు వస్తుసేకరణకు ఆస్కారం కొందరకు. అపూర్వ వస్తుసేకరణకు ఆస్కారం కొందరకు. స్త్రీలకు : ప్రయాణాలందు జాగ్రత్త అవసరం.

మకరం: ధనలోపం లేదు. వృత్తి లోపం అంతకన్న లేదు. వివాహ యత్నాలు సాగించుటకు అవకాశమున్నది. కొందరకు ఆరోగ్య లోపం చెప్పవచ్చు. ప్రయాణాలందు జాగరూకత అవసరం. ఒకవేళ వస్తువులు పోగొట్టుకొంటారేమో, జాగ్రత్తపడాలి. స్త్రీలకు : సభా గౌరవం, వృత్తి గౌరవానికి ఆస్కారం.

కుంభం: దూర ప్రాంతాల నుండి గాని, విదేశాల నుండి గాని బంధుమిత్రులు రాగలరు. కొందరకు, అప్రయత్నంగా రాబడి యందు పెంపు కనిపిస్తుంది. సజ్జన సాంగత్యం, శుభకార్య ప్రస్తావనలు, రాజకీయ రంగాన ప్రతిభ రాణించటం, వాహన సౌఖ్యం, యిత్యాది మేళ్ళు చేకూరుతాయి. స్త్రీలకు : ఆటపాటల ప్రావీణ్యత రాణిస్తుంది.

మీనం: అవకాశవాదులు, మీకు ఏదో విధంగా యిబ్బంది కలుగజేయాలని అనుకొనే వారు, వెంట పడుతారు. బహుజాగ్రత్తగా సంచరించాలి. 'రాహు కేతువులు ఏవిధంగా అనుకూలురు గారు, 'శని' అంతకన్నా ఉపకారిగాడు, వారమంతా జాగ్రత్తగా సంచరించాలి. కొందరకు దూర ప్రయాణాలుండవచ్చు. కళారంగాన చాతుర్యం గలవారికి చివరి రెండు దినాలు మేలు. స్త్రీలకు : అభిమానించే వారున్నారు. ఉద్యోగించు వారికి కొంతలో కొంత మేలు.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

అనిల్ కపూర్ మిమిక్రీ



అనిల్ కపూర్ ఎంత కష్టపడుతున్నా అతని చిత్రాలు అంతగా విజయానికి నోచుకోకపోవటంతో కొత్తదనం చూపెట్టాలన్న ఆరాటంలో యిటీవల మిమిక్రీ కూడా మొదలెట్టాడట. రాకేష్‌రోషన్ నిర్మించిన 'కిషన్ కన్హయా' చిత్రం ఓపెనింగ్స్ బాగానే వున్నప్పటికీ అనుకున్నంత విజయాన్ని సాధించలేకపోయింది. కవలపిల్లలుగా అనిల్ కపూర్ ఈ చిత్రంలో నటించాడు. నటించటమే కాదు దిలీప్‌కుమార్, దేవానంద్ వంటి నటులపై మిమిక్రీ కూడా చేశాడట. మాధురీదీక్షిత్ తన వంతు నటనలో సామర్థ్యం చూపెట్టినా ఈ చిత్రవిజయానికి అవి తోడ్పడలేదని అంటున్నారు. ఏదీ ఏమైనా అనిల్ కపూర్ ఈ చిత్రం ద్వారా మిమిక్రీ ఆర్టిస్ట య్యాడు.

జిన్ జిలాని

MD. ఇంతియాజ్ అహమ్మద్

ఈ వారం
దెయ్యం
కథ

చుట్టూ చీకటి. చిటుకు, చిటు కుమంటూ చిన్న చినుకులు పడు తున్నాయి. ఎండకు ఎండిపో యిన కాలువమీద చిన్న రైల్వే వంతెన, ఆ వంతెనకింద ఓ స్త్రీ తనపిల్లలకు ఏవో ఏరి యిస్తోంది.

ఇక్కడనుంచి నాలుగుమైళ్ళు పట్టాలపక్కగా నడచి వెళితేకాని గుంటూరు రైల్వేస్టేషన్ తగలదు. అల్లంతదూరాన విద్యుత్‌దీపాల వెలుగు కనిపిస్తుంది. నాలుగుమైళ్ళు ఎలా నడవాలి?

ఇంజను ట్రబుల్ యిచ్చి బండి ఆగిపోవటం, నాలుగుమైళ్లైనా నడవలేనా అనే ఉద్రేకంతో నేను బయలుదేరాను. కాళ్లు లాక్కువచ్చి ఈ వంతెనమీద చతికిలబడ్డాను.

"చీకట్లో ఏంటి ఏరుకుంటున్నారు? అని ఆ స్త్రీ నుద్దేశించి అడిగాను. "నీపనేదో నీవు చూసుకో. మా సంగతి నీ కెందుకు" అని ఆవిడ అంది. ఇలాంటి సమాధానం ఎదురౌతుందని నేను ఊహించలేదు. అయినా వాళ్లు ఏరుతున్న వస్తువులేమిటో చూడాలి అనే కుతూహలం నాలో పెరిగింది. నా ఎయిర్‌బ్యాగ్ కవరులోవున్న పెన్ టార్చి తీసి వాళ్లు ఏరుతున్న వస్తువులపై వేశాను. ఒక ఎండు తాటిఆకు క్రింద చిన్న ఎముకలు, బొగ్గు ముక్కలు, పిడకముక్కలు యింకా ఏవేవో వున్నాయి. టార్చి వెలుగు వాళ్లమీద పడిందో లేదో బిలాబిలామంటూ నలుగురు పిల్లలూ తల్లి దగ్గరకు వెళ్లిపోయారు.

ఈసారి టార్చిలైటు వెలుగు తల్లీ, పిల్లల ముఖాలమీద వేశాను. అంతే గుండె గుభే లుమంది. ఆవిడ చాలా అందంగానూ వుంది. పిల్లలు చాలా ముద్దుగావున్నారు. అయితే వాళ్ళ కాళ్ళుచేతులు వీపు వైపుకు తిరిగివున్నాయి. అంటే వీళ్లు మనుషులు కాదన్నమాట. దయ్యాలు అని అర్థమైంది. చేతిలోని టార్చి వణకటం మొద లైంది. భయంతో గుండె వేగంగా కొట్టుకొం టుంది. మెదడులో రక్తం ఒక్కసారి గడ్డకట్టినట్లు అయింది. నరనరాల్లో ఏదో విద్యుత్తు ప్రసరించిన ట్లయి, రోమాలన్నీ నిక్కబొడుచుకున్నాయి. ఈ ప్రదేశాన్ని సాధ్యమైనంత తొందరగా వదిలిపెట్టి వెళ్లిపోవాలి. లేకుంటే ప్రమాదం ముంచుకొచ్చే టట్లు వుంది.

ఇక్కడ యింకెన్ని దయ్యాలు వున్నాయో, నన్ను ఏం చేస్తాయో అన్న భయం కలిగింది. టార్చిలైటు వేసి ఆ స్త్రీని పిల్లలను ఎప్పుడైతే నేను చూశానో ఆవిడ నాలాగే కంగారుప డుతుంది. పిల్లల చేతులుపట్టుకొని లాక్కుని తీసుకువెళుతుంది. అందరిలోనూ చిన్నపిల్లవాడు బిగ్గరగా ఏడుస్తున్నాడు. మిగతా ముగ్గురు పెద్ద పిల్లలు తల్లిని అనుసరించారు. పిల్లల చేతుల్లో చిన్న చిన్న ఎముకలు, పిడకముక్కలు, బొగ్గుము క్కలు వున్నాయి. అప్పుడే బొగ్గుముక్కలు తిన్నారేమో పెదాలకు నల్లగా మసి అంటుకొని వుంది.

ఏం మనుష్యులో ఏమో చీకటిపడ్డా తిరగరా నిచోట్ల తిరుగుతుంటారు. అసలీచోటికి రావటం నాదే తప్పు అంటూ నన్ను ఉద్దేశించి అంది. పరుగులాంటి నడకతో కంగారుగా వెళ్లిపోతుంది.

నేను అప్రయత్నంగా పది అడుగులు ఆవిడ వెళుతున్నవైపే వేశాను. మరల సందేహం వచ్చింది. ఇదేంటి నన్నుచూసి ఈవిడ దడు స్తుంది. అనవసరంగా ఈవిడినిచూసి నేను దడుచుకున్నాను. నాలో ఒకవిధమైన మొండి ధైర్యం కలిగింది. మనుష్యులనుచూసి దయ్యాలు దడుస్తాయా? ఏమో? ఈవిడ సంగతేమిటో కనుక్కోవాలి. ఇక ఆవిడవెంటపడ్డాను.

"ఓ అమ్మాయి నిన్నేంచేయను ఆగు. మునుపు నీవెప్పుడో పిల్లలతో ఆత్మహత్యకు పాల్ప డ్డావు, బలవంతపు చావువల్ల మీరు కోరికలుతీరక పిశాచాలుగా మారారు. అవునా? నా ఈ ప్రశ్నకు సమాధానంచెప్పు. వెంటనే తిరిగి వెళ్లి పోతాను" అని నేను ఆవిడతో అన్నాను. ఈమా టకు ఆవిడకు కోపంవచ్చినట్లుంది. వెళుతున్న మనిషి ఆగి యిలా అంది.

"మేము మీ మనుష్యుల్లాగా పిరికివాళ్ళం కాదు. చీటికీమాటికీ తగాదాలు పడటం, కోరికలు తీరలే దనో, దారిద్ర్యం భరించలేకనో ఆత్మహత్య చేసు కోము. నాకు నలుగురు పిల్లలు వున్నారు. నా భర్త నన్ను ప్రేమగా చూస్తాడు. తెలుసా? ఇక్కడ నుంచి తూర్పువైపు మూడుమైళ్ల దూరంలో మా స్థావరంవుంది. అక్కడకు నేను చేరుకోవాలి. మర్యాదగా నీవువచ్చిన దారిన వెళ్లిపో. లేకుంటే నీ ప్రాణాలకే ముప్పు" అని కూడా హెచ్చరించింది.

"నీ పేరుచెప్పవా? నీ మాటల్నిబట్టి నీవు నాకు అపకారం చేయవని అర్థం అయింది" అన్నాను.

"నా పేరు జిన్‌జిలాని. కొద్దిమార్పులతో మేము మీ మనుష్యుల్లాగే వుంటాము. మేము మీరు నివసించేచోట వుండము. కాబట్టి మేము మీకు తెలియము."

ఈమాట వినగానే నాకు యింకా ధైర్యం వచ్చేసింది. వీళ్ల స్థావరం చూసితీరాలి అనే పట్టుదల పెరిగింది. ఇది రాత్రిసమయం అనీ, నేను దయ్యానితో మాట్లాడుతున్నాను అనే విషయాన్ని పూర్తిగా మరచిపోయాను. ఒక స్నేహితురాలితో మాట్లాడుతున్నట్లే అనిపించింది.

"జిన్‌జిలాని అసలు దయ్యాలతో మనిషి మాట్లాడే అవకాశమే దొరకదు. ఈవేళకాని వేళ ప్రత్యక్షంగా నిన్ను చూసికూడా బయపడ కుండా మాట్లాడుతున్నాను అంటే, ఇది భగవం తుడు నాకు యిచ్చిన గొప్ప అవకాశంగా భావి స్తున్నాను. దయచేసి మీ వర్గాన్నీ, స్థావరాన్నీ చూడాలని తపనగావుంది. దయచేసి చూపించవా" అని బ్రతిమలాడే ధోరణితో అన్నాను.

"ఆశ్చర్యంగా నావైపు చూసి నీ పేరు ఏంటి? నీ వెందుకు యిక్కడ వున్నావు" అంది.

నా పేరు అబ్దుల్ సలాం. తల్లిదండ్రులను

మాడటానికి ట్రయినుకు బయలుదేరాను. రైలు యింజను చెడిపోయి ఆగిపోయింది. మా ఇంటికి బయలుదేరాను. నేను పనిచేసేది రాజమండ్రిలో" అన్నాను.

"అలాగా, మా వర్గ ప్రజలు కాక మనుషులతో మాట్లాడటం నా జీవితంలో యిదే ప్రథమం. మా గురించి పూర్తిగా తెలుసుకొని తట్టుకొనే శక్తి నీలోవుంటే తప్పక చూపిస్తాను. కానీ ఒక విషయం. నీవు మావాళ్లకంట్లో పడ్డావంటే చాలా ప్రమాదం. వాళ్లు నిన్ను గట్టిగా హింసించటమో, చంపటమో చేస్తారు. దానికి సిద్ధమయితేనే రా! వీలున్నంత వరకు రహస్యంగా మా వాళ్లను నీకు చూపిస్తాను. తెలిసిందా!" అని చెప్పి తనవెంట తీసుకొనివెళ్లింది.

ఒక రెండు మైళ్లు సుమారు నడిచాక కర్చీఫుతో నుదుటపట్టిన చెమట తుడుచుకున్నాను. నడుస్తూనే వాటర్‌బాటిల్లో నీళ్లు ఒక రెండు గుక్కలు తాగాను. నావద్దనున్న బిస్కెట్ ప్యాకెట్ విప్పి పిల్లలకు యివ్వబోయాను. వెంటనే ఆవిడ కల్పించుకొని అలాంటివి పెట్టకండి పిల్లలకు జబ్బుచేస్తుంది. మా పిల్లలు తినే ఆహారం వేరు. మీ పిల్లలు తినేవి వేరు. వాళ్ల చేతుల్లోవున్నవే కాకుండా మా దగ్గరకూడా వున్నాయిగా అంది. కొంగులో కట్టిన మూట విప్పి తీసి చూపించింది. అందులో చిన్నచిన్న పక్షుల ఎముకలు, ఎండిన పేడముక్కలు, బొగ్గు ముక్కలే వున్నాయి. ఇవా మీ పిల్లల చిరుతిండి? అని మనసులో అనుకొని నవ్వుకున్నాను.

"ఈపూటకు ఆహారం మా పిల్లలకు సరిపోతుంది. వీళ్లు ఎక్కువగా పేచీపెట్టేరకం కాదు లెండి అంది. నా చిరునవ్వు చూసి ఆవిడా నవ్వుకుంది. ఇక మా ఆహారాలు, వికారాలు మీరు చూస్తారుగా కంగారెందుకూ త్వరగా నడవండి. మావాళ్లూ నేను రాలేదని నాకోసం వెతకటానికి బయలుదేరుతారు అంది. మళ్లీ ఆవిడే అంది. అసలే మా అత్తగారికి కంగారు ఎక్కువ. ఈ పిల్లవాడిని చూడకుండా ఒక గంటకూడా వుండలేదు. ఈ పిల్లవాడూ ఆవిడను వదిలి వుండడు. మా ఆయనకూ కంగారే" అంది.

"సరేపద త్వరగా నడుద్దాము" అన్నాను. ఇంతలో పిల్లవాడు మరీ పేచీపెట్టి ఏడ్చాడు. ఎత్తుకున్న పసివాడిని క్రిందకు దించింది. వాడి నోట్లో ఒక ఎండిపోయిన పేడముక్క పెట్టింది. నిమిషంలో చప్పరించేసి యింకోటి యివ్వమని పేచీపెడుతున్నాడు. ఈసారి వాడిని మందలించి పుగా తిట్టి ఊరుకోబెట్టింది.

మళ్లీ నడక ప్రారంభించాం. దారిలో ఒక పెద్ద మఱ్ఱిచెట్టుక్రింద ఆగి మీరు యిక్కడే నిలబడండి. కాసేపు నేను ప్రార్థనచేసుకోవాలి అంది. అలా అనగానే నేను ఆగిపోయాను. ఒక గుడ్డపరచి పిల్లలను కూర్చోబెట్టింది. తనూ ఒక గుడ్డ పరుచుకొని కూర్చుండి కాసేపు కళ్లు మూసుకొని ధ్యానంలో మునిగిపోయింది. కళ్లు తెరచి పిల్లవాడి మెడలోవున్న తావీజును తీసి ఏదో మంత్రం జపించి నాకు యిచ్చింది. దీన్ని మెడలో వేసుకోండి. మీరు మావాళ్లకు కనబడరు. కానీ మా జనం మీకు కనబడతారు అని అంది. నేను అలాగే చేసాను. పిల్లలను తీసుకొని మళ్లీ నడక ప్రారంభించింది. ఆవిడను అనుసరించి చాలాదూరం నడిచాను.

ఒక పాడుబడిన భవంతి ముందుకువెళ్లి ఆగింది." మీరు యిక్కడే నిలబడండి. ఆ తల పాగా చుట్టుకున్న అతనే మా ఆయన.. బహుశా నాకోసం ఎదురుచూస్తున్నట్లుంది. మీరువెళ్లి ఆ వేలాడుతున్న మఱ్ఱిచెట్టు ఊడ పట్టుకొని గోడ ఎక్కి కూర్చోండి. ఇది పెద్ద ప్రహరీగోడ. ఇక్కడనుండి మా వాళ్లందరూ కనబడతారు. రాళ్ల రప్పలు క్రిందపడకుండా జాగ్రత్తగా కూర్చోండి. మరి నేను వుంటాను" అంటూ నవ్వుకుంటూ వెళ్లిపోయింది.

ఆ భవంతిలో చాలామంది వున్నారు. ఆడవాళ్లు, మగవాళ్లు అందరికీ కూడా కాళ్లూ చేతులూ ముఖాలు వెనక్కి తిరిగివున్నాయి. వాళ్లలో అందమైనవాళ్లూ, అందవికారులూ వున్నారు. కొందరు ఒక మాదిరిగా వున్నారు. కొందరు బాతాఖానీ కొడుతున్నారు. కొందరు ఆడవాళ్లు గిన్నెలు తోముకుంటున్నారు. కొందరు పళ్లుతోముకుంటున్నారు. అంటే మనకు పగలైతే



వాళ్ళకు రాత్రి. వాళ్లకు పగలైతే మనకు రాత్రి అన్నమాట.

వాళ్ళ అత్తగారు కాబోలు "జిన్‌జిలామి" దగ్గరకువచ్చి పిల్లలను తీసుకొని యింతసేపు ఎక్కడకు వెళ్లావు? ఇక్కడ మేము కంగారుపడు తున్నాము. దారిలో యిబ్బందేమి జరగలేదుకదా! అని ఆవిడ సంకలోవున్న పిల్లవాడిని తీసుకొనివెళ్లి ఒక సీసా అందుకుంది. ఆ సీసాలోవున్న చిక్కటి ద్రవాన్ని ఆ పిల్లవాడికి పూసింది. కొద్దిగా నీళ్లు చిలకరించితే బాగా నురుగువచ్చింది. పిల్లవాడి ఒంటికిపూసి, వళ్లంతా చక్కగా రుద్ది స్నానం చేయించింది. పొడిబట్టతో తుడిచింది

ఒకచోట చాలామంది ఆడవాళ్లు చేరి ఏదో రహస్యంగా మాట్లాడుకుంటున్నారు. జిన్‌జిలామీ వాళ్లదగ్గరకు వెళ్లింది. "నీవు పిల్లలను తీసుకొని అలా వెళ్లావో లేదో ఏం జరిగిందో తెలుసో అని ఒకావిడ ప్రశ్నించింది.

ఏం జరిగిందేమిటి అని జిన్‌జిలామి అడిగింది

"మనవాళ్లు ఒకమనిషిని తీసుకొనివచ్చి ఆ గదిలో కట్టేశారు. నువు ఆ గదిలో కెళ్లకు. ఖిబిసీగారి అబ్బాయిని మొన్న చంపేసింది అత నేనట అతని ముఖంచూస్తే జాలివేస్తుంది చాలా అమాయకంగావుంది. మనవాళ్లు ఎముక లగుట్టమీద ద్రొల్లించి కొట్టినా, తిట్టినా మౌనంగా వున్నాడు తెల్లటిబట్టలు తొడిగివున్నాడు తలమీద టోపీ వుంది. భక్తిపరుడంట. మరి యింత గొప్ప నేరం ఎందుకు చేశాడో తెలియటంలేదు మనకు ఏ గొడవజరిగినా మహానుభావుడు ఆ నవీజాగురువుగారే గదా తీర్పుచెప్పేది. ఆయన తీర్పుకు తిరుగులేదుగదా!"

అందులో యింకోఆవిడ యిలా అంది "నవీ

జిన్ జిలామి

జాగురువుగారికి వార్త అందింది ఆయన వచ్చేశారు ఫలహారం తీసుకుంటున్నారు. తీర్పు ఇప్పుడే చెబ్తారట. మన అందరినీ పెద్ద ఎరుగువున్న రావిచెట్టు దగ్గరకు రమ్మన్నారు చాలామంది వెళ్లి కూర్చొనివున్నారు. మనం వెళదాంపదండి" అంది

నవీజాగురువుగారి కోసం అరుగుమీద పెద్ద చాప పరచి దానిమీద మెత్తని దుప్పటివేశారు పెద్ద తెల్లగడ్డం, జులపాలు వున్న నవీజాగురువు గారు వచ్చి దానిమీద కూర్చున్నారు. ఆడ, మగ ఆయనకు వంగివంగి నమస్కారం చేస్తున్నారు

అతని ఎదురుగా ఒక కఱ్ఱగుంజ నాటబడివుంది సుమారు 25 సంవత్సరముల వయసున్న ఒక యువకున్ని తీసుకొనివచ్చి ఆ గుంజకు త్రాళ్లతో కట్టేశారు పుత్రశోకంతో ఖిబిసీగారి ముఖం బాధతో నిండివుంది కళ్లలో నీళ్లు ధారాపాతంగా కారుతున్నాయి ఆ యువకుని చూసి పళ్లు పటపట కొరుకుతున్నాడు ఆయన కుటుంబసభ్యులు, బంధువులు చేరి ఏడుస్తున్నారు

నవీజాగురువుగారు వాళ్లదగ్గరకు వెళ్లి వాళ్లను ఓదార్చారు. ఆ యువకునిదగ్గరకువచ్చి ఖిబిసీ గారి అబ్బాయిని నీవు చంపావటగదా? ఎందుకు చంపావు? అతను నీకు ఏమి అపకారం చేశాడు? అనే ప్రశ్నలువేశారు వాళ్ల గురువుగారే అన్నారు మా వర్గ ప్రజలు మీ మనుష్యుల జోలికి వెళ్లరు వారిజోలికివస్తే సహించరు. తల వంచుకుంటావేం! తల ఎత్తి సమాధానం చెప్పు నీ సమాధానంపై ఈ తీర్పు ఆధారపడివుంది


గురువుగారి ప్రశ్నలకు ముందు కాస్త మౌనం వహించి ఆ యువకుడు యిలా అన్నాడు "నేను వారి అబ్బాయిని చంపలేదు. నేను చంపింది ఒక పాముపిల్లను" అన్నాడు.

"ఓహో అదా సంగతి మా వర్గ ప్రజలు మీ నివాస ప్రాంతాలలో తిరగరు వాళ్ల పిల్లలు మీకు సహజంగా పాముల్లాగానే కనపడతారు. అయినా నీ జోలికి రానప్పుడు ఎందుకు చంపావు? ఆహార సంపాదనకోసం వివిధ ప్రాంతాలలో తిరుగుతుంటారు ఉత్తపుణ్యాన మీ జోలికి రాకపోయినా చంపేయటమేనా? అసలు ఏం జరిగింది? ఉన్నది ఉన్నట్లు చెప్పు ఇది న్యాయస్థానం. నీకు భయంలేదు. ఇక్కడ దోషిని మాత్రమే శిక్షిస్తాం నిరపరాధినికాదు" అని గురువుగారు అన్నారు

"గురువుగారూ నేను చెప్పేది పూర్తిగా వినండి తప్పు నాదైతే మీరు తప్పక శిక్షించండి. నేను ప్రార్థన చేసుకోవటానికి ఇంట్లో చాప పరుస్తున్నాను. నీళ్లకూజా దగ్గర ఒక పాముపిల్ల కనబడింది ఉయ్యాలలో చంటిబిడ్డ వుంది. ఈ పాము నా బిడ్డనో భార్యనో, నన్నో చంపవచ్చుగదా. అందుగురించి మిమ్మల్ని హానికలిగించే ఏ జంతువునైనా సంహరించటం తప్పనిసరిగా చేస్తుంటాము. తప్పు అని ఎవరూ అనరు హానికలిగాక చేసేదేముంది ప్రాణం విలువైనది కనక కాపాడుకున్నాను నేను చనిపోతే నాభార్య పిల్లలు దిక్కులేనివాళ్లు అవుతారు అందుకే ఆ రోజు అలా చేశాను. ఇది న్యాయపరమైనపని అని నా ఉద్దేశం. హత్యచేయాలని తలంపు నాకు లేదు కొట్టినా, తిట్టినా, చంపినా యిక మీ యిష్టం" అన్నాడు.

"గురువుగారు ఖిబిసీదగ్గరకు వెళ్లారు బాబూ ఖిబిసీ! మన బిడ్డల్ని మనం అదుపాజ్ఞలలో వుంచుకోవాలి ఈ అబ్బాయి తన ప్రాణం, తన వారిప్రాణం రక్షించుకోవటానికే ఒక పామును చంపాడు కానీ బిడ్డను చంపాలి అనే ఉద్దేశం అతనికిలేదు. మనుష్యుల జోలికి మనం వెళ్లం. ఎందుకో తెలుసా? ఇది భగవంతుని ఆజ్ఞ. దాన్ని మనం నిర్వర్తించాలి మనం జీవితాంతం ఈ నియమాన్ని పాటించాల్సిందే ఎందుకో తెలిపా? మానవులుకూడా మనలాంటి భగవత్ సృష్టే కనక వాళ్లజోలికి, వాళ్ల స్థావరాలకు మనం వెళ్లకూడదు వాళ్లు మన స్థావరాలకు రారు వాళ్లు యింటిలోనికి నీ బిడ్డ వెళ్లబట్టే భయంచేత అతను చంపేశాడు వెళ్లకుంటే ఈ ప్రమాదం రాదుగదా!"

భగవంతుడు మానవుల్ని మట్టితో సృష్టించాడు వాళ్లకు అణుకువ ఎక్కువే. మన వర్గాన్ని అగ్నిజ్వాలలతో సృష్టించాడు. మనకు వాళ్ల కన్నా మించిన శక్తి, యుక్తి, గర్వం వున్నాయి. ఆ గర్వాన్నే వదులుకోవాలి. నిత్యం భగవంతుని ధ్యానంలోగడిపేది దేవతలు. వాళ్లను వెలుగుతో సృష్టించాడు. ఇదే సృష్టి రహస్యం దేవతలకు మల మూత్ర విసర్జన వుండదు. వాళ్లు పవిత్రులు. మంచిపనులలో ఎప్పుడూ నిమగ్నమైవుంటారు మనుష్యులలోను దుర్మార్గులు వున్నారు. మనలోనూ దుర్మార్గులు వున్నారు మనం ఆహార సంపాదనకోసం ఎన్నిపాట్లు పడుతు



న్నామో అలాగే మానవులుకూడా ఆహార సంపాదనకోసం అలా పాట్లు పడుతున్నారు. భూమి అంతం అయ్యేవరకు కష్టపడి బ్రతకాల్సిందే. ఒకరిజోలికి యింకొకరు వెళ్లకూడదు. ఎవరిదారి వారిదే అని దీర్ఘమైన ఉపన్యాసం యిచ్చి, గురువుగారు ఆ యువకుని కట్లువిప్పమని చెప్పినారు. అంతేకాకుండా అతన్ని ఎక్కడనుంచి తెచ్చారో అక్కడే వదలిరమ్మన్నారు. ఆ యువకుని ముఖంలో సంతోషం తాండవమాడింది.

నవీజాగురువుగారు బంధవిముక్తుడైన కుర్రవాడిని సమీపించి యిలా అన్నారు:

"బాబూ మా వర్గం మీ మానవ సృష్టిలాంటి మరొక దేవునిసృష్టి. మీ మనుష్యులు మమ్మల్ని దయ్యాలని, భూతాలని, పిశాచాలని, ప్రేతాత్మలని అభూతకల్పనచేసి భయపడుతుంటారు. అది మీ భ్రమ. మానవుని దౌర్బల్యాన్నిబట్టి మీలో కొందరు సొమ్ము దండిగా సంపాదిస్తారు. ఇది వాళ్లు సుఖపడటానికే. ఇవి మూఢ విశ్వాసాలు, వాళ్లు శక్తిహీనులు, వారిమాటలు నమ్మకండి. అంతేకాదు మా స్త్రీలు వాళ్ల భర్తల అదుపాజ్ఞలలో వుంటారు. మీ మనుష్యుల జోలికి అసలు వెళ్లరు. కామిని, శాకిని, ఢాకిని అనే ఆడపిశాచాలు మీ మగవాళ్లను బాధిస్తారని నమ్మేవాళ్లా వుండబట్టే నమ్మించేవాళ్లు తయారౌతున్నారు. అటువంటి భ్రమలలోపడి విలువైన జీవితాన్ని దుర్వినియోగం చేసుకోకండి. నీవువెళ్లి సుఖసంతోషాలతో హాయిగా, నిర్భయంగా బ్రతుకు. ఈరోజు నీ ప్రార్థనాబలమే నిన్ను మానుంచి కాపాడింది. సృష్టికర్తను మరచిపోకు. చీకటిలో తిరగరాని స్థలాలలో తిరక్కు నాయనా. అది నీకు అనర్థం. కామం, క్రోధం, ఈర్ష్య, ద్వేషం నీ అంతఃశత్రువులు. వీటినుంచి నీ మనస్సును కాపాడుకో, సాటి మనిషిమీద ప్రేమాభిమానాలు కలిగివుండు. వెళ్లిరా నాయనా! వెళ్లిరా" అని చెప్పి పంపివేశారు.

గురువుగారు వెళ్లిపోయాక మిగతావారు కూడా ఎవరిపనులకు వాళ్లు వెళ్లిపోయారు.

జిన్‌జిలామి యిచ్చిన తావీజు ధరించి గోడమీద కూర్చున్న నన్ను, ఎవరూ గమనించలేదు. వింతప్రపంచాన్ని, వింతవింత విషయాలను చూసే భాగ్యం లభించింది. ఆవిడ యిచ్చిన తావీదులో ఎంత మహాత్యముంది. సరే! మన గమ్యం చేరుకోవాలి అని నిర్ణయించి మెల్లగా మర్రిచెట్టుకు వ్రేలాడుతున్న ఊడ సాయంతో ప్రహరాగోడ దిగిపోయాను. వచ్చినబాటనే మళ్లీ నడకసాగించాను.

దారిలోని మర్రిచెట్టుక్రింద జిన్‌జిలామి నాకోసం ఎదురుచూస్తుంది. మొదటిసారి జిన్‌జిలామిని చూసినపుడు గండె గుభేలుమంది. ఇప్పుడు ఆవిడ నాకు మంచి స్నేహితురాలు. ఆవిడ్ని సమీపించాను.

"వెళ్లిరండి, సుఖంగా వెళ్లిరండి" అంది నవ్వుతూ. చూసారా మా వింతప్రపంచం. మీకు భిన్నంగా వుందికదూ అంది.

"జిన్‌జిలామి నీకు ధన్యవాదాలు. నీవు నాకు కనపడటమే ఒక గొప్పవరం. మీ వర్గ ప్రజల మంచితనం నన్ను ఆకర్షించాయి. ఒక వింతప్రపంచం నాకు చూపించావు. ఇక ఎవరి మాటలకు, మాయమాటలకు నేను లొంగను. నిస్వార్థమైన జీవితాన్ని సాగిస్తూ, కష్టపడి బ్రతికి, మరొకరికి కష్టాల్లో సహాకరిస్తాను. దయ్యాలలో యింతక్రమశిక్షణ వుండబట్టే వాళ్లపరిధి దాటి, మానవపరిధిలోకి ప్రవేశించవు అన్న నగ్నసత్యం తేటతెల్లమయింది.

క్రిమికీటకాదులైనా, క్రూరమృగాలైనా వాటి పనిలో అవి వుంటాయి. వాటికి అడ్డుతగిలినా, వాటిజోలికి వెళ్లినా అవి సహించవు. అప్పుడే మనకు హాని కలిగిస్తాయి. శుభ్రత, సరియైన వాతావరణం, సరియైన రక్షణలోవుంటే భయంలేదు. భగవంతుడు తెలివితేటలు, మంచి చెడుల విచక్షణాజ్ఞానాన్ని, పల్కును యిచ్చాడు. మానవజన్మకు భగవంతుడు ఏ కొరతనూ పెట్టలేదు. మంచిని ప్రేమించి, చెడును సాధ్యమైనంతవరకు కూకటివేళ్లతో తొలగించటానికే పాటుపడాలి. నా సందేహాలకు , సమాధానం దొరికింది.

బాబోయ్ దయ్యాలు

అని యిక నేను భయపడను. నీవు నాకు ఉపకారంచేసావు. ప్రత్యుపకారం చేసే శక్తి నాకు లేదు. భగవంతుడు నీకు మేలుచేస్తాడు. ఇక వస్తాను. నీ పిల్లలకు నా ముద్దులు" అని వీడ్కోలు పలికి ఆనందంగా ఇల్లు చేరాను. ●



జరీనా వడుచు మొగుడు చిలిపి చేష్టలు

నటి జరీనావాహెబ్ తన పడుచు భర్త ఆదిత్యపంచోళీ చేష్టలతో విసిగిపోతోంది. ఆ దంపతులకు యిప్పటికే ముద్దులొలికే చిన్నారి పాప వుంది. ఆదిత్య రాసక్రీడలు జరీనాకి తలనెప్పి అయ్యింది. ఇటీవల దక్షిణాది 'ఉస్తో తార'తో హద్దులు మీరుతున్నాడని తెలుసుకొని గడపలో కాలు పెట్టొద్దని శాసించి, విడాకులు యిస్తానని బెదిరించిందట. దాంతో అయ్యగారు యిల్లు చేరినా జరీనా మళ్లీ గర్భవతి అయ్యేటప్పటికి తన పాత ధోరణిలోకి వెళుతున్నాడు.

సినిమా... సినిమా...



"మహాజనానికి మరదలు పిల్ల"లో ఒక దృశ్యం

సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో బాలకృష్ణ

సైన్స్ ఫిక్షన్ వాంటసి క్రయిమ్ ఎలిమెంట్స్ బాక్ డ్రాప్‌గా విశిష్టమైన కథ అన్నారు సింగీతం శ్రీనివాసరావు ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం సమర్పించే శ్రీదేవీ మూవీస్ రెండవ చిత్రంలో బాలకృష్ణ సరసన ఓ నవనటి నాయిక రూపిణి గొల్లపూడి మారుతీరావు శరత్‌కుమార్ వేలు అన్నపూర్ణ శ్రీలక్ష్మి టినూ ఆనంద్‌తో పాటు మరో బొంబాయి నటుడు కూడా పాత్రధారులు జంధ్యాల సంభాషణలకర్త ఇళయరాజా స్వరకల్పనలో వేటూరి వెన్నెలకంటి గీతాలు రాశారు పి ఎ శ్రీరాం ఛాయ పేకేటి రంగా శిల్పం విక్రం ధర్మా సాహసాలు సుందరం నృత్యాలు పూర్ణ ప్రజ్ఞ- యోగి సంయుక్త దర్శకత్వంతో జగన్మోహనరావు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ రవికిషన్ ప్రొడక్షన్ కంట్రోలర్ ఈ సినిమాస్కోప్ చిత్రానికి అనితాకృష్ణ నిర్మాత

శ్రీ రాకేష్ ప్రొడక్షన్స్ తొలి చిత్రంలో రాజేంద్రప్రసాద్, రేలంగి

సదాశయాలు అవి సాధించాలనే సంకల్పం తగ్గ సంస్కారం వాటికి దీటైన సామర్థ్యంతో ఐ ఎస్ ఐ మార్కు చిత్రాలను నిర్మించడానికి కొత్తగా బోర్డు పెట్టుకున్న సంస్థ శ్రీ రాకేష్ ప్రొడక్షన్స్ వీరి తొలి చిత్రానికి ఆల్ రౌండర్ రాజేంద్రప్రసాద్ అండదండలు ప్రముఖుల ఆశీస్సులు ఉండగా ఆంధ్ర ప్రేక్షకుల ఆదరాభిమానాలకు కొదువేం ఉంటుంది? మన రాష్ట్రంలోనే అక్టోబర్ 1 నుంచి 30 వరకు షూటింగ్ అన్నారు నిర్మాణ సారధి వెనిగళ్ళ రాంబాబు సత్కాలక్షేపానికే కాక చాల కాలం పాటు మనసులో మెదిలి ఆలోచనలు రేకెత్తించే కథ మంచి పద్ధతి దాన్ని అలా చెప్పగలగడం ప్రతిభ సకుటుంబంగా వెళ్ళి ఇతర కుటుంబాలతో కలిసి చూస్తే మామూలుకన్నా చాలా బాగుండే కథ అన్నారు ఈ చిత్రాన్ని సమర్పించే దుగ్గినేని శ్రుతి రాజేంద్రప్రసాద్ ఇదివరకు ధరించిన పాత్రలన్నీ ఒక ఎత్తు ఈ చిత్రంలోని పాత్ర మరొక ఎత్తు అన్నారు నిర్మాతలు కె వేణుమాధవ్ కె పి పానకాలరావు

మొదటి చిత్రంతోనే బానర్‌ను బాగా ఎస్టాబ్లిష్ చేసుకోవాలన్న తపన ఈ యువకుల కుండటం ఎంతైనా హర్షణీయం అన్నారు స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహించే రేలంగి నరసింహారావు

చిరంజీవి యండమూరి వీరేంద్రనాథ్‌ల "స్టూవర్టుపురం పోలీసుస్టేషన్"

సినిమాస్కోప్ చిత్రం జూన్ 27న హైదరాబాద్‌లో షూటింగ్ ప్రారంభించాం అక్టోబర్‌లో పూర్తవుతుంది అన్నారు కె ఎస్ రామారావు ఈయన నిర్మిస్తున్న క్రియేటివ్ కమర్షియల్స్ స్టూవర్టుపురం పోలీసుస్టేషన్ చిత్రంలో విజయశాంతి నిరోషా నాయికలు సత్యనారాయణ కోట శ్రీనివాసరావు సుధాకర్ బ్రహ్మానందం, శరత్‌కుమార్, బాబూమోహన్, మోహన్‌రాజ్, అన్నపూర్ణ ప్రభృత నటవర్గం. ఎం. వి. ఎస్. హరనాథరావు మాటలు, వేటూరి పాటలు," ఇళయరాజా సంగీతం, తోట తరణి శిల్పం, సూపర్ సుబ్బరాయన్ సాహసాలు. సుందరం- ప్రభు నృత్యాలు, అజయ్‌కుమార్ సంయుక్త దర్శకత్వం, లోకసింగ్ ఛాయ, వెళ్ళుస్వామి కూర్పుతో మోహన్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. నిర్వహణ- కె. బినర్జీ, కథ, దర్శకత్వం- యండమూరి వీరేంద్రనాథ్.

రాఘవేంద్రరావు, మోహన్‌బాబులతో శ్రీలక్ష్మీప్రసన్న పిక్చర్స్

మలయాళంలో సెన్సేషనల్ హిట్ అయిన చిత్రం మాతృక అన్నారు మోహన్‌బాబు ఆయన నిర్మిస్తూ ప్రధాన పాత్ర నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీప్రసన్న పిక్చర్స్ చిత్రంలో చంద్రమోహన్ సత్యనారాయణ జగ్గయ్య గొల్లపూడి మారుతీరావు సుధాకర్ చిట్టిబాబు సారథి శోభన విజయలలిత ఆదిగాగలవారు పాల్గొంటున్నారు ప్రియదర్శన్ కథకు సత్యానంద్ సంభాషణల కర్త కె. వి. మహదేవన్ సంగీతం, కె. ఎస్. ప్రకాష్ ఛాయ, సూర్యకుమార్ శిల్పం, నంధూరి గోపాల్- సత్యరవీంద్రబాబు సంయుక్త దర్శకత్వం, సుందరం నృత్యాలు, గౌతంరాజు కూర్పుతో ఎం. కృష్ణ- జి. పురుషోత్తం ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌లు.

"చైతన్య"లో నాగార్జున, ప్రతాప్‌పోతన్

జులై ఆగస్టులలో 21-30 తేదీల మధ్య సెప్టెంబర్ అక్టోబర్‌లలో 15 రోజుల చొప్పున నవంబర్‌లో పాచ్‌వర్క్ అన్నారు ప్రతాప్‌పోతన్ ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో సత్యంబాబు నిర్మించే శ్రీ తిరుమలేశ ప్రొడక్షన్స్ చైతన్య చిత్రంలో నాగార్జున గౌతమి కోట శ్రీనివాసరావు వేలు శరత్‌కుమార్ ప్రభృత నటవర్గం సింగీతం శ్రీనివాసరావు మాటలు ఇళయరాజా సంగీతం పి సి శ్రీరాం ఛాయ తోట తరణి శిల్పం విక్రం ధర్మా సాహసాలు సుందరం నృత్యాలు లెనిన్ కూర్పుతో కె. జగన్నాథరావు ఎగ్జిక్యూటివ్ నిర్మాత

"మగాడు"లో రాజశేఖర్, జీవిత



జి. వి. జి.

బుజ్జిగాడు

శ్రీనామసేవ హరికృష్ణ

దేనికో బుజ్జిగాడు ఏడుస్తున్నాడు.

ఎందుకేడుస్తాడూ? అమ్మ కొట్టింది. ఎదుకు కొట్టిందీ?

ఒకేమాట జవాబుగా దొరకనిది ఈ ప్రశ్నకే-

ఎన్నో కారణాలతో బుజ్జిగాడిని అమ్మ కొడుతుంది. బుజ్జిగాడు ఏడుస్తాడు- ఎందుకేడుస్తున్నాడో కాస్సేపటికి అమ్మకర్థం కాక దేనికో తను కొట్టిన విషయం మరిచిపోయి, దేనికోసమో ఏడుస్తున్నాడని

-నన్ను నరకంలో పడేస్తున్నాడు వెధవ-

-ఒక్క నిముషం నిమ్మళంగా పని జేసుకోనీడు

-అటు బాబుగారు దొరలల్లే!- సంపాదించేది గింతయినా

ఎంతో అన్నట్టు ఎప్పుడో యిల్లు జేరతారు- ఇంట్లో అన్నీ నా నెత్తినే- (అప్పుడే వుయ్యాల్లో చంటిదీ ఏడిచి కోపాన్ని నశాళానికి అంటేలా జేస్తుంది(?)) మధ్యలో ఇదొకటి! (?) దాన్నేం అనలే

'నువ్వు నోర్మూయ్యిరా వెధవకానా' నని బుజ్జిగా వీపు ఢడేలుమని ఒకే మోత మోగించి పదిహేన్నిమిషాలు అలా దాని ప్రకంపనాల్నా, ఏడ తిడుతూ ఆడిపోసుకుంటూ పని జేస్తూంది.

చేయి సరిగా ఆడక నూనెగిన్నె ఒలికి నేలంత నూనె-

ఇక దాన్ని కాస్సేపు తిట్టుతూ- ధరల్ని ఎప్పుడ కానీ రేషనులో దొరకని ధరల్ని ఏకరువు పెడుతూంది

ఇప్పుడు బుజ్జిగాడు ఏడవలేదు. 'ఏడుపు ఏడ విధాల చేటు' అని

బామ్మ వుండగా ఏదో విషయంలో అంటూ వుండేది. అప్పుడైతే 'చేటా?' అని ఆశ్చర్యం! దెబ్బల పడి – ఏడుస్తే మళ్ళీ ఏడుపెందుకని మరో దెబ్బ. ఇంక మళ్ళీ పడ్డ దెబ్బ కంటే శాపనార్థాలూ తిట్లూ ఎక్కువగానే బాధిస్తాయి-

• అయితే అర్థమే అవదు- ఎందుకిలా జరుగుతుందో?

బుజ్జిగాడి మస్తిష్కంలో పెద్ద క్వశ్చిన్ మార్క్!

మొత్తానికి 'ఏడుపు చేటు' అని ఖరారు చేసికొన్నాడు.

బుజ్జిగాడు నెమ్మదిగా స్కూలు కెళ్ళటానికి రెడీ అయ్యాడు. టిఫిన్ బాక్సు అడగాలి. అడిగితే ఎలా? అనలే కోపంగా వుంది. రెణ్ణిమిషాలు కూర్చున్నాడు.

మరొకటి కూడా మనసులో తొలుస్తూనే వుంది- ఎక్కాల పుస్తకం కొనాలి- నిన్నట్నుండి ఎం ప్రయత్నం చేసినా అమ్మ శాంతంగా కనిపించలే . రోజూ యింతే.

అందుకే చాలా మంది పిల్లల్లా తనేం కొనటంలేదు. ఈ విషయం అమ్మకు తెలుసో? తెలియదో?



అమ్మా-' మెల్లగా పిలిచాడు స్కూలుకు
ఖమయిపోతూంది లేటుగా వెళ్తే పనిష్మెంటు
ఏకోవాలి!- త్వరగా టిఫిన్ కారీరు యిచ్చేస్తే
ఎతాగా- నాకు ఇంకా ఏం కావాలో నేను
వగక్కర్లేదా ఎక్కాల పుస్తకం లేకుండా వెళ్తే
క్కల మిస్ 'స్టాండ్ అప్ ఆన్‌ద బెంచ్'
ంటుంది ఇక ఆపూట అంతే! నా కెంత
గ్గవుతుందో అపుడు నన్ను చూశావంటే
ఏమాత్రం ఎగ్గవదూ?-'
యింకా ఏవేవో మాటలు మనసులోనే పుట్టి
క్కడికే ఆగిపోతున్నాయి 'ఏవిటి?' అంది వంట
ఏలోంచే- లోపల ప్రక్కింటావిడా వుంది!
ఇద్దరూ ఏదో ప్రయోగం చేస్తున్నారల్లే వుంది
'ఏం ప్రక్కింటావిడకి ఆ వంటకం యిప్పుడే
ప్పించకపోతే- నన్ను స్కూలుకు పంపించాక
ఏరు అడ్డు వస్తారూ?'అని మళ్ళిమనసు
లచేసింది
వంట గదిలోంచి తల బయట పెట్టింది అమ్మ
మనసులో అనుకున్నది అమ్మకు తెలిసి
యిందేమా అని భయపడ్డాడు
ఏవిటలా దయ్యంలా నిలబడక పోతే –
డగొచ్చుగా?
స్కూలుకెళ్ళవా? ' ఎంటికథా'' గుడ్లురుముతూ
స్తే మెల్లిగా అంద
'మరె- ఎక్కాల పుస్తకం మా టీచరు
క్కాత్లోకి రానీదు మమ్మీ '
ఎగబడుతూ ఉబికి వస్తున్న
న్నీళ్ళనాపుకుంటూంటే గొంతు బొంగురు పోయి –
రో మాట రాలేదు
'ఛీ ఛీ. రెండు నిముషాలు ఏడవకుండా
ండలేవు చిన్నదానికీ పెద్దదానికీ–
ఆడపిల్లలా ఏడుస్తూ నా ప్రాణాలు
దేస్తున్నావ్–
నిన్నిపుడేమన్నానని ఏడుపు – అడిగేది సరిగా
డగరాదూ?
ఎక్కాల పుస్తకం- డబ్బులు డబ్బులు-
పీక్కుతిను!
ఆయనేమో ఇల్లూ ఆలూ అక్కర్లేకుండా
సెర్చులు రిసెర్చులూ
ఇదిగో పావలా ఇదే ఆఖరు మళ్ళీ అదీయిదీ అంటే
యిన్న తీసిచ్చిన పెన్ను వుందా—దానం చేసి పుణ్యం
ట్టుకున్నావా? అరిచినట్టుగా అన్నది అమ్మ
పక్కింటావిడా చూస్తూ వున్నది
'వుంది' మెల్లిగా గొంతు పెగిల్చి చెప్పాడు
'లేదు- మా తెలుగు టీచరుకిచ్చాను తిరిగి
యింకా యివ్వలేదు!' అంటే నమ్ముతుందా? ఊహూ-
మళ్ళీ నాన్న వచ్చేక చెప్పాలి- ఈ రోజుకు పెన్సిల్!
'టిపిన్ బాక్సు' మళ్ళీ అడగాల్సి వచ్చింది తనే
'ఆ ఆ అదొకటి బాగా
అడుగుతావు' ఏడవకుండా
ఒక్కటి కాదండి! ఎన్ని తల నెప్పులో! ఆయనకేమివి
తెలియవు రీసెర్చు రీసెర్చు అని రెండ్రోజులో,
మూడ్రోజులో ఇంటికి రారు అదీ ఎప్పుడో రాత్రి



ఎలక్ట్రిక్ మోటారుకారు

1981లో మల్కియత్‌సింగ్ అనే చండీమర్‌కి చెందిన ఒక ఇంజనీరింగ్ విద్యార్థి, దివాకర్ అనబడే స్థానిక వ్యాపారి కలసి ఒక పాతకారు పెట్రోల్ ఇంజన్ స్థానంలో లెడ్ యాసిడ్ బ్యాటరీలతో కూడిన ఎలక్ట్రిక్ మోటారు అమర్చారు ఈ కారు గంటకి 65 కి మి వేగంతో నడచి అప్పటి దరల ప్రకారం ఒక కిలో మీటరు పోవ డానికి 3 పై ఖర్చు అయింది బ్యాటరీలు రీచార్జ్ చేయడం తేలికే మెయిన్ స్విచ్‌కి ప్లగ్ చేస్తే బ్యాటరీలు రీచార్జ్ అవుతాయట మూడు సంవత్సరాల పరిశోధనతో మల్కియాత్, దివాకర్ కలసి భారతదేశంలో మొట్ట మొదటి ప్రోటో టైపు కారును తయారుచేశారు 5 హె పి మోటార్ 2 ఆర్ వి బ్యాటరీలతో అమర్చిన ఈ రెండు సీట్ల మోటారు కారుని గంటక 58 కి మి వేగంతో 150 కి మీ వరకు రీచార్జ్ చేయకుండా నడపవచ్చు

యిదిగో వీడు! నా పాలిట భూతం క్రొత్తగా ఒకటి పుట్టింది- దాన్నీ చూసుకోవాలా?

ఏదైనా కాస్త హెచ్చు తగ్గులయితే సవతి కొడుకును ఎంత ఏడిపిస్తుందో అంటారు వీడికి సంవత్సరం కూడా నిండక ముందే నేను తగలడ్డాను అప్పట్నుంచి- ఏం లోపం రాకుండా చేయాలనే చేస్తున్నా- చూస్తున్నారుగా- మాటికి ఏడుపు- ఎంత కాదనుకున్నా

'నిజమే అయితే నీ పెళ్ళినాటికి వీడు సంవత్సరం పిల్లగాడా? బుజ్జిగాడికి మనసంతా ఎలాగో వుంది అమ్మ- అమ్మ కాదా?

ఎందుక్కాదు? సవితి కొడుకంటే ఎవరు? నేనా?

ఎందుకు వాళ్ళ మాటలలా వున్నాయి?

ఎమిటో గందరగోళంగా తయారయింది మనసు

ఎక్కాల పుస్తకం కొనుక్కున్నాడు-

యింట్లోనే లేటయిపోయింది ఎంత పరిగెట్టుకెళ్ళినా స్కూలులో ఆలస్యానికి పనిష్మెంటు తప్పలేదు

లెక్కల టీచర్ వచ్చీరాగానే 'ఎక్కాల పుస్తకాలు తెచ్చుకున్నారా?' అంది

'యస్ టీచర్' అంతా కోరస్‌గా అన్నారు

'సరే- ఎక్కాల పుస్తకాలు తియ్యండి- నేను చెబుతాను మీరంతా వంతగా-చెప్పాలి''

'యస్ టీచర్' మళ్ళీ అదే ధ్వని

టీచర్ బుజ్జి దగ్గరికొచ్చింది నీ ఎక్కాల పుస్తకమిలా తే!

బుజ్జి మనసు విలవిలలాడింది అయినా తప్పదు ఇవ్వాలి ఇచ్చాడు టీచర్ ఎక్కాలు చెబుతూ వుంది అంతా చెబుతున్నారు వంతగా బుజ్జికి మాత్రం కంపరం పోలేదు బ్యాగు తగిలించుకుని ఎలాగూ వస్తారు- అందులో కథలూ నవలలూ వుంటాయట-

ఒక్క ఎక్కాల పుస్తకం వుండకూడదూ- అదీ ఒప్పజెప్పాలిట అంతా రేపటి క్లాసులో! చూడకుండా' మరి టీచరు చూసి చెబుతోందేమిటి! తెలుగు టీచరు పెన్ను ఇవ్వలేదు లెక్కల టీచరూ ఈ పుస్తకం ఇవ్వదు టీచరును ఎలా ధైర్యంగా అడగటం? అమ్మో!

అయినా యింటికెళ్తే- ప్రొద్దున పావలా పెట్టి కొనుక్కున్న ఎక్కాల పుస్తకం ఏదీ అంటుంది అమ్మ వీపు వాగుతుంది!

వాగింది! అమ్మా!'' అన్నాడు బుజ్జి- అనుకోకుండా పడిన దెబ్బకి 'అందర్తోపాటూ ఎక్కాలు వంత చెప్పకుండా బొమ్మలా కూర్చున్నావేం?' అరుస్తూంది టీచరు

ఎక్కాల పుస్తకం లేక యింట్లో అమ్మతో దెబ్బలు తిన్నాడో వంత చెప్పనందుకు టీచరు కొట్టిందో బుజ్జిగాడికి మాత్రం కాస్సేపటి వరకు అర్థం కాలేదు!

* * * * *

బుజ్జిగాడి నాన్నగారికి 'వైవా' జరుగుతోంది పిహెచ్‌డి అవార్డు రాబోతోంది- ఆరేళ్ల పరిశ్రమకు-

అతని సబ్జక్టు, తల్లితండ్రులంతా చదవాల్సిన పుస్తకంగా రూపొందబోతోంది

అతని 'చైల్డ్ కేర్' మీద ఆరేళ్ల కృషి! బుజ్జిగాడికీ ఆరో ఏడు నిండుతోంది''

○

దిగంబర




వంటింటి డోర్‌ని లాక్ చేసుకుని, వంటి మీద దుస్తులన్నీ విప్పి నగ్నంగా అద్దం ముందు కూర్చొని ఏక దీక్షతో తొలి ప్రయత్నంగా తన న్యూడ్‌ఫిగర్‌నే చిత్రించుకోవడం- సావిత్రి చేసిన ఒక సాహసమైతే, అప్పుడప్పుడు అలా చిత్రించిన వివిధ భంగిమల న్యూడ్ బొమ్మలను ధైర్యంగా ఎగ్జిబిట్ చేసిన వైనం రెండో సాహసమైతే, ఆ మధ్య కేవలం 'పురుష నగ్న చిత్రాలే' ప్రదర్శనకు పెట్టిన మూడో సాహసం.. నిజంగా ఒక సంచలనం.

ఈ 'స్త్రీ సాహసాని'కి ప్రేరణం కేవలం అభిరుచి మాత్రమే! ఆమె అన్నీ నగ్న చిత్రాలు మాత్రమే గీస్తుంది అందంగా, కొంచెం నలుపూ, ఇరవయ్యేనిమిదేళ్లా వున్న సావిత్రి ఆ మధ్య ప్రదర్శించిన 11 మేల్ న్యూడ్స్ మంచి యవ్వనంలోనూ- కండలు తిరిగిన శరీర పుష్టితోనూ వున్నవే!

కుటుంబం

పెళ్లయిన ముగ్గురు అక్కలూ, ఒక తమ్ముడూ వున్న సావిత్రి సాంప్రదాయమైన మధ్యతరగతి కుటుంబంలోంచి వచ్చింది తండ్రి ఆటోమొబైల్ ఇంజనీరు పదో తరగతి ప్యాసయ్యాక ఆర్టిస్టు ఆర్.ఎమ్ హద్వార నడుపుతున్న కెన్ అర్ట్ స్కూల్లో జాయినైంది ఆమె ల్యాండ్‌స్కేప్స్ ఆమెని బాగా ఆకర్షించిన సబ్జెక్టు. ప్రకృతి సిద్ధంగా సృష్టిలో అన్నిటికంటె సుందరమైనది- మానవ శరీరమే అని ఆమెకు అన్పించింది కూడా అక్కడుండగానే తనకి ఎంతో సన్నిహిత స్నేహితురాల్ని తనకు మోడల్‌గా వుండమని కోరి, సంఘంలో కట్టుబాట్లరీత్యా ఆమె తిరస్కారాన్ని చవిచూసి, తనను



'మేల్ న్యూడ్స్' (మగదిగంబరులు)ను ఫొటోగ్రఫీలో విస్తృతంగా మార్క్ డి. రోబర్ట్సు ప్రయోగించాడు ఈ ఫొటో ప్రత్యేకంగా ఒక పత్రిక కోసం తీశాడతడు.



సావిత్రిరామన్ బెంగుళూరు

తానే 'ఎక్స్‌పోజ్' చేసుకోడానికి సిద్ధపడింది అది ఇబ్బందితో కూడుకున్నదీ- అసంతృప్తికరమైన పద్ధతి అని తెలిసి కూడా, వేరేదారి లేక దాన్నే అనుసరించిందామె

కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించి వెన్నుతట్టే 'లలిత కళా అకాడెమీ' ఓ ప్రదర్శన నిర్వహిస్తున్నదని తెలిసి, ధైర్యంగా తన స్వయం నగ్నచిత్రాలు పంపింది 'వివాదాస్పదమైన'వన్న ఉద్దేశంతో వాటిని నిర్వాహకులు అంగీకరించలేదు. ఎట్టకేలకు వాళ్లని

సుందరాలు




మేల్ న్యూడ్స్ (మగ నగ్న చిత్రాలు)తో సంచలనం సృష్టించిన 'సావిత్రీరామన్....' తనని తాను నగ్నంగా చిత్రించుకున్న స్వయం చిత్రం

తన వాదనాపటిమతో ఒప్పించి, తాను పని చేస్తున్న 'సిండికేట్ బ్యాంక్' ఉద్యోగానికి సెలవుపెట్టి, సీరియస్‌గా వర్క్ కొనసాగించి, రెండు నెలల్లో మరికొన్ని తన నగ్న చిత్రాలే వివిధ భంగిమల్లో రూపొందించి ప్రదర్శించింది. ఒక్కసారిగా సంచలన వనితగా వార్తల్లోకి ఎక్కిందామె.

ఇంట్లో సావిత్రిమీద నిప్పుల్లాంటి మాటలు రువ్వారు అందరూ. కాని ఆమె పనిచేస్తున్న బ్యాంక్ ఛైర్మన్ అన్ని విధాలా సహాయకారిగా నిలిచారు. అంతవరకూ ఆమె మీద మోజుపెంచుకుని, ప్రేమిస్తున్నానంటూ తెగతిరిగిన ఓ కొలీగ్ 'బరి తెగించింది' అని ముద్రవేసి మరీ తప్పుకున్నాడు.

మోడల్స్ కావాలి


చాలా ఇంటర్వ్యూలలో- ఆమె త్వరలో, తాను మేల్ న్యూడ్స్ ప్రదర్శించాలనుకుంటున్నట్టు చెప్పినా, ధైర్యంగా ఓ స్త్రీ ముందు వస్త్రవిహీనంగా, మోడల్‌గా నిల్చోడానికి ఎవరూ ముందుకురాలేదు. బెంగుళూర్ సమీపంలోని తుమ్కూర్ నుంచి ఒక కాలేజీ సహవిద్యార్థి తాను సిద్ధపడుతున్నట్టు ఆమెకు ఉత్తరం రాశాడు. కాని ఆమె ఉద్దేశం- బాగా 'పురుషత్వానికి' ప్రతీకలుగా వున్న వాళ్లని మాత్రమే చిత్రించాలని. కొందరు ముందుకొచ్చారు. కాని ప్రతిఫలం ఆశించారు. తనకి ఉన్నంతలో ఎంతో కొంత మొత్తం ముట్టజెప్పడానికీ ఆమె వెనుకాడలేదు. కాని ఆమె నుంచి వేరేరీతిలో ప్రతిఫలం కొందరు ఆశించారు. ఆ 'వేరేరీతి' ఏమిటో వేరుగా చెప్పక్కర్లేదనుకుంటా!



కేవలం స్త్రీల నగ్నచిత్రాలేకాదు... మేల్ న్యూడ్స్ కూడా చిత్రించడంతో సావిత్రిది కుంచెతిరిగిన చెయ్యి.

ధైర్యంలేని మగాళ్లు

ఎమోషనల్ ఫీలింగ్ ఏ మాత్రం లేకుండా, కేవలం తనముందు ఒక మోడల్‌గా మాత్రమే ప్రవర్తించగలిగే, చక్కని బిహేవియర్ వున్న మేల్స్‌ని ప్రిఫర్ చేస్తుందామె. కాని చాలామంది తమ ముఖం గుర్తుపట్టేంత స్పష్టంగా గీయవద్దని ఆంక్ష పెట్టడం వల్ల, వాళ్ల భయపడేతత్వానికి నవ్వుకుని, స్వల్పంగా మార్పులతో చిత్రించడానికి ఆమె అంగీకరిస్తుంది.




ఫేమస్ పర్సనాలిటీస్ (ప్రముఖులు)ని గీయడం పట్ల ఆమెకి ఉత్సాహం లేదు. కూలీలైనా, ఆకృతి ముఖ్యం తప్ప, నేమూ- ఫేమూకాదు ఆమెకి ముఖ్యం.


ఎన్నో విమర్శలతోపాటు ప్రశంసలకు కూడా పాత్రమవుతున్న ఆమె నగ్న చిత్రాలని "కళాఖండాలు" అంటే ఆమె కూడా ఒప్పుకోదు. "ఇది నాదైన ఒక బాణీ మాత్రమే! ఇందులో విమర్శలకు నేను సిద్ధపడే వున్నాను" అని చెప్పే సావిత్రికి ఈ మధ్య ఇంట్లో 'కట్టడి' మరీ అధికంగా వుంది. ఆమెను అసలు బైటకి

'మేల్ న్యూడ్స్' (మగ దిగంబరులు) విదేశాల్లో మామూలే!

విదేశాల్లో స్త్రీపురుష నగ్నచిత్రాలకు ఫొటోలకు మోడల్స్ కోసం వెతుక్కోనవసరంలేదు. ప్రత్యేకంగా తమ అనుభవాన్ని వివరిస్తూ కొన్ని పత్రికలలో ఇటువంటి వృత్తిలో వున్నవారు తామే స్వయంగా తమ ఉనికి తెలియజేస్తూ ప్రకటనలు ఇస్తుంటారు.

మేల్ న్యూడ్, న్యూడిటీ అనే అంశాలమీద పుస్తకాలున్నాయి. ఇక్కడ వాటి కవర్ పేజీలు ప్రచురించాం చూడండి "ది మేల్ న్యూడ్"- ఎమోడర్న్‌వ్యూ అనే ఈ పుస్తకం ఫ్రాంకోయిస్ డి లౌవిల్లి, ఎడ్వర్డ్ లూసీస్మిత్ (FRANCOIS DELOUVILLE/EDWARD LUCIE-SMITH)లు రూపొందించారు. 156 బొమ్మలు (ఇందులో 124 రంగుల్లో కూడా) వున్న ఈ పుస్తకం 300x240mm సైజులో 176 పేజీలు గలది ఖరీదు 20 డాలర్లు ఇటువంటిదే మరొక పుస్తకం "ది న్యూడ్"- ఇన్ వెస్టర్న్ ఆర్ట్ మాల్కోమ్ కోర్మాక్ (MAL COLM CORMACK) సంకలనం చేసింది The Portrayal of the nude has always been the artist s main stay అంటాడీయన. లియొనార్డో మైకెలేంజిలో, రూబెన్స్, రెంబ్రాంట్ వంటి హేమాహేమీల దగ్గర్నుంచి బౌచెర్, వెలాస్క్వెజ్ తదితర ఇంప్రెషనిస్టులు చిత్రించిన నగ్న చిత్రాలున్నాయిందులో. 112 పేజీలు. 64 వర్ణచిత్రాలతో కూడిన 106 బొమ్మలు.







వెండీ బెక్కెట్ అనే కాంటెంపొరరీ (సమకాలీన) వుమెన్ ఆర్టిస్ట్, సంకలనం చేసిన పుస్తకం "కాంటెంపొరరీ ఉమెన్ ఆర్టిస్ట్"- గిలియన్ ఏరిన్, లూయిన్ బోర్గెయిన్, బ్రిగెట్ రైలే వంటి 50 మంది మహిళా కళాకారిణుల చిత్రాలున్నాయి. 280x240mm సైజు 112 పేజీలు. 60 బొమ్మల్లో 50 వర్ణచిత్రాలు.

*





ఒక పురుష నగ్నచిత్రం



"శ్యామోలీవర్మ" ఎన్నుకున్న సబ్జెక్టు కూడా న్యూడిటీ (నగ్నత)యే. ఇంతవరకు ఈమె మూడు ప్రదర్శనలు నిర్వహించారు.

కదలనివ్వడం లేదు.

పికాసోని అమితంగా అభిమానించే సావిత్రి, 1981లో తన తొలి ప్రదర్శన నిర్వహించింది లండన్‌లో ఆమె చిత్రాల ప్రదర్శన నిర్వహించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయిప్పుడు.

- భాగవతుల సుబ్రహ్మణ్యం

టిట్ ఫర్ టాట్ (54) ఫలితాలు

"డబుల్ రేటిస్తాను
పాత పుస్తకాలేమైనా వుంటే యిద్దూ–"

★ రు. 25 బహుమతి పొందిన రిపార్టీ!

"సారీ బ్రదర్! ఇపుడే మరో టాప్ రచయిత త్రిబుల్ రేటిస్తామన్నాడు!"

– ఎస్. కె. నాగలక్ష్మి (హిందూపురం)


రు. 15 బహుమతి పొందిన రిపార్టీ!

"పాతవి రైల్వే టైంటేబిల్స్, బి.ఏ. గైడ్స్ వున్నాయ్, స్వామీ!"

– పైడిముక్కు ఆంజనేయులు (కడప)

"ఏం నాయనా! రచయిత అయిపోదామనా!"

సి. శ్రీనివాసమూర్తి (హిందూపురం), బొబ్బిలి శ్రీనివాసరావు (ద్రాక్షారామం),



అయుష్ కుమార్ (హైదరాబాద్), శ్రీధర సుధాకర్ (బరంపురం), ఆర్. శ్రీజ్యోతి (ఏలూరు), గడపర్తి సూర్య మోహనరావు (ముంగంత).

'నో టిప్పు'...! పాత పుస్తకాలు దొరికే 'రూటు' చూపిస్తా!

– టి. నిరంజన్ (పీలేరు)

లక్కీ పేర్లు

'హరియాళి' (హైదరాబాద్), కె. అప్పారావు (సికింద్రాబాద్), జి.వి.ఎల్. పద్మావతి (తణుకు), అల్లు శ్రీనివాసరావు (పాలకొల్లు), రామగిరి వీరరాఘవులు (సూళ్ళూరు పేట), ఎం. ఎస్. నాయుడు (బందరు కోట), చలపాక ప్రకాష్ (విజయవాడ), ఎం. మంజుల (విజయవాడ), ఎం. సత్యనారాయుడు (మచిలీపట్నం), టి. రాంప్రసాద్ (ప్రొద్దుటూరు).



లవ్‌గేమ్



చల్లా సుబ్రహ్మణ్యం

(గత సంచిక తరువాయి)

నవ్య చెప్పింది-

డిటెక్టివ్ తనకి ఆ రోజు ఫోన్ చేసిన దగ్గర్నుంచి - కారులో ఆమె లిఫ్ట్ ఇవ్వడం- శైలజ శవం తన మీద పడడం వరకూ - అంతా చెప్పింది.

స్వాగత్ హతాశుడయ్యాడు.

తనకు తెలీకుండా తన మీద డిటెక్టివ్‌ని కూడా ఏర్పాటు చేసి- తనను నేరస్థుడిగా నిరూపించి విడాకులు తీసుకోవాలనుకుంటున్న ఆమె పంతానికి అతను ఆశ్చర్యపోయాడు.

క్రమంగా అతనికి ఏదో అర్థమైనట్లు అనిపించింది.

ఆవేశంతో అతని పిడికిళ్ళు బిగుసుకున్నాయి.

ఆమెను సూటిగా చూస్తూ అన్నాడు.

"ఆల్‌రైట్ మిస్ నవ్యా- ఇదంతా చేసింది నేనేనని నీ నమ్మకమైతే నేను నిర్దోషినని నమ్మించాల్సిన ఆవశ్యకత్వం నాకు లేదు. కానీ ఒక్క విషయం గుర్తుంచుకో- చట్టం దృష్టిలో నువ్విప్పుడు హంతకురాలివి- నేరస్థురాలివి. ఓ హంతకురాలికి భర్తగా ఉండడం నా కిష్టం లేదని - ఈ క్షణంలో నీకు విడాకులు ఇవ్వగలను - గానీ - ఆ తర్వాత నీ బ్రతుకేమవుతుందో ఆలోచించు-"

"ఏమీ కాదు. ఇప్పటి కన్నా ఎంతో ఆనందంగా- సంతోషంగా ఉంటుంది-" చప్పున అందామె.

"నీ అమాయకత్వానికి నాకు జాలేస్తోంది. హత్య చేసిన హంతకురాలివే గాక - మొగుడి నొదిలేసిన ఆడదానిగా - ఈ సమాజంలో నువ్వే విధంగా బ్రతకగల ననుకుంటున్నావో- ఈ సమాజాన్ని ఏవిధంగా ఒప్పించ గలనను కుంటున్నావో- నాకు తెలీదు- కానీ- ఒక్కటి మాత్రం నిజం. నీ జీవితం కుక్కలు చింపిన విస్తరై- ఏ సమాజం ముందు నేరస్థుడిగా నన్ను చిత్రించాలని కలలు కంటున్నావో- అదే సమాజం నిన్ను వెలివేసి బహిష్కరించి నప్పుడు- అప్పుడు తెలుస్తుంది మిస్ నవ్యా- గెలుపెవరిదో - ఓటమెవరిదో -"

చిన్నగా నవ్వుతూ అంటున్న అతన్ని విభ్రాంతితో చూసింది నవ్య.

"చేయని తప్పుకు నన్ను బాధ్యుణ్ని చేసి- నా చెంప మీద కొట్టి - నన్ను రెచ్చగొట్టి- ఇప్పుడు కూడా నా మీద నేరాల్ని మోపుతూ ఇంకా నన్ను రెచ్చగొడుతున్న నీలాంటి భార్య నాకు లభించడం నా అదృష్టమో- దురదృష్టమో నాకు అర్థం కాక పోయినా- నేను మగాణ్ని అన్న విషయం మర్చి పోతున్నావ్ మిస్ నవ్యా...."

నవ్వుతూ సిగరెట్ వెలిగించుకుని పొగపైకి వదిలి-

"అలాగే- నువ్వు ఆడదానివనే విషయం కూడా దారుణంగా మర్చిపోతున్నావ్. పంతాలు- పందాలే - నా ఆశయాలై- నీ మీద ప్రతీకారం తీర్చుకుని- నీ జీవితాన్ని నాశనం చేయడమే నా యాంబిషనైతే - దానికింత కష్టపడాల్సిన అవసరం నాకు లేదు. ఆఫ్టరాల్- ఆఫ్టరాల్ - నువ్వో ఆడదానివి-"

ఆమె చివాల్న తలెత్తి చూసిందతన్ని.

"యస్ మిస్ నవ్యా- ఓ ఆడదానికే ఇంత పట్టుదల ఉన్నప్పుడు- మగాడిగా నా శక్తితో నిరూపించు కోవాల్సిన అవసరం నాకుంది. సో- ఇప్పుడు ఆలోచించు కోవాల్సింది నువ్వు. సమాజంలో నీ స్థానం ఏమిటో తెలుసుకుని నాతో రాజీ పడతావో- లేక ఎదురీది నాతో పోరాటానికి సిద్ధపడతావో ఇట్స్ యువర్ ఛాయిస్-!

చిన్నగా నవ్వుతూ అన్నాడు.

ఆమె మాట్లాడలేదు. ఆలోచిస్తోంది. అతను చెప్పిన ప్రతి అక్షరం ఓ బుల్లెట్టై- ఆమె మనస్సును గాయం చేస్తుంటే- తలెత్తి రోషంగా అంది.

"నేనేమయినా పరవాలేదు మిస్టర్ స్వాగత్- బట్- నిన్ను దోషిగా- నేరస్థుడిగా- నీ పురుషాధిక్య సమాజం ముందు నిలబెట్టి నిన్ను శిక్షించడమే నా ఆశయం. నేనేమైనా నీకనవసరం-"

"స్వాగత్ ఆమెను చూశాడు.

ఆమె ముఖంలో కనిపిస్తున్న పట్టుదలను గమనించాడతను- చిన్నగా నవ్వుతూ స్థిరంగా అన్నాడు.

"అదే నీ నిర్ణయం అయితే - నిన్ను హంతకు రాలిగా న్యాయస్థానంలో నిలబెట్టి - నీ పతనాన్ని కళ్ళారా చూడడమే నా ధ్యేయం మిస్ నవ్యా- అందుకు సిద్ధంగా వుండు!?"

* * * * *

"నమస్కారం చెల్లెమ్మా - బావున్నావా"

పక్కకు చూసింది శ్రీమతి.

మన్మథరావు చిన్నగా నవ్వుతూ నిలబడి వున్నాడు. శ్రీమతి ఆశ్చర్యంగా చూసిందతన్ని- ముందు రెండు పళ్ళూ వూడి - కుడివేపు పై పెదవి కుట్టుపడి - క్రమంగా లేకుండా గమ్మత్తుగా వున్నాడు.

"నువ్వు నేర్పిన గుణపాఠంతో ఆయన మారిపోయారమ్మా" ఆనందంగా అంది మీనాక్షి.

"అవును చెల్లెమ్మా- నేను పూర్తిగా మారిపోయాను. ఇప్పుడు నాకు ఆడవాళ్లను చూస్తుంటే - తల్లి- చెల్లెలు తప్ప - వేరెవరూ కనిపించడం లేదు" అన్నాడు మన్మథరావు బోసిగా నవ్వుతూ.

"వెరీగుడ్- ఇంత కాలానికి నిజంగా మారిన మగాణ్ని చూశాను." సంతోషంగా అతని చేతులు

ఇంత వరకూ సాగిన కథ 17: తనను వ్యతిరేకిస్తున్న భార్య నవ్యను దారికి తెచ్చుకునే విషయంలో స్వాగత్‌కు మేనమామ భాగ్యరాజ్ సహకరిస్తాడు. సెక్రటరీ శైలజతో స్వాగత్ హోటల్లో కులుకుతున్నాడని డిటెక్టివ్ రావ్ కబురు పెట్టడంతో నవ్య హోటల్‌కు చేరుకుని శైలజ [illegible] హత్యకేసులో జైలు పాలవుతుంది. నవ్యను స్వాగత్ విడిపించుకు తీసుకువస్తాడు. కాలేజీలో చదివే రోజుల్లో సుధ మరణానికి కారకుడిగా స్వాగత్‌ను నమ్ముతూ వస్తున్న నవ్య అతన్ని హంతకుడిగానే భావిస్తుంటుంది.

పట్టుకుని ఊపుతూ అంది శ్రీమతి

ఆ రోజు ఉదయమే నవ్య విషయం తెలుసుకుని నవ్య కుటుంబ సభ్యులంతా వచ్చారు నవ్య తల్లి సావిత్రి – బామ్మ – మీనాక్షి వచ్చిరాగానే నవ్యను కౌగలించుకుని ఏడుపు మొదలుపెట్టారు

స్వాగత్ వాళ్ళని ఓదార్చి మామూలు మనుషులుగా చేయడానికి ఓ గంట పట్టింది నవ్యకు వాళ్ళ ఏడుపులు– స్వాగత్ ఓదార్పులు– వెడ విరాగా వున్నాయి

'దాని జీవితం నీ చేతుల్లో వుంది బాబూ – పాల ముంచినా– నీట ముంచినా నీదే భారం–'' కళ్ళొత్తుకుంటూ అంది సావిత్రి

''అవును మరి ఆనాడు సీతమ్మ వార్ని రావణుడు ఎత్తుకుపోతే– రాముల వారు యుద్ధం చేసి భార్యను రక్షించుకోలేదూ– భార్యను రక్షించుకోవడం భర్త కర్తవ్యం అది నువ్వు వేరుగా అల్లుడికి చెప్పాల్సిన అవసరం లేదు–'' చిరాగ్గా అన్నాడు సుందరమూర్తి

''మీరేం కంగారు పడకండి నవ్య నిర్దోషని నిరూపించి – అసలు హంతకుణ్ణి చట్టానికి అప్పగించేంత వరకూ నేను నిద్రపోను'' అన్నాడు స్వాగత్

నవ్య – శ్రీమతిని చూసింది అప్పుడే శ్రీమతి నవ్యను చూసింది

ఇద్దరి చూపులూ కలుసుకుని మూగగా మాట్లాడుకున్నాయి

''నువ్వేం – భయపడకమ్మా నవ్యా– బ్రదర్ తల్చుకుంటే ఏమైనా చేయగలరు- తోడుగా నేనూ వుంటాను గనుక– అసలా హత్య చేసిన హంతకుడెవరో పట్టుకుని ఉరికంబం ఎక్కిస్తాం'' ఆవేశంగా అన్నాడు మన్మథరావ్–

''పెళ్ళికి పోతూ పిల్లిని చంకనెత్తుకుని వెళ్ళినట్టు మధ్యలో మీ రెందుకు''– కోపంగా అంది



మీనాక్షి

మన్మథరావ్ ముఖం మాడిపోయింది

తను పూర్తిగా మారిపోయానని తెలిశాక మీనాక్షి నోటికి హద్దు లేకుండా పోయింది ఎంత మందిలో నయినా అతను గొంగడిలో పురుగులా తీసేసినట్లు [illegible] తప్ప ఈ పెగ్గాలు [illegible] వృధంగా [illegible] అందుచేత తనర్జంటుగా మరో వ్యసనాన్ని వెదుక్కోవాలి

స్వాగత్ నవ్వుకుంటూ బయటికెళ్ళి పోయాడు

'ఆ అబ్బాయి అంత ప్రేమగా మాట్లాడుతుంటే- ప్వలా ముఖం మాడ్చుకుని వుంటావేమే-' కోపంగా అంది సావిత్రి

"దీనికదో తెగులు- నెత్తీ నోరూ కొట్టుకుని చెప్పినా వినదు-" అంది మీనాక్షి

"అలాంటి భర్త దొరకడం నిజంగా ఎంత అదృష్టం?' బామ్మ బుగ్గలు నొక్కుకుంది నవ్యకు చిర్రెత్తుకొచ్చింది

అతనేం శ్రీరామ చంద్రుడు కాదు మీరనుకునేంత ఆదర్శ పురుషుడూ కాదు కాలేజ్‌లో నా ఫ్రెండ్ సుధ ఇతని మూలంగా ఆత్మహత్య చేసుకుంది-" ఆవేశంతో అరిచింది నవ్య

నేను నమ్మను మరిదిగారు అలాంటి వాడు కాదు- ' అంది మీనాక్షి

"అతనూ అలాగే అంటాడు సుధ చావుకి కారణం కామేష్ అని ఎవరో వున్నాడని చెప్పి- తను మాత్రం ఆదర్శ పురుషుడిగా మీ ముందు చెలామణి అవుతున్నాడు-" రోషంగా అంది నవ్య

అదేం చోద్యమే తల్లీ- మగాడన్న తర్వాత ఆ మాత్రం సరదా చేయకపోతే - ఇక ఆ జన్మకు సార్థకత ఏముంది మీ తాతగారు బతికున్న రోజుల్లో - మేజువాణీలు చేసే "

'బామ్మా"

ఫ్లాష్‌బాక్‌లోకి వెళ్తున్న బామ్మను కోపంగా కసిరింది నవ్య

లవ్ గేమ్

సరిగ్గా అప్పుడు-

'ప్లీజ్ కమిన్ ప్లీజ్' అని వినిపించి- అంతా అటు చూశారు

గుమ్మంలో ఓ యువతి నిలబడుంది

"యస్ కమిన్-' అంది శ్రీమతి

ఆమె లోపలికొచ్చింది

నవ్య అలాగే చూస్తోంది

ఎవరు మీరు? ' అడిగింది శ్రీమతి

మన్మథరావు ఆమెనో క్షణం చూసి- తల దించుకుని గోళ్ళు గిల్లుకుంటున్నాడు

'నా పేరు పద్మిని- స్వాగత్ కోసం వచ్చాను-" అందామె

పద్మిని!"

ఉలిక్కిపడింది నవ్య

ఆ రాత్రి మేడ మీద గదిలో - స్వాగత్‌తో మర్షణ పడిన యువతి పేరు కూడా పద్మినే!"

అయితే- ఆ యువతే ఈమె

నవ్య మనస్సు తీవ్రంగా ఆలోచిస్తోంది

'అబ్బాయి లేడమ్మా- ఇప్పుడే బయటి కెళ్ళాడు- ' అంది సావిత్రి

"అలాగా- తిరిగి ఎప్పుడొస్తారో చెప్పారా? అంది పద్మిని

"చెప్పలేదు- మీకంత అర్జంటైతే - మెసేజ్ ఇచ్చి వెళ్ళండి వస్తూనే చెప్తాను-' అంది శ్రీమతి


ఆమె మాట్లాడలేదు

తల దించుకుని ఓ క్షణం ఆలోచించి చప్పున తలెత్తి-

"మీరతని భార్యా-' అంది

"హెల్- నేను కాదు- ఇదుగో - ఈమె " అంది శ్రీమతి చిరాగ్గా

అంతే-



ఎవరూ వూహించని విధంగా ఆమె తటాలున వెళ్ళి నవ్య రెండు చేతులూ పట్టుకుని - బోరున విలపిస్తూ అంది

'అక్కా- నా జీవితాన్ని గూర్చి నాకేనాడూ పెద్దగా గడ్డిపూవులా ఒతికినా- ఆ కొద్ది కాలంలో [illegible] స్మృతిగా మిగిలిపోయింది కానీ- ఇప్పుడు నా కడుపులో పెరుగుతున్న అతని రూపానికి ఆలంబన నువ్వు కావాలి-"

నవ్వే కాదు-

ఆ హాల్లో వున్న అందరూ దిగ్భ్రాంతితో ఆమెను చూశారు

"ఏవిటి నువ్వు మాట్లాడేది?" తీవ్ర స్వరంతో అంది మీనాక్షి

'ప్లీజ్ మీరిలా కూర్చోండి-" శ్రీమతి ఆమె చేయి పట్టుకుని సోఫాలో కూర్చోబెట్టింది-

"నాకు తెలుసు- నే నడుగుతోంది ఎంత దారుణమైనకోరికో కానీ- మీరూ ఆడవాళ్ళే- ఓ తల్లిగా నేననుభవిస్తున్న నరకాన్ని గుర్తించండి-" ఏడుస్తూ అందామె

"అసలేం జరిగిందో చెప్పండి-" నవ్య అడిగింది

రెండు క్షణాలు తలదించుకుని ఆ తర్వాత చెప్పసాగింది

సరిగ్గా సంవత్సరం క్రితం- అంటే - ఆయన లండన్ వెళ్ళబోయే ముందు- ఆయన ఆఫీస్‌లో టైపిస్ట్‌గా చేరాను నేను కొద్ది కాలంలోనే ఆయన ప్రభావానికి లొంగిపోయాను ఎంతో సరదాగా - తాను బాస్ నన్న అహంగానీ - ఇగోగానీ లేకుండా అందరిలో కలిసిపోయి మాట్లాడే ఆయనంటె విపరీతమైన ఆకర్షణ ఏర్పడింది నాకు అది తెలుసుకుని నాతో అందరికన్నా చనువుగా ప్రవర్తించడం ప్రారంభించాడు అది నా అదృష్టమని పొంగిపోయానే గానీ అంతస్తుల తారతమ్యాన్ని గుర్తించ లేక పోయాను ఆయన 'నన్నెంతో ప్రేమగా చూసుకునే వాడు నన్ను తప్పకుండా పెళ్ళి చేసుకుంటానని మాటిచ్చాడు

అంతే- ఓ నాడు నన్ను ఉద్యోగంలోంచి తీసేస్తూ ఆర్డర్స్ నా టేబుల్ మీదున్నాయి నేను దిమ్మెరపోయి ఆయన దగ్గర కెళ్ళి అడిగాను ఆయన చాలా కాజువల్‌గా ఆఫీస్ డిసిప్లేన్ కోసం నిన్ను ఉద్యోగంలోంచి తీసేస్తున్నానని అన్నారు నేను ఏడ్చాను నా జీవితాన్ని ఏం చెయబోతున్నారని అడిగాను అన్నిటికీ ఒకే సమాధానం- జరిగింది పీడకలగా మర్చిపొమ్మని ఆ తర్వాత తెలిసింది ఆయనకు పెళ్ళి నిశ్చయమైందని '

దుఃఖం భరించలేక- వెక్కి పడుతోందామె

ఆమె అంతా చెప్తోంది అమితాశ్చర్యంతో అందరూ వింటున్నారు-

శ్రీమతి సానుభూతిగా ఆమె వీపు మీద నిమురుతోంది

"ఇప్పుడు నా కడుపులో పెరుగుతున్న బిడ్డ తండ్రి లేని వాడుగా ఈ సమాజంలో బ్రతకడం నాకిష్టం లేదు అక్కా- నీ సంసారానికి నేను అడు రాను నీ

కాపురంలో నిప్పులు పోయడం నా ఉద్దేశం కాదు నా బిడ్డకు జన్మనిచ్చిన మరుక్షణం నేను ఆత్మహత్య చేసుకుంటాను కానీ- నా బిడ్డను మాత్రం అనాథను చేయకు నీ ఇంట్లో పనివాడిగా నయినా వుంచనీ- వాడికో ఆలంబన చూపించు ప్లీజ్-' నవ్య మాట్లాడుతూ రెండు చేతులూ జోడించి ప్రాధేయపడుతూ అందామె

సావిత్రి పైట కొంగుతో కళ్ళు అద్దుకుంది మీనాక్షి ముక్కు ఎగబీల్చింది

సూర్యం కలలోని మనిషిలా వింటున్నాడు

'విన్నారుగా- అతనేదో శ్రీరామచంద్రుడనీ- అతని మీద ఈగ కూడా వాలనివ్వలేదు మీరింతవరకూ- ఇప్పుడేమంటారు?" కటువుగా అంది నవ్య

ఎవరూ మాట్లాడలేదు- అప్పుడడిగింది నవ్య

"ఆ రాత్రి నువ్వు మేడమీద గదిలో అతనితో మర్షణ పడ్డావు కదూ-'

'అవును మీరు విన్నారా?' ఆమె ఆశ్చర్యంగా అడిగింది

"విన్నాను అంతా విన్నాను అంతా అడుగుదామని - పెద్దవాళ్ళను పిలుచుకుని పైకొచ్చేసరికి- అక్కడెవరూ లేరు- ' అంది నవ్య

'అవును- ఇంకా అక్కడో క్షణం వుంటే- బలవంతంగా నాకు అబార్షన్ చేయిస్తానని బయపెట్టి- ఇంటి వెనక తలుపు గుండా నన్ను పంపించేశాడు-" అందామె

"అవసరమైతే కోర్టులో నువ్వీ విషయం ధైర్యంగా చెప్పగలవా?' అంది శ్రీమతి

ఆమె కళ్ళలో భయం తాలూకు నీడలు మెదిలాయి

"కోర్టులు- పంచాయితీల్తో- మనిషి మనసు మార్చలేమని నా ఉద్దేశం అంది

"కానీ రాక్షసులకు కోర్టులే తగిన పాఠం చెబుతాయని మర్చిపోకు- అంది నవ్య

"అలాగే- మీరెప్పుడు చెప్పమంటే అప్పుడు చెప్తాను కానీ నాకోరిక '

నీకేం భయంలేదు- నీ బిడ్డను నేను చూసుకుంటాను పనివాడిలా కాదు స్వంత బిడ్డలా- కన్న తల్లిలా చూసుకుంటాను బాధపడకు ఇంకో విషయం' ఇంకెప్పుడూ ఇలా ఒంటరిగా రాకు నీ పీడ వదిలించుకోడానికి అతనేమయినా చేయగల సమర్థుడు నీ అడ్రస్ ఇచ్చి వెళ్ళి అవసరమైనప్పుడు నిన్ను కాంటాక్ట్ చేస్తాను' అంది నవ్య

ఆమె చిన్నని పర్స్ తీసి ఓ పేపర్‌మీద అడ్రస్ రాసిచ్చింది

నవ్య అపురూపంగా దాన్ని అందుకుంది

ఆమె లేచి నిలబడి చేతులు జోడించి అంది-

'థాంక్స్ అక్కా!' నీ మేలు జన్మ జన్మలకీ మర్చిపోలేను ఈ పేద చెల్లెల్ని మర్చిపోకు- వుంటాను "

నెమ్మదిగా వెళ్తున్న ఆమెను అంతా నిశబ్దంగా చూస్తున్నారు కొన్ని క్షణాల తర్వాత శ్రీమతితో కలిసి నవ్య తన గదిలోకి వెళ్ళిపోయింది

* * * * * *

కాలింగ్‌బెల్ రావడంతో హాలు తలుపు తీసింది నవ్య

కె డీ రావ్ గంభీరంగా నిలబడున్నాడు చప్పున పక్కకు జరిగి- రా లోపలికి' అంది

కె డీ రావ్ గంభీరంగా నడుచుకుంటూ కుర్చీలో కూర్చోబోయి- వారాత్తుగా ఆగి కుర్చీని ఓసారి పరీక్షగా చూసి ఆ తర్వాత కూర్చున్నాడు

"డిటెక్టివ్స్ ప్రతిక్షణం ఎలర్ట్‌గా వుండాలి కూర్చునే కుర్చీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి తప్ప కూర్చోకూడదు' మిడిగుడ్లు పెద్దవిచేసి అన్నాడు

'ఏవిటీ- ఏమైనా సమాచారం అందిందా?" శ్రీమతి అడిగింది

కె డీ రావ్ నిట్టూర్చి జేబులోంచి ఓ కవర్ తీసి రెండు ఫొటోలు అందించి- తిరిగి ఆ కవరుని జేబులో పెట్టుకున్నాడు

నవ్య ఆ ఫొటోలు అందుకుని చూసింది



మరుక్షణం ఆమె ముఖం మ్లానమైంది

ఆ ఫొటోల్లో-

ఒకటి శైలజ వీపుమీద దిగబడిన కత్తిని పట్టుకుని వుంది

ఆ భంగిమ చూసిన వారెవ్వరూ నవ్య ఆ హత్య చేయలేదంటే చస్తే నమ్మరు

రెండోది-

నేలమీద బోర్లా పడిపోయిన శైలజ శవం ముందు చేతికంటిన రక్తంతో ఏ భావమూ లేకుండా నిలబడివుంది నవ్య

"ఇవి ఎవర్ని ఉద్ధరించడానికి తెచ్చావ్ మిస్టర్ డిటెక్టివ్?" కోపంగా అడిగింది శ్రీమతి

కె డీ రావ్ గంభీరంగా నవ్వి అన్నాడు-

"నా కిచ్చిన డ్యూటీ నేను చేశానంతే-ఉద్ధరింపులు పగైరాలూ కోర్టు చూసుకుంటుంది-"

"అంటే ఈ ఫొటోలు కోర్టులో సబ్‌మిట్ చేస్తావా?" ఆశ్చర్యంగా అడిగింది శ్రీమతి

"ఏ డిటెక్టివ్ తన కస్టమర్ని కోర్టు కెక్కించాలని చూడదు మేడం-" అన్నాడు కె. డీ రావ్ కుక్కర్ విజిల్‌తో-

'అయితే ఈ ఫొటోలు మరొకరు చూడ్డానికి వీల్లేదు '

మర్యాదగా నెగిటివ్ ఇచ్చేయి కాలేదా ఖర్మ

కె డీ రావ్ ఆశ్చర్యంగా చూస్తున్నాడు

"నెగిటివ్ ఏది?" అడిగింది శ్రీమతి

అతను జేబులోంచి కవర్ తీశాడు

సరిగ్గాఅప్పుడు ప్రవేశించాడు స్వాగత్

కె డీ రావ్ చేతిలోని కవరు లాక్కొని అన్నాడు-

"వెల్‌డన్ మిస్టర్ కె డీ రావ్- నీ ఆపరేషన్‌కు నా అభినందనలు

కె డీ రావ్‌తో పాటు నవ్య శ్రీమతులు కూడా నిర్ఘాంతపోయారు

అందరికన్నా ముందుగా తేరుకుంది నవ్య

"ఆ నెగిటివ్‌లు ఇలా ఇవ్వు-" అందామె కోపంగా

"ఇవ్వను- నాకిది చాలా అవసరం దీనితో నేను అద్భుతాలు చేయాలి-" అన్నాడు స్వాగత్

కె డీ రావ్ నిలబడి జేబులు వెదుక్కుంటున్నాడు

"ఇలా బలవంతంగా ఫొటోలు లాక్కోవడం చట్టరీత్యా నేరం తెలుసా మీకు?" అంది శ్రీమతి

"చట్టం గూర్చి, నేరం గూర్చి మీ దగ్గర నేర్చుకోవాల్సిన ఖర్మ నాకు పట్టలేదు మేడం-" నవ్వుతూ అన్నాడు స్వాగత్

కె డీ రావ్ షర్ట్ జేబులు వెదుక్కుంటున్నాడు

"ఏవిటంత కంగారుగా వెదుకుతున్నావ్?" అడిగాడు స్వాగత్

మిడిగుడ్లు పెద్దవిచేసి గంభీరంగా అన్నాడు కె డీ రావ్

"రివాల్వర్"

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు స్వాగత్

"నా కస్టమర్స్‌ని నాముందే భయపెట్టి నెగిటివ్‌లు లాక్కుంటుంటే నేను సహించలేను- నా కళ్ళలో ఎర్రజీరలు కనిపిస్తాయి నా నరాలు ఉప్పొంగుతాయి-" ఆవేశంగా అన్నాడు కె డీ. రావ్

"ఐసీ మరయితే రివాల్వర్ ఏదీ?" అడిగాడు స్వాగత్

"ట్రాజెడీ అది నా అసిస్టెంట్ రాజు తీసుకెళ్ళింది "

"అరెరె- అలాగా పాపం ' దిగులుగా అన్నాడు స్వాగత్

"డోంట్‌వర్రీ- నా దగ్గర కత్తుంది" కుక్కర్ విజిల్‌తో అన్నాడు కె డీ రావ్

"కత్తులూ-రివాల్వర్లకూ చిన్న పిల్లలు కూడా భయపడరు మిస్టర్ కె డీ రావ్ అద్సరే- గంటకు ఓ మెట్టు ఎక్కడానికి కష్టపడిన నువ్వు సరిగ్గా మూడో అంతస్థులో వున్న ఆ రూంకు చేరుకుని ఫొటోలు ఎలా తీయగలిగావ్?" అడిగాడు స్వాగత్

"సింపుల్ లిఫ్ట్ ఎక్కాను" నవ్వుతూ అన్నాడు కె డీ రావ్

"లిఫ్ట్ ఎక్కితే కళ్ళు తిరుగుతాయిగదా?" నవ్య అడిగింది

ఇప్పుడామె ఆలోచిస్తోంది అరగంట గడిచినా

నాలుగు మెట్లు ఎక్కడానికి అష్టకష్టాలుపడ్డ ఇతను దాదాపు తన వెనుకనే వచ్చి ఫొటోలు ఎలా తియగలిగాడు?"

'కళ్ళు మూసుకున్నాను వాంతవుతుందేమోనని నోరు మూసుకున్నాను- ఏం చెయ్యను చెప్పండి ... మెరుపు వేగంతో పైకెగిరాను

అపతల మీకేం ప్రమాదం ముంచుకొస్తుందో నని-ప్రాణాలు తెగించి లిఫ్ట్ ఎక్కాను" మిడిగుడ్లు పెద్దవి చేసి అన్నాడు కె డీ రావ్

"ఎనీహౌ- నాకో మంచి క్లూ ఇచ్చావ్- ఫ్రైడిఫై హోటల్ పారడైజ్‌లో నేను నా సెక్రటరీతో వున్నట్టు నీ కెవరు చెప్పారు?" అడిగాడు స్వాగత్ గంభీరంగా నిట్టూర్చి అన్నాడు కె డీ రావ్

"నా కళ్ళతో నేను చూశాను"

'ఎవర్నీ-నన్నే చూశావా?" ఆశ్చర్యంగా అడిగాడు

"అవును మిమ్మల్నే నా కళ్ళతో చూశాను మీకు తెలీదేమో డిటెక్టివ్‌ని తన కళ్ళు ఎప్పుడూ మోసం చేయవు"–

"ఐసి– అయితే నన్ను చూసిన వెంటనే మీ మేడంకి ఫోన్ చేశావా?"

'అది నా డ్యూటీ-' అన్నాడు కె డీ రావ్-

మరుక్షణం అతని టీ షర్ట్ మెడదగ్గర్నుంచి కిందివరకూ రెండుగా చీలి ఒపెన్ షర్ట్‌గా మారిపోయింది

'ఏమిటిది?" భయంగా అడిగాడు కె డీ రావ్

ఇది నా డ్యూటీ-" అని వెళ్ళిపోయాడు స్వాగత్

కె డీ రావ్ కంగారుగా ప్యాంట్ జేబులు వెతుక్కుంటున్నాడు

"ఏదీ రివాల్వరా?" అడిగింది శ్రీమతి-

"అవును–" అన్నాడు గంభీరంగా-

'అసలు రివాల్వర్ ఎప్పుడైనా పట్టుకున్నావా? కనీసం చూశావా? కోపంగా అడిగింది నవ్య

"మేడం " గంభీరంగా ఆర్తనాదం చేశాడు

లవ్ గేమ్

"లేకపోతే– అతనొచ్చి న దగ్గర నెగిటివ్స్ లాక్కుని - కె డీ ఎ ... పట్నా పోతుంటే- రివాల్వర్ కావాల్సొచ్చిందిరా నీకు - అదేవుంటే– చిన్నపిల్లాడు కూడా నీలాంటి వాళ్ళని ఆరుగుర్ని చంపేయగలడు– 'శ్రీమతి కోపంగా అంది

డోంట్‌వర్రీ మేడమ్– డిటెక్టివ్‌కి కావలసింది సహనం అదీ మీకు అర్థంకాదు– ఎలాగైనా ఆ నెగిటివ్స్ సంపాదించి మీకిస్తాను ఒకే"– అని వెళ్ళిపోయాడు కె డీ రావ్

"చూశావుగా– ఆ నెగెటివ్స్ కోర్టులో ప్రొడ్యూస్ చేసి నువ్వే హంతకురాలివని నిరూపిస్తాడన్న మాట–" అంది శ్రీమతి

నవ్య మాట్లాడలేదు–

* * * * * * *

"నో– నేను నమ్మను" ఆశ్చర్యంగా అన్నాడు సూర్యం

నవ్వింది శ్రీమతి

"ముందు అందరూ అలాగే అనుకున్నారు ఇంతెందుకు మీ అక్క కూడా నమ్మలేదు కానీ అతని ప్రవర్తన గమనించాక అప్పుడర్థమైందామెకు– అసలు విషయం–" అంది

సూర్యం ఆలోచిస్తున్నాడు

కొన్ని క్షణాల నిశ్శబ్దం తర్వాత అన్నాడు

"అలా చేసినందువల్ల ఆయనకేమిటి లాభం?"

"మీ అక్కను శాశ్వతంగా వదిలించుకుని– ఆమెను హంతకురాలిగా సమాజంలో ముద్రవేసి– ఆమె జీవితాన్ని నాశనం చేయడమే

"అంత తప్పేం చేసింది?"

"ఏమో– నీకసలు విషయం తెలీదుకదూ'

అంటూ కాలేజీ గొడవల దగ్గర్నుంచి– అంతా చెప్పిందామె

సూర్యం ఆశ్చర్యంగా– వింతగా విన్నాడు

అతను స్వాగత్ దోషి అని అనుకోలేకపోతున్నాడు ఎక్కడో ఏదో పొరపాటు జరిగుండాలి

"అయితే మనం ముందుగా ఓ పని చేయాలి"– అన్నాడు

"ఏమిటది?"

"ఆ శైలజ వ్యక్తిగత విషయాలు తెలుసుకోవాలి అంటే– ఆమె క్యారెక్టర్– ఫామిలీ బ్యాగ్రౌండ్– బాయ్‌ఫ్రెండ్స్– ఆమె గతంలో చేసిన ఉద్యోగాలు– ఇలాంటివన్నీ మనం కనుక్కోగలిగితే– అసలు హత్య జరగడానికి కారణం తెలుస్తుంది–" అన్నాడు

"ఆ వివరాలన్నీ తెలుసుకోవడమెలా?" అంది శ్రీమతి

"ఆమె ఇంటికెళ్ళి పరిశోధిస్తే– కొన్నయినా తెలుస్తాయనే నమ్మకం నాకుంది–" అన్నాడు సూర్యం

"ఆ పని పోలీసులెప్పుడో చేసి వుంటారు"– అంది శ్రీమతి నిరుత్సాహంగా

"పోలీసులు చేసేది డ్యూటీ మేడం– మనది రెస్పాన్సిబిలిటీ–" చిన్నగా నవ్వి అన్నాడు

ఆమె మాట్లాడలేదు కొద్దిసేపయ్యాక అంది

"నీ ఇష్టం వెళ్దాం పద–"

శైలజ ఇంటి అడ్రస్ కనుక్కుని– ఇద్దరూ అక్కడికెళ్ళి – ఆ ఇల్లు మొత్తం వెదికారు ఏమీ కనిపించలేదు ఆమె సూట్‌కేస్– అల్మారా– రాక్స్– అన్నీ వెదికారు ఒక్క చిన్న క్లూ కూడా దొరకలేదు– గంటయ్యాక– ఇద్దరూ కలిసి కార్లో తిరిగొస్తుండగా అంది శ్రీమతి

"బహుశా– ముందు జాగ్రత్తగా– మీ బావగారే ఆ ఇంట్లో ఏ క్లూ లేకుండా చేశాడేమో–

సూర్యం నవ్వి–

"అనుమానం ముందు పుట్టి– ఆడవాళ్ళు తర్వాత పుట్టారన్న సామెత మిమ్మల్ని చూస్తుంటే నిజమనిపిస్తోంది–" అన్నాడు

"ఆడవాళ్ళను కించపరిచే సామెతలు చెప్పకు– నాకు చిరాకు–" అంది శ్రీమతి

"అయితే మా బావగార్ని కించపరుస్తూ మీరు మాట్లాడకండి నాకూ అంతే చిరాకు" నవ్వుతూ అన్నాడు సూర్యం

కారు సడన్‌బ్రేక్ వేసి ఆపింది శ్రీమతి–

"ఏమైంది మేడం"– ఆశ్చర్యంగా అడిగాడు సూర్యం

'అపర శ్రీరామచంద్రుడైన మీ బావగారి లీలా విలాసాలు చూడు–"

ఆమె చూపించిన వేపు చూశాడు సూర్యం

అక్కడ ఒ నగలషాపులోంచి– అందమైన ఓ యువతితో కలిసి బయటికి వస్తున్నాడు స్వాగత్ అతని చేతిలో రెండు బాక్స్‌లున్నాయి ఆమె గారాలుపోతూ అతని భుజం మీద తలవాల్చి నడుస్తోంది–

(ఇంకా వుంది)

'కిడ్నీ' వ్యాధి

'కిడ్నీ (మూత్రకోశం)కి సంబంధించిన సమస్యలతో బాధపడే వారికి అధిక వ్యయంతో కూడుకొని వున్న డయాలసిస్ జరుపుతుండడం కంటె వారికి మాంసకృత్తులు తక్కువగా వుండే ఆహారాన్నివ్వడం ద్వారా ఫలితాన్ని రాబట్ట వచ్చునని అమెరికన్ వైద్యులు చాలా కాలంగా విశ్వసిస్తున్నారు కాగా ఈ పద్ధతి ఎంతవరకు ఉపయోగపడుతుందో కనుగొనేందుకు ఇప్పుడు వారు పెద్దయెత్తున ప్రయోగాత్మక పరిశీలన ప్రారంభించారు

3 కోట్ల డాలర్ల వ్యయంతో అమెరికా జాతీయ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రయోగాత్మక పరిశీలనలో 'కిడ్నీ' వ్యాధులను తగ్గుముఖం పట్టించడంలో ఆహారం పాత్రపై ఆధారాలు లభించగలవని ఆశిస్తున్నట్టు సంస్థ ప్రోగ్రామ్ డైరెక్టర్ జాన్ కుసెక్ తెలిపారు

ఈ పరిశీలన నిమిత్తం ఇప్పుడు అమెరికాలో తొమ్మిది ప్రాంతాలలో పరిశోధకులు కిడ్నీ' వ్యాధి తొలిదశలో వున్న రోగులను ఎంపిక చేసుకుంటున్నారు పరిశీలన తుది ఫలితాలు 1993 నాటికి వెలువడతాయని భావిస్తున్నారు

మాంసకృత్తులు తక్కువగా వుండే ఆహారాన్ని ఇచ్చే పద్ధతి ద్వారా కిడ్నీ' వ్యాధి నివారణలో ఇప్పటికే విజయాన్ని సాధించినట్లు చెబుతున్న కొందరు వైద్య పరిశోధకులు అమెరికా జాతీయ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రస్తుత పరిశీలన తాము ఇప్పటికే సాధించిన ఫలితాలను ధ్రువపరించగలదని భావిస్తున్నారు ఇదే జరిగితే ఇప్పుడు అమెరికాలో ఏటా 400 కోట్ల డాలర్లకు పైగా వ్యయానికి కారణమవుతున్న 'కిడ్నీ' వ్యాధుల చికిత్సలో సమూలమైన మార్పులు చోటు చేసుకుంటాయని చెప్పవచ్చు

హలో డాక్టర్ నేనేం చెయ్యాలి?



డా. కొత్త రవీంద్రబాబు

ఎం. కె. రావు, చెల్లూరు

వయసు 20 సంవత్సరములు నల్లబడు తున్నాను

ఏటాఫిల్ ఫోర్ట్ బిళ్ల రాత్రి భోజనానంతరం రోజు కొకటి వేసుకోండి, మూడు నెలల పాటు

ఈశ్వరయ్య, తాండ్రపాడు

25 సంవత్సరములు గొంతు పీలగా వుంటున్నది జెబెక్స్ దొరకడం లేదు ఇంగ్లీషులో రాయండి

ఒంటరిగా వున్నప్పుడు బిగ్గరగా మాట్లాడడం ప్రాక్టీసు చేసుకోండి మీ లోపం గురించి మీరు బాధపడు తున్నట్లు ఇతరులు గమనిస్తే మరింతగా ఏడిపిస్తారు! మీరు లెక్క లేనట్లు ప్రవర్తిస్తే యితరులు పట్టించుకోరు 'జెడ్ ఇ బి ఇ ఎక్స్' అనజెబెక్స్ బిళ్లల్లో జింకు బికాంప్లెక్స్ వుండి జుట్టు వూడకుండా సహాయపడుతవి

రమేష్, పార్వతీపురం

20 సంవత్సరములు అంగం చిన్నది పొక్కులు, దురద భయంగా వుంది పెళ్లి తలపెట్టారు.

టిడ్మసాల్ సబ్బు వాడండి మీలో ఏ లోపం లేదు నిర్భయంగా వివాహం చేసుకోండి ఫెస్కోబియాల్ మందు పొక్కుల మీద రాత్రి పడుకోబోయేప్పుడు రాసుకోండి వారం రోజుల్లో తగ్గుతుంది

అవసరం అయితే దగ్గర్లో వున్న డాక్టరుగారికి చూపించుకోండి

పురుషాంగం పెద్దది కావటానికి మందులు వాడనవసరం లేదు

కె నర్సింహులు, మద్రాసు

22 సంవత్సరములు ఎత్తు పెరగాలి.

యువకులు 22 సంవత్సరముల తర్వాత పెద్దగా ఎత్తు పెరగరు

శ్రీనివాస్, గూడూరు

20 సంవత్సరములు స్వరతికలవడ్డాను అంగం గట్టిపడడానికి మందు చెప్పండి త్వరలో వివాహం అవబోతున్నది

మీలో లోపం లేదు గనుక మందు లనవసరం వివాహానంతరం ఏదైనా సమస్య వుంటే రాయండి

బహుశ ఏ సమస్య ఎదురవక పోవచ్చు!

కుమార్, ఎ. గుడివాడ

ఇప్పుడు వచ్చే సినిమాల మీద మీ అభిప్రాయం?

కొత్తొక వింత పాత రోత అన్న సామెతకు కాలం చెల్లిందనిపిస్తుంది!

నర్సింగరావు, హైద్రాబాద్

నాలుగు సంవత్సరముల క్రితం వేశ్యతో కలిశాను అంగం మీద పుళ్ళులేచి తగ్గుతున్నవి సంతానము లేదు

భార్యాభర్త లిద్దరూ ఒకేసారి డాక్టరు గారికి చూపించుకుని రక్త పరీక్షలు, వీర్య పరీక్ష చేయించుకుని మందులు ఒకేసారి తీసుకున్నందు వలన ఫలితం వుండవచ్చు మీరొక్కరే మందు తిన్నందు వలన ఫలితం లేదు!

ఎ హెచ్. రావ్, హైద్రాబాద్

వీర్యం యోనిలో పడకపోతే గర్భం వస్తుందా? నిరోధ్ వాడితే గర్భం రాదా? ఎన్ని సంవత్సరముల అమ్మాయికి గర్భం వస్తుంది

రజస్వలానంతరం ఏ యువతికైనా పురుషునితో సంభోగం తర్వాత గర్భం రావచ్చు నిరోధ్ వాడిన వారిలో నూటికి ఇరవై మందిలో గర్భం వచ్చే అవకాశాలున్నాయి వీర్యం యోని బయటపడిన స్త్రీలలో కొద్ది మందికి గర్భం వచ్చే అవకాశాలున్నాయి

రమేష్, పొద్దుటూరు

కొళ్లతో సంపర్కం వుంది వయసు 21 సంవత్సరములు అంగం కింద దురద

రోజూ రెండు మూడు మార్లు స్నానం చేయండి స్నానం చేసేపుడు పురుషాంగం శుభ్రపరుచుకోండి డాక్టారిన్ అయింట్‌మెంట్ దురద వున్నచోట రాయండి కోళ్లను వదిలి వేయండి వివాహం చేసుకోండి

వి. బాలరాజు, మహబూబ్‌నగర్

చేతులు వణుకుతవి మా తాత గారికి అలా వుండేది ఏంక్సయిటీ న్యూరోసిస్ వుంది

లిబోట్రవ్ బిళ్ల రాత్రిపూట, ఇండిరాల్ పది మిల్లీగ్రాముల బిళ్ల ఉదయం 1, మధ్యాహ్నం ఒకటి రెండు నెలలు వాడి చూడండి

ఫలితం కనపడితే బిళ్లలు కొన్నాళ్ళు వాడండి లేకుంటే డాక్టరు గారికి చూపించండి

గీత, బళ్ళారి

కోరిక లెక్కువ కల్పించిన వాడితో రమించాలని వుంటుంది స్వయం తృప్తి ప్రయత్నంలో దోసకాయ లోపల వుండింది

డాక్టరుగారి దగ్గరకు వెళ్ళి దోసకాయను తీసి వేయించుకోండి - అవసరం అయితే మత్తిస్తారు

వెంటనే వివాహం చేసుకోండి రిడాజిన్ 10 మిల్లీగ్రాముల బిళ్ల రాత్రి పడుకోబోయే ముందు వేసుకోండి కొన్నాళ్ల పాటు

సెక్సు పుస్తకాలకు సినిమాలకు దూరంగా వుండి ఏదైనా వృత్తి లేదా చదువులో నిమగ్నమవండి నిగ్రహం అలవరచుకోండి

రావు బాపట్ల

స్వరతి కలవడ్డాను జంతు సంపర్కం బలహీనత వుంది

వివాహం చేసుకోండి పశువులతో సంపర్కం మానండి స్పీమన్ బిళ్లలు రోజూ మూడు చొప్పున రెండు నెలలు వాడండి

నీలంని కాపాడిన సంజయ్‌దత్



నీలంని కాపాడేందుకు సంజయ్‌దత్ ప్రాణాలకు తెగించాడు. తన ప్రాణం పోయినా ఫరవాలేదని నదిలోదూకి నీలం జీవితం నీటిపాలు కాకుండా కాపాడాడట. ఇది ఒక చిత్రం షూటింగ్ సందర్భంగా జరిగిన సంఘటన. కథ కోసం సృష్టించిన సీనుమాత్రంకాదు నిజంగానే నీలం ప్రమాదంలో చిక్కుకోపోతే సంజయ్‌దత్ కాపాడ నిజమైన హీరో అనిపించుకున్నాడు. తనను కాపాడినందుకు నీలంకూడా కృతజ్ఞతలు చెప్పిందట. కృతజ్ఞతలేంటి సంజయ్‌కి రుణపడివుంది కదూ! ఆ రుణం 'ఏ' విధంగా తీర్చుకుంటుందో మరి!

కొత్త పాటకి పాత శృతి

వి. కృష్ణచైతన్య

ఎ. పి. ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ వైపు శరవేగంతో పరుగెత్తుతోంది...!

కాని, సుమిత్ర...మనస్సు...

పద్దెనిమిది సంవత్సరాల నాటి స్మృతుల్ని తడువుతోంది...

ఆ స్మృతుల్లో తడి ఆరని తైలవర్ణ చిత్రంలా మనస్సులో నిలిచిపోయిన శరత్...

ఆ...శరత్..

అతను...ఇతనేనా...?!

సుమిత్ర అలా అనుకుంటూ ఉండగానే మళ్ళీ అదే కూపేలోంచి వెళుతున్నాడు...

ఈసారి పరీక్షగా చూసింది...

ఆ నడకా...ఎత్తూ...రంగు...మొహమూ..

చివరికి ఎడమ చెవి క్రింద అంగుళం మేర నల్లని మచ్చ...

ఝల్లుమంది సుమిత్ర గుండె !!

అతను శరత్తే అని కన్‌ఫర్మ్ అయిన మరుక్షణం సుమిత్ర గుండెల్లో మంటలు...

గియ్యని స్మృతుల్ని కాల్చేస్తున్న...జ్ఞాపకాల మంటలు!!

ఇది-ఇదెలా సాధ్యం?!

గుండె వేగాన్ని కంట్రోల్ చేసుకోవడం కష్టమయిపోతోంది సుమిత్రకి...

ఆ ప్రయత్నంలోనే కిటికీలోంచి బయటకు చూస్తోంది నిశ్చలంగా...!

ఎక్స్‌క్యూజ్‌మీ...మీరు సుమిత్ర కదూ..."

ఉలిక్కిపడి ఇటు తిరిగింది

ఎదురుగా శరత్...

"అ....వును..."

అనలది అనవసరమైన మాటే....

అయినా అప్రయత్నంగా వచ్చేసిందా రెస్పాన్స్...!

వో పక్క కళ్లలో నీళ్లు నిండిపోతున్నాయ్....

"ఛీ...అసహ్యంగా ఇదేవిటీ కళ్ళలో నీళ్లూ..." అనుకుంటూ తల తిప్పేసుకుంది.

"ప్లీజ్ సుమిత్రా! వొక్కసారిలా వస్తావా...?"

అప్పటికే పక్కసీటు కపుల్‌కి క్యూరియాసిటీ పెరిగిపోయింది. అయినాసరే... అప్పటికీ మౌనంగా-కదలకుండా అలాగే కూర్చునిపోయింది సుమిత్ర.

"ప్లీజ్ సుమిత్రా..."

ఇక బాగోదనుకుందేమో సీటు మీద నుంచి లేసొచ్చి అతని వెంట నడిచింది.

రెండు కూపేలు దాటగానే అక్కడ తలుపు...

కొస్త ఖాళీ ఉంది...మాట్లాడుకోవచ్చు!

"ఎన్నేళ్ల తర్వాత...?! ఇంతకాలం ఏమయిపోయావ్ సుమిత్రా...?"

విసురుగా తల తిప్పి శరత్ వైపు చూసింది...

అలా చూడటంలో వేడి మాత్ర



మేకాదు, నిప్పులురాల్తున్నా ఏమో అన్నట్టుందా చూపు.

అసలు ఆ ప్రశ్న శరత్ కాదు. .

సుమిత్ర వెయ్యాల్సింది.

కాని అలా, అంత సౌమ్యంగా కాదు.

"ఇంకా బ్రతికే ఉన్నావట్రా. అని..."

అయినా తనను తాను కంట్రోల్ చేసుకుంటూనే...

"నేనా. .. నువ్వా" అంది.

"నిజమే సుమిత్రా! నేను పాపాత్ముడిని నాకే శిక్ష విధించినా తక్కువే కాదనను, కాని సుమిత్రా... మోసగాడిని మాత్రం కాదు."

శరత్ కళ్ళల్లో వల్చని కన్నీటి పొర.

"సుమిత్రా! ఇంటి నుంచి ఆ టెలిగ్రాం రాగానే ఇంటికెళ్లానా వెళ్లగానే మన ప్రేమ విషయమూ పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాం అని అన్నీ చెప్పాను. మామూలే సెంటిమెంట్లా కన్నీటి కథలు అన్నీ నామీద దాడి చేసాయి. అయినా చలించలేదు నేను."

కాని నామీదే పంచప్రాణాలు పెట్టుకుని నెత్తుర్ని చెమటోడ్చి శ్రమించి చదివించారు నన్ను...! వాళ్ళకు నేను నా బంగారు భవిష్యత్ ఎంత అవసరమో నిప్పుల్ని నీళ్లతో కడుక్కునే ఆచారాలు సంప్రదాయాలు అంతే ముఖ్యం ... గట్టిగా చెప్పారు. కాదు దాదాపు ఫైనల్ వార్నింగ్ లాంటిదే ఇచ్చారు. నువ్వాకులంగాని అమ్మాయిని పెళ్లిచేసుకున్నావంటే మరుక్షణం మేమిద్దరం నిప్పంటించుకొని ఛస్తాం అని.

అది మూర్ఖత్వమే. ఛాదస్తమే. కాదనను.

ఆ క్షణంలో వాటికి లొంగిపోక తప్పలేదు. అనేసి మరో పెళ్లి కూడా చేసుకోలేదు సుమిత్రా!....

ఒక్కక్షణం ఆగి మళ్లీ చెబుతూ ..

"అప్పటి నుండీ నీ జ్ఞాపకాల్ని అనుభూతుల శ్వాసగా చేసుకొని ఒంటరిగా బ్రతుకుతున్నాను...

అసమర్థుణ్ణి కాదనను కాని నమ్మకద్రోహిని మాత్రం కాను. ఆ పరిస్థితులు నన్నిలాచేసాయి. మనం కలిసి దిగిన ఫొటోలు ఎప్పుడూ నా వెంట పెట్టెలోనూ-మనం కన్న రంగు రంగుల కలల్ని గుండెల్లో పెట్టుకొని ఫిజికల్‌గా మనం కలిసి బ్రతకలేకపోయాం. అనే ఓటమి లాంటి ఫీలింగ్‌ని .. ఇలా గెలుస్తూంటాను సుమిత్రా...!"

అతను చెబుతున్న దానిని అపనమ్మ



కంగా చూస్తూ వింటోంది.

"ఏం సుమిత్రా నామీద నమ్మకం. కలగడంలేదా? రా... ఒక్కసారి రా .. నా సూట్‌కేస్ చూద్దువుగాని నీ ఫోటోలు నాకెంత సజీవ సహచర్యాన్నిస్తుంటాయో నా డైరీలో నీ పేరు ఎన్నివేలసార్లు రాసు కొని తృప్తిపడతానో.

నీ నమ్మకంవల్ల నేను కొత్తగా పొందేదే మీలేదుగాని దురదృష్టానికి అసలు భాష్యం నా బ్రతుకేనేమో అని మరోసారి నిశ్చ యించుకుంటాను" అని చటుక్కున తల తిప్పి బయటకు చూస్తున్నాడు శరత్.

పక్కనుంచి అతని చెంపలపై... కళ్ల లోంచి జారుతూన్న రెండు కన్నీటి బిందు వులు కనిపిస్తున్నాయ్...సుమిత్రకి!

అడతనపు సున్నితపు గుండె కరగసా గింది.

"సుమిత్రా! నా కోసం ఎన్నో కష్టాల కోర్చి బ్రతికిన వాళ్ల కోరిక తీర్చడం కోసం మన ప్రేమను దూరం చేసుకున్నాను. నా మనస్సు ఇంకొకర్తో జీవితానికి అంగీకరిం చలేదు...ఇలాగే మిగిలిపోయాను...!"

"... ... ..."

"నీ గ్రాడ్యుయేషన్ అయిపోగానే హాయిగా పెళ్ళి చేసుకుని...వొకరి కౌగిలిలో వొకరు వొదిగిపోయి...

గగనాధారాలు భారంగా వొంగి పృథ్వి నుదుట ప్రేమతో ముద్దాడే-

అద్భుత దృశ్యం...

క్షితిజరేఖ వొడిలోంచి నులివెచ్చని అరుణకాంతులతో, ఎదిగివచ్చె సూర్యబిం బాన్ని...

నీలిమ పరుచుకున్న జలాల చెలాంచ లాల మీద పరువెత్తే పక్షుల పంక్తుల్నీ...

యమునవస్త్రపు మాటున జారిపోయే సాంధ్య గీతిని...

నెమ్మదిగా వొత్తిగిల్లె చంద్రకాంత చయనికని...

వెన్నెల స్నిగ్ధతతని...కళ్లనిండా చూసు కుని, గుండెల్నిండా నింపుకుందాం అను కున్న మన కోరికలేమైపోయాయో...

ఆశలేమైపోయాయో...ఇలా... ఎడారి పూలలా..."

కలలో పలవరిస్తోన్నట్లు మాట్లాడు తున్న శరత్ చటుక్కున ఒక్క క్షణం ఆగి-

"అవును సుమిత్రా! నా విషయం వొదిలెయ్యి, నువ్వు పెళ్లి చేసుకని సుఖంగా ఉన్నావ్ కదూ..?" అన్నాడామె వైపు చూస్తూ.

కొత్తపాటకిపాతశృతి

తల తిప్పేసుకుంది సుమిత్ర...

పెదవి కదిపితే, గుండెపగిలి కన్నీరొలి కిపోతుందేమో అన్నట్లు కళ్లనిండా కన్నీళ్లు!

హు ఏం చెప్పను శరత్...అణువణువు నీకే అర్పించి.. మనసా వాచా, కర్మణ, నిన్నే కోరుకుని ..మన ప్రేమకీ అగౌరవం జరిగిందని-అంత సులువుగా ఇంకెవర్ని చేసు కోమంటావ్...

వూహూ...అదీజన్మకి నాతో కాని పని!...మూగగా రోదిస్తోంది సుమిత్ర మనస్సు.

"చెప్పవేం సుమిత్రా...!"

అప్పుడు తిరిగింది సుమిత్ర శరత్ వైపు ..

కరిగిపోతూన్న మంచుబొమ్మలా. .అది రామంగా కారుతోన్న కన్నీళ్లు...

అదుర్తోన్న పెదవలు .

మెడలో సన్నపాటి బంగారు చైను, కాళీగా ఉన్న కాళ్లవేళ్లు...

"మై...గాడ్ నువ్వు పెళ్లే చేసుకో లేదా...?"

మౌనంగా కళ్లుదించుకుంది సుమిత్ర.

ముఖేష్‌ఖన్నాకు తృప్తినిచ్చే పాత్ర

ముఖేష్‌కన్నాకు తానుమెచ్చిన, తనకు నచ్చిన పాత్ర భీష్ముడి పాత్ర. టి వి మహాభారత్‌లో ఈ పాత్ర ద్వారా అందరి మన్ననలు పొందిన ముఖే ష్‌కు 'భీష్మ ప్రతిజ్ఞ' అనే చిత్రంలో టైటిల్ పాత్ర లభించిందట. 70 ఎం.ఎం.లో తయారయ్యే ఈ చిత్రం తప్పనిసరిగా విజయవంతం అవుతుందన డంలో సందేహం లేదు. కారణం ఆ పాత్రలో ముఖేష్ జీవిస్తాడు, ప్రేక్షకు లను రంజింపచేస్తాడు. ఈ చిత్రంలోనే కాకుండా సౌదాగర్, తహల్కా చిత్రాల్లో మంచి పాత్రలు లభించాయుట ముఖేష్ ఖన్నాకు. ఎంత మంచిపాత్ర లభించినా అది భీష్ముడి పాత్రముందు తీసికట్టే!

"సుమిత్రా! నేను మీ ఊర్నించి వెళ్లి పోయాక, అదీ నిన్ను పొందడం అసాధ్యం- అని తెలిశాక, ఇంట్లోనే కాదు, ఈ దేశం లోనే ఉండబుద్ధి కాలేదు గల్ఫ్ కంట్రీస్‌లో జాబ్ వస్తే వెళ్లిపోయాను. ? అక్కడ కాస్త సెటిల్ అయ్యాక చేసిన మొదటి పని ఈ విషయాలన్నీ వివరంగా లెటర్ రాయడం.

నీ నుంచి మొదటి లెటర్‌కే కాదు, ఆ తర్వాత నేను రాసిన ఏ లెటర్‌కీ సమా ధానమేలేదు. చివరి ప్రయత్నంగా మా ఫ్రెండ్‌కి రాస్తే తెలిసింది, మీ నాన్న గారు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని వెళ్లిపోయారని ఏం చెయ్యాలో తెలీలేదు అలాంటిది ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాతిలా ఇది కలకాదు కదా ..?!"

సంబరంగా తన చేతు గిల్లుకుని చిన్నపిల్లాడిలా పొంగిపోతోన్న శరత్‌ని చూస్తోంటే, సుమిత్రకి

పాతికేళ్ళ వ్యక్తిగానే కాదు అసలేమీ మారని అబ్బాయి అను కుంది. వెన్వెంటనే నవ్వొచ్చింది, శరత్‌ని 'అబ్బాయి' అనుకుంటోంటే. .

నలభైయేళ్లుంటాయి. అయితేనేం చెక్కు చెదరని ఉంగరాల క్రాఫు, ఇంకాస్త రంగొచ్చి, మరింత అందంగా వయస్సు తెచ్చిన హుందాతనంతో చూడాలనిపించె లాంటి ఫిజిక్‌తో మరి-మరీ చూడబుద్దే స్తోంది సుమిత్రకి!

అతన్ని గమనిస్తోన్న సుమిత్ర చెంప ల్లోకి .చిలిపి సిగ్గు తెమ్మెర జర- జరాపాకి సిగ్గుతో ముంచెత్తిందామెని!

"అయితే ఇప్పుడు ఢిల్లీ ఎందుకెళుతు న్నావ్ సుమిత్రా. ?"

అదే పిలుపు..

ఇంట్లో-బయటా అందరూ సుమీ అని పిలిచేవారు, కేవలం శరత్ మినహా...

"అలాగే పిలవకుండా పేరంతా పెట్టి పిలుస్తావేం" అనేది తను.

వూహూ...నాకు 'సుమిత్రా' అని పిలి స్తేనే అదేవిటో హాయి, కోరిక తీరని ఫీలింగ్. .నేనిలానే పిలుస్తాను మొండిగా అనేవాడు శరత్.

"ఏయ్.. ఏమిటాలోచిస్తున్నావ్...?!"

"ఆ. .' త్రుళ్లపడింది సుమిత్ర.

"ఢిల్లీ ఎందుకు వెళుతున్నావ్..." వత్తి మరీ పలుకుతూ అడుగుతున్నాడు శరత్.

"అక్కడ కెమికల్ బై ప్రాడక్ట్ యూనిట్‌లో జూనియర్ రీసెర్చి ఆఫీస

ర్ని..."
ఊహలల్లుకుంటూ, కోరికలు పెంచుకుంటూ నీతో తిరిగిన ప్రదేశాలు... నీతో కలిసి చూసిన మనుష్యుల మధ్య బ్రతకలేక, ఇంత దూరం వచ్చేసి ఇక్కడ - ఒంటరిగా ఉంటున్నాను నేస్తం.

నువ్వు నవ్వుకుంటావేమో చెబితే... ఎంత వెర్రిదీ సుమిత్ర అని...

నా దృష్టిలో గంట క్రితం వరకు శరత్, ప్రేమించి మోసం చేసిన మోసగాడు. అయినా సరే...

అప్పటి భావోద్వేగాల్నీ...మనస్సుని అనుభూతి నయాగారాలో ముంచెత్తిన-ఆ ప్రేమావేశాల్నీ.. అబద్ధం అనుకోబుద్ధెయ్యదు నాకు. అందుకే అనుభూత్నే స్మృతులుగా ..స్మృతుల్నే అనుభూతులుగా గుండెల్లో దాచుకుని పలకరించుకుంటాను.

"ఏమిటి సుమిత్రా పరాకు...?"

మళ్ళీ స్పృహలోకొచ్చింది.

"నేనూ ఢిల్లీ వస్తున్నాను... బహుశ అదృష్టమంటే ఇదేనేమో... హఠాత్తుగా ఇండియా రావడమూ, అంతే హఠాత్తుగా ఢిల్లీ ప్రయాణమూ- ఫ్లైట్ టికెట్ దొరకక పోవడమూ ... ఈ ట్రెయిన్‌లో రావడమూ... అన్నిటి కంటే అదృష్టం నువ్వూ ఇదే ట్రైన్‌లో ప్రయాణం చెయ్యడమూ - అద్భుతమూ, అదృష్టము అంటే అదే కదూ... ?!"

శరత్ కళ్ళు మిలమిల మెరుస్తున్నాయ్...! ట్రెయిన్ ఢిల్లీకి దగ్గరగా వచ్చేసింది

డ్రింక్స్ తెమ్మని చెప్పాడు శరత్, కోచ్ అటెండెంట్‌కి- ఐదు నిముషాల్లో తెచ్చిచ్చిన 'మజాని' స్ట్రా తీసేసి మెల్లగా తాగుతోంది సుమిత్ర....

పెదవుల కంటుకుంటుందేమో.... కూల్‌డ్రింక్ తడి....

తడి తడి పెదవులు అస్తమిస్తోన్న సూర్యకిరణాల మెరుపుకి- తళుక్కుమంటున్నాయ్. డ్రింక్ త్రాగడం ఆపేసి అలాగే సూస్తున్నాడు శరత్. ...

"ఏం త్రాగవేం....?!"


"వూహూ.... ఆ అమృతధరాల మెరుపు చూడు...!"

"ఎక్కడ....?!" పక్కలకి చూస్తూ అంది.

"నీ పెదవుల మెరుపు... నా కంటి పాపలో కనిపించడంలేదూ...?!"

చప్పున కళ్ళు వాల్చేసుకుంది సుమిత్ర.

సుమిత్రా! సంవత్సరాలు కాదు,



పార్టీలు మారిన బబ్బర్- శత్రు

ప్రధాని వి పి సింగ్ మద్దతుదారులుగా వున్న రాజ్‌బబ్బర్, శత్రుఘన్ సిన్హాలు యిప్పుడు వేరైపోయారు శత్రు బి.జె పి లో లో చేరిపోగా, బబ్బర్ దేవీలాల్ వైపు చేరిపోయాడట వీరు ఎందుకు పార్టీలు మార్చుకున్నారో ఎవ్వరికీ అంతు చిక్కటం లేదు ఆ మాత్రం 'ఎసి రాజకీయం తెలిసినవాళ్ళు ఈ మాత్రం సాహసం చేశారంటే ఆశ్చర్యమేముంది!

యుగాల శుషుప్తిని చీల్చుకుని మన ప్రేమ భావం నన్ను మేల్కొలుపుతోంది...

నువ్వు... నువ్వుగా....

నీ సోయగపు కనురెప్పలు వాల్చినా...

అమృతపు అధరాలు కదిల్చినా, నన్ను నేను కంట్రోలు చేసుకోవడం కష్టం అయిపోతోంది-

శరత్ మాటలకి మరింత సిగ్గుపడిపోయింది సుమిత్ర.

తియ్యని పులకింతకి లోనయిపోతోంది సుమిత్ర మనస్సూ... తనవూనూ...! అన్నిటి కంటే తనని వో అద్భుతమైన భావల్లో ముంచెత్తుతున్నది శరత్ ఇంకా పెళ్ళి చేసుకోలేదనే విషయం....

తన కోసమే అతనలా ఉండిపోయాడన్న నిజం!!

స్టేషన్ అవుటర్‌లో సిగ్నల్ కోసం కూత పెడుతోంది రైలు...

"అరె ఢిల్లీ వచ్చేసిందే... వంద కిలో మీటర్ల దూరం లిప్తపాటు కాలంలా కరిగిపోయింది... ఇదే కదూ ప్రేమలో మహత్తు....?!"

"మరి వెళ్తాను...." కదలబోయింది సుమిత్ర.

"మరి నేనూ...?!" చప్పున సుమిత్ర చెయ్యి పట్టుకున్నాడు శరత్....

అప్పటికే లగేజీలు తలుపు వైపు తెచ్చుకుంటున్నారు ప్రయాణీకులు!

" మీరు.....?!" విచలితలా చూసిందతని వైపు.

"హోటల్లో వుండాలనేది మా వంపె ప్రోగ్రాం. కానీ ... ఇదే ఢిల్లీలో, వొంట నొక ఇంట్లో, వో గదిలో ఒంటరిగా నా ప్రేయసి పడుకునుంటుందనే [illegible] మనస్సులో మెదుల్తూ, నేనూ [illegible] రిగా హోటల్ గదిలో అదెంత స్టార్ హోటల్ అయినా ఎలా ఉండగలననుకు న్నావ్ సుమిత్రా ....?!"

ఆ చూపూ ....

దాంట్లో మత్తూ.... చిలిపితనమూ అభ్యర్థనా... కోరికా.. ఇవన్నీ [illegible] కాలంలో ఎదుటి మనిషిపై ఎగిసొస్తుగలి మహత్తుంది ఆ చూపులో!

"క్షమించాలి మిమ్మల్ని నాతో కూడా తీసుకెళ్లాలనే విషయాన్నే మర్చిపోయానీ సందట్లో . యువ్వార్ మోస్ట్ వెల్కం!"

రైలు ఫ్లాట్‌ఫాంపై వచ్చాగింది

ఐదు నిముషాల్లో స్టేషన్ బయట కొచ్చి టాక్సీ చేసుకుని సుమిత్ర క్వార్టర్‌కెళ్ళారు.

ఎన్ని... ఎన్నని కబుర్లు....

చిలిపి నవ్వులు... కవ్వింతలు ఎగసి- ఎగసిపడే కోరికల కెరటాలు.

సుమిత్రకి ఆశ్చర్యంగా ఉంది. అతనిపై తనేర్పరుచుకున్న ద్వేషం- కోపం- ఏమయిపోయాయి?

రాత్రి బాల్కని కేన్ ఉయ్యాల్లో కూచుని, సుమిత్రని వళ్ళోకి లాక్కుని. ఆకాశం నిండా మిలమిలా మెరుస్తోన్న

చుక్కల్ని.

"సుమిత్రా! ఈ నేల-నీలిఆకాశాన్నీ.. మిల-మిలా మెరుస్తోన్న చుక్కల్నీ చూస్తోంటే ఇవ్వాళ హాయిగానే కాదు ప్రపంచంలోని సుఖం, సంతోషం అంతా దోసిళ్ళతో పట్టి తెచ్చిస్తున్నట్టుంది. కాని....

ఎక్కడో కాని దేశంలో స్కై స్క్రైపర్‌లో, నాకిచ్చిన ఫ్లాట్ బాల్కనిలోకొచ్చి వొంటరిగా రాత్రిళ్ళు ఆకాశాన్నీ, ఇలాగే మెరిసే చుక్కల్నీ చూస్తుంటే ఎంత దిగులుగా ఉండేదో- అంతకు మించిన కోపంగానూ, అసూయగానూ ఉండేది.

ఈ బ్లడీ చుక్కలూ, ఆకాశం, నేను చూడలేకపోతూన్న నా సుమిత్రని ఎక్కడున్నా చూస్తుంటాయ్ కదా అనే ఫీలింగ్ నన్ను వెర్రివాడిని చేస్తుండేది తెలుసా...?!"

కదిలిపోయింది సుమిత్ర- అతని భావుకత్వానికి. భావోద్వేగానికి! అతని మెడ చుట్టూ వేసిన తన చేతుల్తో శరత్ తలని తనవైపికి లాక్కుని ముద్దుల్తో ముంచెత్తింది... .!

ఈ ప్రేమ దేవుళ్ణైనా తను అసహ్యించుకుంది. ద్వేషించింది అనుకుంటూ!!

మగాడికి . .

అందునా శరత్‌లాంటి మగాడికి ఆ కదలిక చాలు....

సుమిత్రని చేతుల్లో ఎత్తుకుని, మెల్లగా పడగ్గదిలోకి తీసుకెళ్ళాడు. ఆ రాత్రి అన్ని గంటలూ, గంటల్లాకాదు, నిముషాల్లా.

కొత్తపాటకిపాతశ్రుతి

క్షిప్తల్లా కరిగిపోయి ...!

ఎన్నేళ్ళ తర్వాతో తను మ...షై నట్టు... .

కాదు. . అసలు సుమిత్రే నట్టనిపించిందా మెకి!

"సుమిత్రా! ...ంత పట్టింపుగో వక్కర్వాని ఇవ్వేదా జీవితాన్ని వ్యర్థం చేసుకున్నాను- వుహూ ఇక నేనల్లాదు. మనిద్దరం కలసి బ్రతకదాం నువ్విక్కడా- నేనక్కడా ఎందుకు ? ఐ విల్ స్టార్ట్ ఎనీ ఇండ్రస్ట్రీ హియర్. .! ఒక్కసారి- వెళ్ళిపి, కంపెనీలో మనీ మాటర్స్, మిగతా అకౌంట్స్ అన్నీ ఫైనలైజ్ చేసుకుని వచ్చేస్తాను హాయిగా బ్రతికేద్దాం ఇక్కడ . "

మళ్ళీ సుమిత్రని కాళ్ళతో చుట్టేస్తూ ఆక్రమించుకుంటూ మత్తుగా చెబుతున్నాడు శరత్.

"ఇలాంటి అదృష్టం అనేది నా జీవితంలో వొకటుందని మర్చిపోయాను శరత్తూ.. !"

శరత్ ముద్దులకి తమకంగా కళ్ళు మూసుకుంటూ అంది సుమిత్ర.

"నేనూ అదే అనుకున్నాను సుమిత్రా! కాని, ఇది 100 పర్సెంట్ నిజం.."

శరత్‌లోని 'కోరిక' గుర్రం రెక్కలు విప్పుకుని సుఖాల గగన విహారం చేస్తోంది అలా. .

మూడురోజులూ, క్షణాల్లా గడచిపోయాయి. సుమిత్ర సెలవు పెట్టేసింది పగలు కొన్ని గంటలు ఆఫీసు పని చూసుకుని వచ్చేవాడు శరత్ ఆవేళ శరత్ వెళ్ళిపోతున్నాడు దిగులు- దిగులుగా ఉంది సుమిత్రకి .

"ఎంత జస్ట్ పదిహేనిరవై రోజుల్లో వచ్చెయ్యనూ.. " అంటూ గబుక్కున సుమిత్రని దగ్గరికి లాక్కుని గట్టిగా ముద్దులు పెట్టుకున్నాడు.

అతని బ్రీఫ్ కేస్ సర్దుతోంది సుమిత్ర..

దాంట్లో కాస్తపాతబడిన డైరీ కనిపించింది .

దాన్ని చేతుల్లోకి తీసుకోగానే.....

"సుమిత్రా! నువ్వు జ్ఞాపకం వచ్చిన మరుక్షణం ఏం చేస్తానో తెలుసా.... అది రాత్రైనా పగలైనా.. వందలసారులు నీ పేరు నా డైరీలో రాసుకుంటాను. అదో తృప్తి... మన మధ్య అగాధంలాటి అంతరం దగ్గరైన అనుభూతి కలుగుతుంది నాకు.." అన్న శరత్ మాటలు జ్ఞాపకం వచ్చాయి

"సుమిత్రా... బ్రౌన్ కలర్ టై ఇవ్వు ." అంటూ శరత్ వచ్చాడు.


సుమిత్ర ఆరాధనగా డైరీ వైపు చూడటం . అది సుమిత్ర చేతిలో ఉండటం చూశాడు శరత్.

"ఓహ్.. ఇదే డైరీ, నా ప్రాణాల్ని కాపాడిన ప్రాణ రహస్యం.

నువ్వెన్నివేలరూపాల్లో వున్నవోదాంట్లో శరత్ ఎదురుగా.

తను రాసిన తన ప్రేరుల్ని చూసుకోవలంటే సిగ్గేసింది.

సుమిత్రకి!



పాఠకులే సెక్స్ కథలుకావాలంటున్నారా?

పాఠకప్రపంచంలో ప్రతి పాఠకుడ్ని తక్కువ కనుగొనుటకు, అనేక రకరకాల కుట్రలు, కుతంత్రాలు పన్నడంకాదని, వారి ఆలోచనల లయకు సమాజం స్మృతులు కలిపి, అ



అన్నీ చదువుతారు

న్నీ చదవాలని ఆశించక పోయినా కనీసం చదివిన వాటిలో మంచిని గ్రహించి దురభిప్రాయాలను దూరముంచుతూ వున్న జ్ఞానంతో పాటు, లేని జ్ఞానంకోసం తాపత్రయం చెందటం తప్ప రుస, రుసలాడే కామాక్షరాల్లో పూర్తిగా పాఠకులు జీవించటం లేదని నా ఊహ.

– నాదెళ్ల వెంకటాచలపతి (కదిరి)

నిరాధారం

ఈ ఆరోపణ పూర్తిగా నిరాధారం అనటానికి కారణం యిప్పుడు వస్తున్న పరిశోధనాత్మక రచనలే. సెక్స్ కథలను గురించి సంపాదకులను ప్రశ్నిస్తే పాఠకులు అవే కోరుతున్నారనటం, పాఠకులను ప్రశ్నిస్తే వారు ప్రచురిస్తున్నారు గాబట్టి మేము చదువుతున్నామని చెబుతారు. జాగ్రత్తగా ఆలోచిస్తే తరాలలోని అంతరాలే యిందుకు కారణం కావచ్చు. ఏదిఏమైనా శృంగార రచనలు వెలుగు చూడటానికి, సెక్స్ రచయితలు నిలబడటానికి కారణం పాఠక "మేధావులే" కదా!

-షేక్ బాబ్జీ, (మార్టేరు)

అన్ని కథలపట్ల ఉత్సుకత

చక్కటి సాహిత్యంతో చక్కటి కథా సంవిధానం కలిగి పాఠకుల్లో ఉత్సుకతనీ, ఆసక్తినీ, ముందేమవుతుందా అన్న ఉద్వేగాన్నీ కలిగించే ఎన్నో



కథలు ఆదరింపబడ్డాయి. ఆదరించబడుతున్నాయి, ఆదరిస్తారు. ఇది నిజం! కాని ఇటీవల కాలంలో ఆధునికత్వం పేరుతో కథల్లో 'శృంగారం' పాలు (సెక్సు) ఎక్కువవుతోంది! దీనివల్ల యువతరం అపమార్గం పడ్తారు. దీన్ని రచయిత(త్రు)లు, ముద్రాపకులు, సంపాదకులు గుర్తించాలి.

-సి. రవితేజస్వి, (చింతలూరు)

"ఏ పత్రికలు చూసినా ఏమున్నది గర్వకారణము– అన్ని పత్రికలు సమస్తం సెక్స్ కథల వొరవడులు!" అన్నట్లుగా వుంది నేటి పత్రికల స్థితి.

కొన్నింటిలోనైనా "సెక్స్" గురించి, కథలోనే కాక



అర్థంలేని మాట!

రకరకాల ఫీచర్స్‌తో ప్రాణాలు తీస్తున్నారు.

పాఠకులు సెక్సు కథలు తప్ప యింకేమి చదవట్లేదా? అన్న ఆరోపణకి అసలు అర్థం లేదు. ప్రపంచంలో అందరూ పువ్వునే యిష్టపడతారని చెప్పలేము. కాయని కోరుకునే వారు ఎందరో? అట్లాగే అందరూ సెక్స్ కథలనే చదువుతారు! అనుకుంటే పొరపాటే! అలాగే ఎవరూ సెక్స్ కథలని చదవరు అనుకుంటే తొందరపాటే!

ఏనాడైతే రచయితలు– మానవుడికి ఆలోచనాత్మకంగా ఆనందదాయకంగా, సృజనాత్మకంగా వుండే రచనలు చేయగల్గుతారో ఆనాడే పాఠకుడికి ప్రయోజనదాయకంగా వుంటుంది.

– మున్నంగి కరుణ్మయి (తాడేపల్లి)

అయినా...

ఆ కళ్ళు చెప్పవూ అతని గుండెల్లో తనపై ఎంత ప్రేముందో....."

ఈ నమ్మకాలు....

ఈ జాలి గుండెలు...

ఈ సున్నితపు మనస్సులే కదూ.....

మగవాడి నయవంచన క్రింద నలిగి-నలిబిలి అయి జీవితాన్ని సర్వనాశనం చేసుకునే అమాయకపు అబలా శలభాలు....!!

పాపం.....

ఎంత నమ్మకం సుమిత్రకి....

ఆ డైరీలో తన పేరు వేల సంఖ్యలో కాదు, లక్షల సంఖ్యల్లో రాసి ఉంటుందని. కాని అది ఓపెన్ చేసి చూస్తే.... తెలిసిపోయేది- దాంట్లో ఉన్నది తన పేరు కాదనీ.....

మిసెస్ దేవి పేర చేసిన లక్షలాది రూపాయల ఇన్సూరెన్సు పాలసీ వివరాలు... కంపెనీ షేర్స్... బోనస్సులూ... డివిడెండుల వివరాలు...

పిల్లల పేరు మీద చేసిన లక్షల ఫిక్సుడు డిపాజిట్స్... ఇంట్రస్టులకు సంబంధించిన అక్కౌంటులని....

వీళ్ళంతా శరత్ భార్య, పిల్లలని!!

ఆయన తనలా ప్రేమ కోసం వరి తపిస్తూ అవివాహితుడిగా మిగిలిపోలేదని... లక్షల రూపాయల కట్నం కోసం.....

లక్ష్మీదేవిని పెళ్ళి చేసుకుని....హాయిగా స్టేట్స్‌లో కాలం గడుపుతున్నాడనీ... తనని.... ఒంటరిగా కాంపుల కెళ్ళినప్పుడు.....

సరదాగా కబుర్లు చెప్పి... సుఖాన్నిచ్చే 'కాల్ గర్ల్'లా ఈ మూడు రోజులూ వాడుకున్నాడని సుమిత్రకి తెలిస్తే ఏమయిపోతుందో....?!

ఇరవై ఏళ్ళ అమ్మాయిగా మొదటి సారి కాదు....

ముప్పై ఐదేళ్లున్న రీసెర్చ్ ఆఫీసర్‌గా... రెండోసారి ఘోరంగా మోసపోయింది! ఒకప్పటి ఇరవై ఏళ్ళ అమాయకపు సుమిత్రకీ-

ముప్పై ఐదేళ్ళ రీసెర్చ్ ఆఫీసర్‌కీ తేడా లేదు....ఇలా మగాణ్ణి నమ్మి మోసపోవడంలో...! ఏం చెప్పినా నమ్మి ప్రేమించిన ఆడదాని జీవితంతో మగవాడి మోసపు 'ఆట' పాతదేగా....?!

జీవితాన్ని భద్రంగా, అపురూపంగా కాపాడుకోవడానికి....

అనుభూతులు, భావోద్వేగాలు... విజ్ఞానాలే కాదు.....

'వివేకమూ' కావాలి!!

●

న్యాయచట్టం ప్రశ్నలు-జవాబులు



అడ్వొకేట్: **బి.భాస్కరరావు** ఎం.ఎ.,ఎల్.ఎల్.బి.

నార్ల సుబ్బారావు, అమరావతి.

ప్రశ్న : తండ్రి మరణించాడు. అతని కుమారుడు, కూతురు మేజర్లు. వివాహములయి కాపురము చేయు చున్నారు. వారికి వివాహమయి 30 సంవత్సరములు అయినది. మనుమలు కూడా కలరు. తండ్రి ఆస్తిలో ఇద్దరూ వాటాదారులా?

జవాబు : తండ్రి ఆస్తిలో కుమారునకు, మనుమలకు వాటా వస్తుంది. వివాహమైన కుమార్తెకు ఆస్తిలో వాటా రాదని పుల్లారెడ్డి కేసులో 1987లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

ఎస్. ఎమ్. రెడ్డి, సికింద్రాబాద్-3.

ప్రశ్న : మా ఇంటికి ఆనుకొని మా బంధువుల అబ్బాయి స్టీలు వెల్డింగ్, పనులు ప్రారంభించారు. మాకు దీనివలన కష్టంగా ఉన్నది. ఒక్కొక్కసారి రాత్రులు కూడా పని చేస్తారు. శబ్దం, రసాయనాల కాలుష్యంతో మా పరిసరాలలో ఆరోగ్యానికి దెబ్బ తగులుతుందేమోనని భయంగా ఉన్నది. వారు బలవంతులు. దీనికి మేము ఎలాంటి అభ్యంతరం చెప్పాలి? సరియైన పరిష్కారమార్గం చెప్పవలసినదిగా కోరుతున్నాము.

జవాబు : ఇటువంటి స్టీలు పనులు ప్రారంభించడానికి మునిసిపల్ కార్పొరేషన్‌వారు అనుమతించకూడదు. కనుక మీ వీధి నుంచి మార్చుమని కమీషనర్‌కు పిటిషన్ పెట్టండి. ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్‌కు కూడా తెలియపర్చండి. కాలుష్య నిరోధక బోర్డు వారికి కూడా పిటిషన్ పెట్టండి. పోలీసు వారికి తెలియపరచినట్లయితే వాతావరణ కాలుష్యము చేసినందుకు భారతీయ శిక్షాస్మృతిలోని 278 సెక్షన్‌క్రింద చర్య తీసుకుంటారు. పోలీసువారు కూడా చర్య తీసుకొననప్పుడు మీరు మేజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ కంప్లయింట్ పెట్టవచ్చును. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కూడా ప్రజా ప్రయోజనాల రిట్ పిటిషన్ పెట్టుకొనవచ్చును. ఈ రిట్ పిటిషన్ వాయు (కాలుష్య నిరోధక మరియు నివారణ) చట్టము (1981) క్రింద పెట్టవచ్చును. మెహతా కేసులో ముగ్గురు జడ్జీలు గల సుప్రీంకోర్టు ధర్మాసనం 1986లో తీర్పు చెప్తూ శ్రీరామ్ ఫుడ్స్ మరియు ఫెర్టిలైజర్స్ వారు మళ్ళీ ఉత్పత్తి ప్రారంభించడానికి ఆంక్షలు విధించారు. కనుక మీరు కూడా హైకోర్టులో రిట్ పిటీషన్ పెట్టవచ్చును.

ఎమ్. ఎస్. రాఘవేంద్ర

ప్రశ్న : నాకు 1989 ఏప్రిల్‌లో మండల రెవెన్యూ అధికారి ఇంటి నివేశన స్థలము కొరకు 1-1/4 సెంట్లు నేల మంజూరు చేశారు. కాని సర్పంచ్‌పై జాగా ఆక్రమించి పంచాయితీ తరపున ఏదో కట్టాలని చూస్తున్నాడు. నేను చాలా దూరంలో ఉన్నాను. నా పేరు వ్రాయకండి. ఏమి చెయ్యాలో మీ సలహా తెలుపవలెను.

జవాబు : మండల రెవెన్యూ అధికారి ఇచ్చిన పట్టా మీ పేరున ఉన్నది. కనుక సర్పంచ్ ఏమీ చెయ్యలేడు. దూరంలో ఉన్నారుకదా! భయపడకండి!

కే.ఎమ్.ఎన్.వి. ఉమాశంకర్, విజయవాడ.

ప్రశ్న : నా యొక్క జన్మతేదీ మార్చుకొనాలి. నన్ను స్కూలులో చేర్చినప్పుడు నా జన్మతేదీ తప్పుగా వ్రాశారు. నా అసలు జన్మ తేదీ కూడా తెలియదు. నేను బి.కామ్. ప్యాస్ అయ్యాను. నా వయస్సు తక్కువ వేశారు. అందుచేత నేను అమెరికా వెళ్ళే అవకాశం పోతున్నది. నేను ఏమి చెయ్యాలో తెలియచెయ్యవలెను.

జవాబు : మీ అసలు జన్మతేది మీకు తెలియదు. ఇప్పుడు మీకు ఎక్కువ వయస్సు కావాలి. ఐ.ఏ.ఎస్.కు వెళ్ళడానికి వయస్సు 26 దాటి ఎందరో అవకాశాలు పోగొట్టుకున్నారు. మీకు తక్కువ వయస్సు ఉన్నా, ఎక్కువ వయస్సు కావాలని అంటున్నారు. మీ వయస్సు గురించి గ్రామ పంచాయితీ, లేదా మున్సిపల్ ఆఫీసులో రికార్డు వున్నట్లు అయితే మీరు వయస్సు మార్చుమని కోర్టులో, దావా వెయ్యవచ్చును

డి. భారతి, బరంపురం (ఒరిస్సా.)

ప్రశ్న : మేము ఒక ఇల్లు 80 వేల రూపాయలకు కొనుటకు నిర్ణయించుకున్నాము. ఆ ఇంటి ఓనరు సగము డబ్బు ఇస్తే టైము ఇస్తాను అని అడుగుటచేత మేము 35 వేలు రూపాయలు ఇచ్చి 1-2-89 నుండి 1-1/2 సంవత్సరాలు టైము తీసుకున్నాము. ఎగ్రిమెంట్ వ్రాసుకున్నాము. అక్టోబర్‌లో రిజిస్ట్రేషన్‌కు ఒప్పుకొని జనవరి వరకు పొడిగించాడు. ఇప్పుడు మేనెల అంటున్నాడు. మాకు ఇచ్చిన డబ్బుకు ముప్పు వస్తుందేమో అని భయంగా ఉన్నది. మేము మధ్య తరగతి వాళ్ళము. మా వారు ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నారు. కోర్టుకు వెళితే ఎన్నాళ్ళు పడుతుంది?

జవాబు : మీరు 1-1/2 సంవత్సరాలు టైము అడిగారు. అంటే ఆగస్టులో రిజిస్ట్రేషన్‌కు ఒప్పుకున్నారు. ఏమైనా వెంటనే రిజిస్ట్రేషన్ చెయ్యించమని లాయర్ నోటీసు పంపించండి. నెల రోజులు ఆగి కోర్టులో దావా వెయ్యండి. కోర్టు లో ఆలస్యం అయినా తప్పదు మరి!

ఆంధ్రసచిత్ర వారపత్రిక
న్యాయ చట్టం-ప్రశ్నలు జవాబులు
ప్రశ్న: ....
పేరు: ....
పూర్తి చిరునామా: ....
....

ముఖ కవళికలలో నవరసాలు

పొలికించిన మహానటి గీతాబాలి



చిన్న వయస్సులోనే రాలిపోయిన తార

భారతీయ చిత్రసీమలో జాజ్వల్యమానంగా ప్రకాశించిన తారలు అనేక మంది వున్నారు. వారంతా తమ నటనా కౌశలంతో ప్రేక్షకులను మైమరపించేవారు. నాటి అటువంటి తారలలో గీతాబాలి ఒకరు. ఈనాటి యువతరానికి తెలియని గీతాబాలి, నాల్గు దశాబ్దాల క్రితం సినిమా అభిమానులకు ఈనాటికీ మరుపురాని తార! శృంగారం, హాస్యం, కరుణ, విషాదంతోపాటు క్లబ్ డాన్సర్ పాత్రలను కూడా పోషించి అన్ని రసాలను ఒప్పించి, ప్రేక్షకులను మెప్పించిం దీమె. ఒకరకం 'ఇమేజ్' అన్నది పడకుండా 'స్వభావిక నటి'గా పేరు ప్రఖ్యాతులు బడసింది. కేవలం ప్రేక్షకులనే కాకుండా, ప్రముఖ నటీ నటులను సైతం తన నటనతో ఆకట్టుకుంది. మన తెలుగు నటుడు కీ. శే. ఎస్. వి. రంగారావు ఈమె చిత్రాలు చూచి గీతాబాలిని ఎంతో మెచ్చుకునేవాడు. ఈ మహానటి గురించి ఈతరం వారికి తెలియజేస్తున్నా నిప్పుడు.

హరికీర్తన్

అమృతసర్ నివాసుడైన కర్‌తార్‌సింగ్‌కు కూతురుగా హరికీర్తన్‌కౌర్ జన్మించింది 5-11-1930 వ తేదీన. చిత్రసీమలోకి వచ్చాక గీతాబాలి'గా పేరు మార్చుకోవడం జరిగింది.

చిన్నప్పటి నుంచి ఆట-పాటలయందు మక్కువతో ఉండేది. స్కూల్లో ప్రాథమిక విద్య మాత్రమే అభ్యసించింది. చిన్నప్పుడు ఒకసారి రేడియో స్టేషన్‌లో బాలల కార్యక్రమంలో పాల్గొంది.

పండిత్ జ్ఞానశంకర్ ఈమెను (లాహోర్) ఫిల్ము క్షేత్రంలో ప్రవేశపెట్టాడు. 15 ఏళ్ల ఈ అమ్మాయి 'ఎక్స్‌ట్రా'గా సినీమారంగ ప్రవేశం సల్పింది. కొన్ని చిత్రాలలో ఎక్స్‌ట్రాగా నటించింది.

నాటి సుప్రసిద్ధ నటుడు, నిర్మాత, దర్శకుడు మజహర్‌ఖాన్ ఈమెను లాహోర్‌నుంచి బొంబాయి తీసుకొచ్చి తన చిత్రాలలో చిన్న భూమికల నిచ్చేవాడు.

ప్రముఖ దర్శకుడు కేదార్‌శర్మ తీసిన 'సుహాగ్‌రాత్'లో ప్రధాన పాత్ర ఈమెకు లభించింది. ఈమె చక్కగా నటించి మెప్పు పొందింది. ఈ చిత్రం తర్వాత చాలా అవకాశాలు లభించా యీమెకు. ఐదేండ్లలో పాతికపైచిలుకు చిత్రాలలో వైవిధ్యమున్న భూమికలు నటించి 'మంచి నటి'గా విశేష ఖ్యాతి గాంచింది.

ఈమె నటించిన కొన్ని చిత్రాలను ఇక్కడ పేర్కొందాం : గర్ల్స్‌స్కూల్, దులారి, బాజీ, జాల్, నెక్ ఔర్ బదీ, జల్ జలా బడీ, బహెన్, నీలంపరి, అల్‌బేలా, ఆనంద్ మఠ్, రాగ్ రంగ్, సాజన్, ఉషాకిరణ్, బావరేనయన్, షాదీకీ రాత్, ఫూలోంకిహార్, లడ్కీ జౌహరి, నభూల్, భోలి, నఖరే, నయన్ బావరే, హిరనీ, జలతరంగ్, సాజన్, నయాలాజ్, నిరాలా, నజరియా, సుమాయిశ్, కాఫీహౌస్, మిస్ కోకాకోలా, జమేల, నైలాజ్, పరార్, బాజ్, పిరదేస వంటి ఎన్నో చిత్రాల్లో ఎంతో చక్కగా నటించి అందరినీ అలరించింది.

చిత్రాల్లో నటించేటప్పుడు తను నటించే పాత్రపై ఏకాగ్రత దృష్టి నిల్పి, ఆ పాత్రకు సజీవ రూపకల్పన చేసేది.

గీతాబాలి స్వంతంగా 'బాలీ సిస్టర్స్' అనే సంస్థ పేరుతో చిత్ర నిర్మాణం జరిపి "రాగ్-రంగ్" అనే చిత్రం తీసింది. ఈ చిత్రంలో తన అన్న దిగ్విజయ్ బాలి, వదిన సుధాబాలి, ఇంకా చెల్లెలు జ్యోతిబాలి నటించారు. అశోక్‌కుమార్ నాయక పాత్ర నటించాడు.

బావరే నయన్

ఈమె నటించిన చిత్రాలన్నింటిలో కేదార్‌శర్మ తీసిన 'బావరే నయన్' సర్వోత్తమ చిత్రంగా భావించేది.

సినీమా రంగంలో రాజ్‌కపూర్, రమోల, భానుమతి ఉత్తమ నటనా ప్రతిభగలవారని అభిమానించేది.


తీరిక లభించేటప్పుడు ఎక్కువగా సినీమాలు చూచేది.

నటుడు షమ్మీకపూర్‌తో కాఫీ హౌస్, మిస్ కోకా-కోలాలో నటించినప్పుడు ఒకరికొకరు ఆకర్షింపబడి పెళ్లి చేసుకున్నారు. పెళ్లయ్యాక చిత్రసీమ నుంచి విరమించింది.

ఒకబిడ్డ తల్లయ్యాక 21-1-1965 తేదీన మశూచి వ్యాధితో మరణించింది....

నాటి గీతాబాలి హిందీ చిత్రాలు చూసిన ప్రేక్షకులు ఆమెను మరచిపోవడం సాధ్యం కాదు. స్మృతిపథంలో మెలుగుతూనే వుంటుందీమె రూపలావణ్య నటనా విన్యాసాలు.

– ఆరిపాక సూరిబాబు



(గత సంచిక తరువాయి)

"ఏం ఆశ్చర్య పోతున్నారా? నేను చెప్పేది అక్షరాలా నిజం. వజ్రపాణి అసలైన బలం అటు అతని హవేలీలోనూ లేదు, ఇటు వజ్రాల గనుల్లోనూ లేదు," ఒక్క క్షణం ఆగి వాళ్ళిద్దరి కళ్ళలోకి చూస్తూ నెమ్మదిగా అన్నాడు విశ్వధరవర్మ–

"వజ్రపాణి అసలు బలం ఈ అడవిలో వుంది గూడేల్లో నివసించే అమాయక ప్రజల్లో వుంది

"అంటే? అడిగింది పింకీ

"అర్థం కాలేదా? గూడేల్లో నివసించే ప్రజలు అమాయకులు అత్యంత విశ్వాసపాత్రులు తాము పని చేసే యజమాని కోసం ప్రాణాలైనా అర్పించడానికి సిద్ధపడే త్యాగధనులు ఏళ్ల తరబడి వజ్రపాణి తమని పోషిస్తున్నాడనే వూహలో వున్నారు తప్ప తాము చేసే పనికి కూలి ఇస్తున్నాడన్న స్పృహలేని జీవులు తమకు ఇచ్చే కూలీకి ఎంత హీనంగా చాకిరీ చేయించుకుంటున్నాడో, ఎంత నీచంగా తమని చూస్తున్నాడో అర్థం చేసుకోలేని జ్ఞానశూన్యులు వజ్రపాణి తమని పోషించడం కాదు తమ శ్రమతో ఇన్నేళ్ళుగా తామే వజ్రపాణిని పోషిస్తున్నామని తెలియని వెర్రివాళ్ళు ఒక్క మాటలో చెప్పాలంటే వజ్రపాణి వాళ్ల దృష్టిలో శ్రమను దోచుకునే దోపిడీ దొంగ కాదు– దేవుడు ఏళ్ల తరబడి తమని పోషిస్తున్న యజమాని!

విశ్వధరవర్మ మరోసారి చెప్పడం ఆపి వాళ్ళిద్దరి మొహాల్లోకి పరిశీలనగా చూశాడు వాళ్ళిద్దరూ చెవులప్పగించి వింటున్న వారల్లా విశ్వదరవర్మ చెప్పడం ఆపగానే అర్థమైందన్నట్టుగా తలూపారు

"అలాంటి శ్రమజీవులు ఒక్కసారిగా వజ్రపాణికి ఎదురు తిరిగితే ఏమౌతుంది? అన్నాడు విశ్వదరవర్మ

"వజ్రపాణి పతనం,' ఎక్సైటింగ్‌గా అంది పింకీ

"కానీ, మనది తరతరాలుగా బానిస బావాలతో బతుకుతున్న దేశం ప్రజలు వజ్రపాణికి ఎదురు తిరిగేలా చేయడం అంత సులబం కాదు, అన్నాడు శక్తిదర్

పింకీ విశ్వధరవర్మకేసి చూసింది

విశ్వదరవర్మ తలూపాడు

"నిజమే, కానీ, అలా చేయగలిగితే వజ్రపాణి పతనం తథ్యం చరిత్రలో ఎంతటి నిరంకుశులైనా సామాన్య ప్రజానీకం ఎదురు తిరిగినప్పుడు పేకమేడల్లా కూలిపోయిన దృష్టాంతాలు ఎన్నో వున్నాయి, అన్నాడు

"కానీ, ఎలా? అన్నాడు శక్తిదర్

విశ్వదరవర్మ కొద్ది క్షణాలు మాట్లాడ లేదు కళ్ళు మూసుకుని మౌనంగా తనలో తను ఏదో ఆలోచిస్తున్నట్టుగా వుండి పోయాడు పింకీ శక్తిధర్‌లు ఇద్దరూ అయన మొహంలోకి అసక్తిగా చూస్తున్నారు విశ్వదరవర్మ నెమ్మదిగా కళ్ళు తెరిచాడు ఆయన కళ్ళు చిత్రంగా మెరుస్తున్నాయి

"దానికో మార్గం వుంది తిరుగులేని మార్గం వుంది, అన్నాడు

శక్తిధర్ ప్రశ్నార్థకంగా చూశాడు

"ఏమిటా మార్గం? అడిగింది పింకీ

"బక్తి, అన్నాడు విశ్వదరవర్మ

"అంటే?' అడిగాడు శక్తిదర్

"జాగ్రత్తగా వినండి అడవిలో ప్రదానంగా వున్న గూడేలు రెండు– అవునా?

శక్తిధర్ తలూపేడు

"పూర్వం ఆ రెండు గూడేల ప్రజలూ అన్నదమ్ముల్లా వుండేవారు ఇప్పుడు ఒకర్ని చూస్తే ఒకరు తలలు నరుక్కునేంత బద్ధశత్రువులయ్యారు కారణమేమిటి? '

శక్తిధర్ మాట్లాడలేదు కనుబొమలు ముడివేసి ఆయనకేసి చూస్తుండి పోయాడు

'బక్తి', అన్నాడు విశ్వధరవర్మ "శక్తీ, ఆలోచించి చూడు ఒకటిగా మెలుగుతున్న రెండు గూడేల ప్రజల్ని వజ్రపాణి దేవతలను అడ్డుచేసి విడదీయగలిగాడు తన స్వార్థ ప్రయోజనాల కోసం రెండు గూడేల ప్రజల మూఢ బక్తిని చదరంగం పావుగా వాడుకున్నాడు మాంకాళమ్మా పోలేరమ్మా ఒకే శక్తి కాదని ప్రజల్ని నమ్మించాడు రెండు గూడేల మద్యా మతవిద్వేషం రగిలించి వాళ్లలో వాళ్ళు పోట్లాడుకునేలా చేసి బలహీనుల్ని చేసి ఎప్పటికీ తనకు ఎదురు తిరక్కుండా చేసుకోగలిగాడు రెండు గూడేల ప్రజలూ ఒకటై అతనికి ఎదురు తిరగాలంటే మనం అతడి బాణంతోనే అతన్ని దెబ్బకొట్టాలి రెండు గూడేల ప్రజలూ కలిసికట్టుగా అతనికి ఎదురు తిరిగేలా చేయడానికి మనం కూడా బక్తినే ఆయుధంగా వాడుకోవాలి దానికి తగిన వాడివి నువ్వే "

"నేనా!" ఆశ్చర్యంగా అన్నాడు శక్తిధర్

"అవును, నువ్వే! మూఢభక్తి మూలంగా విడిపోయిన రెండు గూడేల ప్రజలూ కొన్ని సంవత్సరాల తర్వాత ఒక్కవ్యక్తి విషయంలో తిరిగి ఒకటయ్యారు– పులిరాజు! మేనీటర్ని చంపినందుకు నీకు పులిరాజనే బిరుదిచ్చి అందరూ కలిసి నిన్ను సమానంగా కొలుస్తున్నారు వాళ్ళ మనసుల్ని తిరిగి ఏకం చేయగలగాలంటే అది ఒకే ఒక్క వ్యక్తికి సాధ్యం– పులిరాజుకు! అంటే, నీకు! పులిరాజుగా నువ్వు వాళ్ల ముందుకు వెళ్తే వాళ్ళు నీ మాట నమ్ముతారు మాంకాళమ్మా పోలేరమ్మా వేర్వేరు దేవతలు కారనీ ఒకే శక్తికి రెండు రూపాలనీ నువ్వు వాళ్లకు నిరూపించి చూపించగలిగితే, తమలో తామే మత వైషమ్యాలతో పోట్లాడుకుంటున్న ఆ అమాయక ప్రజల్ని తిరిగి ఒకటిగా చేయగలిగితే వజ్రపాణి పతనం ప్రారంబమైనట్టే అంతేకాదు, ఈ గిరిజనుల జీవితాల్ని ఒకటి చేసి వాళ్ళ బవిష్యత్తును కాపాడిన వాడిగా నువ్వు వాళ్ల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతావు నువ్వే ఇది సాధించాలి", అన్నాడు విశ్వధరవర్మ

శక్తిధర్ మొహం గంభీరంగా మారింది

"సాదిస్తాను బాబా! సాదిస్తాను ఈ ప్రయత్నంలో నా ప్రాణాలు పోయినా సరే, రెండు

ఇంత వరకూ సాగిన కథ 36: విశ్వధరవర్మకు తండ్రి అనంతరం మిగిలిన బీడు భూమిలో దొరికిన అపురూప వజ్రాన్ని అతని దాయాది అయిన వజ్రపాణి చేజిక్కించుకుంటాడు. మణిపురం కొండల్లో వున్న వజ్రపాణి హవేలీ నుంచి పింకీని శక్తిధర్ అపహరించుకుపోతాడు. శక్తిధర్, విశ్వధర వర్మలకు తానొక సి.బి.ఐ. ఆఫీసర్ నని, వజ్రపాణి వివరాలు కనుక్కోనేందుకే నాటకం ఆడుతున్నానని పింకీ తెలియజేస్తుంది. వజ్రపాణిని దెబ్బతీసేందుకు ముగ్గురూ పథకం వేస్తుంటారు.

గూడేల ప్రజల్ని ఏకం చేసి తీర్తాను'. దృఢంగా అన్నాడు

"శభాష్ శక్తి, శభాష్! అయితే ఒక్క విషయం గుర్తు పెట్టుకో వజ్రపాణి మూర్ఖుడు కాదు పులిరాజుని రెండు గూడేల ప్రజలూ సమానంగా పూజిస్తున్నారనే సంగతి అతనికీ పాటికి స్పష్టంగా తెలిసిపోయింది వజ్రపాణి తొత్తులు ఇప్పటికే పులిరాజు దేవుడు కాడనీ పెద్ద బ్రహ్మరాక్షసుడనీ అడవిలో ప్రచారం మొదలు పెట్టేశారు ఈ విష ప్రచారాన్ని కూడా నువ్వెదుర్కోవలసి వస్తుంది", అన్నాడు విశ్వదర వర్మ

"సరే, ఆ తర్వాత కార్యక్రమం?" అడిగాడు శక్తిదర్

"రెండు గూడేల ప్రజల్ని నువ్వు ఏకం చేసి వజ్రపాణికి ఎదురు తిరిగేలా చేయగలిగితే ఆ తర్వాతి కార్యక్రమం చాలా సులభం వజ్రాల గనుల మీద మనవాళ్ళు దాడి చేస్తారు హవేలీ లోపల పింకీ అతన్ని దెబ్బతీస్తుంది"


"కాని, అది ప్రమాదమేమో!" అన్నాడు శక్తిదర్

పింకీ హుషారుగా నవ్వింది

"నీకు పింకీ సంగతి ఇంకా తెలిసినట్టు లేదు ప్రమాదాలకు భయపడేదాన్నే అయితే ఇంత దూరం వచ్చేదాన్నే కాదు", అంది

విశ్వదరవర్మ తలూపేడు

"అవును శక్తీ! పింకీ శక్తి సామర్థ్యాలు మీద మనం ఎలాంటి అనుమానమూ పెట్టుకోనవసరం లేదు అయినా, వజ్రపాణిని కూడా తక్కువగా అంచనా వేసే పొరపాటు మనం ఎన్నటికీ



చేయగూడదు ఎంకీ ప్రమాదంలో పడటం నాకూ ఇష్టంలేదు అందుకే మనం సమయం చూసుకుని ఆమెకు సాయంగా వెళ్లాలి

అప్పుడు మేమిద్దరమూ కలిసి ఏ ప్రమాణం ఏమీ చేయలేదు, అంది ఎంకీ

విశ్వధరవర్మ హెచ్చరికగా ఆమెకేసి చూపుడు వేలు పైకెత్తాడు

"ఆ మాత్రం ఆత్మవిశ్వాసం వుండడం తప్పుకాదు కానీ వజ్రపాణి విషయంలో మాత్రం నువ్వు చాలా జాగ్రత్తగా వుండాలి లేదంటే ప్రమాదం తప్పదు", అన్నాడు

ఎంకీ నవ్వేసి 'మీరే చూస్తారుగా', అంది

విశ్వధరవర్మ శక్తిధర్ భుజం మీద చెయ్యి వేశాడు

శక్తీ! ఎంకీకి ఒకసారి మన అసలు స్థావరం చూపించు అన్నాడు

28

శక్తిధర్ స్వరూపం పూర్తిగా మారిపోయింది అతనిప్పుడు ఆటవికుడి వేషంలో లేడు ఫుల్ యూనిఫాంలో మిలిటరీ కమాండర్లా వున్నాడు ఎంకీ చెయ్యి పట్టుకుని అతను బూట్ల శబ్దం చేసుకుంటూ చకచకా ముందుకు నడిచాడు

అతన్ని చూస్తూనే అతనిలాగే యూనిఫాంలో వున్న ఒకవ్యక్తి ఎటెన్షన్లో నిలబడి సెల్యూట్ చేశాడు

"మిస్టర్ కుమార్! మనవాళ్లందరికీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చావా" అడిగాడు శక్తిధర్

"యస్సర్! మీరు వస్తున్నారని కూడా తెలియజేశాను", అన్నాడతను

"గుడ్", అంటూ శక్తిధర్ ఠీవిగా ముందుకు నడిచాడు

"మనం ఎక్కడికి వెళ్లాలి?" ఆసక్తిగా అడిగింది ఎంకీ

"ఆ కొండ శిఖరం చేరుకొంటే చాలు- అంతా నీకే తెలుస్తుంది", అన్నాడు శక్తిధర్

ఎంకీ తల పైకెత్తి బాగా ఎత్తుగా వున్న ఆ కొండ శిఖరంకేసి కళ్లప్పగించి చూసింది

వజ్రసంకల్పం

శక్తిధర్ ఆమె చెయ్యి పట్టుకుని ఆ వైపు తీసుకెళ్లాడు

ఇద్దరూ కలిసి చక చకా ఆ కొండ ఎక్కడం ప్రారంభించారు శిఖరం మీదికి చేరుకుంటూనే శక్తిధర్ చూపుడు వేలు పెట్టి ఎదురుగా చూపించాడు

"అదే మా స్థావరం'

ఎంకీ అతను చూపించిన వైపు తేరిపారా చూసింది

"అంతా చెట్లు గుబురు ఏమీ కనిపించడం లేదు", అంది

శక్తిధర్ నవ్వాడు

"ఒక్క క్షణం ఓపిక పట్టు, నీకే తెలుస్తుంది", అంటూ చెయ్యి పైకెత్తి గాల్లో మూడుసార్లు సైగ చేశాడు

అంతే! అతనా సైగ చేస్తూనే చెట్ల గుబురులోంచి చేతుల్లో ఆయుధాలు పట్టుకున్న వ్యక్తులు బిలబిలా బయటికి పరుగెత్తుకుంటూ రావడం మొదలెట్టారు

"మైగాడ్", అంది ఎంకీ

వందల సంఖ్యలో వున్నారు వాళ్లు అందరూ ఫుల్ యూనిఫాంలో వున్నారు ఎంకీ అలా విస్మయంతో చూస్తుంతగానే వాళ్లందరూ ఆ పర్వత పాదం అంచున వున్న మైదానంలోకి పరిగెత్తుకుంటూ వచ్చి ఎటెన్షన్లో బారులు తీరి నిలబడ్డారు

శక్తిధర్ ఎంకీకేసి నవ్వుతూ చూశాడు

"వజ్రపాణిని ఎదుర్కోవడానికి మేము ఏర్పాటు చేసుకున్న సైన్యం అదే", అన్నాడు

ఎంకీ విస్మయంగా చూసింది

శక్తిధర్ తలూపేడు

"ఆ మాత్రం ఏర్పాట్లు లేకపోతే వజ్రపాణిని ఎదిరించాలనే వూహ కలగడమే వెర్రితనం కింద వస్తుంది', అన్నాడు

"ఈ ఏర్పాట్ల గురించి వజ్రపాణికి తెలీదా?" అడిగింది ఎంకీ

"లేదు వజ్రపాణికే కాదు ఈ ఎత్తైన కొండల మధ్య ఇలాంటి ఏర్పాటుందని మూడో కంటి వాడిక్కూడా తెలీదు తనకు అజన్మ శత్రువైన విశ్వధరవర్మ ఇలాంటి ఏర్పాటు చేయగలడని వజ్రపాణి కల్లో కూడా వూహించలేదు" అన్నాడు శక్తిధర్


ఎంకీ మాట్లాడలేదు ఎదురుగా కనిపిస్తున్న ఆ సైనికుల వైపే కళ్లప్పగించి చూస్తూ వుండిపోయింది శక్తిధర్ ఆమె చెయ్యి పట్టుకుని గబగబా ఆ వైపు కొండ దిగసాగాడు ఎంకీ అతన్ననుసరించింది

శక్తిధర్ కొండ దిగుతూనే వాళ్లందరూ అతనికి ఎటెన్షన్లో నిలబడి సెల్యూట్ చేశారు

శక్తిధర్ ఆ సెల్యూట్ స్వీకరించి వాళ్లందరికేసి సూటిగా చూశాడు

"డియర్ ఫ్రెండ్స్! ఇన్నాళ్ళూ మీరు ఏ క్షణం కోసం నిరీక్షిస్తున్నారో ఆ క్షణం వచ్చేసింది అతి త్వరలో మనం వజ్రపాణి మీద ఎటాక్ చేయబోతున్నాం", అన్నాడు

శక్తిధర్ ఆ మాట చెప్పగానే వాళ్లందరి మొహాల్లోనూ ఉత్సాహం వెల్లివిరిసింది – తమ చేతుల్లో గన్స్ పైకెత్తి తమ సంసిద్ధతను వ్యక్తపరిచారు



నైట్ హేడ్లీ

ఇంగ్లాండు రాణి "క్వీన్ ఎలిజిబెత్ జూన్ 16న జన్మ దినోత్సవ వేడుకల సందర్భములో అగ్రగామి క్రికెట్ యోధుడు, న్యూజిలాండ్ ఆటగాడు రిచర్డ్ హేడ్లీకు "నైట్ హుడ్' గౌరవ బిరుదు యిచ్చి సత్కరించారు హేడ్లీ వయస్సు 38 ఏళ్ళు యింకా ఆటలో ముఖ్యస్థానములో యున్నాడు క్రీడాకారుడు అగ్రస్థానములో యుండి యింకా ఆటలో పాల్గొనుచుండగా యిటువంటి గౌరవ బిరుదు లభించుట యిదే మొదటిసారి ఈ బిరుదు ప్రదానము క్రీడా నిర్వాహకులను యిరకాటంలో పెట్టినది 'నైట్' బిరుదు గల వ్యక్తికి యివ్వవలసిన గౌరవ మర్యాదలు క్రీడాకారునిగా యున్న హేడ్లీకి యిచ్చుట ఎలాగ అనేది సమస్య అయినది న్యూజిలాండ్ జట్టు ఇంగ్లాండు పర్యటనలో యుండగా యీ బిరుదు ప్రదానం ప్రకటించబడినది ఇంతవరకు హేడ్లీతో అరుగురు క్రికెట్ ఆటగాళ్ళకు 'నైట్' బిరుదు దక్కినది కాని యింకా ఆటగానిగా యుండియు బిరుదు పొందిన ప్రథమ వ్యక్తి హేడ్లీ ఇదివరకు యీ బిరుదుతో గౌరవించబడిన క్రికెట్ ఆటగాళ్ళు జాక్‌హబ్స్, లెన్‌హట్టన్ (ఇంగ్లాండు), డాన్ బ్రాడ్‌మన్ (ఆస్ట్రేలియా), ఫ్రాంక్‌వారల్, గ్యారిసోబర్స్ (వెస్టిండీస్)

హేడ్లీ 1973లో మొదటిసారిగా 22వ ఏట టెస్టు పోటీలో పాల్గొన్నాడు కొద్ది కాలములోనే ఆల్‌రౌండర్‌గా గుర్తింపు పొందాడు గత 17 ఏళ్ళలో టెస్టు పోటీలలో 400 వికెట్లు సాధించి రికార్డు నెలకొల్పుటయేగాక, 400 వికెట్లు సాధించిన మొదటి ఆటగాడుగా ప్రశంసలు పొందాడు టెస్టు



పోటీలలో 300 వికెట్లు, 3000 పరుగులు సాధించిన నలుగురు క్రికెట్ ఆటగాళ్ళలో హాడ్లీ ఒకరు

1984లో మరొక రికార్డు సృష్టించాడు ఇంగ్లీషు కౌంటీ 17 ఏళ్ల క్రికెట్‌లో 'డబుల్' - 100 వికెట్లు, 1000 పరుగులుపైగా సాధించి మొట్ట మొదటిసారిగా ఒక సీజన్‌లో సాదించిన ఘనత హాడ్లీకి లభించినది 1980లో యం బి ఇ (ఆర్డరీ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్) బిరుదుతో సత్కరించబడినాడు హాడ్లీ తండ్రి వాల్టర్ కూడా మంచి క్రికెట్ ఆటగాడు న్యూజిలాండ్ జట్టుకు సారధ్యము కూడా వహించాడు హాడ్లీ అనేకసార్లు 'రిటైర్' అగుట గురించి ఆలోచించాడు కాని అతను సాదించుచున్న రికార్డులు అతని రిటైర్‌మెంటుకు అడ్డు గోడలు అయాయి 1983లో కొంతకాలము నిస్పృహ చెందినను, నిలువదొక్కుకుని ప్రథమ స్థానములో యున్నాడు 17 ఏళ్ళ క్రికెట్ సుదీర్ఘ యాత్ర తర్వాత యీ ఏడు ఫిబ్రవరిలో ఆపరేషన్ జరిగిన 10 వారాల తర్వాత 400వ టెస్టు వికెట్లు సాదించి సంచలనం సృష్టించాడు అది తన స్వంత నగరం క్రీష్టచర్చ్ లంకాష్టర్‌పార్క్‌లో మన దేశంపై సాదించాడు విజయ్ మంజ్రేకర్ నుండి 400వ వికెట్టు తీసుకున్నాడు

తన 39వ జన్మ దినోత్సవమునకు 17 రోజుల ముందు 'నైట్‌హుడ్' బిరుదు లబించింది అప్పటికి హాడ్లీ రికార్డు 419 43 వికెట్లు న్యూజిలాండ్ ఆటగానికి లభించిన ఇంగ్లీషు గౌరవ బిరుదు యిది 'ఆ దేశ క్రీడా రంగములో యిది ఒక అపూర్వ కానుక క్రీడా రంగ అభివృద్ధికి దోహదము చేయగల ఆశారేఖ

-ముకరమ్

"ఒక్క విషయం మాత్రం మనం స్పష్టంగా గుర్తుంచుకోవాలి ఫ్రెండ్స్! మనం టెర్రరిస్టులం కాము వజ్రపాణిలా పరుల సంపదను దోచుకునే బందిపోటు దొంగలం కాము మనం శాంతి సైనికులం రక్తపాతం మనకిష్టం లేదు అవతల్నించి మొదటి తుపాకీ పేలందే మన వైపు నుంచి తుపాకీ పేలదు శతృవు లొంగిపోతే ఎవరూ అతని మీద తుపాకీ పేల్చడానికి వీల్లేదు ఒక్క తుపాకీగుండు పేలకుండానే శాంతియుతంగా మనం వజ్రాల గనులను స్వాధీనపర్చుకుంటాం మన యుద్ధం వజ్రపాణితో కాదు వజ్రపాణిలోని దుష్టుడితో ఈ అడవి మీద వజ్రపాణి నియంతృత్వం అంతం చేయడమే మన కర్తవ్యం"

శక్తిదర్ కంఠం ఖంగుమంది

వాళ్ళందరూ మరోసారి గన్స్ పైకెత్తారు

శక్తిదర్ మరోసారి వాళ్ల సెల్యూట్ స్వీకరించి పింకీ చెయ్యి పట్టుకుని గిరుక్కున వెనక్కి తిరిగాడు

* * * * *

"దీనంతటికీ అర్థమేమిటి?" అడిగింది పింకీ

ఇద్దరు కలిసి మళ్లీ కొండ దిగి వచ్చేస్తున్నారు

"వజ్రపాణితో యుద్ధం", అన్నాడు శక్తిదర్

"ఆ విషయం తెలుస్తూనే వుంది కానీ, మూడో కంటివాడికి తెలియకుండా అంతమందిని కూడదీయగలగడం, వాళ్ళందరికీ శిక్షణ ఇవ్వడం ఎలా సాద్యమైంది?" అడిగింది పింకీ

శక్తిదర్ ఆమె కళ్ళలోకి సూటిగా చూశాడు

"తెలుసుకోవాలనుందా?" అడిగాడు

"అదొక్కటే కాదు, అంతా తెలుసుకోవాలని వుంది వజ్రపాణి వజ్రాల గనుల మీద ఆదిపత్యం ఎలా సంపాదించాడో మీ తాతగారితో ఎలా శతృత్వం పెట్టుకున్నాడో, మీ కుటుంబాన్ని ఎలా నాశనం చేశాడో అంతా ఇదివరకే విన్నాను కానీ, ఆ తర్వాత ఏం జరిగిందో, వజ్రపాణితో తలపడడానికి మీ తాతగారు ఇంతమంది మనుషుల్నీ, ఇంత డబ్బునీ ఎలా కూడబెట్టగలిగారో ఆలోచిస్తుంటేనే చాలా ఆశ్చర్యంగా వుంది", అంది పింకీ

శక్తిధర్ ఆగిపోయి ఓ కొండరాయి మీద కూర్చున్నాడు పింకీ చెయ్యి పట్టుకుని తన పక్కనే కూర్చోబెట్టుకున్నాడు

"చెప్తాను అంతా చెప్తాను ఇప్పుడు నువ్వు చూసిన సైనికులందరూ ఏదో విధంగా వజ్రపాణి వల్ల అపకారం పొందినవాళ్ళే తన స్వార్థ ప్రయోజనాల కోసం వజ్రపాణి ఎన్నో కుటుంబాల్ని నాశనం చేశాడు వీళ్ళందరూ ఆ కుటుంబాలకు చెందిన వాళ్ళు", అన్నాడు

"అర్థమైంది అలా వజ్రపాణి చేతుల్లో తీరని అపకారానికి గురైన కుటుంబాల్లోని యువకుల్ని విశ్వధరవర్మగారు ఒకటి చేసి వజ్రపాణి మీద దాడి చేయడానికి తగిన సైనిక శక్తిగా తయారుచేశారు అంతేనా?" అంది పింకీ

శక్తిధర్ తలూపేడు

(ఇంకా వుంది)

అలసిన హృదయం

శిరజ

"పోస్ట్"

కేక విసీ వినగానే పరుగులాంటి నడకతో గుమ్మంలోనికి వచ్చింది సుభద్రమ్మ.

"మీకు రిజిష్టర్‌పోస్ట్ వచ్చిందమ్మ ఇదిగో యిక్కడ సంతకం పెట్టండి" అంటూ సంతకాన్ని పెట్టించుకొని, లెటర్ యిచ్చి వెళ్లిపోయాడు పోస్ట్‌మేన్

ఆ ఉత్తరంకోసమే రోజూ ఎదురుతెన్నులు చూస్తున్న సుభద్రమ్మ "వీడు రిజిష్టర్ చేసి పంపాల్సిన అవసరమే మొచ్చిందబ్బా' వారానికి ఓ జాబు వ్రాసేవాడు ఈసారి ఇరవై రోజులైనా ఉత్తరమే వ్రాయలేదెందుకో? ఈ కాస్త ఆలస్యానికే తన ప్రాణం ఎంత గిలగిలలాడిందో కదా! ఇంక నెలల తరబడి ఉత్తరం వ్రాయకున్నా, చూడకున్నా ఏమవుతానో?!" అనుకొంటూ

కొడుకు ఎలా వున్నాడో, ఏమి వ్రాసాడో, ఎందుకు యింత లేట్‌చేశాడో అనే ఆత్రంతో కాబోలు గభాలున కవరు చింపింది

లోపల సీల్‌చెయ్యని యింకో కవరు, కొడుకు దస్తూరితోవున్న లేఖ కన్పిస్తూనే మొదట లేఖ లందుకొని, కళ్లజోడు సర్దుకొని, కొడుకు జ్ఞాపకాలేవో ముట్టుముట్టుగా కాబోలు పెదవులపై చిఱునవ్వు నాట్యమాడుతుంటే ఆత్రంగా చదవసాగింది

ఉత్తరం చదివేకొద్దీ మొహంలో చిఱునవ్వు క్రమంగా దూరమవుతూ, ఆ స్థానంలో బాధావీచికలు కదలాడసాగాయి సాంతం చదవగానే కళ్లు అశ్రువులతో నిండిపోయాయి ఒక్క నిముషం కండ్లు మూసుకొని, తన్నుతాను సంభాలించుకొని, కవర్ అందుకొంది కవర్‌లోని ఫొటోలను ఒక్కొకటే జాగ్రత్తగాచూచి, కవర్‌లో పెట్టేసింది కండ్లు మరోసారి శుభ్రంగా తుడుచుకొని విషయాన్ని నమ్మలేకకాబోలు మరోసారి లేఖను అందుకొని ఒక్కో అక్షరం పట్టీపట్టి చదువుతూ నిజమేనని దృఢపర్చుకొంది అయినా మూడోసారి మళ్లీ చదవసాగింది

ప్రియమైన అమ్మకు,

మధు నమస్కరించి వ్రాయు జాబు ఏమనగా నేను యిక్కడ క్షేమంగానే వున్నాను

నీవు వ్రాసిన జాబు నిన్ననే చేరింది నేను లెటర్ వ్రాయనందులకు నీకేదో చాలా భయంగా వుందని వ్రాశావు లెటర్ వ్రాయడము కాస్త లేటయినంత మాత్రాన అంతగా భయపడితే ఎలాగమ్మా?

ఇంతకూ నేను లెటర్ వ్రాయను యింత లేట్ చెయ్యడానికి కారణం 'జరిగిన విషయం' నీ కెలా తెలియచెప్పాలో తెలీకే నీ ముందుకు వచ్చి చెప్పడానికి నాకు ధైర్యం చాలలేదు



అందుకే ఈ ఉత్తరాన్నే ఆశ్రయిస్తున్నా

అమ్మా! మా కంపెనీ ఓనర్ కూతురు సరదాగా కాలేజి చదువులయ్యాక ఏమి చెయ్యాలో తోచక కాలక్షేపానికి మా ఆఫీస్‌లోనే పనిచేస్తోంది చాలా అందంగా వుంటుంది అదేమిటో, అదృష్టవశాత్తు నేనంటే ఆ అమ్మాయికి యిష్టం ఏర్పడింది నాకూ ఆ అమ్మాయి అంటే చాలా యిష్టం ఏర్పడింది అది ఎంతంటే మేము విడిపోతే బ్రతకలేనేమో అనేంత

ఈ విషయం మా ఓనర్‌కు తెలీగానే ఆయన వాళ్లమ్మాయిని చాలా కట్టుదిట్టం చేశాడు కానీ లాభంలేకపోయింది ఆ అమ్మాయి నన్నుతప్ప యింకెవర్ని పెండ్లిచేసుకోనని మొండిపట్టుపట్టిందట వాళ్లనాన్న ఒప్పుకోకపోయేసరికి ఆత్మహత్య చేసుకోను ప్రయత్నించేసరికి వాళ్ల నాన్న భయపడి గ్రీన్‌సిగ్నల్ యిచ్చేశాడు మా పెండ్లికి అయితే ఓ షరతు పెట్టాడాయన అమ్మా! నీకు చెప్పడం (వ్రాయడం) మర్చిపోయా ఆ అమ్మాయి మనకులంకాదు ఆ మాటకొస్తే అసలు హిందువేకాదు వాళ్లమతం క్రిస్టియానిటి

మా పెండ్లికి వాళ్ల నాన్న పెట్టిన షరతు ఏమంటే నేను వాళ్ల మతాన్ని మా పెండ్లికి ముందే స్వీకరించాలట

అమ్మా! నేను లేకపోతే ఆ అమ్మాయి బ్రతకదమ్మా పట్టుదలతో ఆత్మహత్యకు పూనుకొనైనా వాళ్లవాళ్లను ఒప్పించిందంటే ఆ అమ్మాయికి నే నంటే ఎంత ప్రేమో నీకూ అర్థం అయ్యిందనుకుంటా

మరి ఆ అమ్మాయికోసం నేను మాత్రం 'మతము వదులుకోలేనా?' అన్పించిందమ్మా మతంలో ఏముంది చెప్పు ఆచరణ ముఖ్యం గదా! ఏమైనా అన్నిమతాల సారాంశం ఒక్కటేకదా పరిశుద్ధమైన మనస్సుతో ధర్మాన్ని ఆచరించమనేకదా చెప్పేది అందుకే నేను నేను పదిరోజుల క్రితమే మతాన్ని మార్చుకొన్నానమ్మా ఆ విషయం నీకు బాధ కలిగించివుండొచ్చు కానీ యింతకంటె షాకయ్యే విషయం యింకొకటుంది అది చెప్పేముందే నన్ను క్షమించమ్మా

నేను నీకు మాటమాత్రమైన చెప్పకుండా, నీ అనుమతిలేకుండానే చేసిన పనికి నన్ను క్షమించడానికి నీకు చాలా 'శక్తి' అవసరమవుతుందని నాకు తెల్సు విషయం యేమిటంటే నాకు నాకు వారం క్రితమే చర్చిలో పెండ్లైపోయిందమ్మా

నీకు చెప్పాల్సిన బాధ్యత, ధర్మము నాకున్నా, నీ చేతులమీదుగా నా పెండ్లి చెయ్యాలనే నీ కలలు నాకు తెల్సినా, నీ వెంతటి పూర్వాచార పరాయణివో, ఎంత మత విశ్వాసివో నాకు తెలీందికాదు కదా! 'మతాన్ని మార్చుకొని, పెండ్లి చేసుకొంటానమ్మా' అంటే 'నీవు ప్రాణమైనా వదులుతానని బెదిరించో, అది సాధ్యంకాకపోతే అక్షరాలా ఆచరించో' యిది అవుతావని నాకు తెల్సమ్మా అందుకే నీముందుకు వచ్చి నా నిర్ణయం సడలించుకోలేక నీకు చెప్పకుండానే పెండ్లి చేసుకోవాల్సివచ్చింది



తూర్పుజర్మనీకి చెందిన డీటర్ సెంట్ క్రొత్తరకం సైకిల్‌ను కనుగొని మరోసారి గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కుతున్నాడు ఈ క్రొత్తరకం సైకిల్ మీద బోర్లాపడుకొని వెళ్లవచ్చునట ప్రపంచంలోనే అతిపెద్దదైన సైకిల్‌ను తయారుచేసి 1988 లోనే గిన్నిస్‌బుక్‌లో మొదటిసారిగా డీటర్ స్థానం సంపాదించాడు

పెండ్లైన తర్వాత నీ దీవెనలకు 'ఎందుకు రాలేదా' అని నీకు అనుమానం వచ్చిందికదూ! నేను నీ కోడలితో ఎప్పుడొచ్చినా నీ ముందుకు వస్తే 'నీ వేమయిపోతావో' అని భయం ఒక కారణమైతే, ఎలిజబెత్, వాళ్లవాళ్లు ఖచ్చితంగా మనింటికి రారనే విషయం తెలీటమే యింకో కారణం

నీకు పరమతమంటే ఎలా వుంటుందో, అలాగే వీకంటె ఎక్కువగా యితరమతాన్ని సహించని మూఢత్వము వీళ్ల కుటుంబానికి వుందమ్మా అందుకే ఎవ్వరినీ నొప్పించకూడదనే నేను రాలేకపోయాను శుభలేఖైనా నీ కోడలు రాదనిమాత్రం ఖచ్చితంగా చెప్పగలను

నీవు నన్ను మనస్ఫూర్తిగా క్షమిస్తే, పిలుచుకొని వస్తానమ్మా అంతవరకు నీముందుకు వచ్చే సాహసం నాకులేదు

నీవు పెండ్లిని చూడలేకపోయినా కనీసం పెండ్లి ఫొటోలయినా చూస్తావేమోనని 'పెండ్లి ఫొటోలు' పంపిస్తున్నానమ్మా

అమ్మా! నేను చేయరాని తప్పు ఎంత కంటే ఘోరమైనది చేసినా నీవు నన్ను క్షమిస్తావని నాకు తెల్సమ్మా నన్ను క్షమించమ్మా నామీద కోపంతో నీవేమీ అఘాయిత్యానికి తలపడకమ్మా నామీద ఒట్టే నన్ను క్షమించి నీ అమూల్య, అమృతతుల్యమైన దీవెనలను నాకు అందిస్తావుకదూ!

ఇట్లు
నీ కొడుకు
మధు.

ముక్కలయిన హృదయంతో, అపనమ్మకంతో మూడోసారి ఉత్తరాన్ని అక్షరం అక్షరం పట్టి చదివి, ఫొటోలను చూస్తూ 'నిజమే'నని గ్రహించి, పిచ్చిదానిలా ఫొటోలను, ఉత్తరాన్ని మార్చి మార్చి చూడసాగింది సుభద్రమ్మ

అలా ఎంతసేపుండిపోయిందో ఆ పిచ్చితల్లి

* * * * * *

ఐదుమంది మగపిల్లల తర్వాత పుట్టిన సుభద్రను రామయ్య దంపతులు గారాబంగానే పెంచి, యుక్తవయస్సులో, చాలా ధనవంతుడయిన రఘురామయ్యగారి ఏకైక పుత్రుడయిన రాజగోపాల్‌కు యిచ్చి ఘనంగా వివాహం చేశారు

సహజంగా రఘురామయ్య కుటుంబంలోని వారంతా సద్గుణశీలి సుభద్రను పుట్టింటివాళ్లకంటే ప్రేమగా చూచేవారు అత్తా, మామ, భర్తామల

'నా అంత అదృష్టవంతురాలు లేదని' మురిసిపోయేది ఒకటే కాని విధి ఓర్వలేకపోయింది మధు ఆరునెలల పసికందుగా వుండగానే ఆక్సి

అతికిన హృదయం

డెంట్‌లో రాజగోపాల్ దివంగతుడైనాడు దానితోనే క్రుంగిపోతున్న రఘురామయ్యకు, సుభద్రకు యింకొకదెబ్బ. కొడుకు పోయాడన్న బెంగతో నెల తిరిగేసరికి చనిపోయింది లక్ష్మమ్మ - సుభద్ర అత్త

కన్నతల్లిలా చూచే అత్త కూడా లేకపోయేసరికి దాదాపు పిచ్చిదాన్లా అయిన కోడలిని, తన దుఃఖాన్ని దిగమ్రింగి, పైకి గుండె నిబ్బరంను కనబరుస్తూ రఘురామయ్యే ఓదార్చి, మామూలు మనిషిని చేశాడు పుట్టింటివాళ్లు రమ్మన్నా, రానని ఖండితంగా చెప్పింది

వాళ్లిద్దరి ఆశలన్నీ మధుమీదే కళ్లలోపెట్టుకొని జాగ్రత్తగా పెంచసాగారు వాణ్ణిచూస్తూ తమ దుఃఖాన్ని మర్చేవారు

మరో ఐదేళ్లకు తన ఆస్తంతా సుభద్ర పేరు మీదే వ్రాసి, కన్నుమూసాడు రఘురామయ్య

ఒంటరి అయినా గుండెధైర్యం తెచ్చుకొంది ఆస్తిని పరులపాలు కాకుండా జాగ్రత్తగా చూస్తూ పంటపైన మిగిలే రాబడిని బ్యాంక్‌లో వేయసాగింది ఆస్తి లక్షలున్నా తనేకాక తన కొడుకుకూ నిరాడంబరంగా బ్రతకడం చిన్నప్పుడే నేర్పింది మధును సాధారణంగానే పెంచి, ఉన్నత విద్యావంతుణ్ణి, ఉన్నత ఉద్యోగస్తుణ్ణి చేయగల్గింది సుభద్రమ్మ

విజయవాడలో ఉద్యోగం రాగానే తల్లి కాళ్లకు నమస్కరిస్తూ తనతో రమ్మన్నాడు మధు కాని సుభద్ర మృదువుగా తిరస్కరిస్తూ 'తాను ఈ ఇంటిని వదలి రాలేనని, వారానికో పదిరోజులకో జాబు వ్రాస్తూ, వీలున్నప్పుడు వచ్చి వెళ్లమని' జాగ్రత్తలు చెప్పి ఓ వైపు సంతోషంగా మరోవైపు విషాదంగానే మధును ఆశీర్వదించి పంపింది

ఆవిధంగానే రెండేళ్ళుగా జాబులు వ్రాస్తూ, నెలకో, రెండునెలలకో ఓసారి తప్పకుండా వచ్చి తల్లిని చూసెళ్లేవాడు

ఇదుగో ఈసారే మనిషి రాకుండా, ఉత్తరం రాకుండావుండేసరికి కంగారుపడి తల్లి వ్రాసిన ఉత్తరానికి జవాబే ఈ లేఖ

* * * * * *

తానేమిటో, ఏం తింటున్నదో, ఎలా ప్రవర్తిస్తుందోకూడా తెలీకనే పిచ్చిదాన్లావున్న సుభద్రమ్మను చూచి చుట్టుప్రక్కలవారు భయాన్ని, దుఃఖాన్ని పొందారు వారికి సుభద్రమ్మ అంటే చాలా యిష్టం

కబురు అందీ అందగానే రెక్కలుకట్టుకువాలేడు రామం రామం, మధు ఒకే క్లాస్‌మేట్స్ తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోగా, ఆ పంచనా, ఈ పంచనా బ్రతికేవాడు అయినా చదువు ఆపక వారాలు చేసుకుబ్రతికేవాడు సుభద్రమ్మ నీడకు ఏ శుభముహూర్తాన చేరాడో గానీ, ఆమె వారాలు మాన్పించి తన రెండో కొడుకుగానే పెంచి, విద్య నేర్పింది

మధుతోపాటు డిగ్రీ ఫస్ట్‌న పాసవ్వగానే తర్వాత చదవమంది మధుతోపాటు కానీ యింకా బరువవ్వడం యిష్టంలేని రామం ఒప్పుకోక ఓ చిన్న ఉద్యోగంలో ప్రవేశించి, స్వయంకృషితో రామం యిప్పుడు పెద్ద ఉద్యోగానికే వొచ్చాడు

సుభద్రమ్మ రామం దృష్టిలో ఓ దేవత తల్లిలేని తనకు ఆమెనే తల్లిగా భావించేవాడు

సుభద్రమ్మ పరిస్థితి వినగానే విలవిల్లాడుతూ వాలిపోయాడు కంటికి రెప్పగా జాగ్రత్తగా కాపాడుతూ, ఎలాగైతేనేం మరో నాలుగు నెలలకు మామూలు మనిషినిచేశాడు డాక్టర్లసాయంతో

ఈలోపలే విషయాన్ని అర్థంచేసుకొన్నాడు మధు వ్రాసిన లేఖను చదివి సుభద్రమ్మ బాధనూ గుర్తించాడు పిచ్చిదాన్లా ఆమె అప్పుడప్పుడు గొణిగే మాటలవల్ల

"ఇంతేనా మధూ నన్ను అర్థం చేసుకొన్నది నాకు నీకంటె మతమెక్కువా? నీవు మతాన్నేనా, తల్లి ప్రేమనుకూడా మర్చావా? వీలుచూచుకొని నా దీవెనకు వస్తావురా" అని అనేక రకాలుగా గొణిగేది

"ఎంతచక్కగా నా కోరిక తీర్చి, నా ఆశీస్సులకు వచ్చావురా కన్నా" అని ఏడ్చేది అంతలోనే ఏదో తల్చుకొని పగలబడి నవ్వేది

రామం ఆమె బాదచూచి భరించలేక టెలిగ్రాం యిచ్చాడు ఉత్తరం వ్రాశాడు కానీ ఏమిటో! మధుమాత్రం ఈ నాలుగునెలల్లో ఒక్కసారికూడా రాలేదు తల్లిని చూడను

మామూలు మనిషయ్యాక సుభద్రమ్మలో గాంభీర్యం పెరిగింది ఏదో ఆలోచించి తానే బయలుదేరింది రామంతో కొడుకును, కోడల్ని తానే వెళ్లి ఆశీర్వదించడానికి

* * * * * *

నలభైఐదేళ్ల సుభద్రమ్మ ఈ నాలుగునెల్లకే అరవై ఏళ్లదాన్లా అయ్యింది ముందున్న యింటికి వెళ్తే ఖాళీచేశారని చెప్పగా, ఆఫీస్‌కెళ్లి అడ్రస్ కనుక్కొని జాగ్రత్తగా గమ్యంచేరారు

అది మూడంతస్తుల రంగుల భవనం పెద్ద కాంపౌండ్‌వాల్ గేటు తీసుకొని వెళ్లబోతే వాచ్‌మన్ అడ్డగించాడు

"ఎవరు మీరు? ఎవరు కావాలి" అంటూ

"మేము మదుసూదన్ కోసం వచ్చాము ఈమె అతని తల్లి"

వాచ్‌మన్ ఎగాదిగాచూచాడు చిక్కిశల్యమై, దుస్తులపై ఆసక్తిలేక మామూలు చీర ధరించి 'పేద'గా కన్పిస్తున్న ఆమెను నమ్మనట్లుగా చూస్తూ "చినబాబుకు ఎవ్వరూ లేనట్లు విన్నానే" అన్నాడు తాపీగా అక్కడ్నుంచి అంగుళమైనా కదలకుండా


ఆ మాటకు తుళ్లిపడింది సుభద్రమ్మ మండిపడ్డ రామం కఠినంగా "ఎవరా అన్నది? ఏదా మదును యిలా పిలు" అనగానే కాస్త జంకి గేటుతీస్తూ వరండాలోనికి దారియిస్తూ అక్కడ కుర్చీలను చూపి "మీ రిక్కడే కూర్చోండి చిన్నబాబు పనిమీద బయటకెళ్లాడు అమ్మాయిగార్ని పిలుస్తాను" అంటూ లోపలికెళ్లి ఐదునిముషాల్లో తెల్లగా, నాజూగ్గా, అతి ఖరీదైన ఆధునిక దుస్తుల్లోవున్న యువతిని తీసుకొచ్చి "వీళ్లేనండి అయ్యగారికోసం వచ్చింది" అని చెప్పి తన స్థానానికి వెళ్లిపోయాడు

"ఎవరండీ మీరు? ఏం పనిమీద వచ్చారు?" చిరాకు అతికష్టంమీద ఆపుకొని అడుగుతున్న ఆమెను పరీక్షగాచూస్తున్న సుభద్రమ్మ బదులుపలకలేదు

"ఈమె మధుసూదన్ తల్లి అండీ మధు కోసం వచ్చాం" పరిచయంచేసిన రామంవైపు, సుభద్రమ్మవైపు ఎగాదిగా చూస్తూ -

"సారీ! మీరు ఏ మధుసూదన్‌కోసం వచ్చారో? మావారికి కన్నతల్లి లేదట సంవత్సరం క్రితమే చనిపోయిందట ఇక తనకు ఎవ్వరూలేని అనాధనని చెప్పిన తర్వాతనే నేను మేరేజ్ చేసుకొన్నానతణ్ణి మీరు అడ్రస్ సరిగా చూచివెళ్లండి" ఆమె చెపుతూవుండగానే "హా! భగవాన్!" అంటూ కుప్పకూలి మూర్ఛబోయింది సుభద్రమ్మ

"ఏమిటి నాన్సెన్స్" అని మనస్సులో చాలా చిరాకుబడ్డా, అలా ఒక్కసారిగా షాక్‌తిన్నట్లు మూర్ఛబోయిన ఆ వృద్ధనుచూచి "అయ్యో! ఏమైందామెకి? చూడండి ఆప్రక్కనే గెస్ట్‌హౌస్ వుంది ఆమెను అక్కడకు తీసుకెళ్లండి కాస్త తేరుకోగానే అడ్రస్ సరిగాచూచి తీసుకెళ్లండి"



సానుభూతిగా అని వాచ్‌మెన్‌ను ఎల్చింది

వివర్ణమైన మొహంతో "చాలా థాంక్సండీ!" అని వాచ్‌మన్ సాయంతో గెస్ట్‌హౌస్‌లోని మంచంమీదికి చేర్చాడు రామం

వాచ్‌మన్‌ను నీళ్లడిగితే వెళ్లి నీళ్లూ, పాలు తీసుకొచ్చాడు. మొహంపై నీళ్లు చిలకరించి, కర్చీఫుతో తుడిచి, సగంస్పృతిలోవున్న ఆమెతో పాలు త్రాగించాడు

ఇప్పుడిప్పుడే లేచే సూచనలు కన్పించలేదు అశాంతిగా అలా గేటుదగ్గరకు నడచి, వాచ్‌మన్‌తో బాతాఖానీ వేసుకొని మెల్లగా వివరాలన్నీ రాబట్టాడు

పర్రున కారు రావడము, వాచ్‌మన్ గేటు తీయగానే లోనికి తీసుకువచ్చి, కారు లాక్‌చేసి, యిటు తిరగగానే తననే పరీక్షగా చూస్తున్న రామంను చూడగానే ఆశ్చర్యపోయాడు మధు

"రామం! నువ్వేనా?" ఇంకా ఆశ్చర్యం లోంచి తేరుకోని మధు ప్రశ్నకు "నా పేరు మాత్రం రామమేలెండి మీరు మధుసూదన్‌గార నుకుంటాను నమస్తే అండి నేను, మా అమ్మ పొరపాటున యిది మా మధు యిల్లని వచ్చాము" వ్యంగ్యంగా గబగబా మాట్లాడుతున్న రామంను మధ్యలో ఆపుచేస్తూ "ఇదేమిట్రా యిలా మాట్లాడేస్తున్నావ్? అమ్మ అంటున్నావ్, కొంపదీసి మా అమ్మకూడా వచ్చిందా?" కంగారుగా ప్రశ్నించిన మధును అసహ్యంగాచూస్తూ -

"ఒకప్పటి మా మధు అమ్మలెండి ఇక్కడికి రాగానే తన స్థానమేమిటో ఒక్కసారిగా తెల్సుకొనేసరికి భరించలేక మూర్ఛపోయింది ఈ ఇంటి చిన్న యజమానురాలు దయదల్చి గెస్ట్‌హౌస్‌లో ఈ రాత్రికి ఆశ్రయమిచ్చింది లెండి" ముభావంగా అన్నాడు

"ఏమిటీ! అమ్మ వచ్చిందా? గెస్ట్‌హౌస్‌లో వుందా?" అంటూ సగంకంగారు, సగం ఆనందం ముప్పిరిగొనగా పరుగులాంటి నడకతో గెస్ట్‌హౌస్‌లోనికిచేరి శవంలా పడివున్న తల్లిని చూడగానే బాధగా "అమ్మా - అమ్మా" అంటూ తట్టి పిలవసాగాడు సుభద్రమ్మ పలకలేదు

"ఆమెను లేపకు కాస్త నిద్రపట్టేనన్నామేలే లేస్తే ఆమె బాధ చూచేదెవరు?" అంటున్న రామంవైపు చూస్తూ -

"మీ రిప్పుడు ఎందుకు వచ్చార్రా? నేనే పిలుచుకొని వస్తానని అమ్మకు జాబు వ్రాశానే? సరే ఇప్పుడు అమ్మకేమైంది?" సాదారణంగా ప్రశ్నిస్తున్న మధు ముఖంలో అంతకు ముందు కన్పించిన బాధ లేదు దాని స్థానే కాస్త కంగారు కన్పడుతోంది అది గ్రహించిన రామంలో అణచుకొన్న కోపం పొంగుకొచ్చింది

'ఎందుకొచ్చారురా' అని అడగడానికి సిగ్గులేదూ నీకు? చేసిన వెధవపని చాలక, తల్లిని చేరి తిట్లో, ఆశీస్సులో అందుకోవాలనే కనీస ధర్మం నీకుందనే యింగితమైనావుందా? నీవు చేసిన గాయంతో ఆమె పిచ్చిదైకూడా నీకోసం కలవరిస్తుంటే నీకు ఉత్తరం వ్రాసినా, టెలిగ్రామ్‌లు ఇచ్చినా కనీసం చూడనైనా వచ్చావా? అవేమీ చెయ్యకుగాని నీవు రాకపోయినా, నీవు

జితేంద్రకు టోపీ!



ఒక మందుల కంపెనీ నడిపే స్నేహితుడొకడు జితేంద్రకు డబ్బు లిస్తాను మోడల్‌గా నటించమని అభ్యర్థించి ఆనక డబ్బు లివ్వకుండా టోపీ వేశాడట సదరు ఆ కంపెనీ యజమాని తమ 'థర్టీ ప్లస్' టాబ్లెట్లు ప్రచారానికి మోడల్‌గా జితేంద్రను వుండమన్నాడట. జితేంద్ర పాపం స్నేహితుడి మాట కాదనలేకపోయాడు ఆఖరికి టాబ్లెట్ల ప్రచారం భారీ యెత్తున సాగింది కాని జితేంద్రకు మాత్రం యిస్తానన్న డబ్బు యివ్వలేదట ఆ స్నేహితుడు పాపం! జితేంద్ర!

తనముందుకు రావడానికి సిగ్గుపడుతున్నావేమో అనే చిన్నభ్రమతో నిన్నుచూడవచ్చిన కన్నతల్లి ఎందుకు వచ్చిందని అడుగుతున్నావురా మధుసూదన్‌గారూ?" ఆవేశం, దుఃఖం పెనవేసుకొన్నందున అదోలా మారిన కంఠధ్వనితో ఫిర్యాదిస్తున్నట్టు అడుగుతున్న రామంను చూచి తడబడుతూ తలొంచుకొని -

"నేను ఊర్లో లేనురా! హనీమూన్‌కు మావాళ్లు పంపారు" చిన్నగా అన్నాడు మధు

"'మీ'వాళ్లు హనీమూన్‌కు పంపుతుంటే నా కొక బాధ్యతవుంది నాకో కన్నతల్లి వుంది అక్కడికెళ్లి, ఆమె దీవెనలందుకొని, ఆమె అనుమతి తీసుకొస్తాను అనే ధైర్యం నీకులేకపోయిందా?"

"పరిస్థితి ఏమిటో నీకు తెలీదురా"

"ఎందుకు తెలీదు ఇక్కడికొచ్చాక 'నీ' పరిస్థితి, నీలోని అసలు భావం చూడగానే అర్థం అయ్యిందిలే!"

"ఏమిట్రా ఏమిటి నువ్వు మాట్లాడేది? అసలు లోపలికి ఏమని చెప్పివచ్చారు? ఎలిజబెత్ చూచిందా మిమ్మల్ని? ఏమంది?" అంతకుముందున్న భావాలస్థానే మళ్లీ మునుపటి కంగారు చోటుచేసుకోగా ఆతృతగా ప్రశ్నిస్తుంటే -

"ఏమందా? ఏ తల్లీ పెంచనివిధంగా నిన్ను కంటికి రెప్పలా పెంచి, ప్రయోజకుణ్ణిచేసిన కన్నతల్లి బ్రతికుండగనే చచ్చిందని చెప్పి, అనాదగా నాటకమాడి ఆమె జాలిపొందటంవల్లనే పెండ్లి చేసుకొన్నాననే చిరు సత్యంను గ్రహించేటట్లు చేసావురా ఒరేయ్ ఏ కొడుకు తీర్చుకోలేనివిధంగా చాలా చక్కగా తల్లి ఋణం తీర్చుకొన్నావుకదురా? ఆ తల్లి హృదయాన్ని ముక్కలుగా చేశావుకదురా ఛీఛీ నిన్ను చూస్తుంటేనే పంచపాతకాలు చుట్టుకొంటాయేమో అనిపిస్తోంది దయచేసి వెళ్ళిపో" అని ముఖం ప్రక్కకు త్రిప్పుకొన్నాడు రామం

"ఏం చెయ్యనురా ఎలిజబెత్‌లేని జన్మ వ్యర్థమనిపించింది ఆమె ఏ బాదరబందీ లేని వాణ్ణే పెండ్లిచేసుకొంటుందని తెల్సాక అలా చెప్పక తప్పలేదురా" మెల్లగా అంటూంటే -

"అవున్లే నీ లాంటోళ్లకు తల్లి చనిపోయినా పర్వాలేదు ప్రేయసి ప్రేమను పొందటానికి"

"ఊరికే ఆవేశపడకురా, అమ్మకు మెలకువరానట్లుంది అదుగో నేనింకా రాలేదని ఎలిజబెత్ పిలుస్తోంది ప్రొద్దున మాట్లాడుదాం నేను భోజనం పంపిస్తా, భోంచెయ్యండి" మరోమాట ఎదుర్కొనేశక్తి లేక గబ గబా వెళ్లిపోయాడు తను

తనను మధు పిల్చినప్పుడే సగంస్పృతిలో కొచ్చివున్న సుభద్రమ్మ అసక్తితో కండ్లు, పెదవి విప్పలేక అలాగేఉండిపోయి, తర్వాత మెలకువ వచ్చినా చెప్పే ధ్యాసలేక వీళ్ల సంభాషణ సాంతం ఆలకించగానే, మధు పలుకులకు శిథిలమైన ఆమె హృదయం పూర్తిగా ముక్కలయ్యిందని తిరిగి లేవకుండా కళ్ళు మూసుకొని వినంగా

* * * * *

ఉదయం భార్యతో ముచ్చటిస్తూ తోటలో అటూ ఇటూ పచార్లుచేస్తున్న మధు, "మేము వెళ్తాము బాబూ, సెలవిప్పించండి" అనే మాట వినగానే గిర్రున తిరిగాడు వెనక్కి ఎదుట చిరునవ్వుతో వున్న తల్లి, గంభీరంగా వున్న రామంను చూసి అవాక్కయ్యాడు

"ఓ రావిడ లేచి, తిరుగుతూందే చూడండి మిస్టర్! ఇప్పుడయినా సరిగ్గాచూసి మరీ సరయిన అడ్రస్‌కు వెళ్లండి పాపం! ముసలావిడ, ఎంతని తిరగగలదు?" జాలిగా అంటున్న ఎలిజబెత్‌ను చూచి-

"మీ మంచితనానికి చాలా కృతజ్ఞతలమ్మా! మీరు రాత్రి ఆశ్రయమివ్వకుంటే రాత్రి ఏమయ్యేదాన్నో కదా! నన్నుకన్నతల్లిలా ఆదరించారు బాబూ, మీ మేలు ఈ జన్మలో తీర్చుకోలేను దేవుడు మీకు మేలుచేయుగాక!" అని సుభద్రమ్మ వెనుదిరగగానే-

"వెళ్లొస్తామండి చాలాథాంక్స్" అని రామం కూడా వెన్నంటాడు

మాటపలుకు లేకుండా అలాఉండిపోయిన మధుకు ఈ క్షణం నుంచి తనకు మనశ్శాంతి కూడా కరువుఅయిందనే విషయం గ్రహించలేకపోయాడు

* * * * *

"రామం"

ఒక్క సెకనులో 160 నవలలు

ఇప్పుడున్న కంప్యూటర్ వ్యవస్థల కంటె 700 రెట్లు ఎక్కువ త్వరితంగా సమాచారాన్ని ప్రసారం చెయ్యగల 'హై స్పీడ్' కంప్యూటర్ వ్యవస్థ' ప్రస్తుతం రూపుదిద్దుకుంటున్న దశలో వున్నది

వివిధ విశ్వవిద్యాలయాలు, జాతీయ పరిశోదనాశాలలు, ప్రముఖ పారిశ్రామిక సంస్థల ఆద్వర్యంలో 'హై స్పీడ్ కంప్యూటర్ వ్యవస్థ'' రూపకల్పనకై నిర్వహించనున్న ఒక భారీ పరిశోధనా పథకాన్ని గురించి అమెరికా జాతీయ సైన్సు ఫౌండేషన్ ఇటీవల ఒక ప్రకటన చేసింది

ఈ మూడేళ్ల పరిశోధనా పథకం వల్ల సెకనుకు 100 కోట్ల 'బిట్స్' వంతున ప్రసారం చెయ్యగల మహా వేగబరితమైన ఒక నూతన కమ్యూనికేషన్ వ్యవస్థ అవిర్భవిస్తుందని దీని వల్ల సెకనుకు 50 వేల 'టైప్డ్' పేజీలను ఈ వ్యవస్థ ద్వారా ప్రసారం చెయ్యడానికి వీలవుతుందని, ఇంకా వివరంగా చెప్పాలంటే ఈ అత్యాదునిక కమ్యూనికేషన్ వ్యవస్థ ఒక సెకనులో పూర్తి నిడివి గల 160 నవలలను సైతం ప్రసారం చెయ్యగల సామర్థ్యాన్ని కలిగి వుంటుందని సైన్స్ ఫౌండేషన్ వెల్లడించింది కాగా, నేడు అందుబాటులో వున్న అతి వేగంగా పని చేసే కమ్యూనికేషన్ వ్యవస్థలు సైతం సెకనుకు 2 నవలలను మాత్రమే ప్రసారం చెయ్యగల సామర్థ్యాన్ని కలిగి వున్నాయి

ఇలా వుండగా, అమెరికాలో రూపొందుతున్న జిగా బిట్స్' అనే ఈ అత్యాధునిక కంప్యూటర్ వ్యవస్థ 1990 దశకం మద్య కాలానికి అందుబాటులోకి రాగలదని భావిస్తున్నారు ఈ వ్యవస్థ రూపకల్పనకై జరిగే పరిశోదనల నిమిత్తం మొదటి 3 సంవత్సరాలలో అమెరికా జాతీయ సైన్సు ఫౌండేషన్, డిఫెన్స్ అడ్వాన్స్‌డ్ రీసెర్చి ప్రాజెక్ట్స్ ఏజెన్సీ' కలసి కోటి 58 లక్షల డాలర్లు ఖర్చు చేస్తాయి అనేక ప్రయివేట్ సంస్థలు అదనంగా మరో 10 కోట్ల డాలర్ల మొత్తాన్ని కూడా ఈ పరిశోదనలకై సమకూర్చుతున్నట్టు ఫౌండేషన్ అదికారులు తెలిపారు

(యు ఎస్ ఐ ఎస్)

అతికిన హృదయం

" ఏమిటమ్మా"

"ఒకసారి కనకదుర్గ ఆలయానికి వెళ్లి దేవిని దర్శించి వెళ్దామయ్యా"

"అలాగేనమ్మ"

"దేవిని దర్శించి భక్తితో పులకించిపోయింది సుఖంగా ఉన్నప్పుడు పొగిడి, కష్టం వచ్చినప్పుడు దైవాన్ని నిందించే గుణం ఏనాడూ లేదామెకు కర్మసిద్ధాంతాన్ని నమ్మేది కనుక ఏ కొడుకూ చెయ్యని విధంగా ప్రవర్తించిన కొడుకును కూడా క్షమించింది 'కాకపోతే కర్తవ్యం ఏమిటా తన లాంటి నిర్భాగ్యురాలికి' అనే భావంతో కాస్త ఉదాసీనంగా ఉండిపోయింది దేవిని దర్శించగానే కల్గిన పులకింతతోనే "తనకు శీఘ్రంగా కర్తవ్యాన్ని భోదించమని" కోరుకుంది మనస్ఫూర్తిగా దేవిని ప్రార్థించింది

బయటకు వచ్చాక ఓచోట కూర్చుని చిప్ప పగులగొట్టుకొని తనోముక్కతింటూ, రామంకు ఓ ముక్క ఇచ్చింది అప్రయత్నంగా చుట్టూ పరికించిందోసారి

మనదేశంలో నిర్భాగ్యులు, నిరుపేదలు లేని తావెక్కడ? వచ్చేవాళ్లను, పోయేవాళ్లను "ధర్మం బాబూ, గుడ్డోణ్ణి తల్లీ, కుంటోడ్ని అయ్యా, అనాధనమ్మా" అని రకరకాలుగా, అడుగుతూ ముష్టిఎత్తే నడివయసువాళ్లు, వయసులో ఉన్న వాళ్లు, కాళ్లుచేతులు సరిగా కదపలేని మూడుకాళ్ల ముదుసళ్లూ నిలదీస్తున్నారు మా పేదరికాన్ని ఓసారి చూడండంటూ

వాళ్లలో "అనాదనయ్యా దర్మం చెయ్యయ్యా, అమ్మా అయ్యా లేనోన్నమ్మ కాస్తింత దానం చెయ్యి తల్లీ" అనే ముక్కుపచ్చలారని, బక్కచిక్కిన పదేళ్లలోపు పసివాళ్లు-మన భావి భారత పౌరులూ ఉన్నారు అదికంగా

పేద-ధనిక, పెద్ద, చిన్న అనే భేదము పాటించని దేవుని ఆవరణలోనే ఈ భక్తులకు భిక్షగాళ్లకూ ఎంత తారతమ్యం

"అమ్మా! వెళ్దామా, పదికావస్తోంది" రామం మాటకు ఉలిక్కిపడి "ఇంకోగంట కూర్చుని వెళ్దామా" అంది ఏదో ఆలోచిస్తూ

"నేనలావెళ్లి ఐదునిమిషాల్లో వస్తానమ్మా" అవసరార్థం కాబోలు లేచివెళ్లాడు రామం

"అమ్మా! దిక్కుమొక్కులేనిదాన్ని తల్లీ అయ్యామ్మ లేరమ్మ దరమం ఎయ్యితల్లీ, అమ్మా" అని ఆగకుండా అరుస్తూ చెమట, మట్టితోకలసి తడితడిగా జిడ్డోడుతున్న చిన్న చెయ్యి తన కళ్లకు దగ్గరగా కన్పించేసరికి ఆలోచనల్లోంచి తేరుకొని తలకాస్త పైకెత్తి చూచింది సుభద్రమ్మ

తైలసంస్కారంలేక దుమ్ముతో ఎర్రబారి అట్టకట్టిన పొట్టి చింపిరిజుట్టు, బుగ్గలమీద మట్టితో కల్సి పక్కులుకట్టిన చీమిడి, చినిగిపీలికలై అట్టలుకట్టి పరమ మురికిగాఉన్న గౌనుతో ఉన్న, తనవైపే ఆశగా చూస్తున్న ఆ ఏడేళ్ల పిల్లను చూడగానే జాలితో కరిగిపోయింది సుభద్రమ్మ

చేతిసంచిలో తడమగానే చేతికందిన చిల్లర గుప్పిటితో ఇస్తూ "నీకెవరూ లేరమ్మా" అంది

అందుకున్న చిల్లరను చూడగానే కళ్లు ఆశ్చర్యసంతోషాలతో పెద్దవికాగా, ముఖం సంతోషంతో వెల్గిపోతుండగా "లేరమ్మగారూ! నా చిన్నప్పుడే దూమొచ్చి (కలరా)పోయిన్రంట"

"మరిప్పుడెక్కడున్నావు?"

"మా పేటలో ఉండే ముసిల్దాని దగ్గర దానికీ లెక్కిస్తేగాని కూడెట్టదండీ "

"ముసలామెఏంచేస్తుంది?"


"నాలాంటోళ్లు పద్దా కా ఉన్నావండీ మేమడక్కొచ్చింది దానికిస్తే, వండించి అందరికీ పంచుద్ది మిగిలింది అదే దాస్తాది ఇయ్యాళ దండిగిచ్చింది మీ రొక్కరే దండాతల్లీ" దండం పెట్టి వెళ్లిందా పిల్ల

"ఇలా ఇంత చిన్నపిల్ల మాట్లాడడానికి అవసరాలే నేర్పుతాయి కాబోలు కాకపోతే చక్కగా యూనిఫామ్ వేసుకొని ట్వింకిల్ ట్వింకిల్ రైమ్ వల్లాల్సింది ఎలా అడుక్కొంటోందో" ఏదో ఆలోచనలోకి జారింది.

"లోకంలో ఎంత దురదృష్టవంతులున్నారో! కూటికి, గుడ్డకు మొహం వాచి, ప్రేమ ఆదరణలంటే ఏమిటో ఎరగని ఇల్లాంటి పసిపిల్లలెంత మందో! వీళ్ళను చూస్తుంటే నా కొడుకు ప్రవర్తనకు వాడందివ్వని ప్రేమకే నేనెంతో నిర్భాగ్యురాలినని నేను బాధపడ్డంలో అర్థముందా? నా కొడుక్కు నా ప్రేమ అవసరంలేక, తనకు కావలసిన ప్రేమను ఆశించి నన్ను తిరస్కరించాడు గాబోలు వాడు నన్ను నిరాదరించాడని, ప్రేమగా ఉండలేదన్నంత మాత్రాన నేను క్రుంగిపోవాలా ఏమిటి? వానికి అవసరం లేని నా ప్రేమను ఈ విశ్వంలో ఎంతో మంది దిక్కులేక, ఆదరించే వారు లేక అలమటించే ఇల్లాంటి పసిపిల్లలకు పంచితే ఏం? కొడుకు దృష్టిలో బ్రతికి ఉండగానే చచ్చిన నేను, చచ్చిన తర్వాత కూడా ఈ పిల్లల మనసులో శాశ్వతంగా నిలచిపోనూ! దేవీ! నా కర్తవ్యం నాకు బోధించావు తల్లీ! నేను బాధ పడ్తూ చావ కూడదు అనాధలైన పిల్లలకు నా యావదాస్తి పాస్తులను, శక్తియుక్తులను ధారపోసి రామం సాయంతో వారిని ప్రేమతో దీర్చిదిద్దుతా"

వీళ్ల నుంచి అనంతమైన ప్రేమను అందుకొంటూ, నాలాంటి తిరస్కృతులను, అనాధలను, వృద్ధులను, ఆదుకొనేటటువంటి పౌరులుగా మార్చడంలో నా జీవితాన్ని అంకితం చేస్తా

అపుడు నా కొడుక్కు చచ్చిన ఈ తల్లికి ఎంతో మంది బిడ్డలుంటారు కదా! ఆహా! కనకదుర్గమ్మ తల్లీ! నాకు కర్తవ్యాన్ని బోధించావ్ కదా! నాకు తృప్తి ఇచ్చేది నిజంగా ఇదే నీకు ఇవే నా మనఃపూర్వక వేల నమస్సులు' క్రొంగొత్త సంకల్పంతో, వింతైన కాంతి ముఖంలో ప్రసరిస్తుంటే, నూతనోత్సాహంతో వెల్లివిరియసాగింది సుభద్రమ్మ అతికిన హృదయంలో నిండుగా ప్రేమను నింపుకొని



భగవాన్... మతిమరపు కార్టూన్లు
షేక్ బాషా...
ఆఫీసుకు వెళ్తున్నారా? మీ మతిమరపు మండిపోనూ. మీరు నిన్నే రిటైర్ అయ్యారు కదండీ
బజారు నుండి సరకులన్నీ మర్చిపోకుండా తెచ్చారా బానేవుంది మీ కూడా మన అమ్మాయిని తీసికెళ్ళారుగా మరి దాన్నేది?
నాకు పెళ్ళయ్యిందన్న విషయం మర్చిపోయి నిన్నీ స్థితికి తెచ్చాను నన్ను క్షమించు సరూ
నిన్న మా బాస్ అర్జంటుగా ఫైల్ పాసు చెయ్యమంటే అలవాటు కొద్దీ ఆయన్ను కూడా లంచం అడిగా
డిస్మిస్
మీరు చెప్పక్కర్లేదు లెండి మిమ్మల్ని చూస్తూనే తెలుస్తుంది మీకొచ్చిన జబ్బేంటో.
డా...
నేను క్రాఫు చెయ్యమనే చెప్పాను కానీ అతను సెలూన్లో పని చెయ్యక ముందు తిరుపతిలో గుండ్లు కొడుతుండేవాడట

సీరియల్

హాట్‌లిస్ట్



జి.వి.అమరేశ్వరరావు

అప్పటి వరకూ నిర్మలంగా ఉన్న ఆకాశంలో దట్టమయిన కారు మబ్బులు కమ్ముకున్నాయి.

చల్లటిగాలి రివ్వున వీచింది. టప టప చినుకులు పడసాగాయి.

శివాజీ టెలిఫోన్ బూత్ ముందు మారుతి ఆపాడు. జేబులో చెయ్యిపెట్టి యాభై పైసల నాణేలు పైకి తీశాడు. శివాజీ అంతకు ముందే కాళీప్రసాద్ ఇంటి ఫోన్ నెంబర్ టెలిఫోన్ డైరెక్టరీ చూసి నోట్ చేసుకున్నాడు. అతడికి కాళీప్రసాద్ ఫోన్ నెంబరు బాగా గుర్తుంది.

నెంబర్ డయల్ చేసిన తర్వాత రింగ్ అవుతున్న శబ్దం వినపడింది. రెండు క్షణాల సేపు అలా వినపడిన శబ్దం ఠక్కున ఆగిపోయింది.

"హిస్...ట్రక్...ట్రక్....ట్రక్....హిస్" మంటూ రకరకాల శబ్దాలు వినపడసాగాయి.

శివాజీ మరొకసారి నెంబర్ డయల్ చేశాడు.

రెండు క్షణాల సేపు రింగ్ అయిన శబ్దం వినపడింది. ఆ తర్వాత హిస్.... ట్రక్... ట్రక్...ట్రక్....అంటూ వింత ధ్వనులు వినపడసాగాయి.

"ప్చ్! ఈ ఫోన్లు అంతే.....కాస్త వానపడితే చాలు పని చేయడం మానేస్తయ్."

స్వగతంలో అనుకున్నాడు శివాజీ.

అతడు విసుగుచెందకుండా మరొక పది నిమిషాల సేపు ప్రయత్నించాడు. ఈసారి ఫోన్ ఎవరో లిఫ్ట్ చేసిన శబ్దం వినపడింది.

*** *** *** ***

(గత సంచిక తరువాయి)

ఏదో అలికిడి అవడంతో వెనక్కు తిరిగి చూసిన కురియన్, నల్లముత్తు, ఎర్రతేలు షాక్ తిన్నట్టు నిలబడిపోయారు.

దోసకాయలపాలెం ప్రయాణం ఆగిపోవడంతో తిరిగి వచ్చిన శివాజీ తండ్రి, తల్లి, చెల్లెలు పార్వతి శవం వంకా ఆమె శరీరం నుంచి కారుతున్న రక్తం వంకా పాలిపోయిన ముఖాలతో చూస్తూ స్థాణువుల్లా కాళ్లు నేలకు అంటుకుపోయినట్టు నిలబడ్డారు.

తేరుకున్న కురియన్ జర్కిన్ జేబులోకి చెయ్యివేసి ముందుకు అడుగువేశాడు.

పరిస్థితి అర్థం చేసుకున్న శివాజీ తండ్రి సాంబయ్య చంద్రికను ఎత్తుకుని వెనక్కు తిరిగి పరిగెత్తడం మొదలుపెట్టాడు.

"నా కొడుకుని చంపండి.....ఒక్కళ్లని కూడా వదలవద్దు" పెద్దగా అరుస్తూ పరుగుతీశాడు కురియన్. అతడిని ఎర్రతేలు నల్లముత్తు అనుసరించారు.

ప్రాణభయంతో పరిగెడుతున్న లేళ్లగుంపు మీదికి దాడి చేస్తున్న చిరతపులుల్లా పరుగుతీయసాగారు కురియన్, నల్లముత్తు, ఎర్రతేలు.

వేట మొదలయ్యింది.

కేవలం రెండు నిమిషాల్లో పారిపోతున్న సాంబయ్యను పట్టుకున్నాడు కురియన్.

ఆకాశం ఉరిమింది.

వాన ఉధృతి పెరిగింది.

సాంబయ్య చిక్కగానే కురియన్ అరిచాడు.

"మర్యాదగా వెనక్కు తిరిగి రాకపోతే నీ మొగుడ్ని ఇక్కడికిక్కడే చంపేస్తాం" గొంతు చించుకుని అరిచాడు కురియన్.

ముందుకు పరుగుతీస్తున్న శివాజీ తల్లి సుభద్రమ్మ కాళ్లకు సడన్ బ్రేకు పడ్డట్టు ఠక్కున ఆగిపోయింది.

బలిపశువులా నడుచుకుంటూ వెనక్కు వచ్చింది. కురియన్ వికటంగా నవ్వాడు.

"ఏయ్‌పిల్లా నువ్వు కనక వెనక్కు రాకపోతే మీ అమ్మానాన్న ఇక్కడికిక్కడే చస్తారు." నల్లముత్తు కీచుగొంతుతో ఎలుగెత్తి అరిచాడు.

ఓ పెద్ద బండరాయి చాటున దాక్కుని ఉన్న చంద్రిక బిక్క మొహంతో ఇవతలకు వచ్చింది.



<u>ఇంత వరకూ సాగిన కథ 9:</u> మారు పేర్లతో మోసాలకు అలవాటుపడి వచ్చినదాంట్లో నమ్మంగా పంచుకుంటూ కాలం గడుపుతుంటారు శివాజీ రఘని. మోహినిని భార్యగా స్వీకరించేందుకు భార్య పార్వతిని చంపేందుకు బిజినెస్ మాగ్నెట్ కాళీప్రసాద్ వేస్తున్న పథకాలకు కురియన్, నల్లముత్తు, ఎర్రతేలు సహకరించి పార్వతిని హత్య చేస్తారు.

ఆకాశంలో ఓ మెరుపు మెరిసింది.

ఆ కాంతిలో నడుచుకుంటూ తమ వయిపు వస్తున్న చంద్రికను చూడగానే ఓ విషపు నవ్వు నవ్వి అన్నాడు కురియన్.

"శావణ్ణా! తొందరగా రావాలి.. .. రావడం ఆలస్యం అయితే మీ అమ్మనీ మి నాన్ననీ చంపేయాల్సి వస్తుంది. అపుడు నువ్వు దిక్కులేని దానివయిపోతావు."

చంద్రిక ఏడుస్తూ కురియన్ దగ్గరికి వచ్చింది.

"మనం ఈ ముగ్గుర్నీ కంట్రోల్ చేయడం కష్టం. ఈ పిల్లదాన్ని డిక్కీలోకి తొయ్."

కురియన్ ఆజ్ఞాపించాడు.

ఎర్రతేలు ఫియట్ డిక్కీ తెరిచి చంద్రికను అందులోకి నెట్టి తలుపు వేశాడు.

"ఇపుడు మీరు మాతోపాటు కార్లోకి వచ్చి కూర్చుంటున్నారు."

కురియన్ చురకత్తి సాంబయ్య కంఠానికి ఆన్చి అతడిని ఫియట్ వైపు నడిపిస్తూ బెదిరించాడు

"సహాయం కోసం అరిచినా, తప్పించుకుపోవడానికి ప్రయత్నించినా నా చేతిలో ఉన్న పొడవాటి కత్తి నీ మెడకాయలో కసుక్కున దిగబడుతుంది అర్థం అయ్యిందా"

సాంబయ్య తల ఊపాడు





ఎర్రతేలు సుభద్ర కంఠం మీద కత్తిఆన్చి ఆమెను సాంబయ్యతో పాటే ఫియట్ వెనక సీట్‌లోకి నెట్టాడు.

కురియన్ తల ఊపగానే నల్లముత్తు ఫియట్‌ను ముందుకు దూకించాడు.

కొంతదూరం పోయిన తర్వాత చెప్పాడు కురియన్ "ఈ దగ్గర్లో ఒక టెలిఫోన్ బూత్ ఉండాలి. అక్కడ కారు ఆపు....పోలీసులకు ఫోన్ చేసి ఇక్కడో హత్య జరిగినట్టు చెప్పాలి" అన్నాడు కురియన్.

*** *** *** ***

ఫోన్ లిఫ్ట్ చేసిన శబ్దం వినగానే అడిగాడు శివాజీ.

"అక్కడ కాళీ ప్రసాద్ ఉన్నాడా?"

నైట్ వాచ్‌మన్ అతడి ప్రశ్నకు సమాధానం చెప్పాడు.

"లేరు....ఏనుండి బాంబే వెళ్లారు. రెండు మూడు రోజుల్లో వస్తారు."

ఆ సమాధానం విన్న శివాజీ షాక్ తిన్నవాడిలా రిసీవర్ క్రెడిల్ చేశాడు. అతడి మస్తిష్కం చాలా వేగంగా పని చేసింది.

"అయితే ఇందాక కాళీప్రసాద్ బెడ్ రూంకి ఎటాచ్ చేసి ఉన్న బాత్రూంలో ఉన్నది ఎవరు!"

తను వేసుకున్న ప్రశ్న తనకే పజిల్‌గా తోచింది. ఎక్కడో ఏదో జరగరానిది జరిగినట్లుగా అతడి సిక్స్‌సెన్స్ హెచ్చరించింది.

టెలిఫోన్ బూత్ నుంచి బయటకు వచ్చిన శివాజీని రజని అడిగింది.

"కాళీప్రసాద్‌తో మాట్లాడావా?"

శివాజీ తల అడ్డంగా ఊపి చెప్పాడు.

"లేడు కాళీప్రసాద్ లేడు. బాంబే వెళ్లాడుట. మూడు రోజుల దాకారాడట. ..."

కొద్ది క్షణాలు ఆగిన తర్వాత చెప్పడం కొనసాగించాడు.

హిట్ లిస్ట్

"మనం వెళ్ళినపుడు కాళీప్రసాద్ బాత్రూంలో అలికిడి అవ్వడం చూసి మనం లోపల కాళీప్రసాద్ ఉన్నాడనుకున్నాం....కాని ఇపుడు కాళీప్రసాద్ లేడని అవతల్నించి సమాధానం వచ్చింది. వాడు బాంబే వెళ్ళాడట. నా మనస్సు ఏదో కీడు శంకిస్తోంది. మనం వెంటనే ఇంటికి వెళ్లాలి."

శివాజీ కంఠంలో ఒకింత కంగారు ప్రస్ఫుటమవుతోంది.

సరిగ్గా ఆ సమయంలో నల్లముత్తు డ్రైవ్ చేస్తున్న ఫియట్ వచ్చి టెలిఫోన్ బూత్ ముందు ఆగింది. బ్యాక్ సీట్‌లో కూర్చుని ఉన్న సాంబయ్య, సుభద్రమ్మ కొద్ది అడుగుల దూరంలో టెలిఫోన్ బూత్ ప్రక్కగా నిలబడి వున్న శివాజీని, రజనిని గుర్తించారు. పెద్దగా అరవడానికి విశ్వప్రయత్నం చేశారు.

కాని కురియన్, ఎర్రతేలు అరవకుండా వాళ్లనోటి మీద చేతులు వేసి బలంగా నొక్కిపట్టారు.

తనకు దగ్గరగా వచ్చి ఆగిన ఫియట్‌ను పట్టించుకోకుండా మారుతి వైపు అడుగు వేశాడు శివాజీ.

మారుతి కదలగానే ఫియట్ స్టీరింగ్ ముందు కూర్చుని ఉన్న నల్లముత్తు క్రిందికి దిగాడు.

"టెలిఫోన్ బూత్‌లోకి ప్రవేశించి నెంబర్ వందకు డయల్ చేశాడు. రెండు మూడుసార్లు ప్రయత్నించిన తర్వాత కనెక్షన్ దొరికింది.

"అంబర్‌పేట పోలీస్ స్టేషన్" అవతల్నించి వినపడింది. వెంటనే కాయన్స్ తీసి స్లాట్‌లో వేసి చెప్పసాగాడు

"ఇక్కడ అంబర్‌పేట మూడో నెంబర్ వీధిలో కొబ్బరి చెట్లున్న ఇంట్లో ఒక హత్య జరిగింది. మీరు వెంటనే వచ్చి చూడండి"

"హలో....హలో....ఎవరు మాట్లాడేది?" అవతల్నించి వినపడింది.

నల్లముత్తు సమాధానం చెప్పకుండా రిసీవర్ క్రెడిల్ చేశాడు.

*** **** *** **** ***

ఇల్లు కొంత దూరం ఉండగానే శివాజీ వీధి గుమ్మం తీసి ఉన్న విషయం గమనించాడు.

"రజనీ....ఏదో జరగరానిది జరిగింది.... మనం వెళ్ళేటపుడు తలుపుకు తాళం వేశాంగానీ ఇపుడు తలుపులు బార్లా తీసి ఉన్నాయ్...."

శివాజీ ఇంటి ముందు కారు ఆపాడు. లోపలకు అడుగుపెడుతూనే నెత్తి మీద వెయ్యి మెగాటన్నుల బరువుపడ్డట్టు ఆగిపోయాడు.

రజని అక్కడి దృశ్యాన్ని చూసి కెవ్వున కేకవేయబోయి అతి కష్టం మీద ఆపుకుంది.

"మనం ఇక్కణ్ణించి వెంటనే వెళ్లిపోవాలి"

శివాజీ రజని చెయ్యిపట్టుకుని మారుతి వైపు పరుగు తీశాడు. సరిగ్గా ఆ సమయంలో వినపడింది పోలీస్ సైరన్.

శివాజీ మారుతిని రివర్స్ చేసి రోడ్డు మీదికి తెచ్చి ముందుకు దూకించాడు.

మారుతి మలుపు తిరగగానే పోలీస్ జీప్ వచ్చి శివాజీ ఇంటి ముందు ఆగింది.

శివాజీ ఇంటిలోపలికి అడుగుపెట్టిన ఇన్స్‌పెక్టర్ రాంశరణ్‌కు పరిస్థితి అర్థం అయ్యింది.

కొద్ది క్షణాల క్రితం అదే ఇంటిముందు నుండి ఒక మారుతికారు వేగంగా వెళ్లిపోవడం గుర్తుకువచ్చింది. వెంటనే రాంశరణ్ శరవేగంలో జీప్ వైపు పరుగుతీశాడు. డ్రైవింగ్ సీట్‌లోకి జంప్ చేస్తూ కానిస్టేబుల్స్‌ని ఉద్దేశించి అరిచాడు.

"మీరు ఇక్కడే ఉండండి. నేను మారుతిని ఫాలో అవుతాను. హత్య చేసిన వాళ్లు మారుతిలో పారిపోతున్నారు."

కానిస్టేబుల్స్ తలలు ఊపారు.


రాంశరణ్ నడుపుతున్న జీప్ శరవేగంతో మారుతి వెళ్లిన దిక్కుగా పరుగిడసాగింది.

కేవలం రెండు నిమిషాల్లో పోలీస్ జీప్‌లో కూర్చున్న రాంశరణ్‌కు ఎర్రగా వెలుగుతున్న మారుతి టెయిల్‌లాంప్స్ కనపడ్డాయి.

రాంశరణ్ యాక్సిలేటర్ బలంగానొక్కాడు. జీప్‌గాలితో పందెం కట్టి దౌడు తీయసాగింది.

పోలీస్ జీప్ కేవలం నాలుగు గజాల దూరంలోకి వచ్చిన తర్వాత శివాజీ గమనించాడు.

మారుతి దగ్గరకు రాగానే రాంశరణ్



రివాల్వర్ పైకి తీసి పేల్చాడు. మారుతి టైరు పేల్చివేయాలనేది అతడి ప్రయత్నం.

బ్యాక్ టైర్‌లో దిగవలసిన బుల్లెట్ గురితప్పి టెయిల్‌లాంప్‌ని బ్రద్దలు చేసింది.

*** *** *** *** ***

ఫియట్‌ను వేగంగా పోనిస్తున్న కురియన్‌కు పోలీస్ సైరను వినపడింది.

"పోలీసులు వచ్చేశారు. వాళ్ల అనుమానం కిడ్నాపర్స్ మీదకి పోయి ఉంటుంది. ...కారు సిటీ ఔట్ స్కర్ట్స్ వైపు పోనియ్"

కురియన్ ఆజ్ఞ విన్న నల్లముత్తు వరంగల్ రూట్‌లోకి ఫియట్‌ను మళ్ళించాడు.

రామంతపూర్, ఉప్పల్ బస్టాండ్‌లు దాటిన తర్వాత కురియన్ ఇక అప్పు చేయమన్నట్టు నల్లముత్తు భుజం మీద తట్టాడు.

వాన ఇందాకటి కంటే జోరుగా పడసాగింది.

కురియన్ తలుపుతెరిచి సాంబయ్యను బయటకు నడిపించుకువచ్చాడు. ఎర్రతేలు సుభద్ర కంఠానికి కత్తి ఆన్చి ఆమె పారిపోకుండా జాగ్రత్తపడుతూ కురియన్ ఉన్న చోటికి తీసుకువచ్చాడు.

ఇక మిగిలింది శివాజీ చెల్లెలు చంద్రిక.

కురియన్ సంజ్ఞను అర్థం చేసుకున్న నల్లముత్తు తాళం చెవులతో కారుడిక్కీ తెరిచాడు.

మరుక్షణం అతడి నుదిటి మీద బలమైన దెబ్బపడింది.

నల్లముత్తు 'అమ్మా' అని అరుస్తూ వెల్లకిలా పడిపోయాడు. చేతిలో రెంచి పట్టుకుని క్రిందికి దిగింది చంద్రిక. ఆ పిల్ల చేసిందేంటో కురియన్, ఎర్రతేలు అర్థం చేసుకునే లోపే తన చేతిలోని రెంచి బలంగా కురియన్ వైపు విసిరి ప్రాణభయంతో పరుగుతీయసాగింది.

వేగంగా దూసుకు వెళ్లిన రెంచ్ కురియన్ నుదిటి మీద బలంగా తగిలింది.

ఎర్రటి రక్తం బొటబొటా కారింది.

కురియన్ బాధగా అరుస్తూ సాంబయ్యను వదిలేశాడు

తన కళ్ల ఎదుటే ఇద్దరు పారిపోవడం చూసిన ఎర్రతేలు ఆశ్చర్యంతో నోరు తెరిచాడు. సుభద్రమ్మ మెడ పట్టుకున్న అతడి చేయికాస్త పట్టుసడలింది.

ఆ అవకాశాన్ని సుభద్రమ్మ చక్కగా వినియోగించుకుంది. ఎర్రతేలు చేతిని వదిలించుకున్న సుభద్రమ్మ వేగంగా తన భర్త, కూతుళ్లు వెళ్లిన దిశగా పరిగెత్తసాగింది.

*** *** *** *** ***

రివాల్వర్ పేలిన శబ్దం వినపడగానే శివాజీ ఎలర్టయ్యాడు.

"రజనీ తలపైకెత్తి చూడకు. ..బుల్లెట్స్ తగలవచ్చు...సీట్‌లో పడుకో...."



బరువైన పిల్లవాడు

బ్రిటన్‌కు చెందిన నికోలాజోన్స్‌కు పుట్టిన పిల్లవాడు 13 పౌండ్లకు పైగా బరువున్నాడు. ఇంతబరువుతో పుట్టిన వాళ్లలో ఈ పిల్లవాడు దేశం మొత్తంలోను రెండవవాడట. అంతకు ముందు 1852లో 21 పౌండ్ల బరువుతో ఒక పిల్లవాడు పుట్టి రికార్డ్ సృష్టించాడు.

శివాజీ రజనిని హెచ్చరిస్తూ తలవంచి డ్రైవ్ చేయసాగాడు.

రివాల్వర్ గురి తప్పడంతో రాంశరణ్ కోపంగా మరొకసారి ట్రిగ్గర్ వెనక్కు లాగాడు.

రెండవ బుల్లెట్ ప్రచండ వేగంతో వెనకవైపు విండ్ షీల్డ్‌ని బ్రద్దలు చేస్తూ శివాజీ చెవిప్రక్కగా దూసుకువెళ్ళి ముందు వైపు అద్దాన్ని పగలకొడుతూ అదృశ్యం అయిపోయింది.

శివాజీ స్టీరింగ్ కుడివైపు తిప్పి యాక్సిలేటర్ బలంగా నొక్కాడు.

మారుతి టర్బో ఇంజిన్స్ అమర్చిన రేస్ కార్‌లా వేగం పుంజుకుంది.

క్షణాల్లో తనకూ మారుతికీ మధ్య దూరం పెరిగిపోవడం గమనించిన రాంశరణ్ కోపంతో పళ్ళు పటపట కొరికాడు. మరుక్షణం అతడి జీప్ అశ్వహృదయ విద్య తెలిసిన నలమహారాజు స్వారీ చేస్తున్న గుర్రంలా పరుగిడసాగింది.

శివాజీకి బాగ్ అంబర్ పేటలోని ప్రతి అంగుళమూ క్షుణ్ణంగా తెలుసు. అతడు మారుతిని గణేష్ టెంపుల్ మీదుగా ఎడమ వైపుకు తిప్పాడు.

గణేష్ టెంపుల్‌కు కొద్ది దూరంలో ఉన్న ఎలక్ట్రిక్ పోల్‌కున్న సపోర్టింగ్‌వైర్ అతడిని ఆకర్షించింది. వెంటనే అతడు సపోర్టింగ్‌వైర్ ప్రక్కగా మారుతి పోనిచ్చాడు. సపోర్టింగ్‌వైర్ మారుతికి రాచుకుంటున్న శబ్దం వినపడింది.

గంటకు ఎనభై కిలో మీటర్ల వేగంతో దూసుకువస్తున్న రాంశరణ్‌కు చాలా దగ్గిరిగా వచ్చిన తర్వాత ఎలక్ట్రిక్ పోల్ నుంచి భూమిలోకి పాతి ఉన్న సపోర్టింగ్ వైర్ కనపడింది.

అతడు జాగ్రత్తపడబోయేలోపే శివాజీ ఊహించిన విషయం జరిగిపోయింది.

సపోర్టింగ్ వైర్‌ను గుద్దుకున్న జీప్ ఒక్కసారిగా అదుపుతప్పి గాల్లోకి ఎగిరి పేవ్‌మెంట్ ప్రక్కనే ఉన్న బడ్డీకొట్టును ధ్వంసం చేస్తూ ఆగిపోయింది.

బడ్డీకొట్టుకు కొద్దిదూరంలో ప్రవహిస్తోంది విశాలమయిన మురుగుకాలవ. రాంశరణ్ జీపు బడ్డీకొట్టుకు గుద్దుకున్నపుడు కలిగిన అదురుకు ఒక్కసారిగా గాల్లోకి లేచాడు. అదే వేగంతో వెళ్లి మురుగుకాలవలో పడ్డాడు.

*** *** *** ***

సాంబయ్య, చంద్రిక, సుభద్రమ్మ చిక్కినట్టేచిక్కి పారిపోవడం కురియన్ బృందం ఊహించని విషయం.

అసలు చంద్రిక డిక్కీలో పడి వున్న రెంచ్ తీసుకుని తిరగబడుతుందని కూడా వాళ్లు ఊహించలేదు.

ఈసారి కురియన్ ఆజ్ఞ కోసం ఎదురు చూడకుండానే ఎర్రతేలు, నల్లముత్తు జంటగా సాంబయ్య చంద్రిక సుభద్రమ్మలు పారిపోయిన దిశగా పరుగుతీశారు.

ఆకాశం ఉరిమినపుడల్లా మెరుపులు మెరవసాగాయి. మెరుపు మెరిసినపుడల్లా కురియన్ బృందం తాము పరుగుతీస్తున్న ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తోంది.

కొంతదూరం పరుగుతీసిన తర్వాత కురియన్, ఎర్రతేలు, నల్లముత్తు ఆగిపోయారు.

వాళ్లు ఆగిన ప్రదేశం నుంచి వెనకవయిపు వరకూ దట్టంగా పెరిగిన చింత చెట్లు ఉన్నాయి. వాళ్ల ముందు వైపు కనీసం గడ్డిపరక కూడా మొలవకుండా రాళ్లురప్పలతో నిండిన మైదానం ఉంది.

కాబట్టి వాళ్లు మైదానంలోకి వచ్చే ప్రశ్నే లేదు వాళ్లు దాక్కోవడానికి దట్టంగా పెరిగిన చెట్లే అనువయిన ప్రదేశం.

కురియన్, నల్లముత్తు, ఎర్రతేలు వెనక్కు తిరిగి వెతుకుతూ పరుగిడసాగారు.

కొంతదూరం వెళ్లిన తర్వాత కురియన్ అకస్మాత్తుగా ఆగిపోయాడు.

అతడి పాము చెవులకు ఎవరో రొప్పు

తున్న శబ్దం వినపడింది.

అతడు చెవులు రిక్కించి మరీ విన్నాడు.

ఆ శబ్దం ఎడమ వైపు నుంచి వస్తోంది. కురియన్ అటువైపు నడిచాడు. అక్కడ లావుగా పెరిగి ఉన్న చింత చెట్టువైపు ప్రక్కనే [illegible]

బలిపశువు తనకంటపడగానే క్షణం సేపు కూడా ఆలోచించలేదు కురియన్. అతడు చురకత్తిపైకి తీసి సాంబయ్య పొట్టలో పొడి చాడు.

"అమ్మా"

సాంబయ్య చావుకేక అక్కడ ప్రతిధ్వ నించింది. పొట్టలో దిగిన చురకత్తి పైకిలాగి వేగంగా సాంబయ్య కంఠంలో దించాడు.

ఎర్రటివేడి నెత్తురుధారగా కారింది. సాంబయ్య మెడసగానికిపైగా తెగింది. జీవం లేని సాంబయ్య తలమొండెం నుంచి వేలాడ సాగింది.

భర్త చావుకేక వింటూనే సుభద్రమ్మ 'యావండీ' అంటూ పెద్దగా అరిచింది.

ఆ అరుపు వినపడిన దిశగా పరుగుతీ శాడు నల్లముత్తు. అతడు పరుగుతీస్తూనే జేబులోనించి పొడవాటి చాకుపైకి తీశాడు. దాన్ని గురి చూసి తనకు వినపడిన వైపు బలంగా విసిరాడు.

మరుక్షణం సుభద్రమ్మ ఆర్తనాదం విన పడింది. చాకు ఆమె భుజంలో దిగబడింది.

హిట్ లిస్ట్

నల్లముత్తు వేగంగా ఆమె దగ్గరికి చేరు కున్నాడు. భుజంలో దిగబడిన కత్తి బయటకు లాగి ఆమె గుండెల్లో పొడిచాడు.

సుభద్రమ్మ మరొకసారి ఆర్తనాదం చేసింది. అదే ఆమె చిట్టచివరి ఆర్తనాదం. ఆ తర్వాత ఆమె నిర్జీవంగా తల ప్రక్కకు వాల్చేసింది.

ఇక మిగిలింది శివాజీ చెల్లెలు చంద్రిక.

నల్లముత్తు, కురియన్, ఎర్రతేలు మనిషి రక్తం రుచి మరిగిన పులుల్లా చంద్రిక కోసం వెతకసాగారు.

ఓ పొడవాటి చింత చెట్టు మీదికి ఎక్కి కొమ్మ మీద కూర్చున్న చంద్రిక తన తల్లి తండ్రి చనిపోవడం చూసింది.

ఏడుపు బయటకు రాకుండా ఆమె తన నోటిని రెండు చేతుల్తోనూ నొక్కిపట్టింది. అయినా ఆమె ఎక్కిళ్లు బయటకు వస్తూనే ఉన్నాయి. చంద్రిక ఎక్కి కూర్చున్న కొమ్మ మీదనే ఉండొక పక్షిగూడు. అందులో నిద ర్పిస్తున్న కాకులు చంద్రిక చేస్తున్న ఆ కాస్త అలికిడికే రెక్కలు టపటపకొట్టుకుంటూ పైకి లేచాయి. వాటిని అనుసరిస్తూ మిగిలిన గూళ్లలో ఉంటున్న రకరకాల పక్షులు కూడా గోలగా అరుస్తూ రెక్కలు కొట్టుకుంటూ ఆకా శంలోకి ఎగిరాయి.

పక్షుల అలజడి వింటూనే ఎర్రతేలు ఎల ర్టయ్యాడు. మరుక్షణం రివాల్వర్ బ్యారెల్ చెట్టు కొమ్మల వైపు గురిపెట్టి ట్రిగ్గర్ నొక్కాడు. రివాల్వర్ పేలిన శబ్దం, దాన్ని అనుసరిస్తూ చంద్రిక గావుకేక వినవచ్చింది.

కుడికాలి పిక్కలో బుల్లెట్ దిగిన చంద్రిక పట్టుతప్పి కిందపడి పోయింది. నేలబలంగా తగలడంతో ఆమె ఎడమకాలు విరిగిపోయింది. తలకు తగిలిన బలమయిన గాయం నుంచి రక్తం స్రవించసాగింది.

ఎర్రతేలు క్రూరంగా నవ్వుతూ చంద్రిక ముందుకు వెళ్లి నిలబడ్డాడు. చంద్రిక ఏడుస్తూ ఎర్రతేలుకు రెండు చేతులూ ఎత్తిదండం పెట్టి చెప్పింది.

"అంకుల్ నన్ను చంపొద్దు అంకుల్... ప్లీజ్ అంకుల్...నన్ను చంపొద్దు అంకుల్."

ఎర్రతేలు మరొక సారి వికటంగా నవ్వి అన్నాడు.

"నువ్వే కనక మరో అయిదేళ్ల ముందు పుట్టి ఉంటే మానభంగం హత్యకు గురి అయే దానివి. కాస్త ఆలస్యంగా పుట్టి హత్యకు మాత్రమే గురి అవుతున్నావ్."

"వద్దు అంకుల్...నన్ను చంపొద్దు అంకుల్...ప్లీజ్ అంకుల్"

ఎర్రతేలు ట్రిగ్గర్ వెనక్కులాగాడు.

బుల్లెట్ చంద్రిక నుదుటిని రంధ్రం

చేస్తూ మెదడులోకి దూసుకుపోయింది.

కురియన్ సాంబయ్య శవాన్ని ఈడ్చుకుంటూ వచ్చి సుభద్రమ్మ శవం పక్కనే పడేశాడు ఎఱ్ఱతేలు చంద్రిక జుట్టుపట్టుకుని ఆమె శరీరాన్ని ఈడ్చుకుంటూ వచ్చాడు.

"మనం మర్డర్ చేస్తుండగా చూడడం వల్ల పాపం ప్రాణాలు కోల్పోయారు. ఇపుడు వీళ్లను ఎవరూ గుర్తుపట్టకుండా మనం ఒక పని చేయాలి"

"ఏం చెయ్యాలి?" నల్లముత్తు, ఎఱ్ఱతేలు అడిగారు.

"మనం వీళ్ల ముఖాలు చెక్కేయాలి" అంటూ చురకత్తి పైకి తీశాడు కురియన్.

మరుక్షణం ఎఱ్ఱతేలు నల్లముత్తుల చేతుల్లో పొడవాటి చాకులు ప్రత్యక్షం అయ్యాయి

*** *** *** **** ***

మురుగు కాలవలో పడిన రాంశరణ్ ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నాడు.

ముక్కులు బద్దలవుతాయా అనిపించే దుర్వాసన. రాంశరణ్ ప్యాంటు జేబుల్లోకి చేతులు పోనిచ్చి లోపలి వైపు జేబు బయటకు లాగాడు. నిండుగా ఉన్న మురుగునీరు బయటకు కారింది. చొక్కా జేబుల్లోని నీటిని కూడా ఒంపేసిన తర్వాత శివాజీ ఇంటివైపు నడవసాగాడు.

పది నిమిషాల్లో పార్వతి మర్డర్ జరిగిన ప్రదేశం చేరుకున్నాడు.

అంత ఘోరమైన మర్డర్ చూడడం అతడి జీవితంలో అదే మొదటిసారి. పొత్తి కడుపుకు అయిన గాయం నుంచి పేగులు బయటకు వేలాడుతున్నాయి. అతడి కడుపులో దేవినట్లయ్యింది.

కానిస్టేబుల్స్‌లో ఒకడు గోడకు తగిలించి ఉన్న ఫ్రేము కట్టిన ఒక ఫొటోను తెచ్చి రాంశరణ్‌కి ఇచ్చి చెప్పాడు.

"ఇది పిక్‌పాకెటర్ శివాజీ ఫొటోసార్. బహుశా ఇది వాడి ఇల్లే అయి ఉంటుంది."

రాంశరణ్ ఆ ఫొటో వంక పరిశీలనగా చూసి

"శవంలో దిగిన కత్తుల్ని జాగ్రత్తగా పైకి తీయండి...వాటి మీద హంతకుడి వేలిముద్రలు ఉండవచ్చు" అన్నాడు.

మరోపావుగంట తర్వాత అక్కడికి చేరుకున్న పోలీస్ ఫొటోగ్రాఫరు పార్వతి శవాన్ని వివిధ భంగిమల్లో ఫొటోలు తీయసాగాడు.

బయట వానకాస్త తగ్గుముఖం పట్టింది.

*** *** *** ***


రాంశరణ్ జీప్ మురికి కాలువలోకి పడగానే శివాజీ మారుతి వేగం తగ్గించాడు.

"ఈ రాత్రంతా మనం ఈ కార్లోనే గడపాలి. బయట వానగా ఉంది" అన్నాడు శివాజీ.



హాలీవుడ్ సింగర్ నాల్గో భార్య

ఎన్ని పెళ్లిళ్లు చేసుకున్నా తనివి తీరదు కొంతమందికి. అందులోని ఆనందం, ఆహ్లాదం ఆ విధంగా చేసేవాళ్లకే అర్థమవుతుంది ఆ కోవకే చెందుతాడు సుప్రసిద్ధ హాలీవుడ్ గాయకుడు ఫ్రాంక్ సనాత్రా. వేలకొలది మైళ్ళ గర్ల్ ఫ్రెండ్స్‌తో షికార్లు చేస్తుంటాడట. ఆ విధంగా నలుగురు భార్యల్ని సంపాదించాడు. నాలుగో భార్యకోసం 10 లక్షల డాలర్ల విలువచేసే నెక్లెస్‌ను తీసుకొచ్చాడట. ఈ ఫొటోలో వుంది వజ్రాల నెక్లెస్ ధరించిన సనాత్రా నాల్గో భార్య బార్బరా మార్క్స్. నాల్గో భార్య అంటే ఎంత మోజో చెప్పటానికే అన్నట్లు అన్ని లక్షలు వెచ్చించి వజ్రాల నెక్లెస్ తీసుకున్నాడు!





ఉత్తమ నటీనటులు

జాకీ-మీనాక్షి

అఖిల భారత ఫిలిం గోయర్స్ అసోసియేషన్ (ఎ.ఐ.ఎఫ్.ఎ.) మీనాక్షి శేషాద్రి, జాకీష్రాఫ్‌లను ఉత్తమ నటీనటులుగా ఎంపిక చేసింది.

ఎ.ఐ.ఎఫ్.ఎ. 21వ వార్షిక ఫిలిం అవార్డులను యిటీవల ప్రకటించారు. 'పరిందా' చిత్రంలో నటించిన జాకీష్రాఫ్ ఉత్తమ నటుడిగాను, 'ఘర్ హోతో ఐసా'లో నటించిన మీనాక్షిశేషాద్రి ఉత్తమ నటిగాను ఎంపిక అయ్యారు.



హిట్ లిస్ట్

"అయితే మనం రేపొద్దున్న తిరిగి ఇంటికి వెళ్లవచ్చా?"

"లేదు మనం అక్కడికి వెళ్లే ప్రశ్నే లేదు....."

"ఎందుకని" రజని అనుమానంగా అడిగింది.

"ఈపాటికి పోలీసులు గోడకు తగిలించిన నా ఫొటో చూసే ఉంటారు. హత్య కూడా నేనే చేశాననే నిర్ణయానికి వస్తారు. ఇక రేపు పొద్దుట్నించీ నా కోసం హంటింగ్ మొదలవుతుంది."

"అయితే ఇపుడెలా?" రజని భయంగా అడిగింది.

"ఎలా అంటే ఏం చెప్పేది...మనం ఆమెను హత్య చేసిన మనుష్యుల్ని పట్టుకునేంత వరకూ అజ్ఞాత వాసం తప్పదు" అన్నాడు శివాజీ ఆవులిస్తూ.

*** *** *** *** ***

హత్యకు గురి అయింది కాశీప్రసాద్ భార్య అవ్వడంతో పోలీసులు చాలా యాక్టివ్‌గా పని చేశారు.

శివాజీ, రజని పాత నేరస్థులు. జేబుదొంగలుగా వాళ్ల పేర్లు, వేలిముద్రలు, ఫొటోలు, పోలీస్ ఫైల్స్‌లోకి ఎక్కాయి.

పోలీసులు పార్వతి శరీరంలో దిగిన కత్తుల వేలిముద్రలు పోలీస్ రికార్డ్సులో ఉన్న రజని, శివాజీల వేలి ముద్రలతో సరి చూశారు. రెండూ ఒకటే అని స్పష్టం అయ్యింది.

అదే విధంగా కాశీప్రసాద్ బెడ్‌రూం తలుపు హ్యాండిల్ మీద, లోపలి వస్తువుల మీద పడిన వేలిముద్రల్ని కూడా పోలీసులు రికార్డు చేశారు. వాటిల్లో శివాజీ, రజనిల వేలి ముద్రలు ఉన్నాయి.

దాంతో పార్వతిని మర్డర్ చేసింది శివాజీ, రజని అనే నిర్ణయం జరిగిపోయింది.

రాంశరణ్ పోలీస్ జీప్‌లో మరొకసారి బాగ్ అంబర్‌పేటలోని శివాజీ ఇంటికి చేరుకున్నాడు. అతడికి మరొకసారి హత్యాస్థలం చూడాలనిపించింది.

మరొక క్లూ ఏదన్నా దొరుకుతుందేమోనని శివాజీ ఇంటిలోని ప్రతి కార్నరూ వెతికి చూశాడు.

ఓ పది జర్మన్ సిల్వర్ గిన్నెలు, ఓ డ్రమ్ము నిండా బియ్యం, కొన్ని దుస్తులు, రెండు చెక్క కుర్చీలు, ఒక టేబుల్.....అలాంటివే మరికొన్ని పాత సామాను, అంతకు తప్ప రాంశరణ్‌కు మరేం కనపడలేదు.

రాంశరణ్ దొడ్లోకి వెళ్లి చూశాడు.

సగం నీళ్లు నింపిన తొట్టి, కొన్ని పూల కుండీలు ఓ మూలగా విరిగిపోయిన చెక్కసామాను. వాటికి మించి అతడికి ప్రత్యేకంగా దృష్టిని ఆకర్షించిన వస్తువు అక్కడలేదు.

చుట్టు పక్కల వాళ్లనడిగిన రాంశరణ్, శివాజీ తండ్రి సాంబయ్య బిస్కెట్ల ఫ్యాక్టరీలో ఉద్యోగం చేసి రిటైరయ్యాడనీ, అది వాళ్ళ స్వంత ఇల్లు అనీ సాంబయ్య గంగానమ్మ జాతరకు వెళ్లాడనీ తెలుసుకున్నాడు.

రాంశరణ్ శివాజీ ఇంటికి సీల్ వేసి ఇద్దరు కానిస్టేబుల్స్‌ని అక్కడ కాపలాపెట్టాడు. సాంబయ్య అతడి భార్యా, కూతురు జాతర నుంచి వస్తే వాళ్ళను వెంటనే పోలీస్ స్టేషన్‌కి తీసుకురమ్మనమని వాళ్లతో చెప్పాడు.

*** *** *** *** ***

తీక్ష్ణమయిన సూర్యకిరణాలు నేరుగా దూసుకువచ్చి కళ్ళ మీద పడడంతో శివాజీకి మెలకువ వచ్చింది. అతడి ప్రక్కనే రజని ముడుచుకుని నిద్రపోతోంది.

శివాజీ ఆమె నుదిటి మీద ముద్దుపెట్టుకున్నాడు. రజని మత్తుగా కళ్ళుతెరచింది. తను మారుతి కార్లో ఉన్న విషయం గమనించగానే ఉలిక్కిపడి లేచి కూర్చుంది. ఆమెకు గతరాత్రి గుర్తుకు వచ్చింది.

భయంగా శివాజీ వంక చూసింది.

"అలా ఊర్కే భయపడకు. నేను అలా ఊళ్లోకి వెళ్లివస్తా.....నువ్వు ఇక్కడే ఉండు."

"వద్దు నాకు భయంగా ఉంది."

"ఉండమన్నానా?" శివాజీ కాస్త కఠినంగా అన్నాడు.

హర్ట్ అయిన రజని సరేనన్నట్టు తల ఊపింది. తను గట్టిగా చెప్పడంతో ఆమె బాధపడిందని గ్రహించిన శివాజీ అనునయంగా చేతితో తల మీద నిమురుతూ అన్నాడు-

"నువ్వు ఇక్కడ ఉండడమే మంచిది. గుబురుగా పెరిగిన ఈ చెట్ల మధ్యకు ఎవరూరారు. మారుతి కారు కూడా కనపడదు. నేను వెళ్లి తినడానికి ఏదన్నా తెస్తాను. మనకు టూత్ బ్రష్, పేస్ట్ వంటివి కూడా అవసరం. అంతేకాదు నిన్న మనింట్లో జరిగిన హత్య గురించి పేపర్లో పడి ఉంటుంది. నేను ఒక పేపర్ కూడా కొనుక్కువస్తాను.... సరేనా."

రజని తల ఊపింది.

శివాజీ మరొకసారి ఆమెను ముద్దుపెట్టుకుని గుబురుగా పెరిగిన చెట్ల మధ్య నుంచి ఇవతలకు వచ్చాడు.

(ఇంకా వుంది)

అవీ-ఇవీ-అన్నీ



గుంటూరు చేతన సంస్థ సన్మానాన్ని స్వీకరిస్తున్న డాక్టర్ సి. నారాయణరెడ్డి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి, మంత్రి శ్రీ మహమ్మద్ జానీ, శ్రీ అన్నపురెడ్డి విజయభాస్కరరెడ్డి లను కూడా చిత్రంలో చూడవచ్చు.




ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గోదావరి ఫెర్టిలైజర్స్ చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు శ్రీ పంపన సూర్యనారాయణ 1989 సంవత్సరమునకుగాను "పారిశ్రామిక ప్రోత్సాహ అవార్డును" ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీకృష్ణకాంత్ నుంచి అందుకుంటున్న దృశ్యం.



తమిళనాడు ప్రభుత్వం మైనారిటీస్ కమీషన్‌లో తెలుగువారి ప్రతినిధిగా ఎన్నుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ పి. ఓబుల్‌రెడ్డిని యిటీవల మద్రాసులోని 'కళాసాగర్' సన్మానించిన చిత్రం. గాయని శ్రీమతి శోభారాజు, కళాసాగర్ అధ్యక్షుడు శ్రీ ఎం.ఎస్.రెడ్డి కూడా ఈ చిత్రంలో వున్నారు.





రాజమండ్రిలో ఇటీవల సుప్రసిద్ధ నాటక రంగ కళాకారుడు శ్రీ వేరిజర్ల వెంకటేశ్వరరావును రాజమండ్రి శాసనసభ్యుడు శ్రీ ఏ.సి.వై.రెడ్డి సన్మానిస్తున్న చిత్రం



ఇటీవల భీమవరంలో శ్రీరామరాజభూషణ సాహిత్యపరిషత్ రజతోత్సవాల సందర్భంగా పరిషత్ కార్యదర్శి శ్రీ చుక్కన గంగరాజుకి షష్టిపూర్తి అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా శ్రీ గంగరాజుని నన్నయ్యభట్టారక పీఠ కార్యదర్శి శ్రీ రసరాజు సత్కరిస్తున్న దృశ్యం. శ్రీ చుక్కన గంగరాజు సతీమణిని కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.


ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలో అతి చిన్న పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరణాత్మక సిద్ధాంతాన్ని సమర్పించినందుకు వాణిజ్య శాస్త్ర విభాగంలోని శ్రీ ఆర్. జయప్రకాష్‌రెడ్డిని నాగార్జున విశ్వ విద్యాలయంవారు పి. హెచ్. డి. డిగ్రీకి అర్హునిగా ప్రకటించారు.





రాజమండ్రి శ్రీ మారుతీ సీతారామ మందిరంలో జరిగిన శ్రీ పురాణపండ రాధాకృష్ణ మూర్తి రచించిన 'మహాభారత కథ', 'స్తోత్ర రత్నావళి' గ్రంథావిష్కరణ సభలో స్వాతంత్ర్య సమర యోధులు శ్రీ ఆర్. వి. చెందాల అధ్యక్షోపన్యాసం చేస్తున్న చిత్రం. గ్రంథ ఆవిష్కర్త శ్రీ [illegible] సూర్యనారాయణమూర్తి ప్రభృతులను కూడా చిత్రంలో చూడవచ్చు.

నిడుబ్రోలులో చిత్రకళా ప్రదర్శన



పిచ్చి మనిషి
(కళాకారుడు: శివజ్యోతిదాస్)

నిడుబ్రోలులో ఇటీవల స్పందన చిత్ర కళా భారతివారు చిత్రకళా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన చిత్రకళా ప్రదర్శనలో డాక్టర్ సూర్యదేవర సంజీవదేవ్, శ్రీ ఉప్పి, శ్రీ వెల్లటూరు పూర్ణానంద శర్మ ప్రభృతుల చిత్రాలు కూడా చోటు చేసుకున్నాయి.

రాష్ట్రస్థాయిలో 10-15 సంవత్సరాల మధ్య వయసువారికి జరిగిన చిత్రకళా పోటీలో 'పిచ్చి మనిషి' చిత్రం గీసిన వి[illegible] శివజ్యోతి దాస్ (గుంటూరు) కు ప్రథమ బహుమతి లభించింది. ఈ పోటీకి 1574 చిత్రాలు వచ్చాయి. ఈ పోటీల సందర్భంగా స్థానిక చిత్రకళాకారులనే కాకుండా అనేకమంది ప్రముఖ కళాకారులను కూడా కళాభారతి సన్మానించింది.

పాఠకుల భక్షకుడు

గోతమి ముఖచిత్రంతో వెలువడిన ఈ వారం పత్రిక చాలా బాగుంది. ఇందులో [illegible] నాగభైరవ [illegible] [illegible] చాలా బాగుంది. చిత్రాలు కూడా చాలా నచ్చాయి. ఇక "సూపర్ హీరో", "బంగారు" సీరియల్స్ చాలా ఉత్సాహంతో సాగుతున్నాయి. ఈ వారం పత్రికలో ప్రచురించిన శృంగారపు కథ 'అది అంటే ఇది' బాగుంది. కానీపోతే శృతి మించని శృంగారపు కథలు కూడ పాఠకులను ఆకట్టుకుంటాయి.

- వి. గిరిధర్, కర్నూలు

టీక్ షాప్

(4 వ పేజీ తరువాయి)

హాస్యం

27-4-90 అందాల నటి గౌతమి ముఖచిత్రంతో వెలువడిన పత్రిక గౌతమి నదిలా మమ్మల్ని సాగర తీరాలలో విహరింప చేసింది కదా! తర్వాత వా. కొంతికుమార్‌గారి నవ్వుల నదిలో.... హాస్య నవలిక ముగింపు బాగుంది. పాత్రలన్నీ హాస్యంగా చిత్రించిన ప్రభువులత ఎంతో అభినందనీయులు కదా!

- [illegible] చాముండేశ్వరి, నాగరంజని, ఒంగోలు

జీవితం నవరసభరితం

మానవుడికి భక్తి, జ్ఞాన, వైరాగ్యమార్గాలు కాక జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి నవ [illegible] శృంగారాన్ని [illegible] [illegible] అనాడు [illegible] ఎంత శృంగారంగా వివరించారు [illegible]? [illegible] అయినాయి కదా! "[illegible]" "[illegible]" టి. వి. సీరియల్స్ [illegible] యావద్భారత [illegible] చూస్తున్నారు? [illegible] దానికి ఒక రకమైన "దిష్టి" [illegible] కథలు కావాలి. ఎందుకంటే అవి [illegible] కనుక. [illegible] జీవిత సర్వస్వం [illegible] మన ఆంధ్రప్రభ వీక్లీ శ్రీ [illegible] పంతులుగారి కాలంలో అరవాన్ని [illegible] ఈనాటి వరకూ నడుస్తున్నారు) 82 [illegible] గలిగి ఎం సెక్స్ కథలు ప్రచురించి [illegible] ఆకట్టుకొంది?? ఈ శీర్షికకు ప్రాధాన్యత [illegible] అనవసరం. దీనికి ముగింపు ఇవ్వండి సార్!!!

- వి. ఆర్. మూర్తి (శ్రీ[illegible])

అది అంటే యిది?

బాపురే! సంచిక 27-4-1990 లోని ప్ర[illegible] ఆంధ్ర స. వా. పత్రికలోని 'నవ్వుల నదిలో [illegible]' అంతేనా? ఇంకేమి నవ్వలేదా! ఎంత [illegible] ముక్కు నాట్యా, కొత్త ఫీచర్ పాములు [illegible] ఇంటర్వ్యూ, యింకా చెప్పాలంటే ప్రతి [illegible] కుతూహల పూరితంగా మలిచారు! [illegible] "సినిమా" శీర్షిక అందించుట అనవసరం! అది అంటే ఇది కథతో పత్రిక స్థాయి దిగజారుతోంది! అప్పుడేమిటి! పాఠకులు సెక్స్ కథలు చదవరా? శీర్షిక [illegible]! ప్రియమ్యాన్‌తో క్రీడ [illegible] ఏదేమయినా పత్రిక [illegible] పాఠ్యాంశాలకు ఎంపికలగుట శ్రేయస్కరం కాదు!

- గొడవర్తి, సూర్యమోహనరావు (ముంగంద)

ప్రకటనలు

4-5-90 ఆంధ్రసచిత్ర వారపత్రిక నటి ఖుష్బూ ముఖచిత్రంతో అత్యంత ఆకర్షణీయంగా వుంది... "సూపర్ హీరో" సీరియల్ సూపర్బ్‌గా వుంది. ఎడిటోరియల్ చాలా విజ్ఞానదాయకంగా వుంది.... "ప్రసేనంకల్పం" సీరియల్ చాలా విజ్ఞానదాయకంగా, ఉపయోగకరంగా వుంది. "ప్రశ్నావళి" "టీక్ షాప్" శీర్షికలు చాలా బావుంటున్నాయి. ప్రకటనలు చాలా ఎక్కువగా ప్రచురిస్తున్నారు. గమనించ గలరు. మంచి శీర్షికలు అందిస్తున్న సంపాదక వర్గానికి నా ధన్యవాదాలు.

– మహమ్మద్ రఫీ, అయిటావగర్